2014-19 మధ్య రాష్ట్రంలో 4380 లిక్కర్‌షాపుల కోసం నిర్వహించిన లాటరీ ప్రక్రియను చంద్రబాబు రిగ్గింగ్ చేశారు. 2015– 2019 మధ్యలో చంద్ర బాబు ఐదు కంపెనీలకు 69 శాతం ఆర్డర్స్ దక్కాయి. కొన్ని బ్రాండ్లకు కృత్రిమ డిమాండ్లు సృష్టించారు. 2014 నవంబర్‌లో జీవో 993 ప్రకారం రెవెన్యూ డిపార్ట్‌మెంట్ ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్స్ భేఖాతర్ చేస్తూ డిస్టలరీల కెపాసిటీ కొన్నింటికి ఎక్స్ క్లూజివ్ గా చంద్రబాబు రికమండ్ చేశారు. తరువాత 2012 నుంచి అమలులో ఉన్న ప్రివిలేజ్ ఫీజును తొలగించి చంద్రబాబు తన ప్రైవేట్ షాపుల మాఫియాకు లబ్ధి చేకూర్చారు. 2015 డిసెంబర్ 11న జీవోను విడుదల చేశారు. ఇందుకు సంబంధించిన నోట్‌ఫైల్‌లో స్వయంగా చంద్రబాబే సంతకం చేశారు. మూడుసార్లు చంద్ర బాబు సంతకం చేసి విత్ అవుట్ కేబినెట్ అప్రూవల్ లేకుండా రాష్ట్ర ప్రభుత్వ ఆదాయానికి నష్టం చేకూర్చుతూ చంద్రబాబు సంతకం చేసిన ఫైల్‌ను కాగ్ కూడా తప్పు పట్టింది. ఇవన్నీ ఉన్నా నేపథ్యంలో చంద్ర బాబుపై బలమైన కేసు నమోదు అయ్యింది. చంద్రబాబు ఆ కేసుపై ఇప్పుడు బెయిల్‌పై ఉన్నారు. ఆయనపై అప్పట్లో వచ్చిన ఆరోపణలు వచ్చిన దానిపై ఇప్పుడు వైయస్ఆర్‌సీపీపై ఫాల్స్ కేసు ఫైల్ చేయించారు.



# రాష్ట్రంలో మద్యం తయారీకి డిస్టిలరీలు ఎప్పుడెప్పుడు అనుమతులు పొందాయంటే..

| | | |
|---|---|---|
| 1. | కాంటినెంటల్ వైన్స్, ఆటోనగర్, విజయవాడ | 1971, ఆగస్టు 9 |
| 2. | బీఆర్కే స్పిరిట్స్, కంకిపాడు, కృష్ణాజిల్లా | 1998, సెప్టెంబరు 15 |
| 3. | పెర్ల్ డిస్టిలరీ లిమిటెడ్, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా | 1997, ఆగస్టు 14 |
| 4. | సోరింగ్ స్పిరిట్స్ ప్రైవేట్ లిమిటెడ్, చేబ్రోలు, తూ.గోదావరి జిల్లా | 2007, నవంబరు 7 |
| 5. | సెంటిని బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, గండేపల్లి, కృష్ణాజిల్లా | 2010, జూన్ 9 |
| 6. | బీవీఎస్ డిస్టిలరీస్, కంకిపాడు, కృష్ణాజిల్లా | 2017, జనవరి 2 |
| 7. | శ్రావణి ఆల్కో బ్రూ ప్రైవేట్ లిమిటెడ్, గంపలగూడెం, కృష్ణాజిల్లా | 2017, సెప్టెంబరు 29 |
| 8. | గౌతమి ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్, వంగూరు, ప.గోదావరి జిల్లా | 1997, నవంబరు 17 |
| 9. | జీఎస్‌బీ అండ్ కో, కశింకోట, విశాఖపట్నం జిల్లా | 2008 |
| 10. | బీడీహెచ్ ఆగ్రో వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, కొప్పరం, తూ.గోదావరి జిల్లా | 2017, ఆగస్టు 25 |
| 11. | విశాఖ డిస్టిలరీస్, కశింకోట, విశాఖపట్నం జిల్లా | 2019, ఫిబ్రవరి 25 |
| 12. | పీఎంకే డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్, కశింకోట, విశాఖపట్నం జిల్లా | 2017, అక్టోబరు 23 |
| 13. | ఈగిల్ డిస్టిలరీస్, తాడిగొట్ల, కడప | 1974, అక్టోబరు |
| 14. | ఎస్వీఆర్ డిస్టిలరీస్, తిరుపతి | 1982 |
| 15. | శ్రీకృష్ణా ఎంటర్‌ప్రైజెస్, తిమ్మ సముద్రం, చిత్తూరు జిల్లా | 1998, జులై |
| 16. | ఎస్ఎన్‌జే సుగర్స్, ప్రొడక్ట్స్ , వెంకటాచలం, నెల్లూరు జిల్లా | 2018, మే |
| 17. | మోహన్ బేవరేజస్ అండ్ డిస్టిలరీస్ లిమిటెడ్, పల్లూరు, చిత్తూరు జిల్లా | 1978 |
| 18. | ఎస్వీవై ఆగ్రో ఇండస్ట్రీస్, నంద్యాల, కర్నూలు జిల్లా | 2016, సెప్టెంబరు |
| 19. | ఖోడేస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, కుప్పం, చిత్తూరు జిల్లా | 1970 |
| 20. | ప్రాగ్ డిస్టిలరీస్ ప్రైవేట్ లిమిటెడ్, నల్లమిల్లి, తూ.గోదావరి జిల్లా | 1997, మార్చి 31 |

## చంద్రబాబు హయాంలోనే అధికంగా లిక్కర్ విక్రయాలు

చంద్రబాబు హయాంలో 2014-19 మధ్య మద్యం ఏరులై పారింది. మద్యం, బీర్లు అధికంగా విక్రయాలు జరిగాయి. అదే వైయస్సార్ సీపీ హయాంలో 2019-24 మధ్య మద్యం విక్రయాలు గణనీయంగా తగ్గాయి. ఆ వివరాలు ఇవీ..

| 2014-19 టీడీపీ ప్రభుత్వ హయాంలో మద్యం విక్రయాలు.. | | |
|---|---|---|
| ఏడాది | ఐఎంఎల్ (మద్యం) | బీర్లు (కేసుల్లో) |
| 2014-15 | 2.88 కోట్లు | 1.74కోట్లు |
| 2015-16 | 3.06 కోట్లు | 1.75 కోట్లు |
| 2016-17 | 3.32 కోట్లు | 1.78 కోట్లు |
| 2017-18 | 3.60 కోట్లు | 2.27 కోట్లు |
| 2018-19 | 3.84 కోట్లు | 2.77 కోట్లు |

| 2019-24 వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మద్యం విక్రయాలు | | |
|---|---|---|
| ఏడాది | ఐఎంఎల్ (మద్యం) | బీర్లు (కేసుల్లో) |
| 2019-20 | 3.08 కోట్లు | 2.12 కోట్లు |
| 2020-21 | 1.87 కోట్లు | 57 లక్షలు |
| 2021-22 | 2.63 కోట్లు | 82 లక్షలు |
| 2022-23 | 3.35 కోట్లు | 1.16 కోట్లు |
| 2023-24 | 3.32 కోట్లు | 1.12 కోట్లు |



## బాబు హయాంలో ఫైబర్ నెట్ స్కాం

2014–19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు.. తన సన్నిహితుడు వేమూరి హరికృష్ణ ప్రసాద్ ద్వారా ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ లో భారీ అవినీతికి పాల్పడ్డారు. రూ.333 కోట్ల మేరకు ఆనాటి ప్రభుత్వం ఏపీ ఫైబర్ నెట్ ద్వారా టెండర్లు పిలిచింది. దీనిలో మొత్తం రూ.321 కోట్ల మేర అవకతవకలు జరగగా, తరువాత అధికారంలోకి వచ్చిన వైయస్ఆర్సీపీ ప్రభుత్వ ఆదేశాలతో సీఐడీ విచారణ చేపట్టింది. ఈ విచారణలో రూ.121 కోట్లకు సంబంధించిన అవినీతికి పక్కాగా ఆధారాలు దొరికాయి. ఈ అక్రమాలకు కారణమైన టెరాసాఫ్ట్ సంస్థ గతంలో టెండర్ ప్రక్రియ లోపభూయిష్టం, పని చేయక పోయినా చేసినట్లు చూపడం, బిల్లులు తీసుకోవడం, నాసిరకం పరికరాల వినియోగం వంటి అవక తవకలకు పాల్పడటం వల్ల సదరు సంస్థను రాష్ట్ర ప్రభుత్వం బ్లాక్‌లిస్ట్ లో పెట్టింది. నిబంధనలకు విరుద్ధంగా టెరా సాఫ్ట్ కం పెనీపై విధించిన నిషేధంను తెలుగుదేశం ప్రభుత్వం ఏకపక్షంగా తొలగించింది. 2015, మే 11న టెర్రాసాఫ్ట్ ను బ్లాక్‌లిస్ట్ లో పెట్టగా, అదే ఏడాది ఆగస్టు 6న ఆ నిషేధం ఎత్తివేశారు. ఆ మర్నాడే ఏపీ ఫైబర్ నెట్ టెండర్లు పిలిచారు. ఈ టెండర్లకు ముందే ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ లో పెట్టిన టెరాసాఫ్ట్ కం పెనీలో కీలక స్థానంలో పనిచేసిన వేమూరి హరికృష్ణ ప్రసాద్ ను ఆ సంస్థ నుంచి రాజీనామా చేయించి ఏపీ ఫైబర్ నెట్ కార్పొరేషన్ లో డైరెక్టర్ గా నియమిం చారు. ఇదే వేమూరి హరికృష్ణ ప్రసాద్‌పై గతంలో ఈవీఎంల ట్యాంపరింగ్ చేశాడని ముంబైలో కేసు నమోదైంది. అటువంటి వ్యక్తి ద్వారా ఏపీ ఫైబర్ నెట్ టెండర్లు టెరాసాఫ్ట్ కు కట్టబెట్టారు. దొంగ చేతికే తాళం ఇచ్చిన చందంగా వేమూరి హరికృష్ణ ను అడ్డం పెట్టుకుని చంద్రబాబు చేసిన అ అవినీతి కుంబకోణం వైయస్ఆర్ సీపీ ప్రభుత్వం ఏర్పా టైన తరువాత సీఐడీ విచారణలో ఈ వాస్తవాలు బయటపడ్డాయి.

## అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ (ఐఆర్ఆర్) స్కాం



రాజధాని అమరావతిని చంద్రబాబు తన అవినీతికి అక్షయపాత్రగా మార్చుకున్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో సీఆర్‌డీఏ చైర్మన్‌గా అప్పటి సీఎం చంద్ర బాబు, వైస్ చైర్మన్‌గా అప్పటి మంత్రి పొంగూరు నారాయణ బరితెగించి అవినీతికి పాల్పడ్డారు. చంద్ర బాబు, నారాయణ ఆదేశాలతో సీఆర్‌డీఏ అధికారులు ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్‌లో మార్పులు చేశారు.చంద్రబాబు, లింగమనేని కుటుంబానికి చెందిన వందలాది ఎకరాలు ఉన్న తాడికొండ, కంతేరు, కాజలను పరిగణనలోకి తీసుకున్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను 3 కి.మీ. దక్షిణానికి జరిపారు. అలైన్‌మెంట్ మార్పుతో చంద్రబాబు కుటుంబానికి చెందిన హెరిటేజ్ ఫుడ్స్, ఆయన బినామీ లింగమనేని రమేశ్ కుటుంబానికి చెందిన భూముల విలువ భారీగా పెరిగింది. కంతేరు, కాజలలో లింగమనేని కుటుంబానికి 355 ఎకరాలు, హెరిటేజ్ ఫుడ్స్ కు చెందిన 13 ఎకరాలకు ఆనుకుని ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ఖరారు చేశారు. చంద్రబాబు, నారాయణ తమ కుటుంబ సంస్థలు హెరిటేజ్, రామకృష్ణ హౌసింగ్ లిమిటెడ్‌లతోపాటు తమ బినామీ లింగమనేని రమేశ్ తన సంస్థల పేరిట ఇన్నర్ రింగ్ రోడ్డుకు అటూ ఇటూ భారీగా భూములు కొన్నారు. కృష్ణానదికి ఇవతల విజయవాడ శివారులో నారాయణ తమ ఆస్తుల విలువ భారీగా పెంచుకున్నారు. సీఆర్‌డీఏ అధికారులు మొదట రూపొందించిన అలైన్‌మెంట్ ప్రకారం ఇన్నర్ రింగ్ రోడ్డును గుంటూరు జిల్లాలోని అమరావతి నుంచి కృష్ణా జిల్లాలోని నున్న మీదుగా నిర్మించాల్సి ఉంటుంది. అలా నిర్మిస్తే ఆ ప్రాంతంలోని నారాయణ విద్యా సంస్థల భవనాలను భూసేకరణ కింద తొలగించాల్సి వస్తుంది. దాంతో ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను 3 కి.మీ. తూర్పు దిశగా మార్చారు. ఆ ప్రకారం గుంటూరు జిల్లాలో రామచంద్రాపురం–కృష్ణా జిల్లా చోడవరం మధ్య వంతెన నిర్మిస్తారు. అక్కడి నుంచి పెనమలూరు మీదుగా నిడమానూరు నుంచి నున్న వరకు ఇన్నర్ రింగ్ రోడ్డును నిర్మిస్తారు. నారాయణ కుటుంబానికి చెందిన 9 విద్యా సంస్థల భవనాలను ఆనుకుని ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. ఇన్నర్ రింగ్ రింగ్‌రోడ్డు కుంభకోణంపై సీఐడీ సమగ్ర దర్యాప్తు జరిపి కీలక ఆధారాలు సేకరించింది. ఏ–1 చంద్రబాబు, ఏ–2 నారాయణ, ఏ–3 లింగమనేని రమేశ్, ఏ–4 లింగమనేని రాజశేఖర్, ఏ–5 అంజినీ కుమార్, ఏ–6గా లోకేశ్‌లపై కేసు నమోదు చేసింది.



## చంద్రబాబు ఐటీ స్కాం.. బోగస్ కంపెనీలకు నిధులు

శాసనసభ, న్యాయస్థానం భవన నిర్మాణాల్లో చంద్రబాబు యథేచ్చగా దోపిడీకి పాల్పడ్డారు. చంద్రబాబు సర్కారు 2018 నాటికి రూ.8 వేల కోట్లు విలువ చేసే కాంట్రాక్ట్ పనులు చేసింది. అందులో తన కమీషన్లు వసూలు చేసేందుకు బాబు.. తన పీఏ శ్రీనివాస్‌ను రంగంలోకి దింపారు. వినయ్ సంగల్లా, విక్కీ జైన్ అనే ఇద్దరిని మనోజ్‌కు శ్రీనివాస్ అటాచ్ చేశారు. వీరిలో వినయ్ సంగల్లా మూడు కంపెనీలు, విక్కీ జైన్ రెండు కంపెనీలు సృష్టించారు. ఆ కంపెనీలకు బోగస్ సబ్ కాంట్రాక్టుల కింద డబ్బులు ఇవ్వమన్నారు. వాళ్ల నుంచి తాము డబ్బులు తీసుకుంటామని చంద్రబాబు పీఏ శ్రీనివాస్ మనోజ్ తో చెప్పారు. ఆదాయ పన్ను శాఖ అధికారుల సోదాల్లో బట్టబయలైన అవినీతి బాగోతం ఇది. దీనికి సంబంధించి చంద్రబాబుకు ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. చంద్రబాబు తమను బెదిరించడంతోనే ఆయన చెప్పిన బోగస్ కంపెనీలకు నిధులు మళ్లించామని షాపూర్జీ- పల్లోంజీ కంపెనీ ప్రతినిధులు ఐటీ శాఖకు ఇచ్చిన వాంగ్మూలంలో అంగీకరించారు. మరో నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ కంపెనీ నుంచి తామే నిధులు వసూలు చేసి, చంద్రబాబుకు ఆందించామని అంగీకరించారు. మొట్టమొదటగా ఆదాయ పన్ను శాఖ (ఐటీ శాఖ) అధికారులు షాపూర్జీ పల్లోంజీ కంపెనీ ప్రతినిధి మనోజ్ వాసుదేవ్ నివాసంలో 2019 నవంబర్లో సోదాలు నిర్వహించారు. అక్కడ మొత్తం సమాచారం లభించింది. ఆ తర్వాత 2020 ఫిబ్రవరిలో చంద్రబాబు పీఏ శ్రీనివాస్ తోపాటు మరికొందరిపై జరిపిన దాడుల్లో లెక్కల్లో చూపని రూ.రెండు వేల కోట్లు దొరికినట్టు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ ఫిబ్రవరి 18న ఒక ప్రకటనలో వెల్లడించింది. 40 చోట్ల జరిపిన తనిఖీల్లో బోగస్ సబ్ కాంట్రాక్ట్ కంపెనీలు, ఇన్వాయిస్‌ల బిల్లులు ఇతర ఆధారాలు లభించాయని చెప్పింది. రెండో దశ దర్యాప్తులో భాగంగా ఐటీ అధికారులు 2022 సెప్టెంబర్ 28న చంద్రబాబుకు నోటీస్ ఇచ్చారు.

## బాబు హయాంలో అసైన్డ్ ల్యాండ్ స్కాం

టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు భూదాహానికి బడుగు, బలహీన వర్గాల అసైన్డ్ భూములు సమిధలయ్యాయి. ప్రభుత్వ భూములూ గల్లంతయ్యాయి. చంద్రబాబు, నారాయణ, వారి బినామీలు, సన్నిహితుల హస్తగతమయ్యాయి. ఏకంగా రూ.4,239.75 కోట్ల విలువైన భూసమీకరణ ప్యాకేజీ వర్తించే 1,072 ఎకరాల అసైన్డ్ భూములు.. రూ.760.25 కోట్ల ప్యాకేజీ వర్తించే 328 ఎకరాల ప్రభుత్వ భూములు.. వెరసి భూసమీకరణ ప్యాకేజీ కింద అమరావతిలో దాదాపు రూ.5 వేల కోట్ల విలువైన స్థలాలను చంద్రబాబు, నారాయణలు తమ గుప్పెట పట్టడం నమ్మలేని నిజం. సీఐడీ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తులో ఆధారాలతో సహా ఆ భూదోపిడీ బట్టబయలైంది. దీంతో సీఐడీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. 2014లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని పేరిట భారీ భూదోపిడీకి చంద్రబాబు స్కెచ్ వేశారు. అందుకోసం రాజధాని భూసమీకరణ ప్యాకేజీని నిర్ణయిస్తూ 2015, జనవరి 1న జీఓ–1ను జారీచేశారు.




అందులో అమరావతిలో ప్రైవేటు భూములకే భూసమీకరణ ప్యాకేజీ ప్రకటించారు. అసైన్డ్ భూములకు ఎలాంటి ప్యాకేజీ ప్రకటించలేదు. అనంతరం చంద్రబాబు, నారాయణ తమ బినామీలు, ఏజెంట్లను అమరావతి గ్రామాల్లోకి పంపి ప్రభుత్వం అసైన్డ్ భూములను ఎలాంటి ప్యాకేజీ ఇవ్వకుండా ఉచితంగా తీసుకుంటుందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, పేద రైతులను భయపెట్టారు. దాంతో తీవ్ర ఆందోళన చెందిన వారు అత్యంత తక్కువ ధరకు అంటే ఎకరా కేవలం రూ. 2లక్షల నుంచి రూ.5 లక్షలకే చంద్రబాబు, నారాయణ, ఇతర టీడీపీ పెద్దల బినామీలకు అసైన్డ్ భూములను సేల్‌డీడ్ల ద్వారా విక్రయించేలా కథ నడిపారు. అనంతరం.. అసైన్డ్ భూములను కూడా ఆరు కేటగిరీల కింద విభజించి భూసమీకరణ ప్యాకేజీ ప్రకటిస్తూ 2016, ఫిబ్రవరి 17న జీఓ–41 జారీచేశారు. ఉన్నతాధికారుల అభ్యంతరాలను బేఖాతరు చేస్తూ.. కనీసం కేబినెట్ ఆమోదం కూడా లేకుండా ఈ జీఓను తీసుకొచ్చారు. అంతేకాదు.. ఏకంగా కోర్టును కూడా మోసంచేసి తమ పన్నాగాన్ని అమలుచేశారు.



# తనపై కేసుల నిర్వీర్యానికి చంద్రబాబు కుట్ర

చంద్రబాబుపై ఉన్న అవినీతి కేసులను నీరుగార్చేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోంది. 2014–19 మధ్య టీడీపీ హయాంలో యథేచ్ఛగా సాగించిన కుంభకోణాలపై నమోదైన 7 కేసుల నుంచి ఆయన పేరు తొలగించేందుకు ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నారు. రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) కేసు సహా దర్యాప్తులో ఉన్న 7 కేసుల్లో నిందితుల జాబితా నుంచి ప్రధాన నిందితుడు చంద్రబాబు పేరు తొలగించాలని టీడీపీ కూటమి ప్రభుత్వం కుట్ర పన్నింది. అందుకోసం సీఐడీ, పోలీసు ఉన్నతా-ధికారులను తీవ్రంగా ఒత్తిడి చేస్తోంది. సాక్షులుగా న్యాయస్థానం ఎదుట 164 సీఆర్‌పీసీ కింద వాంగ్మూలం ఇచ్చిన అధికారులపైకి ఈ కేసులను నెట్టేయాలని కుట్ర పన్నింది.

**చార్జిషీట్లను తొక్కిపెట్టారు**

స్కిల్ స్కామ్, ఇన్నర్ రింగ్‌రోడ్ అలైన్‌మెంట్, ఫైబర్ నెట్, అసైన్డ్ భూముల కుంభకోణం కేసులకు సంబంధించిన చార్జిషీట్లను సీఐడీ గతంలోనే న్యాయస్థానానికి సమర్పించింది. దీనిపై కొంత వివరణ కోరుతూ న్యాయస్థానం వాటిని ఈ ఏడాది ఏప్రిల్–జూన్ మధ్య సీఐడీకి పంపింది. అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఆ అంశాలకు సంబంధించి కేస్ స్టడీలతో వివరాలను సీఐడీ అధికారులకు ని-వేదించారు. అయితే రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తరువాత ఆ కేసులను నీరుగార్చేలా సీఐడీపై ఒత్తిడి చేస్తున్నారు. ఆ చార్జ్ షీట్లను న్యాయస్థానానికి సమర్పించలేదు.

**దర్యాప్తు అధికారులను వేధిస్తున్నారు**

కేసులను దర్యాప్తు చేస్తున్న సీఐడీ ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) కార్యాలయాన్ని 2024 జూన్ నుంచి ఆగస్టు 14 వరకు మూసివేశారు. కేసులను దర్యాప్తు చేస్తున్న సీనియర్ ఐపీఎస్ అధికారులు అదనపు డీజీ (సీఐడీ) ఎన్.సంజయ్, సిట్ ఇన్‌చార్జ్ గా ఉన్న ఐజీ కె.రఘు-రామ్‌రెడ్డిని హఠాత్తుగా బదిలీ చేశారు. వారికి ఎక్కడా పోస్టింగులు ఇవ్వకుండా, జీతాలు చెల్లించకుండా ప్రభుత్వం వేధిస్తోంది.

**గవర్నర్ అనుమతి ప్రక్రియకు మోకాలడ్డు**

ఈ కేసులో నిందితులపై అవినీతి నిరోధక చట్టం కింద విచారణకు గవర్నర్ అనుమతి కోరే ప్రక్రియను గతంలో డీజీపీ, సీఐడీ అదనపు డీజీ, హోంశాఖ ముఖ్య కార్యదర్శి చేపట్టారు. కానీ ఈ కేసుల్లో నిం-దితులుగా ఉన్న చంద్రబాబు ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉండగా మరో నలుగురు మంత్రులుగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గవర్నర్ అనుమతి కోరే ప్రక్రియను ప్రస్తుత సీఐడీ అదనపు డీజీ, డీజీపీ కొనసాగించడం లేదు.

**ఈడీ దర్యాప్తు భయంతో..**

మనీ లాండరింగ్‌కు కూడా పాల్పడిన ఈ కేసుల వివరాలను కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్(ఈడీ)కి గతంలోనే సీఐడీ నివేదించింది. స్కిల్ స్కామ్ కేసులో సీఐడీ ఎఫ్ఐఆర్ ఆధారంగానే ఈడీ ఇప్పటివరకు పరిమిత స్థాయిలో దర్యాప్తు నిర్వహించింది. స్కిల్ స్కామ్ కేసులో షెల్ కం పెనీ డిజైన్‌టెక్‌కు చెందిన ఆస్తులను జప్తు చేయడంతోపాటు నలుగురు నిందితులను అరెస్ట్ కూడా చేసింది. స్కిల్ స్కామ్ కేసులో సీఐడీ దాఖలు చేసిన చార్జ్ షీట్‌ను ఈడీకి సమర్పించింది. ఆ కేసులో ప్రధాన నిందితుడు చంద్రబాబు బ్యాంకు ఖాతాల్లో భారీగా నిధులు డిపాజిట్ అయినట్లు సీఐడీ గుర్తిం-చింది. స్కిల్ స్కామ్, ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ కుంభకోణం, ఫైబర్ నెట్ కుంభకోణం, అసైన్డ్ భూముల కుంభకోణం కేసులకు సంబంధించి న్యాయస్థానంలో సమర్పించిన చార్జ్ షీట్లను ఈడీకి ఇప్పటికే సీఐడీ సమర్పించింది. వాటి ఆధారంగా చంద్రబాబుతో-పాటు ఇతర ప్రధాన నిందితులపై ఈడీ ఇంకా దర్యాప్తు మొదలు పెట్టాల్సి ఉంది. దీంతో ఈ కేసులను నీరుగార్చేందుకు ప్రభుత్వం సీఐడీపై ఒత్తిడి తెచ్చింది.

**బాబు బరితెగింపు.. బెయిల్ నిబంధనల ఉల్లంఘన**

స్కిల్ స్కామ్‌తోసహా తనపై ఉన్న అవినీతి కేసుల దర్యాప్తును ప్ర-భావితం చేస్తున్న సీఎం చంద్రబాబు న్యాయస్థానం ఆదేశాలను నిర్భీతిగా ఉల్లంఘిస్తున్నారు. 'ఆహా'లో నందమూరి బాలకృష్ణ నిర్వ-హించిన 'అన్ స్టాపబుల్' షోలో చంద్రబాబు పాల్గొని స్కిల్ స్కామ్ కేసు గురించి పలు అంశాలను ప్రస్తావించారు. కేసు విచారణలో ఉండగానే తనకు తానే తీర్పు ఇచ్చేశారు. తద్వారా స్కిల్ స్కామ్ కేసు గురించి మాట్లాడవద్దన్న న్యాయస్థానం ఆదేశాలను ధిక్కరించా-రు. తాను ఎవరినీ విడిచిపెట్టబోనంటూ దర్యాప్తు అధికారులను బెదిరించే రీతిలో వ్యాఖ్యలు చేశారు.

**ఐఏఎస్ అధికారి చెరుకూరి శ్రీధర్ వాంగ్మూలం రీ రికార్డ్!**

చంద్రబాబుపై అవినీతి కేసులను నీరుగార్చడమే ఏకైక కర్తవ్యంగా భావిస్తున్న సీఐడీ అందుకు చర్యలు చేపట్టింది. 2014–19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో రాజధానిలో అసైన్డ్ భూముల దోపిడీ, ఇన్నర్‌రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ అక్రమాలను ఆధారాలతో సహా వెల్లడించిన అప్పటి సీఆ-ర్‌డీయే కమిషనర్ చెరుకూరి శ్రీధర్‌పై ఒత్తిడి తెచ్చి, గతంలో ఆయనిచ్చిన వాంగ్మూలాన్ని మార్పించి, కొత్తగా వాంగ్మూలం ఇప్పించడంలో విజయవంతమైంది.






# మార్గదర్శి మోసాల కేసు మూతకు సై

- రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా నిబంధనలకు విరుద్ధంగా... ఆర్బీఐ సెక్షన్ 45 (ఎస్) తమకు వర్తించదంటూ మార్గదర్శి ఫైనాన్షియర్స్ చట్ట విరుద్ధంగా అక్రమ డిపాజిట్లను సేకరించిన వ్యవహారంలో రామోజీరావు, ఆయన కుటుంబ సభ్యులను రక్షించేందుకు ఎంత చేయాలో అంత చేస్తూ వస్తున్న చంద్రబాబు ప్రభుత్వం.. ఇప్పుడు రామోజీ కుటుంబానికి ఆర్థికంగా అత్యంత కీలకమైన మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలోనూ అదే రీతిలో వ్యవహరించింది. మార్గదర్శి చిట్‌ఫండ్స్ అక్రమాల విషయంలో దాఖలు చేసిన అప్పీళ్లను సీఐడీ ద్వారా ఇప్పటికే ఉపసంహరింప చేసిన చంద్రబాబు ప్రభుత్వం ఇప్పుడు మరింత బరి తెగించింది.
- చట్ట ఉల్లంఘనలకు పాల్పడినందుకు మార్గదర్శి చిట్‌ఫండ్స్‌కు చెందిన రూ.1,050 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులకు సంబంధించి హైకోర్టులో సీఐడీ దాఖలు చేసిన అప్పీళ్లను ఆ సంస్థ చేత చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉపసంహరింప చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఏకంగా మార్గదర్శిపై కేసు నమోదు చేయడం 'పొరపాటు' అంటూ సీఐడీ దాఖలు చేసే తుది నివేదికను సంబంధిత కోర్టు ఆమోదిస్తే చంద్రబాబు ప్రభుత్వం విజయం సాధించినట్లే! మార్గదర్శి చిట్‌ఫండ్స్‌పై కేసు క్లోజ్ అయినట్లే!!
- మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఆర్థిక అవకతవకలు, తప్పుడు రికార్డుల నిర్వహణ, నిధుల మళ్లింపు, ఇతర చట్ట ఉల్లంఘనలపై చిట్స్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ 2023 మార్చి 10న సీఐడీకి ఫిర్యాదు చేయడం తెలిసిందే. ఈ ఫిర్యాదు ఆధారంగా అదే రోజు రామోజీరావు, శైలజా కిరణ్, మార్గదర్శి చిట్స్ ఆడిటర్ కుదరవల్లి శ్రవణ్‌లతో పాటు మొత్తం 15 మందిపై ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), ఏపీ డిపాజిటర్ల పరిరక్షణ చట్టం, చిట్‌ఫండ్ చట్ట నిబంధనల కింద సీఐడీ కేసులు నమోదు చేసింది. అనంతరం మార్గదర్శి చిట్స్ కార్యాలయాల్లో సోదాలు నిర్వహించి కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుంది. పలువురు ఖాతాదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించింది. వారు ఇచ్చిన వాంగ్మూలాలను రికార్డ్ చేసింది.

మార్గదర్శి ఫైనాన్షియర్స్, దాని కర్త రామోజీరావుల చట్ట ఉల్లంఘనలకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) 2025 ఫిబ్రవరిలో పలు కీలక విషయాలను తెలంగాణ హైకోర్టు ముందుంచింది. తాము వసూలు చేసిన డిపాజిట్ల విషయంలో ఏ ఒక్క డిపాజిటర్ కూడా తమపై ఫిర్యాదు చేయలేదంటూ ఇన్నేళ్లుగా మార్గదర్శి ఫైనాన్షియర్స్, రామోజీరావు చెబుతూ వచ్చిన దాంట్లో వాస్తవం లేదని ఆర్‌బీఐ హైకోర్టుకు నివేదించింది. మార్గదర్శి ఫైనాన్షియర్స్ చట్ట విరుద్ధంగా వసూలు చేసిన డిపాజిట్లపై తమకు ప్రజల నుంచి, డిపాజిటర్ల నుంచి ఫిర్యాదులు అందాయని వెల్లడించింది. డిపాజిట్ల వసూలు విషయంలో తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్న మార్గదర్శి, రామోజీ వాదన శుద్ధ అబద్ధమని స్పష్టం చేసింది. ఇదే సమయంలో.. చట్ట విరుద్ధంగా ప్రజల నుంచి రూ.వేల కోట్లు వసూలు చేసిన మార్గదర్శి ఫైనాన్షియర్స్ హిందూ అవిభాజ్య కుటుంబం (హెచ్‌యూఎఫ్) కర్త చెరుకూరి రామోజీరావు మరణించిన నేపథ్యంలో, తమపై క్రిమినల్ ప్రొసీడింగ్స్ ను కొనసాగించడం

## మార్గదర్శి ఫైనాన్సియర్స్ వాదన శుద్ధ అబద్ధం - ఆర్బీఐ

నిష్ప్రయోజనమంటూ మార్గదర్శి ఫైనాన్షియర్స్ చేసిన వాదనను ఆర్‌బీఐ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. మార్గదర్శి ఫైనాన్షియర్స్, రామోజీరావు ప్రజల నుంచి వేల కోట్ల రూపాయలను డిపాజిట్ల రూపంలో వసూలు చేశారని, ఇది ఆర్‌బీఐ చట్టం సెక్షన్ 45ఎస్‌కి విరుద్ధమని పునరుద్ఘాటించింది. అంతేకాక ఇలా ప్రజల నుంచి డిపాజిట్లు వసూలు చేయడం ఆర్‌బీఐ చట్టం సెక్షన్ 58 బీ (5ఏ) ప్రకారం శిక్షార్హమని హైకోర్టు దృష్టికి తెచ్చింది. కాబట్టి రామోజీరావు మరణించినప్పటికీ మార్గదర్శి ఫైనాన్షియర్‌స్‌పై ప్రొసీడింగ్స్ ను కొనసాగించాల్సిందేనని స్పష్టం చేసింది. పలు చట్టాల కింద హెచ్‌యూఎఫ్‌ను ప్రత్యేక న్యాయపరమైన సంస్థగా, చట్టపరమైన వ్యక్తిగా గుర్తించడం జరిగిందని వెల్లడించింది. హెచ్‌యూఎఫ్ అనేది చట్టం సృష్టించిన ఓ జీవి అని పేర్కొంది. హెచ్‌యూఎఫ్ కర్త అనేది.. దాని సభ్యుల నుంచి భిన్నమైన, చట్టపర ప్రత్యేక సంస్థ అని తేల్చి చెప్పింది. అందువల్ల మార్గదర్శి ఫైనాన్షియర్‌స్‌పై క్రిమినల్ ప్రొసీడింగ్స్ కొనసాగాల్సిందేనని ఖరాకండిగా చెప్పింది. కర్త రామోజీరావు మరణించినంత మాత్రాన మార్గదర్శి ఫైనాన్షియర్స్ తన బాధ్యత నుంచి తప్పించుకోజాలదని ఆర్బీఐ స్పష్టం చేసింది. మార్గదర్శి హెచ్‌యూఎఫ్ ఆర్‌బీఐ చట్టంలోని సెక్షన్



legislature to enact chapter III-B and chapter III-C is clear in as much as the business of accepting deposits from public by companies [non-banking financial companies] is sought to be brought within the regulatory purview of the RBI and the acceptance of public deposit by unincorporated bodies [including firm or individual or unincorporated association of individual, like 'Margadarsi Financiers'), which undertakes activities of the nature stated in Section 45S(1), which is completely prohibited. It is further submitted that the petitioners herein, being a HUF cannot assert an absolute right to accept deposits from public by contending that Section 45-S of the RBI Act is not applicable to it. Moreover, the provisions of Section 45-S are couched in prohibitive word which thus," is a mandatory provision. [*Union of India and others v. A.K. Pandey* reported in (2009) 10 SCC 552]. The High Court need to suppress the mischief by taking into consideration that the HUF by carrying on the business under the name and style of "Margadarsi Financiers" falls within the scope of an 'association of individuals' as mentioned in section 45S of the RBI Act and as such prohibited from accepting deposits from public in view of the provisions of section 45S of the RBI Act.

15. It is respectfully submitted that all the aforesaid facts prima facie attract Section 45S (1) and Section 45S (2) of the RBI Act as the petitioners have accepted deposits from the public at large in violation of the RBI Act for which they are liable for prosecution and in catena of Judgments, this Hon'ble court and Hon'ble Apex court have held that under

SUBHENDU DAS
GP0024

11/13

మార్గదర్శి ఫైనాన్సియర్స్ అక్రమంగా డిపాజిట్లు సేకరించిందని తెలంగాణ హైకోర్టుకు ఆర్ బీఐ సమర్పించిన నివేదిక

45ఎస్ పరిధిలోకి వస్తుందని మొదటి నుంచీ తాము చెబుతూ వస్తున్నామంది. చట్ట ఉల్లంఘనల గురించి, సెక్షన్ 45 ఎస్ వర్తిస్తుందన్న వాస్తవాన్ని ఎప్పటికప్పుడు మార్గదర్శి దృష్టికి తెస్తూనే ఉన్నామని తెలిపింది. డిపాజిట్ల స్వీకరణకు అనుమతినిస్తూ తాము సర్టిఫికెట్ జారీ చేశామన్న మార్గదర్శి వాదన శుద్ధ అబద్ధమని తేల్చి చెప్పింది. డిపాజిట్ల వసూలుకు తాము ఎన్నడూ మార్గదర్శికి అనుమతినివ్వలేదని స్పష్టం చేసింది. రామోజీ మరణించిన నేపథ్యంలో క్రిమినల్ ప్రొసీడింగ్‌స్‌ను కొనసాగించడం నిష్ప్రయోజనమంటూ మార్గదర్శి ఫైనాన్షియర్స్ దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌ను కొట్టేయాలని హైకోర్టును ఆర్బీఐ అభ్యర్థించింది. అంతేకాక నాంపల్లి కోర్టులో దాఖలైన ఫిర్యాదును కొట్టేయాలని కోరుతూ మార్గదర్శి ఫైనాన్షియర్స్, దాని కర్త దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను సైతం కొట్టేయాలని హైకోర్టును కోరింది. ఈ మేరకు ఆర్‌బీఐ కౌంటర్ దాఖలు చేసింది.



# రెడ్ బుక్ రాజ్యాంగం

## వైయస్సార్ సీపీ నేతలపై అక్రమ కేసులు, అరెస్టులు, వేధింపులు




**చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన క్షణం నుంచి రాష్ట్రంలో శాంతి భద్రతలు గాలికొదిలేశారు. వైయస్సార్ సీపీ శ్రేణులపై కక్ష సాధింపులే లక్ష్యంగా పాలన సాగుతోంది. హత్యలు, దాడులు, విధ్వంసాలు నిత్యకృత్య మయ్యాయి. ఏడాది పాలనలో రాష్ట్రంలో వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై 766 హత్యలు, హత్యాయత్న ఘటనలు జరిగాయి. వీరిలో 390 హత్యకు గురయ్యారు. వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై 2,466 అక్రమ కేసులు పెట్టారు. 500 మందిని జైల్లో పెట్టారు. 440 మంది సోషల్ మీడియా యాక్టివిస్టులపై అక్రమ కేసులు పెట్టారు. వారిలో 79 మందిని జైలుకు పంపించారు. 11 మంది పాత్రికేయులపై దాడులు జరిగాయి. 63 మంది పాత్రికేయులపై అక్రమ కేసులు పెట్టారు. 8 మంది పాత్రికేయులను జైల్లో పెట్టారు. 198 మంది మహిళలు, చిన్నారులపై దాడులు, హత్యాచారాలు జరిగాయి. ప్రజాసంఘాల నాయకులపై 73 అక్రమ కేసులు పెట్టారు. ఇద్దరిని జైలుకు పంపించారు. వీటిలో మచ్చుకు కొన్ని ఉదాహరణలు ఇవీ..**

## పిన్నెల్లిపై అక్రమ కేసులు



- పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మీద 307 అంటే హత్యాయత్నం కేసు పెట్టారు. అన్యాయంగా జైల్లో నిర్బంధించారు. ఎన్నికలు అయిపోయిన మరుసటి రోజు అంటే మే 14న కారంపూడి ఘటన జరిగింది. అక్కడ టీడీపీ అకృత్యాలకు ఎస్సీ కుటుంబంలోని మహిళలు ఇబ్బంది పడ్డారు. వాళ్లను పరామర్శించడానికి డీఎస్పీ అనుమతి తీసుకుని ఎమ్మెల్యే వెళ్తే కారంపూడికి చేరుకోక మునుపే అడ్డగించారు. నారాయణస్వామి అనే సీఐని కనీసం చూసిన దాఖలాలు కూడా లేవు. మే 14న జరిగితే 9 రోజుల తర్వాత అంటే మే 23న ఆయనకేదో జరిగింది అన్నట్లుగా ఆ సీఐ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మీద హత్యాయత్నం కేసు పెట్టాడు. ఆ సీన్లో లేని వ్యక్తిపై ఈ కేసు బనాయించారు. మే 14న జరిగి ఉంటే మే 15న మెడికో లీగల్ కేసు ఎందుకు పెట్టలేదు? కేంద్ర ఎన్నికల సంఘం వేసిన సిట్ రిపోర్టులోనూ ఈ అంశం రాలేదు. ఈ రకంగా హత్యాయత్నం కేసులో ఒక మనిషిని ఇరికించారు. మే 13న ఎన్నికల సమయంలో పాల్వాయి గేట్ అనే పోలింగ్ కేంద్రం దగ్గర ఎమ్మెల్యే వెళ్లినప్పుడు జరిగిన ఘటన మీద మరో అక్రమ కేసు పెట్టారు. అక్కడ ఎస్సీ సామాజికవర్గం పోలింగ్ బూత్‌లోకి వెళ్లి ఓటు వేసే పరిస్థితి లేకుండా ఉన్నప్పుడు, ఎమ్మెల్యే ఆగ్రామానికి వెళ్లారు. అన్యాయం జరుగుతోందని చెప్పడం కోసం, అక్కడ పరిస్థితి బాగోలేదని, అన్యాయాన్ని చూశాడు కాబట్టే ఈవీఎంను పగలగొట్టాడు. ఈ విషయాన్ని కోర్టులు కూడా గుర్తించాయి కాబట్టే పిన్నెల్లికి బెయిల్ వచ్చింది.

- పల్నాడులో ఆధిపత్య పోరులో ఇద్దరు టీడీపీ వారు హత్యకు గురయ్యారు. ఇందులో హంతకులు టీడీపీ వారేనని ఎల్లో-మీడియా కూడా రాసింది. హత్య జరిగిన ప్రాంతంలో (జేబీఆర్) జూలకంటి బ్రహ్మారెడ్డి అనే స్టిక్కర్ పేరు ఉన్న వాహనాలు కూడా కనిపించాయి. కానీ వైయస్సార్ సీపీ నేత పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన తమ్ముడిపై అక్రమ కేసులు పెట్టారు. హత్య సమయంలో ఉన్న ప్రత్యక్ష సాక్షి, ఆ జిల్లా ఎస్పీ ఇద్దరూ టీడీపీ వారే హతమార్చారని చెప్పారు. మరి అలాంటప్పుడు పిన్నెల్లి సోదరులపై ఎలా కేసులు పెడతారు?



డిజిటల్ కాపీ కోసం QR Code స్కాన్ చేయండి



## దళిత మాజీ ఎంపీ సురేష్‌పై దాష్టీకం

- 2024 సెప్టెంబర్ 4వ తేదీ అర్ధరాత్రి హైదరాబాద్‌కు వెళ్లి మాజీ పార్లమెంటు సభ్యుడైన ఒక దళిత నాయకుడ్ని అక్రమంగా అరెస్టు చేశారు. టీడీపీ కార్యాలయం కేసు జరిగి దాదాపు నాలుగేళ్లయింది. ఆ రోజు టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభి ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న వ్యక్తిని బోస్‌డీకే అని తిట్టాడు. దాని అర్థం లంజాకొడకా అని. నిజంగా ఆ మాదిరిగా తిడితే, అలాంటి మాటలు అన్న తర్వాత ఆ ముఖ్యమంత్రిని ప్రేమించే వారు, కడుపు మండిన వారు తెలుగుదేశం పార్టీ ఆఫీస్ వద్ద ధర్నాకు దిగారు. ధర్నా చేస్తున్న వారి మీద టీడీపీ వాళ్లు దాడులు చేశారు. ఆ దాడి జరిగిన సమయంలో, తొక్కిసలాటలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై కూడా రాళ్లు పడ్డాయి. సీసీ కెమెరాలు, ఇతర ఆధారాలు చూసి ఆ ఘటనలో ఉన్న వారందరికీ చట్ట ప్రకారం 41ఏ నోటీసులు ఇచ్చి నాటి ప్రభుత్వం అరెస్టు చేశారు. ఏడేళ్ల లోపు శిక్షా కాల పరిమితి ఉన్న కేసు కాబట్టి చట్ట ప్రకారం, నిబద్ధతతో వ్యవహరించాం. అప్పటి ఎంపీ నందిగం సురేష్ కానీ, విజయవాడ డిప్యూటీ మేయర్ భర్త కాని ఈ ఘటనలో లేరు. అయినా మూడేళ్ల తర్వాత దాన్ని తవ్వి అందులో ఉన్న వారిని భయపెట్టి, ప్రలోభ పెట్టి తప్పుడు స్టేట్మెంట్లతో అరెస్టు చేశారు.

## వంశీపై కక్ష సాధింపులు

- గన్నవరం టీడీపీ కార్యాలయంలో దాడి జరిగిందనే కేసులో వల్లభనేని వంశీపై తప్పుడు కేసులు పెట్టారు. సత్యవర్ధన్ అనే వ్యక్తి గన్నవరం టీడీపీ ఆఫీస్‌లో పని చేస్తున్నాడు. ఆ వ్యక్తి సాక్షాత్తూ తానే న్యాయమూర్తి సమక్షంలో వాంగ్మూలం ఇచ్చారు. వంశీ ఎలాంటి తప్పు చేయలేదని అందులో ఆయన చెప్పినప్పటికీ తప్పుడు కేసు బనాయించారు. 2023 ఫిబ్రవరి 19న మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంలో పట్టాభి అనే వ్యక్తితో వంశీని చంద్రబాబు బూతులు తిట్టించారు. మర్నాడు కూడా తిట్టించారు. మనుషులను వెంటబెట్టుకుని పట్టాభి ప్రదర్శనగా వైఎస్సార్‌సీపీ ఆఫీస్ వద్దకు చేరుకుని అక్కడ శీనయ్య అనే దళిత సర్పంచ్‌పై దాడి చేశారు. దీన్ని అడ్డుకునే ప్రయత్నం చేసిన గన్నవరం సీఐ కనకారావుపైనా వారు దాడి చేయడంతో ఆయన తల పగిలింది. ఘర్షణలో పోలీసులు ఇరువైపుల వారిపై కేసులు నమోదు చేశారు. వైఎస్సార్‌సీపీ ఆఫీస్‌పై దాడికి ప్రయత్నించిన టీడీపీ నేతలు మూడు ఫిర్యాదులు చేయడంతో పోలీసులు సుమోటోగా కేసులు నమోదు చేశారు. అయితే వాటిలో ఎక్కడా వంశీ పేరు లేదు. కారణం.. ఆ ఘటన జరిగినప్పుడు వంశీ అక్కడ లేరు. అది జరిగిన రెండు రోజుల తర్వాత సత్యవర్ధన్ ను పిలిపించి తెల్లకాగితంపై సంతకం తీసుకుని మరో ఫిర్యాదు ఇప్పించారు. దాని ఆధారంగా ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. అందులోనూ వంశీ పేరు లేదు. 2023 ఫిబ్రవరి 23న పోలీసులు సత్యవర్ధన్ నుంచి 161 స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. అందులోనూ వంశీ పేరు, ప్రసావన లేదు. 2024 జూలై 10న ఆ కేసును రీ ఓపెన్ చేశారు. టీడీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇదే సత్యవర్ధన్‌తో రెండోసారి 161 స్టేట్‌మెంట్ తీసుకున్నారు. అయితే అందులో కూడా తనను ఎవరూ దూషించలేదని, టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనలో వల్లభనేని వంశీ లేడని ఆయన స్పష్టంగా చెప్పాడు. అయినా ఈ కేసులో వంశీని 71వ నిందితుడిగా చేర్చి, ఎట్టి పరిస్థితుల్లో వంశీకి బెయిల్ రాకూడదని గన్నవరం టీడీపీ ఆఫీస్ ను తగలబెట్టే ప్రయత్నం చేశారని మరో తప్పుడు కేసు నమోదు చేశారు.





## విశ్వరూప్ కుమారుడిపై కక్ష



- మాజీ మంత్రి పినిపె విశ్వరూప్ కుమారుడు శ్రీకాంత్ ను పాత కేసులో తమిళనాడుకు వెళ్లి ఏపీ పోలీసులు అర్ధరాత్రి అరెస్టు చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లిలో రెండేళ్ల క్రితం జరిగిన ఓ హత్య కేసులో శ్రీకాంత్ ను అరెస్టు చేసినట్లు పోలీసులు చెప్పారు. అయితే, తాను ఓ డాక్టర్ నని, ప్రాణాలు పోయడమే తప్ప తీయడం తనకు చేతకాదని శ్రీకాంత్ వీడియో రిలీజ్ చేశారు. కేవలం మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రోద్బలంతో ఈ కేసును రీ ఓపెన్ చేశారు. అమలాపురం అల్లర్లలో విశ్వరూప్ నివాసం దగ్ధం కేసులో ఏ1గా ఉన్న మంత్రి సుభాష్.. కక్ష సాధింపు చర్యల్లో శ్రీకాంత్ ను అరెస్టు చేయించారు.

## పోసానిపైనా రెడ్ బుక్ దాష్టీకం



హైదరాబాద్‌లో పోసానిని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

- సినీ నటుడు పోసాని కృష్ణ మురళిపై రెడ్ బుక్ దాష్టీకం ప్రదర్శించారు. 24 రోజులపాటు జైళ్లు, కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పి ముప్పుతిప్పలు పెట్టారు. మొత్తంగా 17 కేసులు పోసానిపై బనాయించారు. ఎప్పుడో పదేళ్ల కిందట నంది అవార్డులపై మాట్లాడినందుకు, చంద్రబాబు, పవన్ కల్యాణ్,లోకేష్ పై కామెంట్స్ చేసినందుకు పోసానిపై కక్ష సాధింపు చర్యలకు దిగారు.

## కాకాణిపై అక్రమ కేసులు



- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిపై చంద్రబాబు ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించింది. రుస్తుం మైకా మైన్స్ కేసు ఎప్పుడో క్లోజ్ అయినా సరే.. ఇప్పుడు మైనింగ్ డీడీతో మళ్లీ ఫిర్యాదు చేయించారు. ఈ కేసులో ఏ1 తో సహా మరో ఇద్దరికి హైకోర్టు బెయిల్ కూడా ఇచ్చింది. ఏ4గా ఉన్న కాకాణికి కూడా బెయిల్ వస్తుందేమోనని నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు పెట్టారు. తప్పుడు కేసులు, తప్పుడు సెక్షన్లతో కాకాణిని అరెస్టు చేశారు.



- అగ్రిగోల్డ్ భూముల కేసు అంటూ మాజీ మంత్రి జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్ పై కూటమి ప్రభుత్వం కేసులు పెట్టింది. ఆగస్టు 13, 2024న రాజీవ్ ను అక్రమంగా అరెస్టు చేశారు

**10.05.2025న** నిన్న చిలకలూరిపేటలో విడుదల రజినితో అనుచితంగా ప్రవర్తించిన పోలీసులు





## కాపు సామాజికవర్గమే లక్ష్యంగా కుట్ర



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Home Department – Appeals – Criminal Justice - Crime No.77/2016 of Tuni Post – Offence U/s 146, 147, 153, 174(a) & (c) of Railway Act – Accused were Acquitted in C.C. No. 97/2021 by Hon'ble VII Additional Metropolitan Magistrate Court for Railways, Vijayawada by its judgment dated 01.05.2023 - Filing of Appeal - Permission accorded – Orders - Issued.

HOME (COURTS-B) DEPARTMENT

**G.O.RT.No. 852** **Dated: 02-06-2025**

**Read:**

From the Public Prosecutor, High Court of Andhra Pradesh, Amaravati, Lr.Opinion No. 58 of 2024, dated 19.03.2025

***

**ORDER:**

In the circumstances explained by the Senior Divisional Security Commissioner, R.P.F., S.C.Railways, Vijayawada and the Opinion of the Public Prosecutor, High Court of Andhra Pradesh, Amaravati in the reference read above, the Government after careful examination of the matter and in exercise of the powers conferred under section 419 of the Bharatiya Nagarik Suraksha Sanhita, 2023 (Act No.46 of 2023), hereby direct the Public Prosecutor, High Court of Andhra Pradesh, Amaravati, to prefer an appeal before the Hon'ble High Court of Andhra Pradesh against the acquittal judgment passed by the Hon'ble VII Additional Metropolitan Magistrate Court for Railways, Vijayawada in C.C. No. 97/2021, dated 01.05.2023 along with delay condonation petition and duly specifying the reasons for delay to avoid further legal complications in the matter.

2. The Public Prosecutor, High Court of Andhra Pradesh, Amaravati, shall take necessary action in the matter.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

KUMAR VISHWAJEET
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Public Prosecutor, High Court of Andhra Pradesh, Amaravati.
Copy to:
The Sr.Divisional Security Commissioner,
R.P.F., S.C..Railways, Vijayawada, for information.
The PS to Minister (Home).
The PS to the Principal Secretary (Home).
The Law (C ) Department.
SF/SC ((2784653).

//FORWARDED:: BY ORDER//

SECTION OFFICER

రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం కాపులను మరోసారి లక్ష్యంగా చేసుకుంది. కాపు రిజర్వేషన్ల వ్యవహారంలో కాపులు 2016లో చేపట్టిన ఆందోళనలపై అప్పట్లో కేసులు పెట్టిన తెలుగుదేశం ప్రభుత్వం , ఇప్పుడు మరోసారి ఆ ఉద్యమకారులను జైలు పాల్జేయడానికి ప్రయత్నించి విమర్శలు రావడంతో తోక ముడిచింది. కాపులను ఓబీసీల్లో చేర్చాలన్న డిమాండ్‌తో ఆందోళన చేపట్టినందుకు మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంతో సహా పలువురు కాపులపై అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 2016లో కేసులు నమోదు చేసింది. మొత్తం 329 కేసులు పెట్టింది. ఇందులో పలు కేసులను ఆ తర్వాత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఉపసంహరించింది. మరికొన్ని కేసులపై విచారణ జరిపిన విజయవాడ రైల్వే కోర్టు ముద్రగడ పద్మనాభంతోపాటు 41 మందిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ తీర్పుపై హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయాలని చంద్రబాబు సర్కారు నిర్ణయించింది. ఆ తర్వాత విమర్శలు రావడంతో వెనక్కి తగ్గింది.

## ఛానళ్ల ప్రసారాల నిలిపివేత

- శాసన మండలి సాక్షిగా మంత్రి నారా లోకేష్ ఘోర వైఫల్యాలను ప్రజలు ప్రత్యక్షంగా చూస్తుంటే ఆయనకు కోపమొచ్చింది. రెడ్ బుక్ రాజ్యాంగం బయటకు తీసి ప్రముఖ టీవీ ఛానళ్లకు చట్టసభల ప్రత్యక్ష ప్రసారాలను నిలిపేశారు. ప్రముఖ ఛానళ్లు సహా ప్రజలందరూ వీక్షించే ఐ అండ్ పీఆర్ యూట్యూబ్ ఛానల్లోనూ ప్రసారాలను కట్ చేశారు. సాక్షి టీవీ, ఎన్టీవీ, టీవీ9, 10టీవీలకు మండలి సమావేశాల లైవ్ ఫీడ్ ను ఆపించేశారు. తీవ్ర విమర్శలు రావడంతో లైవ్ ను పునరుద్ధరించారు. అంతకు ముందు కూడా మీడియా ఛానళ్లను కేబుల్ ప్రసారాల్లోనూ, ఏపీ ఫైబర్ నెట్లోనూ ఆపించారు.

- ఐఏఎస్, ఐపీఎస్ లను జైల్లో పెట్టడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే లేదు. కానీ కూటమి ప్రభుత్వం అధికారులపై రెడ్ బుక్ రాజ్యాంగం ప్రయోగించింది. డీజీ స్థాయి ఆఫీసర్, ఐపీఎస్ పీఎస్ఆర్ ఆంజనేయులుపై కక్షగట్టింది. జత్వానీ కేసు అని, ఏపీపీఎస్సీ ప్రశ్న పత్రాల కేసు అని వేధించారు. కేసులు

## ఐఏఎస్, ఐపీఎస్‌లపై వేధింపులు

నమోదు చేసి అరెస్టు చేసి జైల్లో పెట్టారు.

- డీజీ స్థాయి అధికారి దళిత ఐపీఎస్ సునీల్ కుమార్ పై విదేశాలకు అనుమతి లేకుండా వెళ్లాడంటూ ఒక కేసు, రఘురామ కస్టోడియల్ టార్చర్ అంటూ మరో కేసు బనాయించారు. ఏకంగా సస్పెండ్ చేసి హరాస్ చేస్తున్నారు.
- మరో దళిత ఐపీఎస్ ఎన్.సంజయ్ అడిషనల్ డీజీ స్థాయి అధికారి. సస్పెండె చేసి, హరాస్ చేస్తున్నారు. నిధుల దుర్వినియోగం, అవినీతి అంటూ అక్రమ కేసులు పెట్టారు.
- ఏఎస్పీ విజయ్ పాల్ పైనా తప్పుడు కేసులతో వేధిస్తున్నారు. అరెస్టు చేసి, హరాస్మెంట్ చేశారు.
- ఐజీ స్థాయి ఐపీఎస్ అధికారి కాంతిరానా టాటా, సీనియర్



పీఎస్ఆర్ ఆంజనేయులు



ఐపీఎస్ సునీల్ కుమార్



ఐపీఎస్ ఎన్.సంజయ్



ఐపీఎస్ రిషాంత్ రెడ్డి



కాంతిరానా టాటా



విశాల్ గున్నీ



ఐపీఎస్ రఘురామిరెడ్డి



ఏఎస్పీ విజయ్ పాల్

ఐపీఎస్ విశాల్ గున్నీ ఇద్దరినీ జత్వానీ పేరు చెప్పి అక్రమంగా సస్పెండ్ చేశారు. హరాస్ చేస్తున్నారు.

- ఐపీఎస్, ఎస్పీ జాషువాపై కేసులు పెట్టి హరాస్మెంట్ చేస్తున్నారు.
- ఐపీఎస్ రఘురామిరెడ్డి (ఐజీ), ఐపీఎస్ రిషాంత్ రెడ్డి (ఎస్పీ) లకు పోస్టింగులు ఇవ్వకుండా వేధిస్తోంది. దాదాపు 199 మంది పోలీసు అధికారులకు కూటమి ప్రభుత్వం పోస్టింగ్‌లు ఇవ్వకుండా వీఆర్‌లో పెట్టింది.



# ఎలాగైనా జైలుకు పంపాలి
# అందుకోసం దొంగ కేసులు పెట్టాలి

**ఇదే ఎజెండాతో సాగుతున్న కూటమి సర్కారు వైయస్సార్ సీపీలో కీలక నేతలైన సజ్జల రామకృష్ణా రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్ది రెడ్డి మిధున్ రెడ్డి తదితర నాయకులను ఏదో కేసులో ఇరికించేందుకు శతవిధాలా ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో నిరాధార ఆరోపణలు చేసి పలుమార్లు భంగపడింది. అయినా తప్పుడు కేసులు బనాయింపులు మాత్రం ఆపడం లేదు. మరోవైపు ప్రభుత్వ ఆఫీసుల్లో ఫైల్స్ దహనమైతే వాటిని వైయస్సార్ సీపీ నేతలకు అంట గట్టేందుకు ప్రయత్నించి విఫలమైంది. వాటిలో కొన్ని..**

## మదనపల్లి ఫైల్స్ 21 జులై 2024

- మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో 2024 జులై 21వ తేదా రాత్రి పలు ఫైళ్లు, పత్రాలు దగ్ధమయ్యాయి. అగ్ని ప్రమాదం గురించి తెలియగానే, హుటాహుటిన ఏకంగా నాటి డీజీపీ ద్వారకా తిరమలరావు, అప్పటి సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ ను సీఎం చంద్రబాబు హెలికాప్టర్ లో పంపడం ప్రతిఒక్కరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఆ కేసులో ఇరికించ డానిక సీఎం చంద్రబుబు చేసిన కుట్ర అంతా ఇంతా కాదు. ప్రాథమిక దర్యాప్తు కూడా పూర్తి కాక ముందే, డీజీపీ మీడియా ముందుకు వచ్చి కుట్ర కోణం ఉందని చెప్పారు.
- పెద్దిరెడ్డికి చెందిన భూములతో ముడిపడిన ఫైల్స్ ఈ కార్యాలయంలో ఉన్నాయని, అగ్ని ప్రమాదం వెనక పెద్దిరెడ్డి హతం ఉందంటూ ఎల్లో పత్రికలు అడ్డగోలు రాతలు రాశాయి. ఎల్లో చానళ్లూ ఊదరగొట్టాయి. ఎన్నికల అఫిడవిట్ లో పేర్కొన్న ఆస్తులు కాకుండా రాష్ట్రంలో మరెక్కడా తనకు ఆస్తులు లేవని పెద్దిరెడ్డి స్పష్టం చేశారు. కేసును సీ ఐ డీ కి అప్పగించినా తనకు ఎటువంటి అభ్యంతరం లేదని ప్రకటించారు. అయితే మదనపల్లి ఇన్సిడెంట్ ఏంటని అధికారుల్ని అడిగితే షార్ట్ సర్క్యూట్




అన్నారని, తమాషాలు ఆడుతుంటే తానే ఇద్దరు అధికారులను హెలికాప్టర్ ఇచ్చి పంపించానని చెప్పి చంద్రబాబు అడ్డంగా దొరికి పోయారు. అది ప్రమాదమేనని ఇంటిలిజెన్స్ అధికారులు వెల్లడించినా.. వారిపై ఒత్తిడి తెచ్చి అక్రమ కేసులు బనాయించేలా చంద్రబాబు పురిగొల్పారు.

---

## ధవళేశ్వరంలో పోలవరం పత్రాల దహనం (17 ఆగస్ట్, 2024)

తూర్పుగోదావరి జిల్లా ధవళేశ్వరంలోని పోలవరం ప్రాజెక్టు పరిపాలనా కార్యాలయానికి సంబంధించి కొన్ని పత్రాలు దహనం అయ్యాయి. కార్యాలయం గేటు బయట సిబ్బంది దహనం చేశారు. పోలవరం ప్రధాన కాలువ భూ సేకరణ విభాగానికి చెందిన పత్రాలనే సిబ్బంది కాల్చి వేశారంటూ ఈనాడు, ఆంధ్రజ్యోతి, ఎల్లో చానళ్లు దుష్ప్రచారాలు చేశాయి. నిరుపయోగమైన జిరాక్స్ కాపీలను మాత్రమే కాల్చివేశామని, వాటిలో ఉపయోగపడే ఫైల్ ఒక్కటీ లేదని సబ్ కలెక్టర్ జ్యోతి వివరణ ఇచ్చారు. వాస్తవం ఏంటంటే పోలవరం ప్రాజెక్టులో చంద్రబాబు వైఫల్యాలను నిపుణుల కమిటీ నివేదిక బట్ట బయలు చేయడంతో డైవర్షన్ కోసం పోలవరం ప్రాజెక్టు పత్రాలను చంద్రబాబు తగలబెట్టించారు. ఇదే తరహాలో గుంటూరు, విజయవాడ, తిరుపతిలో కూడా అగ్నిప్రమాదాలు జరిగితే వాటితో చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ నడిపారు.



## బుగ్గమఠం భూముల వివాదంలో పెద్దిరెడ్డికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట

బుగ్గమఠం భూముల వివాదంపై వైకాపా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సుప్రీంకోర్టులో స్వల్ప ఊరట లభించింది. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన సుప్రీంకోర్టు తదుపరి విచారణ వరకు యథాతథ స్థితిని కొనసాగించాలని పేర్కొంది. బుగ్గమఠానికి చెందిన 3.88 ఎకరాల ఆక్రమిత భూమిని ఖాళీ చేయాలంటూ మఠం కార్యనిర్వహణ అధికారి (అసిస్టెంట్ కమిషనర్) జారీ చేసిన ఆదేశాలపై అభ్యంతరం ఉంటే దేవాదాయ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మే 22న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయగా, జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం జూన్ 2న విచారణ జరిపింది. పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ, రాష్ట్ర ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం ధర్మాసనం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేస్తూ వారం రోజుల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించగా, దానిపై బదులు ఇవ్వడానికి పిటిషనర్‌కు మరో వారం గడువు ఇస్తూ విచారణను వాయిదా వేసింది.

## సుప్రీంలో మిధున్ రెడ్డికి ఊరట

మరో వైపు మద్యం కేసులో ఎంపీ మిధున్ రెడ్డిని ఇరికించేందుకూ చేస్తున్న కుట్రలు బెడిసికొడుతున్నాయి. ఆధారాలు లేకుండా అరెస్టులా..? అంటూ సుప్రీంకోర్టు ఆక్షేపించింది. మద్యం కేసులో ప్రభుత్వ యంత్రాంగం తీరుపై 'సుప్రీం' విస్మయం వ్యక్తం చేసింది. పోలీసులు తమ విచక్షణాధికారాన్ని జాగ్రత్తగా వాడాలని హితవు పలికింది. ఎంపీ మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్‌ను కొట్టివేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు రద్దు చేసింది. హైకోర్టు తీర్పును చూస్తే.. ఆధారాలు పూర్తిస్థాయిలో పరిశీలించలేదని స్పష్టమవుతోందని వ్యాఖ్యానించింది. తిరిగి విచారించి 4 వారాల్లో నిర్ణయం వెలువరించాలని హైకోర్టుకు స్పష్టం చేసింది. నిర్ణయం వెలువరించేంత వరకు మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయొద్దని ఏసీబీకి ఆదేశించింది.

## సజ్జల రామకృష్ణారెడ్డి పై అక్రమ కేసులు

- ప్రభుత్వ మాజీ సలహాదారు, వైయస్సార్ సీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పై కూటమి సర్కారు పలు అక్రమ కేసులు బనాయించింది. మంగళగిరి టీడీపీ కార్యాయలంపై దాడి వ్యవహారంలో ఆయన పేరును 120వ నిందితుడిగా చేర్చింది. ఈ కేసులో ఆయన విచారణకు సైతం హాజరయ్యారు.
- వైఎస్సార్ జిల్లా కడప నగరానికి సమీపంలోని చింతకొమ్మదిన్నె రెవెన్యూ పరిధిలో 63 ఎకరాల అటవీ భూముల్ని సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన బంధువులు ఆక్రమించారంటూ కూటమి ప్రభుత్వం తప్పుడు కేసులు నమోదు చేసింది. 20 ఏళ్లుగా సజ్జల కుటుంబం ఆధీనంలో ఉన్న భూములను ఇప్పుడు అటవీ భూములంటూ అధికారులపై ఒత్తిడి తెచ్చి ప్రభుత్వం తప్పుడు నివేదికలను సృష్టిస్తోంది.

## ఒక్కటీ రుజువు చేయలేకపోయారు

- 'విమానాశ్రయ సిబ్బందిపై చేయి చేసుకున్నారన్న ఆరోపణ నుంచి అటవీ భూమిని ఆక్రమించాననడం వరకు.. పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి, రామచంద్రారెడ్డిలపై చేసిన ఏ ఒక్క ఆరోపణను కూడా చంద్రబాబు రుజువు చేయలేకపోయారు. ఏపీలో మద్యం కుంభకోణం మొదట రూ.50 వేల కోట్లు అని.. తర్వాత రూ.30 వేల కోట్లు.. ఆపై రూ.10 వేల కోట్లు అంటూ ప్రచారం చేసిన కూటమి సర్కార్.. తాజాగా రూ.3 వేల కోట్లు అంటోంది.. ఇది మరో కొత్త నాటకం.
- ఢిల్లీలో ప్రభుత్వ దుకాణాలను ప్రైవేటుపరం చేయడంతో స్కాం జరిగిందనే ఆరోపణలు వచ్చా యి. ఏపీలో ప్రైవేటు దుకాణాలను ప్రభుత్వమే తీసుకుని నిర్వహించింది. ఇందులో స్కాం ఏముం ది? 'మదనపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఫైల్స్ దగ్ధం ఘటనలో పెద్దిరెడ్డి కుటుంబంపై బురదచల్లారు. ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న గౌతమ్ తేజ్ అనే ఉద్యోగిని అరెస్ట్ చేశారు. గౌతమ్ తేజ్ కు చేసిన సత్యశోధన పరీక్షలోనూ కుట్ర, నేరం నిరూ పితం కాలేదు. మైనింగ్‌లో గత ప్రభుత్వం రూ.వేల కోట్లు దోచేసిందంటూ ఆరోపణలు చేసి 2 నెలల పాటు మైనింగ్ కార్యాలయాలను సీజ్ చేశారు. చివరికి ఏమీ తేల్చలేకపోయారు. వందలాది మైన్లలో అక్రమాలు అన్నారు, ఒక్కదాంట్లో కూడా తప్పు జరిగినట్లు తేల్చలేకపోయారు? ఎర్రచందనం అక్రమ రవాణాతో పెద్దిరెడ్డి కుటుంబానికి సంబంధం ఉందంటూ ఓ మంత్రి, 75.76 ఎకరాల అటవీ భూమి కబ్జా చేశామని ఎల్లో మీడియా ఆరోపణలు చేసింది. ఈ భూమిపై తాజాగా కలెక్టర్ నివేదిక ఇచ్చారు. ఆ 75.76 ఎకరాలు పెద్దిరెడ్డిదేనని తేలింది.



**తమవారికి దోచిపెట్టింది ఎవరు?**

2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో కేవలం నాలుగు డిస్టిలరీల నుంచే ఏకంగా 53.21 శాతం మద్యం కొన్నారు. సి-టెల్ అనే సాఫ్ట్ వేర్‌ను ప్రవేశ పెట్టి మరీ దందా సాగించారు. ఆ విషయా-న్ని ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం నియమించిన సిట్ నివేదికే వెల్లడించింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కేవలం కొన్ని డిస్టిలరీలకే ప్రయోజనం కలిగించలేదు. లోపభూయిష్టమైన సి-టెల్‌సాఫ్ట్ వేర్‌ను తొలగించింది. సగటున ప్రతి డిస్టిలరీకీ 5 శాతం నుంచి 10% ఆర్డర్లు వచ్చేలా పారదర్శకంగా వ్యవహరించింది.

**'ప్రివిలేజ్'గా సిండికేట్‌తో ఖజానాకు గండి కొట్టింది ఎవరు?**

మద్యం దుకాణాలు, బార్ల పై ప్రివిలేజ్ ఫీజు ప్రభుత్వానికి ఆదాయ వనరు. ఆ ఫీజును కాకుండా రద్దు చేస్తే ఖజానాకు గండి పడుతుంది. సీఎం హోదాలో నోట్ ఫైళ్ల పై సంతకాల సాక్షిగా

# పక్కా ఆధారాలతో చంద్రబాబుపై మద్యం కేసు

## తప్పించుకొనేందుకు వైయస్సార్ సీపీ పై అక్రమ కేసులు

ఆ నిర్వాకం చంద్రబాబుదే. మంత్రివర్గాన్ని బురిడీ కొట్టిస్తూ 2015లో రెండు చీకటి జీవోలతో ప్రివిలేజ్ పన్నును రద్దు చేశారు చంద్రబాబు. తద్వారా టీడీపీ సిండికేట్ ఆధ్వర్యంలోని మద్యం దుకాణాలు, బార్ల యజమానులకు అడ్డగోలుగా ప్రయోజనం కలిగించారు. ఇలా నాలుగేళ్లలోనే రూ.5 వేల కోట్లు కొల్ల గొట్టారు. 'కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్'(కాగ్) ఆధ్వర్యంలో స్వతంత్రంగా విధులు నిర్వర్తించే ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కూడా దీనిని స్పష్టం చేసింది. 2023లో కేసు నమోదు చేసిన సీఐడీ పూర్తి ఆధారాలతో అవినీతి నిగ్గు తేల్చి చంద్రబాబు ముఠాపై ఐపీసీ సెక్షన్లు: 166, 167, 409, 120(బి) రెడ్ విత్ 34, అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్లు: 13(1),(డి), రెడ్ విత్ 13(2) కింద సీఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

**అబద్ధపు వాంగ్మూలాలు ఇవ్వాలంటూ బెదిరింపులు**

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మద్యం విధానంలో అసలు ఎలాంటి అవకతవకలు జరగనే లేదు. కొత్త డిస్టిలరీలకు అనుమతి ఇవ్వలేదు. ప్రైవేటు మద్యం దుకాణాలను తొలగించారు. పర్మిట్ రూమ్‌లను రద్దు చేశారు. బెల్ట్ దుకాణాలు తొలగించారు. ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏర్పాటు చేసి దుకాణాల సంఖ్యను తగ్గించారు. ఇలా అవినీతికి కారణమయ్యే అన్ని మూలాలను సమూలంగా రూపుమాపారు. అయినా సరే చంద్రబాబు ప్రభుత్వం ప్రస్తుతం అక్రమ కేసు నమోదు చేయడం కేవలం రెడ్‌బుక్ కుట్రే . డిస్టిలరీల నుంచి కమీషన్లు వసూలు చేశారు అంటూ చంద్రబాబు ప్రభుత్వం

### సంతకం సాక్షిగా.. మద్యంలో ముడుపులు!

**నోట్ ఫైళ్లపై చంద్రబాబు, కొల్లు రవీంద్ర సంతకాలు వెలుగులోకి**

అడ్డగోలుగా మద్యం దుకాణాలు, బార్ల ప్రివిలేజ్ ఫీజులు రద్దు

ప్రభుత్వ ఖజానాకు రూ.1,299.64 కోట్లు నష్టం

ఆర్థిక శాఖ అనుమతి, ఆమోదం లేకుండా తతంగం

కేబినెట్ భేటీ ముగిశాక గుట్టుగా చీకటి జీవోలు జారీ

టీడీపీ సర్కారు తీరును తప్పుబట్టిన ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్

ఇన్నాళ్లూ మా బాబుకు ఏమీ తెలియదంటూ బుకాయించిన ఎల్లో గ్యాంగ్

సాక్షి, అమరావతి: మద్యం కుంభకోణం ద్వారా అస్మదీయ కంపెనీలకు అడ్డగోలుగా ప్రయోజనం కల్పించిన మాజీ సీఎం చంద్రబాబు నిర్వాకాలు సంతకాలు సాక్షిగా బహిర్గతమయ్యాయి. ఇన్నాళ్లూ ఆయనకు ఏమీ తెలియదంటూ బుకాయించిన టీడీపీ నేతలు, ఎల్లో మీడియా వాదనలో ఏమాత్రం నిజం లేదని నోట్‌ఫైళ్లే సాక్షిగా తేటతెల్లమైంది. మద్యం కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ అంతా చంద్రబాబేనని, గుట్టు చప్పుడు కాకుండా ఈ కుంభకోణానికి పాల్పడ్డారని నిరూపించే

మిగతా 7వ పేజీలో ▶



మద్యం దుకాణాలు, బార్లపై ప్రివిలేజ్ ఫీజు రద్దు చేయాలని రూపొందించిన ఫైల్‌పై చంద్రబాబు, కొల్లు రవీంద్ర చేసిన డిజిటల్ సంతకాలు

To
The Commissioner of Printing and Stationery and Stores Purchase, Hyderabad(He is requested to furnish 200 copies to Governmen[t] and 500 copies to the Commissioner of Prohibition & Excise, A.P,Hyderabad and 50 copies to Special Commissioner of Information and Public Relations, Hyderabad.)
The Commissioner of Prohibition and Excise, Andhra Pradesh, Hyderabad.
Copy to:
The PS to Principal Secretary to CM.
The PS to Minister for Excise and Prohibition
The PS to Spl. CS to Govt, Revenue Department.

ప్రివిలేజ్ ఫీజు రద్దు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వుల కాపీని నాటి సీఎం చంద్రబాబు ముఖ్య కార్యదర్శికి పంపినట్లు ఆధారం

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT
Rules – The Andhra Pradesh Excise (Grant of licence of selling by shop and conditions of licence) Rules, 2012 – Amendments – Orders – Issued.

REVENUE (EXCISE-II) DEPARTMENT

G.O.Ms.No.218 Dated:22.06.2015.
Read the following:

1. G.O.Ms. No.391, Rev (Ex.II) Dept, dated:18.06.2012
2. G.O.Ms. No.357, Rev (Ex.II) Dept, dated:22.06.2013
3. G.O.Ms. No.216, Rev (Ex.II) Dept, dated:22.06.2015
4. G.O.Ms. No.217, Rev (Ex.II) Dept, dated:22.06.2015
5. From the Commr.of Prohibition & Excise, A.P., Hyderabad, D.O.Lr.In Cr.No.999/2015/CPE/E3, Dated: 22.06.2015.

కేబినెట్ ఆమోదం లేకుండా మద్యం దుకాణాలపై ప్రివిలేజ్ ఫీజు రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో-218 కాపీ

Rule 10(a) : The licensee shall pa[y] a Privilege Fee @ 9% and Valu[e] Added Tax (VAT) thereon, on th[e] Sale Price of Indian Made Foreig[n] Liquor and Foreign Liquo[r] purchased from the Andhra Prades[h] Beverages Corporation Limite[d] when the cumulative value o[f] his/her purchases during th[e] licence year exceeds [six times] o[f] the annual Licence Fee.

Rule 10(2): The mode of levyin[g] licence fee is on the basis o[f] population [and other factors] a[s] notified by the Government fro[m] time to time. The rates a notified b[y] the Government from time to tim[e] are applicable at the time of issu[e] of 2B licence to one consumptio[n] enclosure including any contiguou[s] enclosure of the premises which i[s] licensed by the local authority fo[r] establishing a Hotel/Restaurant:

(4) In Rule10, -
(i) sub-rule (2) shall be omitted.

బార్లపై ప్రివిలేజ్ ఫీజు రద్దు చేస్తూ జీవోలో పేర్కొన్న అంశం

దుష్ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్రలు పన్నుతోంది. ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం ఎంతగా వేధిస్తున్నా డిస్టిలరీల ప్రతినిధులు అబద్ధపు వాంగ్మూలాలు ఇవ్వకపోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. కొందరిని సిట్ అధికారులు కిడ్నాప్ చేసి మరీ తప్పుడు వాంగ్మూలాలు ఇవ్వాలని పోలీసు శైలిలో హింసించారు. దానిపై డిస్టిలరీల యజమానులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో సిట్ కుట్ర బయటపడింది. రెడ్‌బుక్ కక్ష సాధింపుతోనే చంద్రబాబు ప్రభుత్వం అక్రమ కేసుతో వేధిస్తోందన్నది స్పష్టమైంది.





# నారా వారి లిక్కరు స్కాం

**టీడీపీ అడ్డగోలు మద్యం వ్యవహారాలపై మరో కేసు**

- తన హయాంలో కావాల్సిన కంపెనీలకు దోచిపెట్టిన చంద్రబాబు
- కావాల్సిన డిస్టిలరీలకు అడ్డగోలు అనుమతులు
- క్విడ్‌ప్రోకోలో భాగంగా ఎక్సైజ్ పాలసీనే మార్చేసిన నాటి ప్రభుత్వం
- రెండు బేవరేజ్‌లు, మూడు డిస్టలరీలకు లబ్ధి చేకూర్చేలా నిర్ణయాలు
- ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఏటా రూ.1,300 కోట్ల నష్టం
- ఏసీబీ కోర్టులో సీఐడీ పిటిషన్.. అనుమతించిన న్యాయస్థానం
- ఏ-1గా ఐఎస్ నరేష్, ఏ-2గా కొల్లు రవీంద్ర, ఏ-3గా చంద్రబాబు

13లో

బెవరేజస్ కార్పొరేషన్ పూర్వ ఎండీ వాసుదేవరెడ్డి, పూర్వ ఉద్యోగి సత్యప్రసాద్, అనూష తదితరులను సిట్ రోజుల తరబడి వేధించి, బాధించి అబద్ధపు వాంగ్మూలాలు ఇప్పించింది. డిస్టిలరీల ప్రతినిధులను బెంబేలెత్తించి లొంగదీసుకుంది. ఇక కేసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పేరుతో సిట్ అధికారులే వాంగ్మూలం రాసేసుకున్నారు. దానిపై సంతకం చేసేందుకు ఆయన నిరాకరించడం సిట్ కుట్రను బట్టబయలు చేసింది. ఇతర నిందితులు, సాక్షులు చెప్పని విషయాలను కూడా చెప్పినట్టు సిట్ అబద్దపు వాంగ్మూలాలు నమోదు చేస్తోంది.

ఏమాత్రం ఆధారాలు లేని ఒక ఫాల్స్ కేసును లిక్కర్ స్కాం పేరుతో కూటమి ప్రభుత్వం తెరమీదకు తెచ్చింది. ఈ కేసులో మాజీ ప్రభుత్వ ఐటీ సలహాదారు కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ప్రముఖ సిమెంట్ కం పెనీ వికాట్

డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలను అరెస్టు చేసి విచారణ పేరుతో తప్పుడు వాంగ్మూలాలు సృష్టించి ఇప్పుడు రిటైర్డ్ ప్రభుత్వాధికారులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయరెడ్డిలను అరెస్టు చేశారు.

## లిక్కర్ వ్యవహారంలో వాస్తవాలు

1. రాష్ట్రంలో ఒక్క డిస్టలరీకి కూడా వైయస్ జగన్ అనుమతి ఇవ్వ-లేదు. అత్యధిక డిస్టిలరీలకు అనుమతిచ్చింది చంద్ర బాబు సర్కారే. అలాగే ఒక్క కొత్త లిక్కర్ బ్రాండ్ కు కూడా జగన్ సర్కారు అనుమతి ఇవ్వలేదు. బూమ్ బూమ్ లు, ప్రెసిడెంట్ మెడల్స్ వంటి బ్రాండ్లు తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుదే.
2. మద్యం విధానంలో అక్రమ దందా సాగించే సిండికేట్ వ్యవస్థను 2019-24 మధ్య జగన్ సర్కారు పూర్తిగా ఎత్తివేసింది.
3. లిక్కర్ షాపుల నుంచి పూర్తిగా ప్రైవేటు వ్యక్తులను తొలగించింది. ప్రభుత్వ ఆధీనంలోనే అమ్మకాలు సాగించింది. 33 శాతం మద్యం దుకాణాలను తీసివేసింది. షాపుల సంఖ్యను 4,380 నుంచి 2,934కు తగ్గించింది.
4. మద్యం దుకాణాలకు అనుబంధంగా ఉన్న 43 వేల బెల్టు షాపులను, 4,380 పర్మిట్ రూమ్‌లను రద్దు చేసింది.
5. మద్యం ధరలను షాక్ కొట్టేలా పెంచింది. ఎక్సైజ్‌కు సంబంధించిన నేరాలకు పాల్పడితే శిక్షలను కఠినతరం చేసింది.
6. మద్యం విక్రయాల వేళలను కుదించింది. ప్రతి ఊరికి ఒక మహిళా పోలీసును నియమించింది. దీంతో మద్యం అమ్మకాలు బాగా తగ్గాయి.
7. మద్యం అమ్మకాలు పెరిగిన కొద్దీ డిస్టిలరీలకు లాభాలు పెరుగుతాయి. మరి ఏప్రభుత్వ హయాంలో మద్యం అమ్మకాలు పెరిగాయన్నది పరిశీలించాలి. గతంలో చంద్రబాబు హాయంలో 2014-19 మధ్య మద్యం అమ్మకాలు ఏటా భారీగా పెరిగాయి. 2019-24 మధ్య ఏటా గణనీయంగా తగ్గాయని ఎక్సైజ్ శాఖ రికార్డులే స్పష్టం చేస్తున్నాయి.
8. వైఎస్సార్‌సీపీ హయాంలో పారదర్శకంగా అమలు చేసిన మద్యం విధానంపై టీడీపీ సీసీఐకి 2021లో ఫిర్యాదు చేయించింది. బెవరేజెస్ కార్పొరేషన్ ద్వారా మద్యం కొనుగోళ్లలో అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొంది.
9. దీనిపై విచారించిన కాంపిటీటివ్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) 2022 సెప్టెంబరు 19న విస్పష్టమైన తీర్పు ప్రకటించింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ మద్యం విధానంలో ఎలాంటి అవకతవకలు జరగడం లేదని.. బెవరేజెస్ కార్పొరేషన్ ద్వారా మద్యం కొనుగోళ్ల విధానం పారదర్శకంగా ఉందని తన తీర్పులో స్పష్టం చేసింది.
10. 10.సీసీఐ తిరస్కరించిన ఆరోపణలతో ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం అక్రమ కేసు నమోదు చేయడం కేవలం రెడ్‌బుక్ కుట్రేనన్నది స్పష్టమవుతోంది.



- సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు, దాడులు, అక్రమ అరెస్టులు. ప్రశ్నిస్తున్న వారిపై చిత్రవిచిత్రంగా ఎక్కడెక్కడో కేసులు పెట్టి తిప్పడం. టీడీపీ నుంచి సైకో పోస్టులు పెడుతున్న పట్టించుకోకపోవడం. పోలీసులకు హైకోర్టు మొట్టికాయలు.
- ఇచ్చినహామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైయస్సార్ సీపీ సోషల్ మీడియా కార్యకర్తలపై కూటమి సర్కార్ కక్ష సాధింపులకు దిగింది. ఎవరు ప్రశ్నించినా వారిని అరెస్టు చేసింది. అక్రమకేసులు బనాయించింది.



## సోషల్ మీడియా కార్యకర్తలకు చిత్రహింసలు, అక్రమ కేసులు





- వర్రా రవీంద్రారెడ్డిపై 26 కేసులు, ఇంటూరి రవికిరణ్ పై 19 కేసులు, మునగాల హరీశ్వర్ రెడ్డిపై 19 కేసులు, బోడి వెంకటేశ్ పై 17 కేసులు, పెద్దిరెడ్డి సుధారాణిపై 17 కేసులు, దొడ్డా రాకేష్ గాంధీపై 16 కేసులు, బద్ధం అశోక్ రెడ్డిపై 15 కేసులు, సజ్జల భార్గవరెడ్డిపై 14 కేసులు నమోదు చేశారు. మొత్తంగా వైయస్సార్ సీపీకి చెందిన సుమారు 500 మంది-కిపైగా సోషల్ మీడియా యాక్టివిస్టులపై రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఫిర్యాదులు ఇప్పించి, వారిని అరెస్టులు చేసి ముప్పతిప్పలు పెడుతున్నారు.

### టీడీపీ ఆఫీసు నుంచే ఆపరేషన్

సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే వారిపై అణచివేత చర్యలకు టీడీపీ సెంట్రల్ ఆఫీస్ కేంద్రంగా మారింది. ఓ పద్ధతి ప్రకారం టీడీపీ ఆర్గనైజేషన్ ను తయారు చేసింది. ఇందులో భాగంగా వైయస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు, సోషల్ మీడియా యాక్టి విస్టులపై ఎవరు ఫిర్యాదు చేయాలి? ఎక్కడెక్కడ కంప్లయింట్లు చేయాలి? ఫిర్యాదుదారులు ఎవరో, ఏ పోలీస్ స్టేషన్లో కేసు పెట్టాలి? ఎప్పుడు అరెస్టు చేయాలి? ఎన్ని చోట్ల కేసులు పెట్టాలి? అనే ఎజెండాను రచించారు. కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం అంతా టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచే నడిపించారు.

### అరెస్టుల్లో అక్రమాలు, ఉల్లంఘనలు

పోలీసులు సోషల్ మీడియా కార్యకర్తలపై నమోదు చేసిన అన్ని కేసులూ 7 సంవత్సరాల శిక్షా కాలానికి తక్కువ ఉన్న నేరాలే. ఆ కేసులన్నింటిలో స్టేషన్ కు పిలిపించి 35(3) బీఎన్ఎస్ కింద నోటీసు జారీ చేసి వారి వివరణ తీసుకుని, వారు నేరం చేశారని నిర్ధారించుకున్న తర్వాత పోలీసులు వారిపై చార్జ్ షీట్ ఫైల్ చేయాలి. కానీ ప్రస్తుతం రాష్ట్రంలో పోలీసులు.. వారి మీద 111 బీఎన్ఎస్ కింద, 308 బీఎన్ఎస్ వంటి సంబంధం లేని సెక్షన్లు బనాయిస్తున్నారు.

### బెయిల్ రాకుండా కుయుక్తులు

అరెస్టయిన సోషల్ మీడియా కార్యకర్తలకు బెయిల్ రాకుండా అడ్డుకోవడానికి పోలీసు కస్టడీ పిటిషన్లు వంటివి వేసి వాటిలో చాలా వరకు కాలయాపన చేస్తున్నారు. వారిని ఎక్కువ కాలం జైళ్లలో ఉండే విధంగా పోలీసులు చర్యలకు పాల్పడ్డారు.

### థర్డ్ డిగ్రీ ప్రయోగం

తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ వంటి నగరాల్లో ఉన్న వాళ్లను అరెస్టు చేసి తీసుకొచ్చిన వారిని అనేక రోజులుగా వివిధ పోలీసు స్టేషన్లలో చిత్ర హింసలకు గురి చేశారు. కస్టోడియల్ టార్చర్ పెట్టారు.

### పీడీ యాక్ట్ కు సవరణల పేరుతో కక్ష సాధింపు

అసెంబ్లీ సాక్షిగా పీడీ యాక్ట్ కు సవరణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పీడీ యాక్ట్ ను సవరించడం ఎవరికీ అభ్యంతరం లేదు. కానీ ఇందులో సైబర్ నేరాలను చేర్చారు. సైబర్ నేరం అంటే ఆన్ లైన్ లో చేసే మోసాలు, కుట్రలు, దగాలు. సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అది సైబర్ నేరంగా పరిగణించడం అనేది సైబర్ లాస్ లో ఎక్కడా డిఫైన్ చేయలేదు. అయినా సోషల్ మీడియా యాక్టివిస్టులను సైబర్ నేరస్తులుగా పరిగణించి పీడీ చట్టం ప్రయోగించేలా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందంటే ఇంతకంటే దుర్మార్గం ఎక్కడైనా ఉంటుందా?



## సోషల్ మీడియా కార్యకర్తలపై దాష్టీకం

- ఇంటూరి రవికిరణ్ పోస్టుల్లో వ్యంగ్యమే తప్ప అశ్లీలత లేదు. ఆయన తన పోస్ట్‌ల్లో వ్యంగ్యమైన భాష, చిత్రాలతో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటారు. కానీ, అలా ప్రశ్నించినందుకు ఆయనపై రాష్ట్ర వ్యాప్తంగా 20 కేసులు పెట్టి వేధిస్తున్నారు. తను హృద్రోగి అని తెలిసినా, కాలికి ఆపరేషన్ జరిగి ఉన్నా, వైద్యులు విశ్రాంతి అవసరం అని చెబుతున్నా పోలీసులు పట్టించుకోలేదు. కౌంటింగ్ రోజున ఈవీఎం బ్యాటరీ 99 శాతం ఎలా ఉందని ప్రశ్నిస్తూ ఈవీఎంలను హ్యాక్ చేయొచ్చని ఎలన్ మస్క్ చేసిన పోస్టింగ్‌కు ముడిపెడుతూ ఇంటూరి చేసిన వ్యంగ్య పోస్టుపై అక్రమ కేసు పెట్టారు. రాజకీయ అక్రమ సంబంధాలు అంటూ చంద్రబాబు పాత్రులపై విమర్శించిన పోస్టు, డైవర్షన్ పాలిటిక్స్ పై మరో పోస్టు.. ఇలా ప్రభుత్వాన్ని వ్యంగ్యమైన భాషతో చంద్రబాబు ఫొటోలతోనే ప్రశ్నించడంతో జీర్ణించుకోలేక రవికిరణ్ పై దాష్టీకానికి తెగబడ్డారు.
- యగ్నేశ్ అనే విద్యార్థిని రెండేళ్ల క్రితం ఒక యూట్యూబర్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పడమే నేరం అన్నట్టు అర్ధరాత్రి దొంగ మాదిరిగా పట్టుకొచ్చి వేధించారు.
- పులి సాగర్ అనే రాజమండ్రికి చెందిన బీఎస్సీ బీఈడీ చదివిన దళిత విద్యావంతుడిని అరెస్ట్ చేయించి జైల్లో అర్ధనగ్నంగా నిలబెట్టి కొట్టడం, దారుణమైన పదజాలంతో దూషించడం, చంపుతామని బెదిరించే హక్కు సీఐకి ఎవరిచ్చారు?



- పెద్దిరెడ్డి సుధారాణి అనే వివాహిత మీద ఇప్పటికే 14 కేసులు పెట్టి దారుణంగా కొట్టి హింసించారు. ఏ పాపం తెలియని తన భర్తను కూడా ఏం సంబంధం లేకపోయినా అక్రమ కేసులు బనాయించి వేధిస్తున్నారు. బిడ్డలకు తల్లిదండ్రులను దూరం చేసి వేధిస్తున్నారు.



### టీడీపీ వాళ్ల పోస్టులు కనపడవా?

- నిజానికి టీడీపీ అధికారిక ఎక్స్ అకౌంట్ లో, బుడమేరు బుద్దోడు, శివుడు, మిస్టర్ యష్, అనే అకౌంట్ల నుంచి టీడీపీ, జనసేన కార్యకర్తలు అత్యంత అసభ్యకరంగా వైయస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌పై, పార్టీ మహిళా నాయకులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలపై పెట్టిన మార్ఫింగ్ పోస్టులు ఉన్నాయి. సీఎంగా ఉన్నప్పుడు ఎన్నికల ప్రచారంలో ఉన్న వైఎస్ జగన్‌పై దాడి జరిగితే దానిని కూడా వదలకుండా ఏకంగా టీడీపీ ఎక్స్ ఖాతా నుంచి అసభ్యకరమైన మార్ఫింగ్ పోస్టులు పెట్టారు.
- ఇంకా వైయస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపై కూటమి గుండాలు దాడులు చేసి హతమారిస్తే వారిని పరామర్శించడానికి ప్రతిపక్ష నాయకుడు వెళ్లడం కూడా తప్పే అన్నట్టు దారుణమైన భాషతో మార్ఫింగులు చేసిన పోస్టులు నేరుగా టీడీపీ ఖాతా నుంచే పోస్టు చేయడాన్ని సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, పవన్ కళ్యాణ్ సమర్థించుకున్నారు.



సోషల్ మీడియా యాక్టివిస్ట్ కృష్ణవేణిని కోర్టుకు తరలిస్తున్న పోలీసులు

- సోషల్ మీడియా యాక్టివిస్ట్ కృష్ణవేణిపైనా వేధింపులు రెడ్ బుక్ అక్రమ కేసుల్లో భాగంగా 2025 ఏప్రిల్ 17న సోషల్ మీడియా యాక్టివిస్ట్ పాలేటి కృష్ణవేణిని పల్నాడు జిలా దాచేపల్లి పోలీసులు అరెస్టు చేశారు. దుర్గారావు అనే టీడీపీ నేత ఫిర్యాదు మేరకు ఆమెను హైదరాబాద్ లో అదుపులోకి తీసుకుని 17వ తేదీ రాత్రి దాచేపల్లి పోలీస్ స్టేషన్ లో ఉంచారు. పలు పత్రాలపై ఆమెతో బలవంతంగా సంతకాలు చేయించుకున్నారు. 18న అరెస్టు చూపి వైద్య పరీక్షలు అనంతరం న్యాయమూర్తి ముందు హాజరుపరిచారు. ఆమెకు న్యాయమూర్తి రిమాండ్ విధించారు.






## బాధితుల పక్షాన నిలిచిన వైయస్ జగన్

కూటమి ప్రభుత్వ దుర్మార్గాలపై రాష్ట్రంలో తీవ్ర అలజడి రేగిన నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఒక లీగల్ టీమ్ ను, కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. దాని ద్వారా బాధితులు, వారి కుటుంబ సభ్యులు ఎప్పుడు ఫోన్ చేసినా అందుబాటులో ఉండి కావాల్సిన సహాయం అందించేలా చర్యలు తీసుకున్నారు. అరెస్టయిన సోషల్ మీడియా యాక్టివిస్టులకు రాత్రింబవళ్లు న్యాయ సహాయం అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏ కోర్టులో వారిని రిమాండ్ పెట్టినా అక్కడికి లీగల్ సెల్ టీమ్ చేరుకుని బాధితుల రిమాండ్ ను అడ్డుకోవడం, రిమాండ్ రిజెక్ట్ కాకపోతే బెయిల్ పిటిషన్లు దాఖలు చేయడం, వారికి స్థానిక వైయస్సార్ సీపీ నాయకుల సహకారంతో జామీన్లు ఇప్పించడం, దిగువ కోర్టుల్లో బెయిల్ కొట్టి వేస్తే దాన్ని పైకోర్టుల్లో ఛాలెంజ్ చేయడం, అక్కడ బెయిల్ తీసుకోవడానికి ప్రయత్నాలు చేసేలా చర్యలు తీసుకున్నారు. బాధితుల కుటుంబ సభ్యులను పిలిపించుకుని, వారితో స్వయంగా, ఫోన్లోనూ మాట్లాడి వారిలో మానసిక స్థైర్యాన్ని నింపుతున్నారు.





# సోషల్ మీడియా యాక్టివిస్టులపై అడ్డగోలుగా కేసులు

| S.No | Name | No.of cases |
|---|---|---|
| 1 | Varra Ravindra Reddy | 26 |
| 2 | Inturi Ravi Kiran | 19 |
| 3 | Munagala Harishwar Reddy | 19 |
| 4 | Bodi Venkatesh | 17 |
| 5 | Peddireddy Sudharani | 17 |
| 6 | Posani Krishna Murali | 16 |
| 7 | Dodda Rakesh Gandhi | 16 |
| 8 | Baddam Ashok Reddy | 15 |
| 9 | Sajjala Bhargav Reddy | 14 |
| 10 | Nakkina Shyam | 13 |
| 11 | P. Tirumala Krishna @ Jagan Krishna | 12 |
| 12 | Ustili Sanjeeva Reddy | 12 |
| 13 | Kurmaiahgari Hanumantha Reddy | 12 |
| 14 | Peddireddy Venkat Reddy | 12 |
| 15 | Kallam Harikrishna Reddy | 11 |
| 16 | Meka Venkata Ramireddy | 11 |
| 17 | Jinkala Ramanjineyulu | 11 |
| 18 | Alla Jagadeeswara Reddy | 11 |
| 19 | N. Balaji Reddy | 10 |
| 20 | Keesari Rajashaker Reddy | 10 |
| 21 | Pappula Venkatarami Reddy | 10 |
| 22 | Shaik John Mahaboob @ Janu | 10 |
| 23 | Baggu Jayaram | 10 |
| 24 | Sri Reddy | 11 |
| 25 | Arjun Reddy | 9 |
| 26 | Nemalidinne Venkata Ranga Reddy | 9 |
| 27 | Ramala Manvit Krishna Reddy | 9 |
| 28 | Paleti Krishnaveni | 9 |
| 29 | Sirigireddy Arjun Reddy | 9 |
| 30 | Suma Reddy | 9 |
| 31 | Khaja Baba Mohammad | 8 |
| 32 | Indukuri Srinivasa Raju | 8 |
| 33 | Pesala Shiva Sankar Reddy | 8 |
| 34 | Mudireddy Praveen Kumar Reddy | 8 |
| 35 | Mohammad Ismail | 8 |
| 36 | Venna Rajasekhar Reddy | 7 |
| 37 | M. Srinatha Reddy | 7 |
| 38 | Malaka Amarnath Reddy | 7 |
| 39 | Veera Reddy | 7 |
| 40 | Ramana Reddy Vizag @ Bosa Ramana | 6 |
| 41 | Tirupati Lokesh | 6 |
| 42 | Parvatha Sudhakar Reddy | 6 |
| 43 | Sabba Prabhavathi | 5 |
| 44 | Shaik Sayeed | 5 |
| 45 | Jai Reddy | 4 |
| 46 | Sannapaneni Venkata Rao Chowdary | 4 |
| 47 | A. Hari Prasad Reddy | 4 |
| 48 | Donthireddy Eswar Reddy | 4 |
| 49 | Pulicherla Suresh Reddy | 3 |
| 50 | Sheik Gous | 3 |
| 51 | Chaitanya Reddy | 3 |
| 52 | Vinod Admin | 3 |
| 53 | Donthireddy Amar Reddy | 2 |
| 54 | Settipalli Prabhakar Reddy | 2 |
| 55 | Durga Prasad | 2 |
| 56 | Venkateswaru | 2 |
| 57 | Manukonda Srikanth Reddy | 2 |
| 58 | Arlagadda Sowmya | 2 |
| 59 | Paluri Rajasekhar Reddy | 2 |
| 60 | Kapavarapu Venkata Ramana | 2 |
| 61 | Netala Nani | 5 |
| 62 | Paleti Rajkumar | 2 |
| 63 | Naveen | 2 |
| 64 | Suneel Kumar Kandavilli | 2 |
| 65 | Siva Satya Kumar Bhagavathula | 2 |
| 66 | Purna Sagar Dovvari | 2 |
| 67 | BhargavR(@The Ram_tweets) | 4 |
| 68 | Devendra Reddy (Deva) | 2 |
| 69 | Bharath (Public Mike) | 1 |
| 70 | Karri Vijaya Bhaskar | 1 |
| 71 | Kortipati Prem Kumar | 1 |
| 72 | Kondavarju Subrahmanyam | 1 |
| 73 | K. Sai Reddy | 1 |
| 74 | Guvada Hemeshva Rao | 1 |
| 75 | Gopilal | 1 |
| 76 | Saifulla | 1 |
| 77 | Avuthu Sridhar Reddy | 1 |
| 78 | Nagi Reddy | 1 |
| 79 | Chaitanya and Others | 1 |
| 80 | Thota Rajesh | 1 |
| 81 | Lakshmana Murthy | 1 |
| 82 | Jeswath Maddu | 1 |



| | | |
|---|---|---|
| 83 | Bedadala Syam Sundara Reddy | 1 |
| 84 | Kummarigunta Chiranjeevi | 1 |
| 85 | Palliboyina Kishore | 1 |
| 86 | Nani Bethampudi | 1 |
| 87 | Ghanta Murali Krishna | 1 |
| 88 | Sundar Kumar Gorrumuchu | 1 |
| 89 | Ram Gopal Varma (RGVzoomin) | 1 |
| 90 | Yelugondi Ravi Kiran@ George Reddy | 1 |
| 91 | "Mettu Siva Ramireddy | 1 |
| 92 | Pantham Taraka Ramu | 1 |
| 93 | Allajangi Yagnesh | 1 |
| 94 | Govada Hemeswara Rao | 1 |
| 95 | Shaik Gopilal | 1 |
| 96 | Vishwak Reddy | 1 |
| 97 | Khambampati Dinesh | 1 |
| 98 | Marujolla Madhusudhan Reddy | 1 |
| 99 | Shekuri Raju @ Abbayi Raju | 1 |
| 100 | Garla Dinesh | 1 |
| 101 | Mubarak Ahmad | 1 |
| 102 | Nekuri Raju | 1 |
| 103 | Palaparthi Gopi Krishna | 1 |
| 104 | Pasuluru Nagamuindra | 1 |
| 105 | Ayyub Khan Pathan | 1 |
| 106 | Venu Reddy | 1 |
| 107 | Lingam Jhon Benni | 1 |
| 108 | Gorentla Madhav | 1 |
| 109 | Pedarangauuagari Tadipatri Revathi | 1 |
| 110 | Mahesh Reddy Seelam | 1 |
| 111 | Bala Krishna Naik Ramavath | 1 |
| 112 | Mahesh | 1 |
| 113 | Gurrampati Devendar Reddy | 1 |
| 114 | Kamatam Mahesh | 1 |
| 115 | Patuluri Srinivasu | 1 |
| 116 | Niranjan | 1 |
| 117 | Sujan Kumar | 1 |
| 118 | Chapani Siva Ganesh | 1 |
| 119 | Vanapalli Shiva | 1 |
| 120 | Yanumula Srinivasu | 1 |
| 121 | Nirikshna Jems | 1 |
| 122 | Balisetti Kishore | 1 |
| 123 | Hari Prasad | 1 |
| 124 | Sai Arjun | 1 |
| 125 | Vasu Naidu | 1 |
| 126 | Tumma Babulu | 1 |
| 127 | Kranti Kumar | 1 |

| | | |
|---|---|---|
| 128 | Vivek Reddy | 1 |
| 129 | Adapa Suresh | 1 |
| 130 | Challa Sridhar Reddy | 1 |
| 131 | Bulagapamula Ramesh | 1 |
| 132 | Bolla Naresh | 1 |
| 133 | Md. Rawuf | 1 |
| 134 | Chinnu Shyam | 1 |
| 135 | Pagidimarri Anil Kumar | 1 |
| 136 | Balla Amar | 1 |
| 137 | Sayyad Azaz Ahamud | 1 |
| 138 | Nandra Sriramamurthy | 1 |
| 139 | Sk. Shakir | 1 |
| 140 | Vekaga Satyanarayana | 1 |
| 141 | Anumolu Parthasarathi | 1 |
| 142 | Goniguntla Narasimha Rao | 1 |
| 143 | Arjun Goueji Siddiuq | 1 |
| 144 | Parusu Mouli Shankar | 1 |
| 145 | Arjun Reddy | 1 |
| 146 | Sashu | 1 |
| 147 | Shameer | 1 |
| 148 | G. Ashok Reddy | 1 |
| 149 | Vijaya Bhaskar Reddy | 1 |
| 150 | Nagaruru Dhanujaya Reddy | 1 |
| 151 | Mega Amjad @ Kowlepalli Amjad | 1 |
| 152 | Shaik Khaja | 1 |
| 153 | Mahaboob Khan | 1 |
| 154 | Ramachandra Prasad Vidadala | 1 |
| 155 | Rama Koteswararao Damisetty | 1 |
| 156 | Jakkireddy Venkata Krishna Reddy | 1 |
| 157 | Munnangi Vivekananda Reddy | 1 |
| 158 | Tippala Vamsi Reddy | 1 |
| 159 | Vanka Gopiraj | 1 |
| 160 | P. Prasad | 1 |
| 161 | Jahesh | 1 |
| 162 | Venkata Subba Reddy, | 1 |
| 163 | Gurujala Uday Kumar Reddy | 1 |
| 164 | Puttapu Adarsh | 1 |
| 165 | Chinna Vasudeva Reddy | 1 |
| 166 | Srinivasu Uttarandhra | 1 |
| 167 | K.R.Bhaskar | 1 |
| 168 | Godata Surya Prakash | 1 |
| 169 | K.R.Surya | 1 |
| 170 | Srikanth Bhagi | 1 |
| 171 | Vishnu Vardhan Reddy | 1 |
| 172 | Kunduru Raja Sekhar Reddy | 1 |



| | | |
|---|---|---|
| 173 | Nagarjuna Reddy | 1 |
| 174 | Cheena Reddy | 1 |
| 175 | Vara Kumar | 1 |
| 176 | Raghava Reddy | 1 |
| 177 | Anam Narendra Reddy | 1 |
| 178 | Mula Nagi Reddy | 1 |
| 179 | Sarath Kumar Dasari, Chennai | 1 |
| 180 | Nakka Manohar | 1 |
| 181 | Pawan Vanki Reddy | 1 |
| 182 | Kushal Reddy | 1 |
| 183 | Sai Vaibhav Reddy | 1 |
| 184 | Anitha Reddy @ Bujji | 1 |
| 185 | lingareddy Rajasekhar Reddy | 1 |
| 186 | Reddammagari Hariprasad Reddy | 1 |
| 187 | Narendranath Reddy | 1 |
| 188 | Thirukurti Nishanth Reddy | 1 |
| 189 | C.Sunitha | 1 |
| 190 | M.Prathap | 1 |
| 191 | Devender Yath | 1 |
| 192 | Yaswanth Khande | 1 |
| 193 | Punch Prabhakar | 1 |
| 194 | Jayananna Sainyamu | 1 |
| 195 | Moka Venkatrami Reddy | 1 |
| 196 | Harikrishna Reddy | 1 |
| 197 | Sreenivasa Reddy | 1 |
| 198 | Ravuri Ravi, Ravuri Rvi Teja Naidu | 1 |
| 199 | Chandra Sekhar @ Chandu | 1 |
| 200 | Rahul | 1 |
| 201 | Devendra | 1 |
| 202 | Vikas | 1 |
| 203 | Amiti Hari Reddy | 1 |
| 204 | Johny PDTV | 1 |
| 205 | Rahul Reddy | 1 |
| 206 | Pavan Reddy | 1 |
| 207 | Bayyapureddy | 1 |
| 208 | Hari Krishna | 1 |
| 209 | Byrava | 1 |
| 210 | Nandigama Suresh | 1 |
| 211 | Ooruvakili Sathish Naidu | 1 |
| 212 | Mukthapuram Madhusudhan Reddy | 1 |
| 213 | Arif Khan | 1 |
| 214 | Surendra Reddy | 1 |
| 215 | Vijay | 1 |
| 216 | Parthu Jagarapu | 1 |
| 217 | Esarapu Sayi | 1 |
| 218 | Mogasala Naga Rama Sreenu | 1 |
| 219 | Korumilli Lalitha | 3 |
| 220 | Shaik Mabu Jani | 1 |
| 221 | Atmakuru Rajesh | 1 |
| 222 | Damerla Sravan Kumar | 1 |
| 223 | Antony Kanakaraju Sundaraj | 1 |
| 224 | Vallepu Thirumala | 1 |
| 225 | Challa Ashok | 1 |
| 226 | Gottemukkala Indira | 1 |
| 227 | Kandula Srikanth | 1 |
| 228 | Santosh - Random forest | 1 |
| 229 | Avula Kumar Reddy | 1 |
| 230 | Harsha Reddy | 1 |
| 231 | Meera Vali | 1 |
| 232 | Leo | 1 |
| 233 | Account ID. JSP mass kethireddy | 1 |
| 234 | Satyajith Nanui @Ravanroy | 7 |
| 235 | NTR Bakth | 1 |
| 236 | Akil | 1 |
| 237 | Daya Chowdary | 1 |
| 238 | Thelonewolf | 1 |
| 239 | NR Bakthudu | 1 |
| 240 | Vishnu - Account ID. Janasena USA | 1 |
| 241 | Cataleya | 1 |
| 242 | Chinna Rao - Chinna Ramaiah | 1 |
| 243 | Berlin 970 | 1 |
| 244 | Pavanandaswami | 1 |
| 245 | Batting Baba | 1 |
| 246 | Chennai Murugan | 1 |
| 247 | Arjun | 1 |
| 248 | Spyderman | 1 |
| 249 | Sampanth | 1 |
| | **Total** | **729** |



# మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు, అరాచకాలు



కూటమి ప్రభుత్వంలో మహిళలు చిన్నారులపై లైంగిక దాడులు, అత్యాచారాలు, హత్యలు పరిపాటిగా మారియి. నిత్యం ఏదో ఒక మూలన అఘాయిత్యాలు వెలుగు చూస్తున్నాయి.

డిజిటల్ కాపీ కోసం QR Code స్కాన్ చేయండి




| ఏడాదిలో అత్యాచారాలు | రేప్ అనంతరం హత్యలు |
| --- | --- |
| 188 | 15 |

## చంద్రబాబు ప్రోత్సాహం..
# మృగాళ్ల రాజ్యం

మహిళలపై నేరాల్లో ఆంధ్రప్రదేశ్‌కు రెండో స్థానం దక్కడం రాష్ట్రంలో శాంతిభద్రతలు కనుమరుగయ్యాయన్న దానికి ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తోంది. మహిళలపై అఘాయిత్యాలకు సంబంధించి 17 మంది టీడీపీ ఎమ్మెల్యేలు, ఇద్దరు జనసేన ఎమ్మెల్యేలపై కేసులు నమోదయ్యాయి. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాది కాలంలో ఇప్పటి వరకు ఏకంగా 203 మంది బాలికలు, మహిళలపై అత్యాచారాలు జరగడం దిగ్భ్రాంతి కలిగిస్తోంది. ఇందులో అత్యాచారం ఆపై హత్యకు గురైన వారు 15 మంది ఉన్నారు. మరో తొమ్మిది మంది బాలికలు, మహిళలు అనుమానాస్పదంగా మృతిచెందారు. ఈ లెక్కన దాదాపు ప్రతి రెండు రోజులకు ఓ అత్యాచారం జరుగుతోందని పోలీసు రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఒకప్పుడు చంబల్ లోయలో మహిళలపై ఈ తరహాలో అఘాయిత్యాలకు పాల్పడేవారని పత్రికలు ప్రచురించేవి. ఆనాటి చంబల్ లోయలోని దారుణ పరిస్థితులు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో నెలకొనడం తీవ్ర భయాందోళనలు కలిగిస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు జరిగిన ప్రాంతాలు, తేదీల వారీగా వివరాలు ఇవీ..



- **11.06.2024** అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మోదకొండమ్మ జాతరలో ఆరేళ్ల చిన్నారిపై సామూహిక అత్యాచారం.
- **21.06.2024** బాపట్ల జిల్లా చీరాల రూరల్ మండలం ఈపూరుపాలెంలోని సీతారామపురంలో బహిర్భూమికి వెళ్లిన యువతిపై (21) అత్యాచారం చేసి హత్య. గంజాయి మత్తులో యువతిపై ఇద్దరు యువకుల దాష్టీకం.
- **28.06.2024** బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలం అడవులదీవి పంచాయతీ గరువుపాలెంలో అమ్మమ్మ ఇంటికి వచ్చిన బాలికపై అత్యాచారం. బైక్ పై గురువుపాలెం శివారుకు తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడిన చైతన్య, మరో నలుగురు యువకులు.



**06.07.2024** అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం కొప్పుగొండుపాలెంలో ప్రేమను నిరాకరించి జైలుకు పంపిందన్న కసితో 14 ఏళ్ల బాలికను గొంతు కోసి హతమార్చిన ప్రేమోన్మాది.

- **28.06.2024** అన్నమయ్య జిల్లా నిమ్మనపల్లె మండలం దివిటివారిపల్లెలో వివాహిత గొంతుకోసి దారుణ హత్య. ఈ ఘటనను చూసిన యువకుడిపై కూడా కత్తితో దాడి.
- 28.06.2024 విజయవాడలో ప్రేమించానంటూ యువతిని వేధించి, అమ్మాయి కళ్లెదుటే ఆమె తండ్రిని కిరాతకంగా హతమార్చిన యువకుడు.
- **31.06.2024** అనకాపల్లి జిల్లా పాయకరావుపేట హోంమంత్రి అనిత ఇలాకా కోటపురట్లలో ఇద్దరు మహిళల దుస్తులు చింపి, జుట్టు పట్టుకుని ఈడ్చి కొట్టిన టీడీపీ నాయకులు.
- **01.07.2024** విశాఖ జిల్లా మధురవాడలో చిన్నారిపై లైంగిక దాడి.
- **07.07.2024** నంద్యాల జిల్లా పగిద్యాల మండలం కొత్త ముచ్చుమర్రి గ్రామంలో తొమ్మిదేళ్ల గిరిజన బాలికపై ముగ్గురు మైనర్ల అత్యాచారం, ఆపై హత్య.
- **12.07.2024** కర్నూలు జిల్లా ఆదోని మండలం నాగనాథహళ్లిలో ట్రాక్టర్ తో తొక్కించి దళిత మహిళను దారుణంగా హత్య చేసిన టీడీపీ నేతలు. అడ్డుకోబోయిన పురుషోత్తంరెడ్డిపై దాడి.
- **16.07.2024** గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం చినకోండ్రుపాడు గ్రామానికి చెందిన ఎనిమిదో తరగతి చదువుతున్న 13ఏళ్ల బాలికపై అదే గ్రామానికి చెందిన గండికోట వెంకటేశ్వరరావు లైంగిక దాడి
- **17.07.2024** విశాఖ జిల్లా గొంతివానిపాలెంలో ప్రేమించాలంటూ యువతిని వేధించి ఇంట్లోకి చొరబడి ఆమె తల్లిపై కత్తితో దాడి చేసిన యువకుడు.
- **17.07.2024** తిరుపతి జిల్లా దొరవారిసత్రం నెలబల్లి గ్రామ శివార్లలో చిన్నారిపై లైంగిక దాడి చేసి ఆపై హత్య చేసిన దుండగుడు.
- **23.07.2024** విశాఖపట్నంలో 19ఏళ్ల యువతిపై గంజాయి మూకల అత్యాచారం.
- **28.07.2024** శ్రీపొట్టిశ్రీరాముల నెల్లూరు జిల్లా కావలి పట్టణం తుఫాన్ నగర్ లో నాలుగో తరగతి బాలికపై 53ఏళ్ల వ్యక్తి అత్యాచారం.
- **02.08.2024** శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం గ్రామీణ మండలంలో ఎనిమిదేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి హత్య చేసిన పెదనాన్న.
- **02.08.2024** అనంతపురంలో నాలుగో తరగతి విద్యార్థినిని బలవంతంగా తన గదిలోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డ పాఠశాల కరస్పాండెంట్ ఆంజనేయులు గౌడ్
- **04.08.2024** గుంటూరు జిల్లా తాడేపల్లి డీజీపీ ఆఫీస్ సమీపంలో యువతిపై ప్రేమోన్మాది హత్యాయత్నం. వడ్డేశ్వరంలో యువతి నివాసముంటున్న హాస్టల్ వద్దకు వచ్చి జుట్టు పట్టుకుని మెడ, మణికట్టుపై బ్లేడుతో దాడి.
- **17.08.2024** ఏలూరులో భర్తను చితక్కొట్టి మహిళను లాక్కెళ్లి అత్యాచారానికి పాల్పడ్డ యువకులు. డయల్ 100 కు కాల్ చేసినా స్పందన కరువు. మూడు పోలీస్ స్టేషన్లకు కూతవేటు దూరంలో ఘటన.
- **18.08.2024** శ్రీపొట్టి శ్రీరాముల నెల్లూరు జిల్లా కేంద్రంలోని పెన్నా వారధి సమీపంలో విధి నిర్వహణలో ఉన్న ట్రాఫిక్ మహిళా ఎస్సై, హెడ్ కానిస్టేబుల్ పై అధికార పార్టీ నేతల దాడి. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ఆటోడ్రైవర్ ఆటోను



పీఎస్ కు తరలిస్తుండగా అడ్డుకుని దాడి చేసిన టీడీపీ నేతలు.

- **19.08.2024** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు విస్సన్నపేట మండలం నూతిపాడుకు చెందిన బాలిక పై ముగ్గురు యువకుల లైంగిక దాడి. రక్షణ కల్పించాలని వారం రోజుల కిందటే పోలీసులకు బాలిక తల్లి ఫిర్యాదు చేసినా స్పందన కరువు.
- **19.08.2024** గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలో మహిళా కానిస్టేబుళ్ల పై టీడీపీ నేతల ప్రతాపం. లింగాయ-పాలెం ఇసుక రీచ్ కు వెళ్లే లారీలకు స్లిప్పులు రాస్తుండగా వారు కుర్చొన్న కుర్చీలు కంపల్లోకి విసిరేసి దౌర్జన్యం. స్టేషన్ లో ఫిర్యాదు చేసినా ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఫోన్ రావడంతో కేసు నమోదు చేయని పోలీసులు.




సహానా (ఫైల్)

**21.10.2024 పెమ్మసాని అనుచరుడి దాడి.. యువతి మృతి**

అప్పుగా తీసుకున్న డబ్బు చెల్లించమన్నందుకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అనుచరుడు, రౌడీ షీటర్ రాగి నవీన్ తెనాలి యువతి మధిర సుహానా (25)ని హత్య చేశాడు. సహానా వద్ద రూ.3 లక్షల అప్పు తీసుకున్న నవీన్ 1.50 లక్షలు చెల్లించాడు. మిగతా డబ్బు కూడా చెల్లించాలని సహానా కోరింది. తన పుట్టిన రోజు అని చెప్పి సహానాను తీసుకువెళ్లిన నవీన్ ఆమెపై దాడి చేశాడు.ఆమెను కారు డ్యాష్ బోర్డుకేసి పలుమార్లు విచక్షణారహితంగా బాదాడు. చా-వుబతుకుల మధ్య ఉన్న ఆమెను గుంటూరు జీజీహెచ్ లో చేర్చగా చికిత్స పొందుతూ 2024 అక్టో-బర్ 22న మృతి చెందింది.

- **28.08.2024** నంద్యాల జిల్లా కోవెలకుంట్లలో మతిస్థిమితం లేని బాలిక పై ముగ్గురు యువకుల లైంగిక దాడి. బాలికను పాడుబడ్డ బీసీ హాస్టల్ భవనంలోకి తీసుకెళ్లి సంతోష్ నాయక్, సుభాష్, అజయ్ లు అత్యాచారం. వీడియోలు, ఫోటోలు తీసి పైశాచికానందం. వీడియోలు వైరల్.
- **30.08.2024** కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థినుల వాష్ రూమ్ ల్లో సీక్రెట్ కెమెరాలు.. 300 వీడియోలు రికార్డు. ప్రశ్నించిన విద్యార్థులపై ఎదురు కేసులు పెడతామంటూ హెచ్చరికలు. కాలేజీ నిర్వాహకులు టీడీపీ ప్రముఖుల సన్నిహితులే.
- **02.09.2024** నంద్యాల జిల్లా అవుకు మండలం కాశీపురం గ్రామంలో మైనర్ పై అత్యాచారం. 8వ తరగతి చదువుతు-న్న బాలిక పై అదే గ్రామానికి చెందిన వ్యాన్ డ్రైవర్ ప్రభుదా-సు అత్యాచారం.
- **09.09.2024** శ్రీసత్యసాయి జిల్లా కొత్తమిద్ది గ్రామంలో దివ్యాంగ బాలికపై (17) లైంగిక దాడి. ఆపై ఎన్పీకుంట మండలం సారగుండ్లపల్లిలో ఇంట్లో ఉరేసుకుని ఆత్మహ-త్యకు పాల్పడ్డ నిందితుడు జనార్ధన.
- **14.09.2024** కృష్ణా జిల్లా, మచిలీపట్నంలో 15 ఏళ్ల బాలిక పై లైంగిక దాడి. నిందితుడు శివకుమార్ పై పలు గంజాయి కేసులు.
- **14.10.2024** శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం నల్లబొమ్మనపల్లి సమీపంలో ఆరుగురు వ్యక్తులు ఇంట్లోకి చొరబడి మగవాళ్లను తాళ్లతో కట్టేసి అత్తాకోడళ్ల పై సామూహిక లైంగిక దాడి.
- **02.11.2024** తిరుపతి జిల్లా వడమాలపేటలో మూడున్నరేళ్ల చిన్నారిపై సుశాంత్ అనే యువకుడు అత్యాచారం. ఆపై హత్య.
- **22.11.2024** వైయస్సార్ జిల్లా చింతకొమ్మలదిన్నె మండలం సుగాలిబిడికి చెందిన బాలిక పై గ్యాంగ్ రేప్. నిందితులు టీడీపీ ఎమ్మెల్యే అనుచరుల పిల్లలే.
- **06.01.2025** కృష్ణా జిల్లా గుడివాడలో ఐదేళ్ల చిన్నారిపై యెందూరి జోజిబాబు లైంగిక దాడి.
- **23.01.2025** శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలం బంటు-పల్లి గ్రామంలో బిస్కెట్లు ఆశ చూపి ఎనిమిదేళ్ల చిన్నారిపై అదే ప్రాంతానికి చెందిన నారు ప్రసాద్ (23) అత్యాచారం.
- **06.02.2025** నెల్లూరు సంతపేటలోని ఆదర్శ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న విద్యార్థినిపై అటెండర్ లైంగిక దాడి.

- **16.02.2025** అన్నమయ్య జిల్లా మదనపల్లెలో తనకు దక్కని అమ్మాయి ఎవరికీ దక్కకూడదని యువతిపై యాసిడ్ దాడి. ప్రేమోన్మాది గణేష్ ఘాతుకం. నిందితుడు కదిరి టీడీపీ నేత కుమారుడు.
- **19.03.2025** గన్నవరం మండలంలోనని వీరపనేనిగూడెం-లో బాలిక పై సామూహిక అత్యాచారం.
- **19.03.2025** అనకాపల్లి జిల్లాలో మహిళను అత్యంత పాశవికంగా హత్య చేసి హైవే అండర్ పాస్ లో మహిళ శరీర భాగాలను మూటగట్టి పడేసిన దుండగులు.
- **06.04.2025** విజయనగరం జిల్లా లక్కవరపుకోట మండలంలోని పిల్ల అగ్రహారం గ్రామానికి చెందిన ఐదేళ్ల చిన్నారిపై బాలుడు (15) అత్యాచారం. పోక్సో కేసు నమోదు.
- **24.05.2025** వైయస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం మైలవరం మండలంలోని ఏ.కంబాలదిన్నెలో వివాహ వేడుకకు హాజరైన ఓ కుటుంబం. కుమార్తె మూడేళ్ల దీక్షితపై మోరగుడి గ్రామానికి చెందిన దూదేకుల రహమతుల్లా అనే యువకుడి అత్యాచారం. ఆపై హత్య.
- చిత్తూరు జిల్లా పుంగనూరులో 7 ఏళ్ల బాలిక అంజుమ్ విషయంలోనూ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆ కుటుంబానికి తీవ్ర అన్యాయం జరిగింది. అంజుమ్ ను నిందితులు కిడ్నాప్ చేశారని పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినా ఐదారు రోజులు పట్టించుకోలేదు. చివరికి బాలిక శవమై తేలింది.
- ధర్మవరంలో వన్ టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తల్లి స్వర్ణ కుమారి (62) మదనపల్లెలో కిడ్నాప్ కు గురయ్యారు. ఆ తర్వాత హత్యకు గురయ్యారు. పోలీసు కుటుంబానికే ఇలా జరిగితే రాష్ట్రంలో సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి?
- **06.07.2024** అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం కొప్పుగొండుపాలెంలో ప్రేమను నిరాకరించి జైలుకు పంపిందన్న కసితో 14 ఏళ్ల బాలికను గొంతు కోసి హతమార్చిన ప్రేమోన్మాది
- **16.07.2024** విశాఖలోని హోటల్‌లో బంధించి ఏలూరుకు చెందిన దళిత బాలిక పై లైంగిక దాడి.
- **17.07.2024** అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న బాలిక పై(17)పై కామర్స్ అధ్యాపకుడి లైంగిక వేధింపులు.
- **21.07.2024** చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం ముప్పిరెడ్డిగారిపల్లెలో తొమ్మిదేళ్ల బాలిక పై యువకుడి లైంగిక దాడి.
- **26.07.2024** ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం అమరవరం పంచాయతీ చెరువు కొమ్ముగూడెనికి చెందిన ఏడేళ్ల బాలిక పై యువకుడు లైంగిక దాడి.
- **28.07.2024** తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అచ్చన్నపాలెంలో ఉద్యోగానికి రాజీనామా చేయాలంటూ అంగన్వాడీ ఆయాపై టీడీపీ నేతల వేధింపులు. మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం.
- **31.07.2024** పల్నాడు జిల్లా నకరికల్లు మండలం చేజర్లలో జనసేన నేత వేధింపులతో మహిళ బలవన్మరణం.
- **31.07.2024** విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం టొంపలపేట సమీపంలో ఎస్ఐనని బెదిరించి యువతిపై హోంగార్డు అత్యాచారం. చంపావది తీరంవైపు తీసుకెళ్లి దాష్టీకం.
- **02.08.2024** ఏలూరులో ఉద్యోగం నుంచి తప్పుకోవాలని టీడీపీ నేతల వేధింపులతో ఆర్పీ విజయలక్ష్మి ఆత్మహత్యాయత్నం.
- **02.08.2024** విశాఖ జిల్లా పెందుర్తి మండలం చింతగట్లలో వైయస్ఆర్సీపీ మద్దతుదారైన మాజీ మహిళా సర్పంచ్ పై జనసేన నేతల పాశవిక దాడి. భూవివాదంలో దారుణంగా చావబాది, చంపేస్తామని బెదిరింపు.
- **02.08.2024** వైయస్ఆర్ జిల్లా బద్వేలులో పేదల గుడిసెలు పీకేసి, అసభ్యపదజాలంతో దూషిస్తూ దళిత మహిళలపై అనుచరులతో కలిసి టీడీపీ నేత రామచంద్రారెడ్డి దాడి.
- **02.08.2024** చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం మీర్జేపల్లిలో పింఛను అడిగిన మహిళ అమరమ్మను చావబాదిన టీడీపీ గూండాలు. ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేయలేదని పింఛన్ నిలిపివేత.
- **05.08.2024** ఏలూరు జిల్లా నూజివీడు రూరల్ మండలం పల్లెర్లమూడిలో బాలిక పై అత్యాచారం. తల్లిదండ్రుల మధ్య నిద్రిస్తున్న ఐదేళ్ల చిన్నారిని ఎత్తుకెళ్లి అత్యాచారం.
- **06.08.2024** నంద్యాల జిల్లా సోదరదిన్నె గ్రామానికి చెందిన వెలుగ వీఓఏ సూసైడ్ లెటర్. కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ చంద్రబాబుకు లేఖ. ఉద్యోగం నుంచి తప్పుకోవాలంటూ టీడీపీ నేతలు వేధిస్తున్నారని పద్మజ ఆవేదన.
- **06.08.2024** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం ముదివర్తి గ్రామంలో మానసిక దివ్యాంగురాలిపై (19) లైంగిక దాడికి యత్నం. ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలిక పై మద్యం మత్తులో అదే గ్రామానికి చెందిన ఎలేటి



శీనయ్య అత్యాచారయత్నం.

- **07.08.2024** పామర్రు మండలం నిమ్మకూరు జడ్పీ హైస్కూల్ లో దళిత బాలిక పై తెలుగు ఉపాధ్యాయుడి లైంగిక వేధింపులు.
- **11.08.2024** పల్నాడు జిల్లా పెదకూరపాడు వైయస్ఆర్సీపీ మహిళా జెడ్పీటీసీపై టీడీపీ గూండాల దాడి. గారపాడులోని జెడ్పీటీసీ కంకణాల స్వర్ణకుమారి ఇంటిలోకి ప్రవేశించి ఆమె సెల్ ఫోన్ పగలగొట్టి, కుటుంబసభ్యులపై దాడి.
- **23.08.2024** తిరుపతి నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ తరగతి గదిలో బాలిక పై లైంగిక దాడి. తొమ్మిదో తరగతి చదువుతున్న బాలిక పై విరామ సమయంలో సత్యవేడు మండలం కన్నవరానికి చెందిన రుషి పాఠశాలలోకి ప్రవేశించి అత్యాచారం.
- **25.08.2024** గుంటూరు జిల్లా తెనాలిలో యువతి ఫోటోలు మార్ఫింగ్ చేసి ఆమెకే పంపి బెదిరించిన టీడీపీ నాయకుడి తమ్ముడు, మరో ఇద్దరు. ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతానికి చెందిన ఓ ఎమ్మెల్యే ఒత్తిడి మేరకు ఇద్దరు నిందితులను వదిలేసిన పోలీసులు.
- **25.08.2024** కృష్ణా జిల్లా కంకిపాడులో విద్యార్థినులతో అసభ్యకరంగా ప్రవర్తించిన ఈడుపుగల్లు ఎంపీపీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మండవ వెంకట శ్రీనివాస్.
- **03.09.2024** అనంతపురం జిల్లా శింగనమల మండలం జూలకాల్వ గ్రామంలో మహిళా ఉపాధి కూలీలకు ఫోన్ చేసి టీడీపీ నేత శ్రీనివాసులు నాయుడు అసభ్యకర సంభాషణ. తన పక్క మీదకు వస్తేనే బిల్లులు చేస్తానని, లేకపోతే ఎవరొచ్చి చెప్పినా వినేది లేదంటూ బెదిరింపులు.
- **03.09.2024** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న చిన్నారిపై ప్రిన్సిపాల్ భర్త బాలసుబ్బయ్య లైంగిక దాడికి యత్నం. ప్రిన్సిపాల్ భర్త, మరో ఇద్దరిని వెంటబెట్టుకుని పాఠశాల ఆవరణలోకి చొరబడి, తాము దుస్తులు మార్చుకుంటుంటే సెల్ ఫోన్ లతో వీడియోలు తీశారని విద్యార్థినుల విలవిల.
- **03.09.2024** శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం గోనిమేకలపల్లికి చెందిన దళిత మహిళ పై టీడీపీ కార్యకర్త ఇమామ్ లైంగిక దాడికి యత్నం. మంత్రి సవిత అండతో కేసు లేకుండా చూసే యత్నం.
- **14.09.2024** ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం చంద్రుపట్ల గ్రామంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలిక పై మరీదు శివయ్య లైంగిక దాడి.
- **08.10.2024** కృష్ణా జిల్లా జగ్గయ్యపేటలోని విలియంపేటలో 9 ఏళ్ల బాలిక పై అదే ప్రాంతానికి చెందిన యువకుడు లైంగిక దాడికి యత్నం.
- **18.10.2024** విశాఖ మధురవాడలోని ఓ కాలనీలో ఆరేళ్ల బాలిక పై 10, 14 ఏళ్ల వయసున్న ఇద్దరు లైంగిక దాడి.
- **26.10.2024** గుంటూరు జిల్లాలోని ఓ పాఠశాల ఆవరణలో బాలిక ఆత్మహత్యకు పాల్పడిన ఘటనపై జాతీయ మానవహక్కుల సంఘం సీరియస్. సీఎస్, డీజీపీకి నోటీసులు.
- **28.10.2024** ప్రకాశం జిల్లాలో 14 ఏళ్ల బాలికను లోబర్చుకుని అత్యాచారం చేసిన యువకుడు. గర్భం తొలగింపు. తీవ్ర రక్తస్రావం.
- **05.11.2025** తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలం యల్లమంద దళిత వాడకు చెందిన 14 ఏళ్ల బాలిక పై చాకుతో దాడి చేసి మత్తు నీళ్లు తాగించి అఘాయిత్యం. పొదల్లో మూలుగుతున్న కుమార్తెను గుర్తించిన తండ్రి.
- **13.11.2024** కర్నూలు జిల్లా, గూడురు మండలం ఆర్. ఖానాపురం గ్రామంలో పొలం పనులకు వెళ్లిన వివాహితపై అదే గ్రామానికి చెందిన టీడీపీ నేత బోయ గోపాల్ అత్యాచారయత్నం. కేకలు వేస్తూ తప్పించుకుని ఇంటికి చేరిన మహిళ.
- **17.11.2024** నంద్యాల జిల్లా చాగలమర్రిలోని శ్రీరాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో నర్సరీ చదువుతున్న ఐదేళ్ల బాలిక పై 10వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థుల లైంగిక దాడి.
- **24.11.2024** ప్రేమ పేరుతో ఏలూరు జిల్లా వంగాయిగూడెంకు చెందిన బాలిక (15)పై విజయవాడకు చెందిన రాంపండు లైంగిక దాడి.
- **25.11.2024** తిరుపతిలోని ఎంఆర్ పల్లికి చెందిన ఇంటర్ విద్యార్థి.. పదో తరగతి చదువుతున్న బాలిక పై లైంగిక దాడి.
- **06.01.2025** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో 9వ తరగతి బాలికకు మాయమాటలు చెప్పి గర్భవతిని చేసిన టీడీపీ కార్యకర్త కోటిపల్లి రాజు.
- **13.01.2025** అనకాపల్లి జిల్లా యలమంచిలి మండలం ఏటికొప్పాకలో 8వ తరగతి చదివే 13 ఏళ్ల బాలుడు మొబైల్లో పోర్న్ చూసి నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచారం.
- **28.01.2025** అనకాపల్లి జిల్లా యలమంచిలిలోని ఉలక్కేటకు చెందిన మళ్ల రూపేష్ అనే హాకీ క్రీడాకారుడు 13 ఏళ్ల బాలికపై అత్యాచారం.
- **06.02.2025** శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని



ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పదో తరగతి విద్యార్థిని ప్రసవం. కారకుడైన యువకుడు చీరల పాలిష్ చేసే వాల్మీకి శ్రీనివాసులుపై పోక్సో కేసు.

- **12.02.2025** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం అప్పారాయుడుపాలెంలో 11 ఏళ్ల బాలికపై వరుసకు మేనమామ అయిన సేనాపతి నాగేంద్ర (20) లైంగిక దాడి.
- **17.02.2025** చిత్తూరు జిల్లా పలమనేరు మండలం టి.ఒడ్డూరు గ్రామంలో 8వ తరగతి బాలికకు గర్భం దాల్చేలా చేసిన కామాంధుడు. రక్తహీనతతో బాధపడుతున్న బాలికకు సిజేరియన్. మగబిడ్డకు జన్మనిచ్చి ప్రాణాలు విడిచిన బాలిక.
- **03.04.2025** విజయవాడ ఆటోనగర్ పాత పీఅండ్ టీ కాలనీలో వివాహితపై అత్యాచారం. హత్య.
- **08.04.2025** విజయవాడ ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లికి చెందిన ఐదేళ్ల చిన్నారిపై మతిస్థిమితం లేని వ్యక్తి (42) అత్యాచారం.
- చిత్తూరు జిల్లా పుంగనూరులో 7 ఏళ్ల బాలిక అంజుమ్ విషయంలోనూ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఆ కుటుంబానికి తీవ్ర అన్యాయం జరిగింది. అంజుమ్ ను నిందితులు కిడ్నాప్ చేశారని పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినా ఐదారు రోజులు పట్టించుకోలేదు. చివరికి బాలికసమ్మర్ స్టోరేజ్ ట్యాంకు లో శవమై తేలింది.



సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో తేలుతున్న అశ్వియ మృతదేహం

బాలిక అశ్వియ అంజుమ్ (ఫైల్)

- **మహిళకు జనసేన నాయకుడు కిరణ్ రాయల్ వేధింపులు**
  జనసేన తిరుపతి నియోజకవర్గ నాయకుడు కిరణ్‌రాయల్ దుర్మార్గాలను అతని బాధితురాలు, తిరుపతి రూరల్ మండలం చిగురువాడకు చెందిన వివాహిత లక్ష్మీరెడ్డి వీడియో ఆధారాలతో బహిర్గతం చేసింది. తననే కాకుండా మరికొంతమందిని కిరణ్ ఇలానే మోసం చేశాడని ఆమె ఆరోపించింది. లక్ష్మి భర్త బృందకుమార్‌రెడ్డి 2021 జూన్ 6న అనారోగ్యంతో మరణించాడు. బృందకుమార్‌రెడ్డికి స్నేహితుడైన కిరణ్‌రాయల్ ఆమెను పెళ్లి చేసుకుంటానని, ఆమె పిల్లలను తన పిల్లలుగా చూసుకుంటానని నమ్మించి లక్ష్మికి దగ్గరయ్యాడు. నా బాస్ వస్తున్నాడు.. డబ్బులు కావాలంటూ లక్ష్మిని కిరణ్ రాయల్ ప్రాధేయదేవాడు. దీంతో తన అత్త నుంచి సంక్రమించిన ఆస్తులను విక్రయించి రూ.1.30 కోట్ల నగదు, 30 సవర్ల బంగారాన్ని కిరణ్ రాయల్ కు ఇచ్చింద. లక్ష్మిని పెళ్లి చేసుకుంటానని, తన పిల్లలను బాగా చూసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకున్నాడు. తీరా అవసరాలు తీరాక ఇప్పుడు మొహం చాటేశాడు.

- **26-3-2025 రాజమండ్రిలో వైద్య విద్యార్థిని ఆత్మహత్య**
  రాజమండ్రి కిమ్స్ హాస్పిటల్ సూపర్వైజర్ దీపక్ లైంగిక వేధింపులకు నాగ అంజలి అనే వైద్య విద్యార్థిని బలైంది. కిమ్స్ బొల్లినేని హాస్పిటల్ లో కొన్నాళ్లు ఫార్మాలజిస్ట్ గా నల్లపు నాగ అంజలి పనిచేసింది. ఏజీఎంగా పనిచేస్తున్న దీపక్ ప్రేమ పేరుతో ఆమె వెనకే తిరుగుతూ.. లైంగికంగా వేధించేవాడని.. ప్రేమించానని నమ్మించి, శారీరకంగా ఇబ్బందులు పెట్టడం కూడా జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే.. తనను బ్లాక్ మెయిల్ చేస్తున్నాడన్న బాధతో. మార్చి 23న అంజలి సూసైడ్ నోట్ రాసి ఇంజక్షన్ తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. పాయిజన్ తీసుకున్న ఆమె బ్రెయిన్ డ్యామేజ్ అయింది. దీంతో కొన్ని రోజులుపాటు మృత్యువుతో పోరాడి మరణించింది. అంజలి రూమ్ వద్ద డైరీలో సూసైడ్ నోట్ దొరకడం వల్ల.. దీపక్ వేధింపులు బయట పడ్డాయి. అంజలి ఆత్మహత్యకు కారకుడైన కిమ్స్ హాస్పిటల్ సూపర్వైజర్ దీపక్ ఓ టీడీపీ నేత అల్లుడు.
- **బాలికపై వృద్ధ టీడీపీ కార్యకర్త అఘాయిత్యం**
  పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడులో ఏడేళ్ల బాలికపై టీడీపీకి చెందిన 70 ఏళ్ల కామాంధుడు షేక్ మీరా అఘాయిత్యానికి పాల్పడ్డాడు. పిల్లలతో ఆడుకుంటున్న చిన్నారిని ఇంట్లోకి పిలిచి లైంగిక దాడి చేశాడు. విషయం తెలిసి బాలిక బంధువులు నిందితుడిపై దాడి చేశారు
- **వైయస్సార్ జిల్లాలో మూడేళ్ల చిన్నారిపై హత్యాచారం**
  వైయస్సార్ జిల్లాలో కంబాలదిన్నెలో మూడేళ్ల బాలికపై అదే ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి లైంగిక దాడికి పాల్పడి హత్య చేశాడు. తల్లిదండ్రులతో పాటు వివాహానికి వెళ్లిన బాలిక పెళ్లి మండపం బయట ఆడుకుంటుండగా.. అరటి పండు ఇస్తానని ఆశ చూపించిన రహమతుల్లా ముల్లా



పొదల్లోకి తీసుకెళ్లి హత్యాచారం చేశాడు. 2025 మే 22న ఈ ఘటన జరిగింది. నిందితుడిని పట్టుకున్న స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. కాగా, జూన్ 5న మైలవరం జలాశయంలో రహమతుల్లా మృతదేహం లభ్యమైంది. రహమతుల్లాది ఆత్మహత్యగా పోలీసులు భావిస్తున్నారు.



**08.10.2024 పిఠాపురం** టీడీపీ నేత జాన్ ఓ 16 ఏళ్ల యువతికి మత్తు మందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడ్డాడు.



**20.10.2024 పలాస కాశీబుగ్గ**ఇద్దరు మైనర్ బాలికలపై గ్యాంగ్ రేప్ చేసిన టీడీపీ నేతలు




**05.09.2024 వీడియో వైరల్** టీడీపీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం.. మహిళ పై లైంగిక దాడి.



**17.10.2024** రాయచోటిలో కుష్టు పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా.. పెన్షన్, ఇంటి స్థలం ఇప్పిస్తానని పేద మహిళ పై లైంగిక దాడి.

## 14 మంది రేప్ చేస్తే కేసు కట్టరా?

ఉమ్మడి అనంతపురం జిల్లాలో మాజీ మంత్రి పరిటాల సునీత సొంత ప్రాంతం రామగిరి మండలం పేరూరు పంచాయతి పరిధిలోని ఏడుగుర్రాలపల్లిలో తొమ్మిదో తరగతి చదువుతున్న దళిత బాలిక పై 14 మంది యువకులు కొన్ని నెలలపాటు సామూహిక అత్యాచారం చేసిన ఘటన యావత్ రాష్ట్రాన్ని తీవ్రంగా కలచి వేస్తోంది. ఆ బాలిక గర్భం దాల్చడంతో ఆ దారుణం బయటకు పొక్కింది. అదే గ్రామానికి చెందిన బడగొర్ల అభిషేక్, బూడిద రాజేష్, బాసి గిరి, బాసి కార్తీక్, బాసి రాజేంద్ర, బాసి సోనప్ప, బాసి అంజి, తలారి మురళి, రొద్దకంపల్లి మహేశ్, హెచ్.సురేశ్, హెచ్.హేమంత్ పేర్లు బయటపడ్డాయి. మరో ముగ్గురి పేర్లు తెలియరాలేదు. అందరూ టీడీపీ కార్యకర్తలే కావడంతో నిందితులకు అధికార పార్టీ నేతలు అండగా నిలుస్తుండటం దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. బాధిత బాలిక తండ్రి గతేడాది టీడీపీ గెలిచిన సంబరాల్లో తప్పెట వాయించుకుంటూ బొలెరో నుంచి జారి కింద పడి చనిపోయారు. బాలిక తల్లికి మతి స్థిమితం లేదు. అలాంటి ఆ బాలికపై వీడియోలు చూపి బ్లాక్ మెయిల్ చేస్తూ 14 మంది అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఆ తర్వాత బెదిరించడంతో బాలిక ఎవరికీ చెప్పుకోలేని దుస్థితి. అనారోగ్యం కారణంగా ఆస్పత్రికి వెళ్లగా.. ఆరు నెలల గర్భంతో ఉన్నట్లు జూన్ 9న నిర్ధారించారు.



# చంద్రబాబు మరోసారి అట్టర్ ఫ్లాప్

## ఏడాది పాలనలో ఘోర వైఫల్యం

- **దశ దిశలేని ప్రభుత్వం**
- మంత్రుల అసమర్థత, నిస్తేజం
- **ప్రచార ఆర్భాటం, మీడియా మేనేజ్ మెంట్**
- అన్నీ అయిపోతున్నట్లుగా కలరింగ్
- **ప్రైవేటీకరణ, ప్రభుత్వ రంగాల నిర్వీర్యంతో మళ్లీ పాతవాసనలు**
- అధికారులకూ తప్పని వేధింపులు
- **పొలిటికల్ అడ్మినిస్ట్రేషన్ పేరుతో పక్షపాతం, వివక్ష**
- అగ్రెసివ్ పాలిటిక్స్ పేరిట ప్రభుత్వ యంత్రాంగం పై దాడులు, ఒత్తిళ్లు అవినీతి
- **ముట్ట చెప్పనిదే పనికాని పరిస్థితులు**
- ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలలోనూ లంచం వ్యవహారాలు
- **వ్యవస్థల్లో ఎక్కడా బాధ్యత లేదు, జవాబుదారీతనం లేదు.**
- ఎక్కడిక్కడే పౌర సమస్యలు
- **గ్రీవెన్స్ పరిష్కారాలకూ పాతర**
- అందులోనూ రాజకీయం చొప్పిస్తున్న వైనం
- **టీడీపీ ఆఫీసులో గ్రీవెన్స్ నిర్వహణ**
- అక్కడ మొదట సీఎం అని, తర్వాత మంత్రులు అని, చివరకు నీరుగార్చిన వైనం
- **కార్యాలయాల్లో కనిపించని అధికారులు**
- సమర్థులు ఉన్నా.. వారికి పోస్టింగ్ లు ఇవ్వని వైనం

డిజిటల్ కాపీ కోసం
QR Code
స్కాన్ చేయండి



# అటకెక్కిన రెవిన్యూ సదస్సులు, పరిష్కారాల్లేవు

కూటమి సర్కారు వచ్చిన తర్వాత రెవెన్యూ సదస్సులు అటకెక్కాయి.

అరకొరగా పెడుతున్న సదస్సుల్లో సమస్యలు పరిష్కారం కావడం లేదు.



**చెవిదిద్దులు తీసుకుని మాకు న్యాయం చేయండి**

హిందూపురంలో పింఛన్ మంజూరు కోసం లంచం ఇచ్చుకునేందుకు ఓ మహిళ తన చెవి దిద్దులు తాకట్టు పెట్టుకుంటున్న వీడియో కలకలం రేపిన ఘటన మరువకముందే మరో ఘటన కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో చోటు చేసుకుంది. తమ రెండు సెంట్ల భూమి తమకు ఇప్పించాలని.. ఇందుకు తన చెవి దిద్దులు తీసుకుని న్యాయం చేయదాని ప్రజాసమస్యల వేదిక (పీజీఆర్ ఎస్) సాక్షిగా ఉన్నతాధికారులను ఓ యువతి ప్రాథేయ పడింది. వారసత్వ భూమిపై తన తాత చేస్తున్న పోరాటంపై ఎంతో కలత చెందిన మనవరాలు ఈ వేదికను ఆశ్రయించింది. డబ్బులిస్తేగానీ పని చేయరనే ఆవేదనతోనే మచిలీపట్నం ఆర్డీవో కే స్వాతికి గూడూరు మండలం తరకటూరు పంచాయతీకి చెందిన యర్రంశెట్టి గాంధీ మనవరాలు భువనేశ్వరి తన చెవి దిద్దుతు తీసుకుని న్యాయం చేయాలని కోరింది.

## ఫార్సుగా గ్రామాల్లో ఒకేసారి అభివృద్ధి పనులు

2024 అక్టోబర్ 14 నుంచి 20 వరకు గ్రామాల్లో ఒకేసారి అభివృద్ధి పనులు చేపడుతామంటూ పల్లెపండుగా కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం ఆర్భాటంగా ప్రారంభించారు. తీరా చూస్తే గ్రామాల్లో పనులేవీ జరగలేదు. ప్రధానంగా ఉపాధి హామీ పనులనే కొత్త పేరుతో ప్రచారం చేసుకునేందుకు ప్రయత్నించారు. కానీ గత కొన్ని నెలలుగా ఉపాధి హామీ కూలీలకు, ఉపాధి హామీ సిబ్బందికి సకాలంలో నిధులు కూడా విడుదల చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉంది.







## స్టార్ట్... కెమెరా.. యాక్షన్

తెలుగు సినిమాల్లో సాధారణంగా ముఖ్యపాత్రధారి చుట్టూ కెమెరాలు పెడతారు. ఆయనొక్కడే కనిపించేలా దర్శకుడు జాగ్రత్తలు తీసుకుంటూ సీన్లను తెరకెక్కిస్తారు. చుట్టుపక్కల ఎవరూ దగ్గరకు రానీయకుండా జాగ్రత్త వహిస్తారు. అప్పుడే అసలైన సినిమా ఔట్ పుట్ వస్తుంది. సరిగ్గా ఏపీ రాజకీయాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఓ ఇంటికి వెళ్లి చేస్తున్న హడావుడి కూడా ఇదే నంటున్నాయి రాజకీయ వర్గాలు. సీఎం చంద్రబాబు సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల ఒకటో తేదీన రాష్ట్రంలో ఏదో ఒక గ్రామాన్ని ఎంచుకుని వెళ్తున్నారు.

# ప్రతినెలా పెన్షన్ల కార్యక్రమం

# డ్రామాగా మార్చేసిన సీఎం

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా అధికారులు ముందుగానే ఆ గ్రామాన్ని ఎంపిక చేసి అక్కడ షూటింగ్ కు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఆయన పేద కుటుంబంతో మాట్లాడు తున్నప్పుడు ఏ విధమైన డిస్టబెన్స్ ఉండకుండా హై క్వాలిటీతో కెమెరాల్లో బంధిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామంలోని చుట్టు పక్కల ఇళ్లవారు గానీ, గ్రామస్తులు గానీ బాబుగారి వద్దకు రానివ్వడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. లబ్ధిదారుల ఇంటికి వెళ్లినది మొదలు.. అక్కడ టీ పెట్టడం, వారితో మాట్లాడటం, ఏ ఇబ్బంది ఉందని అడిగి దాన్ని సహాయం చేస్తానని చెప్పడం.. అండగా ఉంటానని భరోసా ఇవ్వడం.. ఇదంతా కెమెరాల్లో రికార్డు అవుతుంది. పచ్చ టీవీలు బాగా లైవ్ కవరేజీ ఇస్తాయి. తర్వాత మరుసటి రోజు ఉదయం పచ్చ పత్రికల్లో పతాక శీర్షికన కథనాలు వస్తాయి. పేదలతో ముఖ్యమంత్రి మమేకం.... ఆ కుటుంబానికి భరోసా.... వెంటనే సహాయం చేయాల్సిందిగా అధికారులకు ఆదేశం.... ఆగమేఘాలపై సాయం అందించిన బాబుగారు.... ఇదీ వరస. ప్రతి నెలా ఏదో ఒక కుటుంబం, ఏదో ఒక ఇల్లు, పేదల సేవలో తరించినట్లు బిల్డప్ ఇవ్వడం సాధారణమైపోయింది.



రైతుల సమస్యలపై ప్రభుత్వానికి పట్టింపు లేదు.. బాధ్యత లేదు
కూటమి అధికారంలోకి రాగానే అన్నదాత సుఖీభవ కింద ఏడాదికి పీఎం కిసాన్ కాకుండా రూ.20 వేలు ఇస్తామన్న హామీ గాలికి ఎగిరిపోయింది. క్రాప్ ఇన్సూరెన్స్ లేదు. ఈ-క్రాప్ నమోదు లేదు. ఆర్బీకే వ్యవస్థ నిర్వీర్యం. ఎరువులు, పురుగు మందులు లేవు. రైతులకు సున్నా వడ్డీ లేదు. సీసీఆర్సీ కార్డులు లేవు. ధరల స్థిరీకరణ లేదు. ధాన్యం కొనుగోలులో ఘోర వైఫల్యం చెందింది. మద్దతు ధర అసలే లేదు. విపత్తుల సహాయ నిధి లేదు. అసైన్డ్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్ల రద్దు చేశారు. వైయస్సార్ యంత్ర సేవ లేదు. అగ్రి టెస్టింగ్ ల్యాబులను పక్కనపెట్టారు. ఆక్వా యూనివర్సిటీ పనులకు గ్రహణం. విత్తన సబ్సిడీకి మంగళం. వైయస్సార్ పశుబీమా లేదు. ఫిష్ ఆంధ్ర అవుట్ లెట్స్ మాయం. శనగ

## రైతుల సమస్యలపై ప్రభుత్వానికి
# పట్టింపు లేదు.. బాధ్యత లేదు

రైతులకు బోనస్ దక్కడం లేదు. వ్యవసాయ సలహా మండళ్లు రద్దు. సంచార పశువైద్య సేవలకు గ్రహణం.. ధాన్యం , మిర్చి, పొగాకు తదితర పంటలకు గిట్టుబాటు ధరలు లేక నిత్యం రైతన్నలు రోడ్డెక్కుతున్నారు.

ఇదీ చంద్రబాబు పగ్గాలు చేపట్టిన తర్వాత పరిస్థితి. ఏ దశలోనూ రైతన్నను పట్టించుకునే నాథుడు లేకపోవడంతో అప్పులపాలై ఆత్మహత్మలకు ఒడిగడు తున్నారు. 2024 డిసెంబర్ నాటికి అధికారికంగానే 97 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ప్రభుత్వమే ప్రకటించింది. అన్నదాతలకు సర్కారు సాయం అందడం లేదని, బీమా పొందడం లేదని ప్రభుత్వం అంగీకరించింది. కూటమి అధికారం చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు వందలాది మంది అన్నదాతలు అసువులు బాశారు.

**వ్యవసాయం దండగన్న బాబు**

గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉండగా ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న చంద్రబాబు అన్నదాతలను ఎగతాళి చేసేలా వ్యవహరించారు. వ్యవసాయం దండగంటూ వ్యాఖ్యానించడంతో ఆయనపై తీవ్ర విమర్శలు వచ్చాయి. 2014 ఎన్నికల్లో గెలిచేందుకు వ్యవసాయ రుణాలన్నీ మాఫీ చేస్తామని బూటకపు హామీ ఇచ్చారు. రూ.86 వేల కోట్లకు పైగా రుణాలు మాఫీ చేస్తానని చెప్పి కనీసం రూ.15 వేల కోట్లు మాఫీ చేయకుండా మోసం చేశారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా పాపంపేట కూడలిలో ఆందోళన చేస్తున్న రైతులు



తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గంలో ఆందోళన చేస్తున్న ధాన్యం రైతులు



డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ముక్తేశ్వరం సెంటర్‌లో ధాన్యం ట్రాక్టర్లతో ధర్నా చేస్తున్న రైతులు



## వైయస్ జగన్ ప్రభుత్వంలో తలెత్తుకుని బతికిన రైతన్న

వైయస్ జగన్ ప్రభుత్వం రైతుల పెట్టుబడి వ్యయం కోసం వైయస్సార్ రైతుభరోసా పేరుతో ఏడాదికి రూ.13,500 అందించింది. అలాగే, పంట నష్టపోయిన రైతులకు ఒకపక్క ఉచిత పంటల బీమాను వర్తింపజేస్తూనే మరో పక్క ఇన్‌పుట్ సబ్సిడీనీ ఎప్పటికప్పుడు చెల్లించింది. దీంతో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాల్లో మొండిబకాయిలు తగ్గాయి.



- సూపర్ సిక్స్ ను ఎగవేశారు. సకాలంలో 2024-25 బడ్జెట్ ను ప్రవేశ పెట్టలేకపోయారు. అన్ని వర్గాల నుంచి విమర్శలు రావడంతో నవంబరు నెలలో తూ తూ మంత్రంగా బడ్జెట్ ను ప్రవేశ పెట్టి మమ అనిపించారు. బడ్జెట్ లో చూపిన కేటాయింపులు వ్యయం చేయకుండా అన్ని వర్గాలను వంచించారు.

## 100 రోజుల పాలనపై దప్పు

# కూటమి నేతలపై ప్రజల ఆగ్రహం

- 2024 ఆగస్ట్ లో కృష్ణా నదికి వరదలు వస్తే ప్రజలను అప్రమత్తం చేయడంలో విఫలమై 47 మంది ప్రాణాలను బలిగొన్నారు. విజయవాడలో లక్షల మంది నిరాశ్రయులయ్యారు. సహాయక చర్యల్లో విఫలమయ్యారు.
- రాష్ట్రంలో ఏ ప్రాంతంలో చూసినా 2024 ద్వితీయార్థంలో విష జ్వరాలు, వ్యాధులతో ప్రజలు సతమతమయ్యారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు అధ్వానంగా తయారవడంతో గుర్లలో అతిసారంతో పలువురు చనిపోయారు.
- ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో, సంక్షేమ హాస్టళ్లలో సైతం అతిసార కేసులు నమోదయ్యాయి.
- వందరోజుల్లో గంజాయిని నిర్మూలిస్తామని ఎన్నికల ప్రచారంలో ప్రకటనలు ఇచ్చిన చంద్రబాబు, లోకేష్ ఫెయిలయ్యారు. ఎక్కడ చూసినా గంజాయి కేసులు పెరిగిపోయాయి.
- వైయస్ జగన్ హయాంలో విశాఖపట్నంలో

పశ్చిమగోదావరి జిల్లా ఉండిలో పథకాలు ఎప్పుడిస్తారంటూ లోకేశ్‌ను నిలదీస్తున్న మహిళలు



కంటెయినర్లలో పట్టుబడిన పదార్థాలు డ్రగ్స్ కావని నిర్ధారణ. అదంతా ఉద్దేశపూర్వకంగా టీడీపీ చేసిన దుష్ప్రచారం. నూతన మద్యం విధానంతో మద్యాన్ని ఏరులై పారించేందుకు రంగం సిద్ధం చేశారు.

- ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలు, వైయస్సార్ సీపీ శ్రేణులు నిలదీయడంతో ప్రజల దృష్టిని మరలించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ కు తెరతీసింది.
- కృష్ణా నది వరదల వైఫల్యం , గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కాలేజీలో బాలిక వాష్ రూముల్లో హిడెన్ కెమెరాల వ్యవహారం, పోలవరం డయాఫ్రం వాల్ చంద్రబాబు వల్లే నాశనమైందని అంతర్జాతీయ నిపుణుల కమిటీ నివేదక ఇవ్వడం, కొత్త మెడికల్ కాలేజీలకు సీట్లు వద్దంటూ ఎన్ ఎంసీకి కూటమి సర్కారు లేఖ, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటైజేషన్ తదితర విషయాలను డైవర్ట్ చేసేందుకు కుట్రలు చేసింది.

---

బీసీ, కాపు, ఎస్సీ ఇతర కార్పొరేషన్ రుణాలను ప్రభుత్వం అర్థాంతరంగా నిలిపివేయడంపై జనాల్లో తీవ్ర చర్చ

## బీసీ రుణాలు హుళక్కి

సాగుతోంది. నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తులు స్వీకరించాక ఎందుకు నిలుపుదల చేసిందో ప్రభుత్వం నుంచి సరైన సమాధానం లేదు. ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలో బీసి కార్పొరేషన్ కింద 3,600 యూనిట్లు, కాపు కార్పొరేషన్ కింద 1,387, ఇడబ్ల్యూఎస్ కోటా కింద 215 యూనిట్లు మంజూర య్యాయి. మార్చి పదో తేదీ నుంచి అదే నెల 22 వతేదీ వరకూ ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ సైతం జరిగింది. దాదాపు 25 వేలకుపైగా దరఖాస్తులు వచ్చినట్లు చెబుతున్నారు. మండల పరిషత్ కార్యాలయాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి, లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ జరపాల్సి ఉండగా అర్థాంతరంగా నిలిపివేశారు. ఎస్సీ కార్పొరేషన్ కు సంబంధించి మే పదో తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. దరఖాస్తుల స్వీకరణ ముమ్మరంగా జరుగుతుండగా ఆన్లైన్ ప్రక్రియ ఆపేశారు. అదేమని అడిగితే ప్రభుత్వ నిర్ణయమని చెప్పారు. దీంతో బీసీ, కాపు, ఎస్సీ సామాజిక తరగతులతోపాటు కార్పొరేషన్ రుణాలు పొందాల్సిన ఇతర సామాజిక తరగతుల ప్రజల్లోనూ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.



# అమరావతి చుట్టూనే ప్రభుత్వం

కూటమి సర్కారు తన దృష్టంతా అమరావతి రాజధాని ప్రాంతంపైనే పెట్టి మిగిలిన ప్రాంతాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించింది. అమరావతి కోసం ఇబ్బడి ముబ్బడిగా అప్పులు తెచ్చి రాష్ట్ర ప్రజలందరి నెత్తిన భారాన్ని మోపింది. దాదాపు 58 కోట్ల పనులకు సంబంధించి పనులను రీస్టార్ట్ చేశారు. నిర్మాణ వ్యయ అంచనాలను 105 శాతం వరకు పెంచేసి పనులను అస్మదీయులకు కట్టబెట్టారు. టెండర్ల కేటాయింపు ద్వారా వేల కోట్లు కమీషన్లు దండుకున్నారు. ఇప్పటికే నిర్మించిన తాత్కాలిక అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు భవనాల స్థానంలో శాశ్వత భవనాల నిర్మాణం పేరుతో వేల కోట్లు వృథా చేస్తున్నారు. కేవలం 12 వేల మంది ఉద్యోగులకు ఇప్పుడు ఉన్న6 లక్షల చ.అడుగుల భవనాల్లో పనిచేస్తున్నారు. అవసరం లేకపోయినా తమ కమీషన్ల కోసం మళ్లీ 53, 57,389 చ.అడుగుల-తో నిర్మాణాలు చేస్తున్నారు. చ.అడుగుకు రూ.8,900 చెల్లిస్తున్నారు. హైదరాబాద్, బెంగళూరుల్లో చ.అడుగుకు రూ.4,500 పెడితే ఫైవ్ స్టార్ వసతులతో భారీ అపార్ట్ మెంట్లు దొరుకుతాయి. ఇప్పటికే రాజధానికి భూములిచ్చిన రైతులకు అభివృద్ధి చేసిన ప్లాట్లు ఇవ్వలేకపోయిన చంద్రబాబు మరో 44 వేల ఎకరాలను రైతుల నుంచి సమీకరించడానికి ఏర్పాట్లు చేయడంతో రాజధాని ప్రాంత రైతులు ఆగ్రహంతో ఉన్నారు. ఫోర్ లేన్ల జాతీయ రహదారులకు సైతం కిలోమీటరు వ్యయం రూ.11.16 కోట్ల నుంచి రూ.14.42 కోట్లు ఉంటుంది. అదే అమరావతిలో రోడ్ల నిర్మాణానికి కిలోమీటర్ కు రూ.50 కోట్ల నుంచి రూ.60 కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఈ విధంగా అమరావతిలో నిర్మాణాల పేరిట భారీ స్కాం జరుగుతోంది.



స్పోర్ట్స్ సిటీకి భూ సమీకరణను ఒప్పుకోని రైతులు

అయినప్పటికీ ఎన్టీఆర్ జిల్లాలో ల్యాండ్ పూలింగ్‌కు సిద్ధం

5 గ్రామాల్లో 2,874 ఎకరాల పూలింగ్.. వీటిలో ఎక్కువ పట్టా భూములే!

జమీమాచవరం గ్రామసభలో ల్యాండ్ పూలింగ్ కింద మాభూములు ఇవ్వబోమని తెలియజేస్తున్న రైతు

---

## చెత్త గుట్టలు.. స్వచ్ఛ గొప్పలు

కూటమి ప్రభుత్వానికి ప్రచారం పై ఉన్న శ్రద్ధ... ఆచరణలో లేదనడానికి స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమమే ఉదాహరణగా నిలుస్తోంది. రోజువారీ పారిశుధ్య నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేక మున్సిపాలిటీలు, పంచాయతీల్లో ఇబ్బంది పడుతుంటే.. రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రగా మారుస్తామని సీఎం చంద్రబాబు చెబుతున్నారు. అదనంగా నయా పైసా కూడా విడుదల చేయకుండానే స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర ప్రచారాన్ని కూటమి ప్రభుత్వం హోరెత్తిస్తోంది.



## మొదటి తారీఖునే జీతాలు.. ఒక వంచన

ప్రతి నెలా 1వ తేదీనే జీతాలు ఇస్తామంటూ ఎన్నికల ప్రచారంలో కూటమి నేతలు ఊదరగొట్టారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క నెల హడావుడి చేశారు. ప్రతి నెలా 1వ తేదీ ఉద్యోగులకు జీతాలు పడటం లేదు. పెన్షనర్లకు కూడా పెన్షన్లు సకాలంలో ఇవ్వడం లేదు. ప్రత నెలా ఉద్యోగులందరికీ జీతాలు వారం ఆలస్యంగా పడుతున్నాయి. ఒక్కో నెల ఇంకా ఆలస్యం అవుతున్నాయని ఉద్యోగ వర్గాలవారు చెబుతున్నారు.

## డ్రోన్ల ఈవెంట్ మాయ

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చంద్రబాబు సాధించిన విజయం ఒక్కటీ లేదు. అందుకే మైక్ దొరికితే ఐటీ, ఏఐ, డ్రోన్ వంటి పదాలతో ప్రజలను ఒక మాయా ప్రపంచంలోకి తీసుకువెళుతుంటారు. ఈ క్రమంలో 2024 అక్టోబర్ లో డ్రోన్ సమ్మిట్ 2024 పేరుతో 2 రోజుల ఈవెంట్ ను విజయవాడలో నిర్వహించారు. విజయవాడ వరదలప్పుడు డ్రోన్ల కోసం లక్షలు ఖర్చు పెట్టి హడావుడి చేశారు.

## చెల్లికి మళ్లీ పెళ్లి తరహాలో అమరావతి రీ స్టార్ట్

ఓ సినిమాలో చెల్లికి మళ్లీ పెళ్లి అంటూ కవిత చెప్పిన రీతిలో అమరావతికి మళ్లీ మళ్లీ శంకుస్థాపనలు చేయడం చంద్రబాబుకే చెల్లింది. 2015 అక్టోబర్ 22న అమరావతి నిర్మాణ శంకుస్థాపనకు ప్రధాని మోదీ వచ్చారు. అక్కడ తాత్కాలిక భవనాలు నిర్మించారు. అందులో భారీ అవినీతి జరిగింది..ఐటీ శాఖ నుంచి చంద్రబాబుకు గతంలో నోటీసులు కూడా అందాయి.. ఇప్పుడు అమరావతి రీస్టార్ట్ పేరుతో 2025 మేలో మరో పబ్లిసిటీ కార్యక్రమాన్ని చంద్రబాబు నిర్వహించారు. వేల కోట్లు వృథా చేసే కార్యక్రమానికి కోట్లు ఖర్చు పెట్టి మరోసారి శంకుస్థాపనలు చేయించారు.

## గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్లు ఊస్టింగ్

ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేసి గ్రామ స్వరాజ్యానికి సిసలైన అర్థం చెబుతూ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూపొందించిన సచివాలయ వ్యవస్థను కూటమి ప్రభుత్వం రాగానే నిర్వీర్యం చేసింది. దేశంలో తొలిసారిగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాలతో వైయస్ జగన్ విప్లవాత్మక వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. రేషనలైజేషన్ పేరుతో గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందిని కుదించాలని కూటమి సర్కారు ఉత్తర్వులు సైతం ఇచ్చింది. తాజాగా హేతుబద్ధీకరణ పేరుతో గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. మళ్లీ జన్మభూమి కమిటీలు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

## హేతుబద్ధీకరణ పేరుతో సచివాలయాల ఉద్యోగుల కుదింపు

ప్రభుత్వ సంక్షేమ ఫలాలను గుమ్మం వద్దనే అందించేందుకు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన సచివాలయ వ్యవస్థపై కూటమి ప్రభుత్వం కుట్ర పన్నింది. ఎలాగైనా సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని కంకణం కట్టుకున్న కూటమి ప్రభుత్వం హేతుబద్ధీకరణ పేరుతో మరో కుట్రకు తెరలేపింది. ఇందులో భాగంగా ఇప్పటికే వలంటీర్ల వ్యవస్థను పూర్తిగా పక్కన పెట్టగా.. సచి-వాలయ వ్యవస్థను అస్తవ్యస్తం చేస్తోంది. సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సింది పోయి వారిపై కత్తి దూస్తోంది.



## సచివాలయాలలో రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ఎత్తివేత

గత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుచూపుతో ప్రవేశ పెట్టిన రెవెన్యూ సంస్కరణల ఫలితంగా ఆటో మ్యుటేషన్ అమల్లోకి వచ్చింది. నిర్దేశించిన స్లాట్ ప్రకారం రిజిస్ట్రార్ ఆఫీసు లేదంటే గ్రామ, వార్డు సచివాలయానికి వెళితే అక్కడ కొత్త విధానంలో వెంటనే రిజిస్ట్రేషన్‌తోపాటు ఆ వివరాల ప్రకారం ఆటోమేటిక్‌గా మ్యుటేషన్ జరిగిపోయేది. మళ్లీ మ్యుటేషన్ కోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవడం, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండేది కాదు. కానీ కూటమి ప్రభుత్వం సచివాలయంలో రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్ రద్దు చేసింది.

## ఇంటి వద్దకే పెన్షన్ కట్

గత ప్రభుత్వం అమలు చేసిన ఇంటింటి పెన్షన్ విధానాన్ని సైతం కూటమి సర్కారు ఎత్తివేసింది. కోడికూయక ముందే వాలంటీర్లు పెన్షనర్ల ఇంటికి వెళ్లి వారిని ఆప్యాయంగా పలుకరించి నగదు అందించేవారు. కూటమి ప్రభుత్వం రాగానే వాలంటీర్లను పక్కన పెట్టి సచివాలయ సిబ్బందితో కొన్ని నెలలు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయించినట్లు నాటకాలాడింది. ఇప్పుడు ఆఫీసుల వద్దనే రోజులో ఏదో ఒక సమయంలో ఇస్తున్నారు. దీంతో సచివాలయాల వద్ద వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడుతుంటే ఇంటి వద్దే పెన్షన్లు ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటున్నారు.

## సచివాలయ ఉద్యోగులపై దాడులు

కూటమి పాలనలో ఉద్యోగుల భద్రత కొరవడింది. అనంతపురం జిల్లాలో 2025 మే 29న రాజేష్ నాయుడు అనే టీడీపీ నాయకుడు మహానాడుకి ప్రజలను తరలించలేదనే కారణంతో అశ్వథ్‌రెడ్డి అనే సచివాలయం ఉద్యోగిని అసభ్యపదజాలంతో దూషించాడు. కావాలంటే రికార్డు చేసుకోండని భయంలేకుండా బెదిరింపులకు దిగాడు. చంద్రగిరి నియోజకవర్గం రామిరెడ్డిపల్లె అనే పంచాయతీలో ఒక టీడీపీ నాయకుడు తన బిల్లుల కోసం గ్రామ సచివాలయానికి వెళ్లి ఉద్యోగులను దుర్భాషలాడి వారిని బయటకు పంపి కార్యాలయానికి తాళం వేశాడు.

## సర్వేల పేరుతో ఉద్యోగులపై పనిభారం.. అనవసర వ్యాపకం

సచివాలయ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం వివిధ రకాల సర్వేల పేరుతో తీవ్ర మనోవేదనకు గురిచేస్తోంది. ఏకకాలంలో ఒకటికి మూడు సర్వేలను నిర్వహించడంతో పాటు వాటిని అదే రోజు ఆన్లైన్ చేయాలంటూ తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారు. గతంలో ఒక్కొక్క సచివాలయ పరిధిలో 20 నుంచి 25 మంది వాలంటీర్లు ఉండగా వీరు సర్వే చేసేవారు. ఆ సర్వే వివరాలు సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆన్లైన్ చేసేవారు. అయితే వాలంటీర్ల వ్యవస్థ ప్రస్తుతం నిర్వీర్యం కావడంతో సచివాలయ సిబ్బంది పై తీవ్రమైన ఒత్తిడి పెరిగింది.

## ఎండీయూ వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ సరుకులు పంపిణీ కట్

ఎండల్లో, వానల్లో చాంతాడంత క్యూలైన్లలో కార్డుదారుల ఎదురుచూపులు.. డీలర్ల దయాదాక్షిణ్యాలు, చీదరింపులు.. షాపు నుంచి ఇంటికి మోతబరువు భారం.. డీలర్ల మాయాజాలం, ఎవరూ తీసుకోకపోతే రేషన్ నొక్కేయడం.. ముక్కిపోయిన, పురుగుపట్టిన బియ్యం సరఫరా.. 2019కి ముందు రాష్ట్రంలో రేషన్ షాపుల పరిస్థితి ఇదీ. పేదలు రేషన్ సరుకుల కోసం గంటల తరబడి క్యూలైన్లలో నిరీక్షించకూడదనే సదుద్దేశంతో గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలుచేసిన ఇంటి వద్దకే రేషన్ ఎండీయూ విధానాన్ని ప్రస్తుత టీడీపీ కూటమి ప్రభుత్వం పూర్తిగా రద్దుచేసింది. మళ్లీ తన పాత విధానాన్నే తీసుకువచ్చింది.



విజయవాడ వరద ప్రభావానికి గురైన ప్రజలు **6 లక్షల మంది**

మృతుల సంఖ్య **47**

నష్టం **₹6,882 కోట్లు**



బాబు తప్పిదం..

# బెజవాడకు ఉపద్రవం

చంద్రబాబు కూటమి సర్కారు నిర్లక్ష్యం వల్ల 2024 సెప్టెంబర్ లో బెజవాడ నగరం పెను ఉపద్రవాన్ని చవిచూసింది. భారత వాతావరణ శాఖ ముందస్తుగా హెచ్చరికలు చేసినా సీఎం, మంత్రులు కనీస అప్రమత్తత పాటించపోవడం, అధికారులను సిద్ధం చేయకపోవడంతో విజయవాడ నగరం కనీ వినీ ఎరుగని విపత్తును ఎదుర్కొంది. ఫలితంగా 47 మందికి పైగా వరదల్లో మృతి చెందగా, లక్షల మంది నిరాశ్రయులయ్యారు. సహాయక చర్యల్లోనూ ప్రభుత్వం విఫలమైంది. ఆహారం అందక రోజుల తరబడి బాధితులు ఇళ్లలోంచి బయటికి రాలేక అల్లాడిపోయారు. పలువురు ఆకలితో మరణించారు. ముంపునకు గురైన ప్రాంతాల్లోని ఇళ్ల నుంచి బాధితులను బయటికి తీసుకురావడానికి తగినన్ని బోట్లు ఏర్పాటు చేయకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చంద్రబాబు బుల్డోజర్, బోట్లు ఎక్కి వరద నీటిలో షికారు చేస్తూ.. ఫొటోలకు ఫోజులిస్తూ.. యంత్రాంగాన్ని తన వెనుక తిప్పుకోవడంతో బాధితులకు సాయం అందించడానికి అవరోధాలు తలెత్తాయి. అధికారిక లెక్కల ప్రకారం 2,13,456 ఇళ్లు నీట మునిగాయి, 2,14,698 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. మొత్తం నష్టం రూ.6,882 కోట్లు.

## ప్రభుత్వానికి ముందే తెలుసు



బుడమేరుకు 35 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వస్తుందని ముందు రోజే మాకు తెలుసు. 2 లక్షల మందిని పునరావాస శిబిరాలకు తరలించడం అసాధ్యమైన ప్రక్రియ. గోదావరి జిల్లాల్లో వరద వస్తుందని చెబితే.. మాకు తెలుసు, తగ్గిపోతుందిలే అని లంక గ్రామాల ప్రజలు చెబుతారు. ప్రజలు వెళ్లరనే మేము వారికి చెప్పలేదు.

**– మీడియాతో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా**

## మాకు ఎటువంటి అలెర్ట్ లేదు



బుడమేరు ప్రవాహ సామర్థ్యం 15 వేల క్యూసెక్కులు. అలాంటిది 40 వేల క్యూసెక్కుల వరద వచ్చింది. దీంతో గండ్లు పడ్డాయి. వెలగలేరు రెగ్యులేటర్ గేట్లు ఎత్తారు. రెండు వైపుల నుంచి వరద విజయవాడను చుట్టుముట్టింది. వరద వస్తుందనే సమాచారం మాకు లేదు.

**– మీడియాతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన**

## వరదపై ప్రభుత్వానికి సమాచారం ఇచ్చాం



బుడమేరుకు వరద వస్తోందని.. వెలగ లేరు రెగ్యులేటర్ గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేస్తామని శనివారం (ఆగస్టు 31) నా కంటే ముందే ఎస్ఈ, ఈఈలు ప్రభుత్వానికి సమాచారం ఇచ్చారు. ఆ తర్వాత మధ్యాహ్నం నేను తహసీల్దార్లకు ఫోన్ చేసి చెప్పా.

**– మాధవ్ నాయక్, వెలగలేరు రెగ్యులేటర్ డీఈ**



భారీ వర్షాలతో ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ సౌధాన్ని వరద ముంచెత్తింది. దీంతో చంద్రబాబు కూడా వరద బాధితుడిగా మారారు. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ సంస్థ (ఐఎండీ) 2024 ఆగస్టు 28నే హెచ్చరించింది. ఉన్నతాధికారులతో సమీక్షించాల్సిన చంద్రబాబు తన కర్తవ్యాన్ని విస్మరించారు. కృష్ణా వరద ధాటికి రాత్రికి తన ఇల్లు మునగడంతో,

## అక్రమ నివాస ఫలితం.. చంద్రబాబు కరకట్ట కొంప మునక

వరద వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకు రాత్రి విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోకి సీఎం చంద్రబాబు షిఫ్ట్ అయ్యారు. కలెక్టర్ కార్యాలయం నుంచే సహాయక చర్యలను పర్యవేక్షిస్తానని సీఎం చంద్రబాబు డ్రామాలాడారు. ప్రకాశం బ్యారేజ్‌లోకి వరద ప్రవాహం 9,17,976 క్యూసెక్కులకు చేరడంతో కృష్ణా నది కరకట్ట లోపల సీఎం చంద్రబాబు నివాసం ఉన్న అక్రమ సౌధం సహా 35 బంగ్లాలను వరద చుట్టుముట్టింది.

ఇందులో చంద్రబాబు తనయుడు, మంత్రి లోకేశ్ గెస్ట్ హౌస్‌గా పేర్కొనే అప్పారావు బంగ్లా కూడా ఉంది. కృష్ణా నదికి 2019లో ఆగస్టు 14 నుంచి 17 వరకూ భారీ వరదలు వచ్చాయి. అప్పుడు కూడా చంద్రబాబు నివాసంతోపాటూ 35 అక్రమ బంగ్లాలు నీట



మునిగాయి. 2020, 2021, 2022లోనూ ఇదే జరిగింది. అప్పట్లో తన నివాసాన్ని ముంచడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై ఆరోపణలు చేసిన చంద్రబాబు.. తాను అధికారంలో ఉండగా జరిగిన ముంపు ముప్పును తప్పించుకోలేకపోయారు.

---

ఇక విజయవాడకు తన వల్ల వచ్చిన వరద కష్టాల నుంచి గట్టెక్కడానికి చంద్రబాబు.. డిప్యూటీ సీఎం పవన్ ను వాడుకున్నారు. డ్రోన్లతో చంద్రబాబు అద్భుతంగా చేశారని పవన్‌కళ్యాణ్ చెప్పుకున్నారు. ఈ వరదలకు విజయవాడలో దాదాపు 6 లక్షల మంది నిరాశ్రయులు అయ్యారు. ఒక డ్రోన్ రోజుకు తిరిగితే అక్కడున్నవాళ్లు చెప్పినదాని ప్రకారం 12 సార్లు. మరి ఎంత మందికి ఇచ్చారు? ఎంతమందికి ఆహారాన్ని చేరవేశారు. వరద-

## డ్రోన్ల పేరిట ప్రచార ఆర్భాటం

లను గుర్తించడంలో వాళ్ల టెక్నాలజీ, ప్రవచనాలు అన్నీ ఫేక్ ముచ్చట్లుగా తేలిపోయాయి. డ్రోన్‌తో సహాయం అందుకున్న ఒక మహిళ ఏఐ క్రియేటెడ్ పిక్ టీడీపీ వాళ్లు తయారు చేస్తే పవన్ దాన్ని ట్వీట్ చేయడంతో విమర్శలు వెల్లువెత్తాయి. ఆ వెంటనే డిలీట్ చేశారు. బాబుకోసం ఇంతలా అభాసుపాలు అయ్యారు.



**పవన్ కల్యాణ్ ట్వీట్ లో జతచేసిన ఏఐ ఫొటో. ఇది ఏఐ ఫొటో అని తెలియడంతో డిలీట్ చేసిన పవన్**



అన్ని ఖర్చుల్లోనూ భోజనాల ఖర్చే రూ.368.18 కోట్లు చేసినట్లు చూపించారు. బాధితులకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు అందించిన ఆహారం ముంపు ప్రాంతాల్లో శివారు ప్రాంతాలకు వాటిని తీసుకెళ్లడం సాధ్యం కాలేదు. కానీ.. చంద్రబాబు మాత్రం ప్రభుత్వం తరఫున 97 లక్షల మందికి ఆహారం అందించినట్టు లెక్క రాసేశారు. 97.70 లక్షల మందికి టిఫిన్, లంచ్, డిన్నర్‌కి రూ.368.18 కోట్లు ఖర్చు చేసినట్టు లెక్కల్లో చూపారు. అంటే ఒక్కో బాధితుడికి రోజుకు రూ.376 చొప్పున ఆహారం కోసం ఖర్చు చేసినట్టు రాసుకుని ఆ మొత్తాన్ని కొల్లగొట్టారు. ఆహారం అందక జనం అష్టకష్టాలు పడితే.. వారికి స్టార్ హోటల్ భోజనం పెట్టినట్టు చెప్పడాన్ని బట్టి అవినీతి ఏ స్థాయిలో జరిగిందో అర్థం చేసుకోవచ్చు. వరద బాధితులకు 94 లక్షల మంచినీళ్ల బాటిల్లు ఇచ్చినట్టు లెక్క రాసుకుని రూ.26.80 కోట్లను పాలకులు బొక్కేశారు. నిత్యావసర సరుకులు కూడా అందరికీ అందకపోయినా లక్షలాది మందికి ఇచ్చేసినట్లు.. అందుకోసం రూ.61 కోట్లకు పైగా ఖర్చయినట్టు లెక్కల్లో చూపించారు. కొన్నిచోట్ల వరద కంపు కొట్టినా, చెత్త కనిపించినా పారిశుధ్యం మాత్రం సూపర్‌గా ఉందని.. ఇలా చేయడానికి రూ.51 కోట్లు ఖర్చయ్యిందని లెక్కల్లో రాసేసుకున్నారు.

## పులిహోర ప్యాకెట్ రూ.376

## అగ్గిపెట్టెలు, కొవ్వొత్తుల కోటా రూ.23 కోట్లు

కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలకు రూ.23.07 కోట్లు ఖర్చు చేసినట్లు చూపించారు. అసలు జనానికి ఇవి ఎక్కడ ఇచ్చారో అధికారులు కూడా చెప్పలేకపోతున్నారు. దీనిపై తీవ్రస్థాయిలో విమర్శలు రావడంతో మొబైల్ జనరేటర్ల ఖర్చు కూడా అందులో ఉందని కవర్ చేశారు. కానీ.. అవి ఎక్కడ, ఎన్ని పెట్టారో కూడా అధికారులకు తెలియదు.

## డ్రోన్ల ఖర్చు రూ.2 కోట్లు

వరద ఖర్చుల వింతల్లో డ్రోన్ల ఖర్చు సరికొత్తగా ఉంది. కేవలం డ్రోన్ల కోసం రూ.2 కోట్లు ఖర్చు చేసినట్టు చూపించారు. డ్రోన్లతో ఆహారం సరఫరా చేసినట్టు ఏఐ సాయంతో ఫొటోలు తయారు చేసి.. వాటి కోసం కోట్లు ఖర్చయినట్టు లెక్కలు రాశారు. చెత్త తరలింపు, వరద నీరు తోడటం వంటి ఖర్చులే రూ.7 కోట్లు దాటిపోయాయి. వరద బాధితుల తరలింపు, చెత్త ఎత్తడం, పారిశుధ్యం ఈ లెక్క వేరేగా ఉంది. అవన్నీ కలుపుకుంటే ఖర్చులే రూ.557 కోట్లు దాటిపోయింది.

## వద్దంటూనే రేషన్ వాహనాలు వాడేశారు

ఇంటి వద్దే లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందించే సదుద్దేశంతో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎండీయూ వ్యవస్థను తీసుకొచ్చారు. ఆ వాహనాలపై ప్రతిపక్షంలో ఉన్నపుడు పెద్దఎత్తున విమర్శలు చేసిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక ఆ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి సిద్ధమయ్యారు. కట్ చేస్తే.. వరద బాధితులకు సహాయం చేయడానికి ఇప్పుడు ఆ వాహనాలే ప్రభుత్వానికి దిక్కయ్యాయి. ముంపు ప్రాంతాల్లో మూలమూలకు తిరుగుతూ బాధితులకు సహాయం చేశాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వందలాది వాహనాలను విజయవాడకు రప్పించారు. వాటిలోనే నిత్యావసరాలు ముంపు ప్రాంతాల్లో పంపిణీ చేశారు.









# బెజవాడను కాపాడిన వైయస్ జగన్ కట్టిన గ్రేట్ వాల్

- కృష్ణలంక వాసుల ఆనందం
- చరిత్రలో ఎన్నడూ రాని వరద వచ్చినా కాపాడిన వైనం

ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీరు కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టకపోయి ఉంటే తమ జీవితాలు పూర్తిగా అతలాకుతలమయ్యేవని విజయవాడ కృష్ణలంక ప్రాంత ప్రజలు మాజీ సీఎం వైఎస్‌కు చెప్పుకున్నారు. పులివెందుల పర్యటన ముగించుకుని 2024 సెప్టెంబర్ 2న విజయవాడ చేరుకున్న ఆయన రిటైనింగ్ వాల్ దగ్గర కృష్ణా నది ప్రవాహాన్ని పరిశీలిం-చేందుకు అక్కడ ఆగారు. దీంతో కృష్ణలంక, రాణిగారితోట, వారధి ప్రాంతాల ప్రజలు అక్కడికి చేరుకుని వైఎస్ జగన్‌తో తమ సంతోషాన్ని పంచుకున్నారు. మీరు చేసిన మంచి పనుల కారణంగా మీం ఈరోజు క్షేమంగా ఉన్నామని, మాకు వరద ప్రమాదం తప్పిందని.. లేదంటే సింగ్‌నగర్ ప్రజల్లా తమ జీవితాలు అతలాకుతలం అయ్యేవని చెప్పారు. ఈ సందర్భంగా వారంతా జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహాయక చర్యల్లో అండగా ఉంటాయని జగన్ వారికి భరోసా ఇచ్చారు.




విజయవాడ వరద సహాయక చర్యల్లో ఉపయోగపడిన వైయస్ జగన్ తీసుకొచ్చిన వ్యవస్థలు

## రూ.500 కోట్ల విరాళాలు హుష్ కాకే!

వరద బాధితులను ఆదుకోవడానికి చంద్రబాబు భారీగా విరాళాలు సేకరించారు. రూ.500 కోట్లకు పైగా నిధులు దాతల నుంచి అందినట్టు ప్రకటించారు. వాటికి మించి రూ.557 కోట్ల ఖర్చుల లెక్కలు చూపించడంపై ఆరోపణలు వెల్లువెత్తాయి. రాష్ట్రాన్ని కుంగదీసిన వరద చంద్రబాబు సర్కారుకు కాసులు కురిపించినట్టు స్పష్టమవుతోంది. బాధితులకు రూ.602 కోట్ల నష్టపరిహారం ఇచ్చినట్టు ప్రకటించినా.. అందులో చాలా మందికి అందలేదు.



**25.10.2024 :** విజయవాడలో వరద సాయం కోసం ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడించిన బాధితులు




## ఈవీఎం ప్రభుత్వం

- చెత్త సీఎం
- చెత్త మంత్రులు

వరద నివారణ చర్యలలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. విపత్తు నివారణ, సహాయక చర్యల్లో డిప్యూటీ సీఎం పవన్, ఆర్టీజీఎస్ మంత్రి లోకేష్, హోం మంత్రి అనిత, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, సివిల్ సప్లై మంత్రి మనోహర్, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తదితరులు వరద సహాయక చర్యల్లో పూర్తిగా విఫలమయ్యారు.

ఆగస్టు 30, 2024న భారీ వర్షాలు మొదలయ్యాయి. కొండచరియలు విరిగిపడి, కొట్టుకుపోయి 10 మంది వరకూ మరణించారు. పరిస్థితిని ఏ మాత్రం అంచనా వేయకుండా, కనీసం రివ్యూ మీటింగ్ కూడా చంద్రబాబు ఏర్పాటు చేసుకోలేదు. అందరూ

## ఇటు వరదలు.. సింగపూర్ చెక్కేసిన మంత్రి అనగాని

వీకెండ్ సరదాల ధోరణిలో ఉన్నారు. రెవెన్యూ శాఖ మంత్రిగా ఉన్న అనగాని సత్యప్రసాద్ సింగపూర్ చెక్కేశారు. ప్రజల కష్టాలను చూడకుండా, వారిని ఏ మాత్రం పట్టించుకోకుండా విమానాల్లో విదేశీ యాత్రల్లో ఎంజాయ్ చేశారు.

**హైదరాబాద్ కి వెళ్లిపోయిన పవన్, లోకేష్ :** వర్షాల కారణంగానే చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు నరసరావుపేటలో పెట్టుకున్న వన మహోత్సవ కార్యక్రమాన్ని రద్దు చేసుకున్నారు. ఆ కార్యక్రమాన్ని మంగళగిరిలో ఏర్పాటు చేసుకున్నారు. వాయుగుండం గురించి కానీ, భారీ వర్షాల గురించి కానీ పట్టించుకోలేదు. 2024 ఆగస్టు 30న ఆ కార్యక్రమం అయిపోగానే, అదే రోజు సాయంత్రం పవన్‌కళ్యాణ్ హైదరాబాద్ వెళ్లిపోయారు. మరోవైపు నారా లోకేష్ కూడా విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళ్లిపోయారు. బాధితుల పట్ల వారికున్న చిత్తశుద్ధి ఇది.

**సినీ వేడుకల్లో చంద్రబాబు బాలకృష్ణ :** మరుసటి రోజు 2024 ఆగస్టు 31న చంద్రబాబు కర్నూలు వెళ్లి, బాలకృష్ణ సినీ స్వర్ణోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు అక్కడ నుంచి హైదరాబాద్ వెళ్లడానికి అన్ని ఏర్పాట్లూ చేసుకున్నారు.

# బాబు తప్పిదం.. బెజవాడకు ఉపద్రవం



**పట్టు జారితే అంతే :** సింగ్ నగర్ లో ప్రొక్లెయిన్లపై బాధితుల తరలింపు



నడి సంద్రంలో నగరం : విజయవాడలో నీట మునిగిన సింగ్ నగర్ ఏరియల్ వ్యూ



**చిట్టి పడవ:** పైపుల రోడ్డులో చిన్నతొట్టిలో చిన్నారుల తరలింపు



**తలో చెయ్యేసి:** వృద్ధుడిని వరదబారి నుంచి కాపాడుతూ..



**ఎంత తోడినా:** దుకాణంలో చేరిన నీటిని తోడుతూ..



**రిక్షావాలా జిందాబాద్:** చిట్టినగర్‌లో ఓ కుటుంబాన్ని తీసుకువెళుతున్న వృద్ధుడు



**నేనున్నాగా:** బిడ్డలతో సురక్షితంగా తీసుకెళ్తున్న తండ్రులు



**ఊరా.. చెరువా:** వరద నీటితో నిండిన కండ్రిక



**ఇల్లూ చెరువే:** కండ్రికలో వరదనీరు చేరడంతో ఇలా



**ఇది పెట్రోల్ బంకే:** సింగ్‌నగర్ నూజివీడు రోడ్డులో నీట మునిగిన బంక్



**వాహనాల ఈత:** సింగ్‌నగర్-నూజివీడు రోడ్డులో ఇదీ పరిస్థితి



**మాతోనే:** పెంపుడు కుక్కతో..

# ఆలయాలు.. అపచారాలు

హిందూ మత ఉద్ధారకులు తామే అని చెప్పుకుంటున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు రాష్ట్రంలో మత రాజకీయాలు చేస్తున్నారు. తిరుమలలో వేయి కాళ్ల మండపం మొదలుకుని ఇటీవల కాశినాయన క్షేత్రం వరకు దాదాపు 40కి పైగా గుడులను కూల్చివేసిన చంద్రబాబు ఇప్పుడు నీతులు చెబుతున్నారు. గోదావరి పుష్కరాల్లో తన పబ్లిసిటీ కోసం 29 మంది భక్తుల ప్రాణాలు పోవడానికి కారణమైన చంద్రబాబు చివరికి అధికారం కోసం వైయస్ జగన్ హయాంలో ఆలయాల్లో అనేక కుట్రలకు పాల్పడ్డారు. తన పార్టీ వారితో ఆలయాల్లో అపచారాలు చేయించి.. జగన్ సర్కారుపై దుష్ప్రచారాలు చేయించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక తిరుమలలో నిత్యం అపచారాలు, ఘోరాలు జరుగుతున్నా వాటిని నివారించడంలో చంద్రబాబు విఫలమయ్యారు. మరోవైపు రామతీర్థంలో రాముడి విగ్రహం తల నరికిన వ్యక్తికి స్వయంగా చంద్రబాబు రూ.5 లక్షలు చెక్ అందించడం గమనార్హం. గతంలో లౌకిక వాదిగా ప్రచారం చేసుకుని ఇప్పుడు సనాతన ధర్మ పరిరక్షుడిగా వేషం మార్చిన పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎం పోస్టులో ఉన్నప్పటికీ కూటమి పాలనలో ఆలయాల్లో అపవిత్రాలు, ఘోరాలపై స్పందించకపోవడం గమనార్హం.



## అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచే టీటీడీ వేదికగా రాజకీయాలు మొదలుపెట్టిన చంద్రబాబు

అనైతిక పొత్తులు, కుటిల వ్యూహాలు, నీచ ప్రచారాలతో పాటు తెరవెనుక కుట్రలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నిత్యం అభద్రతాభావంతో బతుకుతున్నారు. ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ వైయస్ జగన్ మోహన్ రెడ్డికి నేటికీ ప్రజల్లో క్రేజ్ తగ్గకపోవడం, 40 శాతం ఓట్లను వైయస్సార్ సీపీ సాధించడం చంద్రబాబుకు మింగుడుపడటం లేదు. వీటికి తోడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకపోవడం, వరద సహాయక చర్యల్లో వైఫల్యం , విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ తదితర అంశాలపై ప్రజల దృష్టిని మరల్చడానికి నానా కుట్రలు చేస్తున్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డిని రాజకీయంగా జీరో చేయాలనే కుటిల ఆలోచనతో చంద్రబాబు అండ్ కో సరికొత్త దుష్ప్రచారాలకు తెరతీసింది. అందుకోసం తమ రాజకీయ ప్రచారాస్త్రంగా తిరుమల తిరుపతి దేవస్థానాలను వాడుకుంటోంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి టీటీడీపై ఉద్దేశపూర్వకంగా స్టేట్‌మెంట్లు ఇవ్వడం, తాజాగా లడ్డు ప్రసాదం తయారీలో వినియోగించే నెయ్యిపై చంద్రబాబు, కూటమి నేతలు దారుణమైన ఆరోపణలు చేయడం అందులో భాగమే. టీటీడీపై కూటమి నేతలు ప్రకటనలు, మీడియాతో ఆలయ ఈవో వ్యాఖ్యలు నిశితంగా పరిశీలిస్తే.. ఈ కుట్ర వెనుక చంద్రబాబు రాజకీయ ప్రయోజనాలు దాగి ఉన్నాయని స్పష్టంగా తెలుస్తుంది.





# ఈవో, సీఎం, లోకేష్ పరస్పర విరుద్ధ స్టేట్‌మెంట్లు




**నెయ్యిలో వెజిటబుల్ ఫ్యాట్ ఉంది**
- జులై 23న టీటీడీ ఈవో శ్యామలరావు

## మీడియాతో జులై 23న ఈవో

"లడ్డూ తయారీలో వాడే ఆవు నెయ్యి క్వాలిటీ పెంచే వరకు లడ్డూ క్వాలిటీలో పెద్దగా ఇంప్రూవ్ మెంట్ ఉండదని నిపుణులు, పాత వర్కర్స్ చెప్పారు. లడ్డూల తయారీకి వాడే ఘీ క్వాలిటీ పెంచాలని సప్లయర్స్ ను కోరాం. కొంత మెరుగుపడింది. కానీ కొంతమంది క్వాలిటీని మెరుగుపరచకపోవడంతో ఎన్ ఏ బీ ఎల్ ల్యాబ్ కు శాంపిల్ ను పంపాము. ఇద్దరు సప్లయర్స్ సరఫరా చేసిన నెయ్యిలో అడల్టరేషన్ ఉందని తేలింది. వెజిటబుల్ ప్యాట్ (వనస్పతి) ఉందని తెలిసింది. "

## సెప్టెంబర్ 18న ఎన్డీయే సమావేశంలో చంద్రబాబు

"దేవుడి దగ్గర పెట్టే ప్రసాదం అపవిత్రం చేసే విధంగా.. ఒక్కోసారి బాధ వేస్తుంది.. నాసిరకమైన ఇంగ్రిడెంట్స్ కాకుండా ఘీకి బదులు యానిమల్ ఫ్యాట్ కూడా వాడారు.. ఈ రోజు స్వచ్ఛమైన ఘీ తేమన్నాం.. నాణ్యత పెరిగింది."







**నెయ్యిలో పంది కొవ్వు కలిసింది**
- సెప్టెంబర్ 20న టీటీడీ ఈవో

## బాబు స్టేట్‌మెంట్ తర్వాత మాట మార్చిన ఈవో

**సెప్టెంబర్ 20న మీడియాతో ఈవో :** "శ్రీ వారి లడ్డూ ప్రసాదాల తయారీలో వాడే నెయ్యిలో పందికొవ్వు, గొడ్డు కొవ్వు, చేప నూనె ఉన్నట్లు ఎన్డీడీబీ కాఫ్ సంస్థ నివేదికలో వెల్లడైంది. నెయ్యిని సరఫరా చేసిన ఏఆర్ డెయిరీ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టాం. 4 ట్యాంకర్లను వాడలేదు."

**ఎలాంటి ఆధారం లేకుండా కల్తీ జరిగిందన్న చంద్రబాబు.. మరోసారి భక్తుల మనోభావాలకు గాయం**

**22- 09-2024న సీఎం చంద్రబాబు :** ఏఆర్ డెయిరీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ 12-03-2024న రివర్స్ టెండరింగ్‌లో పాల్గొంది. 10 లక్షల కేజీల ఆవు నెయ్యి కోసం టెండర్లు పిలిచారు. ఇది 8-5-2024న కేజీ రూ.319.80 కు ఫైనల్ అయ్యింది. జూన్ 12, 2024 నుంచి సప్లై మొదలు పెట్టింది. 6.07.2024న సరఫరా చేసిన రెండు ట్యాంకర్లు, 15.07.2024న సరఫరా చేసిన రెండు ట్యాంకర్లలో నెయ్యి నాణ్యత సరిగా లేదని ఈవో ఎనలైజ్ చేశారు. నాలుగు ట్యాంకర్స్ వచ్చాయి. వాటిని వాడారు. ఆ నాలుగు ట్యాంకర్స్ శాంపిల్‌ను ఈవో తన విచక్షణాధికారంతో NDBB ల్యాబ్‌కి పంపించారు. 16.07.2024న, 23.07.2024న రిపోర్ట్స్ బ్యాక్ వచ్చాయి.



ఉండవల్లి నివాసంలో మీడియాతో మాట్లాడుతున్న చంద్రబాబు






## 23- 09-2024న చంద్రబాబును బుక్ చేస్తూ లోకేష్ చేసిన ట్వీట్

తన తండ్రి చంద్రబాబు చెప్పిన దానికి భిన్నంగా లోకేష్ ట్వీట్ చేశాడు. జూన్ 12 నుంచి 8 ట్యాంకర్ల నెయ్యి సరఫరా జరిగితే అందులో నాలుగు ట్యాంకర్లు వెనక్కి పంపినట్లు ఉన్న రిపోర్టును ట్వీట్ కు లోకేష్ జత చేశాడు.

## మరోవైపు అనుమానిత నెయ్యిని వాడలేదని నేషనల్ మీడియాకు చెప్పిన ఈవో







కల్తీ అయిన నెయ్యిని లడ్డూల తయారీలో వాడలేదు

- టీటీడీ రిపోర్టు




కల్తీ అయిన నెయ్యిని లడ్డూల తయారీలో వాడలేదు

- టీటీడీ

- తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి లడ్డూ తయారీకి ఉపయోగించే నెయ్యిలో జంతు కొవ్వులను కలిపారన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరోపణలపై వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు సుప్రీం కోర్టు పర్యవేక్షణలో ఓ కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ సీనియర్ నేత, ప్రముఖ ఆర్థికవేత డాక్టర్ సుబ్రమణ్యం స్వామి ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశారు.

## చంద్రబాబుకు సుప్రీంకోర్టు అక్షింతలు

- చంద్రబాబు ఏర్పాటుచేసిన సిట్ రద్దు
- సీబీఐ పర్యవేక్షణలో కొత్త సిట్ ఏర్పాటు

- అలాగే లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారంలో దర్యాప్తు, స్వతంత్ర విచారణ జరిపేందుకు సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తిని నియమించాలని కోరుతూ రాజ్యసభ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వైవీ సుబ్బారెడ్డి కూడా పిల్ దాఖలు చేశారు. ఇదే అంశం పై ఇతర రాష్ట్రాలకు చెందిన సంపత్, శ్రీధర్, సురేష్ చవంకే వేర్వేరుగా రెండు పిటిషన్లు దాఖలు చేశారు.
- ఈ నాలుగు వ్యాజ్యాలపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మాసనం.. నెయ్యిలో జంతు కొవ్వులు కలిపారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన రాజకీయ ప్రకటనలపై అసహనం వ్యక్తం చేసింది.



allegations contained against the manufacture/preparation of prasadam and the Trust.

2. An FIR has been registered alleging therein that the ghee received in two tankers supplied on 06.07.2024 and two tankers supplied on 12.07.2024 by the same supplier found to be adulterated.

3. It is the allegation in the FIR that the adulterated ghee was used in manufacture/preparation of prasadam/laddoos. The allegations in the FIR has the potential of hurting the sentiments of crores of devotees/people residing worldwise.

4. On the last date, we had requested Shri Tushar Mehta, learned Solicitor General of India to take instructions as to whether the investigation can be continued by the Special Investigation Team (SIT) which was constituted by the State Government or it should be conducted by an Investigating Agency.

5. Shri Tushar Mehta, learned Solicitor General of India, on instructions, states that he has enquired about the credentials of the Members of the SIT constituted by the State Government and found that all the members of the SIT constituted by the State Government have good reputations. He, therefore, states that there shall be no issue if the investigation is conducted by the said SIT.

6. He, however, submits that this Court can direct an officer of the Central Government who is senior to the Members of the SIT to supervise the investigation.

7. At the outset, we clarify that we have not gone into the allegations and counter allegations made in either of the petitions or the stand of the respondents.

8. We clarify that we would not permit the Court to be used as a political Battleground.

9. However, in order to assuage the feelings of crores of people/devotees, we find that the investigation should be conducted by an independent SIT consisting of the representatives of the Central Bureau of Investigation (CBI), representatives of the State Government and a representative of the Food Safety and Standards Authority of India (FSSAI). We further find that it will be appropriate that the investigation is carried out under the supervision of the Director of CBI.

10. We, however, clarify that the instant order passed by this Court should not be construed as any reflection on the independentness or the fairness of the officers of the SIT constituted by the State Government. We are passing order regarding entrustment of this matter to an independent agency consisting of the aforesaid members only to assuage the feelings of crores of people/devotees having faith in the deity.

11. We, therefore, dispose of these petitions with the following directions:-

I) The SIT constituted by the State Government is substituted as under:-

i. Two officers from the CBI, to be nominated by the Director, CBI.

ii. Two officers from the Andhra Pradesh Police, to be nominated by the Government of Andhra Pradesh.

iii. One senior officer of the FSSAI, to be nominated by the Chairperson of the FSSAI.

II) The SIT shall work under the supervision of the Director of CBI.

12. Pending application(s), if any, shall stand disposed of.

(NARENDRA PRASAD)
DEPUTY REGISTRAR

(ANJU KAPOOR)
COURT MASTER

### అక్టోబరు 4న జరిగిన సుప్రీంకోర్టు విచారణలో కీలక ఉత్తర్వులు

- కోట్ల మంది శ్రీవారి భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని స్వతంత్ర సిట్ ఏర్పాటు. తద్వారా దర్యాప్తుపై విశ్వసనీయత పెరుగుతుందన్న అత్యున్నత న్యాయస్థానం.



- ప్రత్యేక సిట్ దర్యాప్తును పర్యవేక్షించాలని సీబీఐ డైరెక్టర్‌కి కోర్టు ఆదేశం
- ఈ మొత్తం వ్యవహారాన్ని రాజకీయ డ్రామాగా మారనివ్వబోమని వ్యాఖ్య
- నెయ్యిపై జులైలో నివేదిక వస్తే సెప్టెంబర్‌లో ఎందుకు మాట్లాడారు? అని సీఎం చంద్రబాబును మరోసారి ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- చంద్రబాబు వ్యాఖ్యలు ఖచ్చితంగా ప్రభావితం చేస్తాయని, అందువల్ల స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని కోరిన సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్
- దర్యాప్తు బృందంలో ఇద్దరు సీబీఐ అధికారులు, ఇద్దరు రాష్ట్ర పోలీసులు, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒకరిని నియమించింది
- ఈ మొత్తం వ్యవహారాన్ని ఎంతమాత్రం రాజకీయ డ్రామాగా మారనివ్వబోమని, రాజకీయ పోరాటాలకు న్యాయస్థానాన్ని వేదిక కానివ్వబోమని తేల్చి చెప్పిన అత్యున్నత న్యాయస్థానం
- ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్, జస్టిస్ కల్పతి
- వెంకటరామన్ విశ్వనాథన్ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేశారు.

## తిరుమల తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు మృతి






**2025 జనవరి 8న తేదీన** తిరుపతిలో వైకుంఠ ఏకాదశి దర్శన టోకెన్ల జారీలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ప్రభుత్వం వైఫల్యం, టీటీడీ చైర్మన్, ఈవోల నిర్లక్ష్యం కారణంగా ఆరుగురు భక్తులు మృతి చెందారు. ఈ ఘటనకు బాధ్యులైన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, ఏఈవో వెంకయ్య చౌదరి, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడులను వదిలేసి సంబంధం లేని అధికారులను కూటమి ప్రభుత్వం సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంది.





ఈఓ కార్యాలయం వెనుక భాగంలో మంటల్లో సగం కాలిన తాబేళ్లు

## శ్రీకూర్మంలో తాబేళ్లు మృతి

శ్రీమహావిష్ణువు స్వయంగా తాబేలు అవతారంలో శ్రీకూర్మంలో వెలిశారన్న-ది భక్తుల విశ్వాసం. అటువంటి మహాక్షేత్రంలో తాబేళ్లు చనిపోవడం ఘోరాతి ఘోరం. తాబేళ్ల పార్కు నిర్వహణలో కూటమి సర్కార్ దారుణ వైఫల్యం చెందింది. నిర్వహణను గాలికొదిలేయడంతో శ్రీకూర్మంలో వరుసగా తాబేళ్లు మృత్యువాత పడుతున్నాయి. పర్యవే-క్షణ లోపంతోనే ఇలా జరుగుతోందని భక్తులు ఆరోపిస్తున్నారు. మృత్యువాతపడిన కూర్మాలకు నిబంధనల ప్రకారం పోస్టు మార్టం చేయాల్సి ఉండగా, అవేమీ చేయకుండా వాటిని ఆలయ ఈవో కార్యాలయం వెనుక భాగంలోనే దహనం చేయడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




## సింహాచలంలో గోడ కూలి ఏడుగురు మృతి

నిలువెల్లా నిర్లక్ష్యం కారణంగా సింహాచలం అప్పన్న సన్ని-ధిలో చందనోత్సవం వేళ.. గోడ కూలి ఏడుగురు భక్తులు ప్రాణాలు కోల్పోయారు. చందనోత్సవం కొత్తగా జరిగేది కాదు. ఏటా జరిగేదే. భక్తులు భారీగా తరలి వస్తారని ముందే ప్రభుత్వానికి తెలుసు. ఆ మేరకు ఏర్పాట్లు చేస్తు-న్నామంటూ ప్రభుత్వం గొప్పలు చెప్పింది. ముఖ్యమైన గోడ నిర్మాణాన్ని ముందే ఎందుకు నిర్మించలేదన్న ప్రశ్నకు జవాబు లేదు. 70 అడుగుల పొడవు, 10 ఎత్తున గోడను 4 రోజుల్లోనే నిర్మాణం పూర్తి చేశారని, ఏ మాత్రం నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని స్పష్టంగా తెలుస్తోంది. గాలికి ఫ్లెక్సీ ఊగినట్టు ఊగిందని అక్కడి భక్తులు చెప్పడం గోడ నిర్మాణంలో డొల్ల-తనాన్ని స్పష్టం చేస్తోంది. ఎప్పుడూ లేని విధంగా ఐదుగురు మంత్రులు వచ్చారంటూ హోంమంత్రి అనిత ప్రగల్భాలు పలికారు. టెండర్లు పిలవకుండానే ఇంత పెద్ద గోడ ని-ర్మించారు. కాంక్రీట్ గోడ కట్టాల్సిన చోట ఫ్లైయాష్ ఇటుక-లతో నిర్మించారు. ఎక్కడా కాలమ్స్, బీమ్స్ లేవు. ఏ మాత్రం నాణ్యత పాటించలేదు. మరి ఆ గోడ ఎలా నిలబడుతుంది?







### తిరుమలలో అన్యమత పాటలు పాడుతూ రీల్స్

తిరుమల పాప వినాశనంలోని రెండు హోటళ్ల మధ్య 2024 నవంబర్ 17న ఇద్దరు మహిళలు అన్యమత గీతాలు ఆలపిస్తూ రీల్స్ చేయడం వివాదాస్పదమైంది. పాపవినాశనంలోని హాకర్లుగా జీవనం సాగించే శంకరమ్మయ మీనాక్షిలు భక్తుల ముందే అన్యమత పాటలు పాడుతూ.. రీల్స్ చేసి ప్రచారం చేస్తున్నారు. వీరితో పాటు మరికొందరు కూడా అన్యమత ప్రచారం చేస్తున్నారు. భక్తుల ఫిర్యాదుతో విజిలెన్స్ అధికారులు వారిని కొండ కిందికి తరలించారు. మరో సందర్భంలో అన్యమత వ్యాఖ్యలతో ఉన్న కారు తిరుమలలో ప్రత్యక్షమైంది. అలిపిరిలో తనిఖీలను దాటుకుని ఈ వాహనం కొండపైకి రావడం గమనార్హం.

# తిరుమలలో వరుస అపచారాలు

### క్రిమినల్ కేసులున్న వ్యక్తికి టీటీడీలో చోటు

టీటీడీ బోర్డులో 2024 నవంబరులో క్రిమినల్ కేసులున్న వ్యక్తికి సభ్యత్వం ఇవ్వడంపై భక్తుల నుంచి విమర్శలు వెల్లువెత్తాయి. నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ ను కూటమి సర్కారు టీటీడీ పాలకమండలి సభ్యుడిగా నియమించింది. అతనిపై 8 క్రిమినల్ కేసులు ఉన్నాయి. పైగా పోలీసులపై దాడి కేసు కూడా ఉంది.

### అన్యమత గుర్తులతో కూడిన కడియం విక్రయాలు

2024 డిసెంబర్ 5న సీఆర్ఓ ఆఫీసుకు సమీపంలోని షెడ్ లోని స్టాల్ 3లో హైదరాబద్ కు చెందిన శ్రీధర్ అనే భక్తుడు కొనుగోలు చేసిన స్టీల్ కడియంపై అన్యమతానికి చెందిన గుర్తులు కనిపించాయి. దీంతో అవాక్కయిన శ్రీధర్ టీటీడీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. టాస్క్ ఫోర్స్, విజిలెన్స్ అధికారులు షాప్ ను తనిఖీ చేసి తాత్కాలికంగా మూసివేశారు.

### లడ్డూ విక్రయ కేంద్రంలో అగ్నిప్రమాదం

తిరుమలలోని లడ్డూ విక్రయ కేంద్రంలో 2025 జనవరి 13న షార్ట్ సర్క్యూట్ తో స్వల్ప అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. 47వ కౌంటర్ లోని యూపీఎస్ వైర్లు కాలిపోవడంతో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పొగ వ్యాపించింది. సిబ్బంది సకాలంలో స్పందించి మంటలు ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది.

### తిరుమలలో పైఅంతస్తు నుంచి పడి బాలుడి మృతి

2025 జనవరి 15న వైయస్ఆర్ జిల్లా చిన్న చౌక్ కు చెందిన శ్రీనివాసులు దంపతులు కుమారులు సాత్విక్ శ్రీనివాసరాజు (3), శ్రీ నిహంత్ తో కలసి తిరుమలలోని పీఏసీ 5 పద్మనాభ నిలయం మొదటి అంతస్తులో లాకర్ తీసుకున్నారు. తలనీలాలు సమర్పించి హాల్ కు చేరుకుంటుడగా.. సాత్విక్ మెట్ల దారిలోని రెయిలింగ్ గ్రిల్ సందులో నుంచి జారి కింది అంతస్తులోకి పడిపోయాడు. గాయపడిన బాలుడిని ఆస్పత్రికి తరలించగా.. మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

### తిరుమల కొండపై కోడిగుడ్లు, పలావ్



2025 జనవరి 18న కోడిగుడ్లు, పలావ్ ఉన్న భారీ పాత్రతో ఓ బృందం నేరుగా అలిపిరి మీదుగా తిరుమలకు చేరుకుంది. తమిళనాడు రాష్ట్రం తిరువళ్లూరు సమీపంలోని గుమ్మడిపూడికి చెందిన 28 మందితో కూడిన ఇతర మతానికి చెందిన ఓ బృందం అలిపిరి ఘాట్ కు చేరుకుంది. రాంభగీచ బస్టాండ్ కు సమీపంలోని పార్కింగ్ లో వారు తమ వెంట తీసుకువచ్చిన కోడిగుడ్ల కూర, పలావ్ తింటుండగా భక్తులు పోలీసులకు సమాచారం ఇచ్చారు.

### శ్రీవారి ఆలయం ఎదుట బళ్లారి ఎమ్మెల్యే ఫొటో షూట్

కర్ణాటకలోని బళ్లారి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలసి ఆలయం వద్ద 2025 జనవరి 25న ఫొటో షూట్ ప్రారంభించారు. ఇది గమనించిన టీటీడీ భద్రతా సిబ్బంది నిబంధనల ప్రకారం ఫొటో షూట్ లు చేయరాదని ఎమ్మెల్యే సిబ్బందికి సూచించారు. అయినా వారి మాటను పట్టించుకోకుండా ఫొటోలు, వీడియోలు తీసుకుని వెళ్లారు.

### టీటీడీ పాలకమండలి సభ్యుడి బూతుపురాణం

2025 ఫిబ్రవరి 18న శ్రీవారి ఆలయ మహా ద్వారం ఎదుట టీటీడీ ఉద్యోగి, పాలకమండలి సభ్యుడికి మధ్య వివాదం చెలరేగింది. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయ మహా ద్వారం వద్దకు వచ్చిన పాలకమండలి సభ్యుడు నరేష్ కుమార్ మహాద్వారం వద్ద గేటు తీయాలని కోరారు. అందుకు ఉద్యోగి నిరాకరించడంతో ఇద్దరి మధ్య వివాదం తలెత్తింది. దీంతో నరేష్ బూతులతో రెచ్చిపోయారు. చివరకు విజిలెన్స్ వీజీవో సురేంద్ర సర్ది చెప్పడంతో వివాదం ముగిసింది.



### తిరుమలలో 100కు పైగా గోవుల మృత్యుఘోష

గత మూడు నెలల్లో టీటీడీకి చెందిన గోశాలలోని 100కు పైగా గోవులు మృతి చెందాయి. గోవుల మృతి కల్పితమంటూ సీఎం చంద్రబాబు, పలువురు కూటమి నేతలు అబద్ధాలు చెప్పినా.. 191 గోవులు మృత్యువాత పడినట్లు టీటీడీ గోశాల సంరక్షణాధాకారి లిఖిత పూర్వకంగా ప్రకటించారు. టీటీడీ గోశాలలో గోవుల మృతి పై ప్రముఖ న్యాయవాది, బీజేపీ నేత సుబ్రహ్మణ్యస్వామి సీరియస్ అయ్యారు. ఆర్టికల్ 48 ప్రకారం గో సంరక్షణ ప్రభుత్వ బాధ్యతని స్పష్టం చేశారు. పాలకుల నిర్లక్ష్యంపై కోర్టులో పిల్ వేస్తానని ఆయన ప్రకటించారు.



### శ్రీవారికి నైవేద్యం ఆలస్యం

సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్యంతో 2025 ఏప్రిల్ 12న శ్రీవారికి నైవేద్యం ఆలస్యమైంది. వసంతోత్సవంలో భాగంగా ఊరేగింపుగా ఉత్సవమూర్తులు వెళ్లారు. అంతలో నైవేద్యం తీసుకెళ్తుండగా గేట్ కు భద్రతా సిబ్బంది తాళాలు వేశారు. దీంతో ఎండలోనే 15 నిమిషాలు అర్చకులు నిలబడి నిరీక్షించారు. దీంతో స్వామివారికి నైవేద్యం ఆలస్యమైంది.

### చెప్పులతో దర్శనానికి

2025 ఏప్రిల్ 12న కొందరు చెప్పులు ధరించి వైకుంఠం కాంప్లెక్స్ మహా ద్వార మండపం వద్దకు వచ్చారు. దీనిపై శ్రీవారి భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రాముడి తల తీసిన వ్యక్తికి రూ.5 లక్షల చెక్కు

విజయనగరం జిల్లా రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహం తల నరికేసిన కేసులో ఏ2గా ఉన్న సూరిబాబు అనే వ్యక్తికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించారు. అశోక్ గజపతిరాజు చేతుల మీదుగా ఇవ్వడం చర్చనీయాంశమైంది. నాటి సీఎం వైయస్ జగన్ పై నిందలు వేయడానికి చంద్రబాబే రాముడి తల నరికేసేలా ప్రోత్సహించారన్న ఆరోపణలున్నాయి. చంద్రబాబు అధికారం చేపట్టిన తర్వాత నిందితుడికి చెక్కు పంపిణీ చేయడమే ఇందుకు నిదర్శనమని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.

### ఒంటిమిట్ట రామాలయంలో నలుగురు మృతి

గత చంద్రబాబు పాలనలో 2018 మార్చ్ 31న కడప జిల్లా ఒంటిమిట్ట రామాలయంలో శ్రీరాముల వారి కళ్యాణం కోసం ఏర్పాటు చేసిన టెంపరరీ షెడ్ గాలికి కూలిపోయింది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందగా, 60 మందికి తీవ్ర గాయాలయ్యాయి.

## కాశినాయన క్షేత్రంలో కూల్చివేతలు

2025 మార్చిలో డిప్యూటీ సీఎం పర్యవేక్షణలోని అటవీ శాఖ అధికారులు నల్లమల అటవీ ప్రాంతంలోని పవిత్ర కాశినాయన క్షేత్రంలో అన్నదాన భవనం, సత్రాలు, గోశాలను కూల్చివేశారు. టైగర్ రిజర్వ్ భూమిలో ఉన్న ఈ కట్టడాలను అటవీ భూమి నుంచి మినహాయించాలని గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి సీఎం హోదాలో కేంద్ర అటవీ శాఖ మంత్రికి లేఖ రాయడంతో అప్పట్లో ఆలయ నిర్మాణాలను పరిరక్షించగలిగారు. కానీ కూటమి అధికారంలోకి రాగానే పవిత్ర క్షేత్రంలో భవనాలు కూల్చివేశారు. నిర్మాణాలు తొలగించడంపై భక్తులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేయడంతో మంత్రి నారా లోకేష్ భక్తులకు క్షమాపణలు చెప్పారు.





### తిరుమలలో వేయి కాళ్ల మండపాన్ని కూల్చిన బాబు..

చంద్రబాబు తిరుమలలో శ్రీవారి వేయి కాళ్ల మండపాన్ని 2003లో కూల్చేయించారు. వేయి కాళ్ల మండపాన్ని తిరిగి నిర్మించే వరకు తాను తిరుమలలో అడుగు పెట్టనని అప్పట్లో చినజీయర్ స్వామి ప్రతిన బూనారు. అప్పట్లో ఆయన వేయికాళ్ల మండపం కూల్చివేతను తీవ్రంగా వ్యతిరేకించారు. పవిత్రమైన తిరుమల క్షేత్రంలో కార్పొరేట్ సంస్కృతికి బీజం వేసింది చంద్రబాబు హయాంలోనే. తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకోవడానికి ఆ 9 ఏళ్ల కాలంలో తన మందీ మార్బలానికి పవిత్ర క్షేత్రం తిరుమల ఒక ఆటస్థలం అయ్యింది. చంద్రబాబు హయాంలోనే ప్రైవేటు గెస్ట్ హౌసులు పుట్టగొడుగుల్లా పుట్టుకురావడం మొదలైంది.

### అష్టాదశ శక్తి పీఠంలో అసాంఘిక కార్యకలాపాలు

**29-5-2025** ద్వాదశ జ్యోతిర్లింగం, అష్టాదశ శక్తి పీఠం కలగలసిన మహాపుణ్య క్షేత్రం శ్రీశైలంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇక్కడ తరచూ మద్యం బాటళ్లు పట్టుబడుతుండటం, సిగరెట్స్, ఖైనీ, గుట్కా తదితర నిషేధిత వస్తువులు యథేచ్ఛగా విక్రయిస్తుండటం చూస్తే కూటమి ప్రభుత్వం ఏ స్థాయి నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందో అర్థమవుతుంది. శ్రీశైలం శివారు ప్రాంతాలను కేంద్రంగా చేసుకుని పేకాటరాయుళ్లు రెచ్చిపోతున్నారు. ఇటీవల శ్రీశైలం ఆలయానికి సమీపంలోని ఓ కాలనీలో మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.



శ్రీకాకుళం జిల్లా కళింగపట్నం పెద్దపల్లిపేటలోని కోదండ రామాలయంలో ధ్వంసం చేసిన వామనావతార విగ్రహం

### వైష్ణాలయంలో విగ్రహాల ధ్వంసం

**18-5-2025** శ్రీకాకుళం జిల్లా గార మండలం కళింగపట్నం పెద్ద పల్లిపేటలోని కోదండ రామాలయంలో మరో ఘోర అపచారం జరిగింది. ఈ గుడిలోని బాలశశిశేఖర ఆలయం (వైష్ణాలయం)లో 2025 మే 18వ తేదీ రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఏడు విగ్రహాలను ధ్వంసం చేశారు. దాదాపు 300 ఏళ్ల చరిత్ర గల ఈ ఆలయం గర్భగుడిని స్థానికులు విరాళాలు పోగు చేసి బాగు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా గుడి చుట్టూ దశావతారాలను సిమెంట్ విగ్రహాలతో ఏర్పాటు చేశారు. వీటిలో వామనావతరం విగ్రహాన్ని దుండగులు పూర్తిగా పెకలించి వేశారు. కల్కి, బలరామ, శ్రీరాముడు, పరశురామ, నరసింహ, శ్రీకృష్ణుడు విగ్రహాల చేతులు విరిగిపోయి ఉన్నాయి. కొన్ని విగ్రహాలకు కత్తి, నాగలి, పిల్లనగ్రోవి వంటివి పాడైపోయాయి.

## గతంలో విషాద ఘట్టం

## గోదావరి పుష్కరాల్లో బాబు ప్రచార యావకు 29 మంది బలి

2015లో బాబు ముఖ్యమంత్రిగా ఉండగా తన ప్రచార ఆర్భాటానికి గోదావరి పుష్కరాలను వాడుకున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి రాజమండ్రిలో వీఐపీ ఘాట్ లో కాకుండా సాధారణ భక్తులకు కేటాయించిన ఘాట్ లో పుష్కర స్నానాలకు వెళ్లారు. డాక్యుమెంటరీ చిత్రీకరణ కోసం ప్రజలను నియంత్రించి ఒక్కసారిగా వదిలేయడంతో తొక్కిసలాట జరిగింది. ఏకంగా 29 మంది భక్తులు మృత్యువాతపడేలా చేసి చంద్రబాబు కుటుంబం పాపం మూటగట్టుకుంది.





గంజాయి నిర్మూలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాటలకు, చేతలకు పొంతన లేకుండా పోయింది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే గంజాయిని పూర్తిగా నిర్మూలిస్తామని ఎన్నికల్లో ప్రజల ఓట్లు ఆకర్షించడానికి బీరాలు పలికిన చంద్రబాబు, లోకేష్, కూటమి పార్టీల నేతలు.. గద్దెనెక్కిన తర్వాత ఆ ఊసే మర్చిపోయారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి పట్టుబడుతోంది. ఎన్ని కేసులు నమోదవుతున్నా చంద్రబాబు సర్కార్ మొద్దునిద్రపోతోంది తప్ప గంజాయి అరికట్టడంలో ఘోరంగా విఫలమైంది. వంద రోజుల్లో గంజాయిని నిర్మూలించకపోతే తన మొహం కూడా చూపించబోనంటూ చినబాబు లోకేష్ నాడు చేసిన ఓవరాక్షన్ వీడియోలను ఇప్పుడు రాష్ట్ర ప్రజలు సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా షేర్ చేస్తున్నారు. గంజాయి, డ్రగ్స్ బ్యాచ్ అరాచకాలతో దారుణాలు జరుగుతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేకుండాపోయింది. పోలీసులే గంజాయి తరలిస్తూ దొరికిపోతున్నారు.

## రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి కేసులు

## గత ప్రభుత్వంపై లేనిపోని నిందలు

దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా వాటి మూలాలు ఏపీలో ఉన్నాయంటూ పచ్చి అబద్ధాలు ప్రచారం చేసిన చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్, బీజేపీ నేతలు.. ఎన్నికల్లో లబ్ధి పొందారు. వైయస్ఆర్ సీపీ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజుల్లోనే గంజాయిని పూర్తిగా రూపుమాపుతామంటూ హామీలు గుప్పించారు. చంద్రబాబు, లోకేష్ పాల్గొన్న అన్ని బహిరంగ సభల్లోనూ ఇవే వాగ్దానాలు చేశారు. గంజాయి నిర్మూలించలేకపోతే మా ముఖం కూడా చూపించబోమంటూ లోకేష్ డాంబికాలు పోయారు. తాను సీఎం అయిన వంద రోజుల్లోనే గంజాయి అమ్మే వాడు ఎవడైనా ఉంటే వాడు ఈ భూమ్మీద ఉండటానికి వీల్లేదంటూ చంద్రబాబు భారీ డైలాగులు కొట్టారు. ఇంకా డైలాగులు కొడుతూనే ఉన్నాడు.

డిజిటల్ కాపీ కోసం
QR Code
స్కాన్ చేయండి

## రాజధాని ప్రాంతం.. గంజాయిమయం


గుంటూరులో కొకైన్ కలకలం

డ్రగ్స్ విక్రయిస్తున్న ముగ్గురిని గుంటూరు ఎక్సైజ్ శాఖ అధికారులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 8.5 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. గ్రాము రూ.3 వేల


మంగళగిరిలో డ్రగ్స్, గంజాయి

- చినబాబు ఇలాకాలో కొకైన్, గంజాయి విక్రయాలు
- నలుగురు అరెస్ట్..
- 8.71 గ్రాముల కొకైన్, 1,200 గ్రాముల గంజాయి స్వాధీనం

14లో

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గంజాయి, డ్రగ్స్, కొకైన్ విక్రయాలు, వినియోగం అమాంతం పెరిగిపోయాయి. ముఖ్యంగా రాజధాని అమరావతి ప్రాంతమైన విజయవాడ, గుంటూరు మధ్య, తాడేపల్లి పరిసరాల్లో గంజాయి దొరికిన ఘటనలు వెలుగు చూస్తున్నాయి. గంజాయి బ్యాచ్ పేట్రేగిపోతూ అరాచకాలు, దాడులకు తెగబడుతున్నారు. మరోవైపు ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి కేసులు పెరిగాయి. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లోనూ, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో గంజాయి కేసులు నిత్యకృత్యమయ్యాయి. తిరుపతి, కడప జిల్లాల్లోనూ కేసులు వెలుగు చూస్తున్నాయి. కిలోలకొద్దీ గంజాయిని స్వాధీనం చేసుకుంటున్నా, భారీ సంఖ్యలో గంజాయి నిందితులను పట్టుకుంటున్నట్లు పోలీసులు చెబుతున్నా క్రైమ్ ఆగడం లేదు.

## ప్రభుత్వ ఉదాసీనత

గంజాయి చాక్లెట్ల రూపంలోనూ తయారు చేసి విక్రయిస్తున్నా ప్రభుత్వం చర్యలు చేపట్టకుండా మీనమేషాలు లెక్కిస్తోంది. ప్రభుత్వ ఉదాసీన వైఖరితో టోల్ గేట్లను ఢీకొట్టి మరీ రూ.కోట్ల విలువైన గంజాయిని తరలించేంతగా దుండగులు పేట్రేగిపోయేంత ధైర్యం వచ్చింది. రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో విద్యార్థులకూ గంజాయిని సిగరెట్లు, చాక్లెట్ల రూపంలో అలవాటు చేస్తున్న ఘటనలు కూటమి పాలనలో నిత్యం వెలుగు చూస్తున్నాయి. ఏపీ నుంచి ముంబై, ఉత్తర భారతదేశానికి తరలించిన కేసులూ వెలుగు చూశాయి. విదేశాలకు తరలిస్తున్న వారిని కూడా అక్కడక్కడ పోలీసులు గుర్తిస్తున్నారు. ఇటీవల హోం మంత్రి అనిత విశాఖ కేంద్ర కారాగారం పర్యటన సందర్భంగా జైల్లో గంజాయి మొక్క గుర్తించినట్లు చెప్పడం రాష్ట్రంలో గంజాయి ఏ స్థాయిలో ఉందో తెలిపేందుకు తార్కాణంగా నిలిచింది.



# మేనిఫెస్టో ఒక పవిత్ర గ్రంథం

ఏడాదికి పైగా సాగిన సుదీర్ఘ పాదయాత్ర, ప్రజా సంకల్పయాత్రలో నిరుపేదలు, వివిధ వర్గాల వారి కష్టాలు, కడగండ్లు స్వయంగా చూసిన జననేత వైయస్ జగన్, అప్పుడే 'నేను విన్నాను. నేను ఉన్నాను' అంటూ అందరిలో అంతులేని భరోసా కల్పించారు. మాట తప్పను, మడమ తిప్పను అన్న ఆయన, ఆచరణలోనూ అదే చేసి చూపారు. ఎన్నికల ప్రణాళిక తనకు ఒక భగవద్గీత, ఖురాన్, బైబిల్ వంటిదన్న వైయస్ జగన్, అందులో చెప్పిన ప్రతి అంశాన్ని అమలు చేస్తామని స్పష్టం చేశారు. అలవి కాని హామీలు ఇస్తూ, లెక్కకు మించి పేజీలతో కాకుండా కేవలం రెండు పేజీల మేనిఫెస్టో మాత్రమే ప్రకటించడమే కాదు, దాన్ని ఆచరించి చూపారు.

**2019 జూన్ నుంచి 2020 మే మొదటి వారం వరకు వివరాలు..**

| కేటగిరీ | లబ్ధిదారులు | నిధులు (రూ.కోట్లలో) |
|---|---|---|
| బీసీలు | 1,76,82,611 | 17,468.85 |
| ఎస్సీలు | 62,04,993 | 5996.85 |
| ఎస్టీలు | 18,43,938 | 1891.30 |
| మైనారిటీలు | 18,25,305 | 1658.31 |
| ఇతరులు | 75,86,421 | 9110.04 |
| **మొత్తం** | **3,54,77,428** | **36,361.91** |

వైయస్సార్ వాహనమిత్ర, వైయస్సార్ రైతు భరోసా, వైయస్సార్ పెన్షన్ కానుక, వైయస్సార్ సున్నా వడ్డీ, లా నేస్తం, వైయస్సార్ నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, అమ్మ ఒడి, ఆరోగ్యశ్రీ, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ కంటి వెలుగు, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన, విదేశీ విద్యా దీవెనతో పాటు, జగనన్న చేదోడు పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది. వీటితో పాటు, వైయస్సార్ కాపు నేస్తం పథకం కూడా రాష్ట్రంలో అమలవుతోంది.

# బాబు మేనిఫెస్టో చెత్త బుట్టలోకి..

మేనిఫెస్టోలో 99.5 శాతం హామీలు అమలు చేసి..సంక్షేమ క్యాలెండర్ ను క్రమం తప్పకుండా అమలు చేసిన వైయస్ జగన్ పై తప్పుడు ప్రచారాలు చేసిన చంద్రబాబు చివరికి జగన్ చేసిన సంక్షేమంలో ఏ ఒక్కటీ అమలు చేయలేదు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ హామీలిచ్చిన చంద్రబాబు సర్కార్.. అధికారంలోకి రాగానే ప్రజలను మోసం చేశారు. ఏ ఒక్క పథకం అమలు చేయకుండా ఏడాది కాలం గడిపేసింది. హామీలకు చిల్లు పెడుతూ అన్ని వర్గాలనూ వంచించింది. రెండు బడ్జెట్లు ప్రవేశ పెట్టినా ఒక్క పథకానికీ నిధులు కేటాయించలేదు.తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, యువగళం, ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ పథకలను అటకెక్కించింది. దీపం పథకానికి చిల్లర విసిరి మమ అనిపించింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే భయం వేస్తోందని, పథకాలను ఎలా అమలు చేయాలో అర్థం కావడం లేదని చంద్రబాబు సూపర్ సిక్స్ ఎగనామానికి సాకులు వెతుకుతూ కాలం గడిపేస్తున్నారు.



## ఇక పథకాల వారీగా చూస్తే..

**వైయస్సార్ వాహనమిత్ర**

బీసీలు 1,07,334 మంది ఉండగా వారికి రూ.107.34 కోట్లు, ఎస్సీలు 55,396 మందికి రూ.55.39 కోట్లు, ఎస్టీలు 8988 మందికి రూ.8.98 కోట్లు, మైనారిటీలు 26,959 మందికి రూ.26.95 కోట్లు, ఇతరులు 41,277 మందికి రూ.41.27 కోట్లు.

**వైయస్సార్ రైతు భరోసా**

బీసీలు 21,707,289 మంది ఉండగా వారికి రూ.3053.50 కోట్లు, ఎస్సీలు 5,33,774 మందికి రూ.731.96 కోట్లు, ఎస్టీలు 2,81,797 మందికి రూ.380,43 కోట్లు, మైనారిటీలు 24,357 మందికి రూ.32.88 కోట్లు, ఇతరులు 16,59,158 మందికి రూ.2335.30 కోట్లు.

రెండో ఏడాది ఈ పథకాన్ని ఈనెల 15న ప్రారంభించారు. గత నెలలో కొందరు రైతుల ఖాతాల్లో రూ.2 వేల చొప్పున జమ చేయగా, వారికి రూ.5500 చొప్పున ఒకేసారి 49,43,590 రైతు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. గత నెలలో రూ.2 వేలు తీసుకోని వారికి ఆ మొత్తం కూడా కలిపి ఒకేసారి రూ.7500 చొప్పున ఇచ్చారు. వైయస్సార్ రైతు భరోసా–పీఎం కిసాన్ పథకంలో రెండో ఏడాది రూ.3675 కోట్ల ఇచ్చారు.

**వైయస్సార్ పెన్షన్ కానుక**

బీసీలు 28,87,719 మంది ఉండగా వారికి రూ.7239,34 కోట్లు, ఎస్సీలు 9,36,303 మందికి రూ.2358.42 కోట్లు, ఎస్టీలు 3,37,774 మందికి రూ.838.70 కోట్లు, మైనారిటీలు 2,28,005 మందికి రూ.564.39 కోట్లు, ఇతరులు 1471319 మందికి రూ.3437.61 కోట్లు.

**వైయస్సార్ సున్నా వడ్డీ**

బీసీలు 48,38,886 మంది ఉండగా వారికి రూ.720.16 కోట్లు, ఎస్సీలు 16,24,826 మందికి రూ.239.03 కోట్లు, ఎస్టీలు 3,28,349 మందికి రూ.35.78 కోట్లు, మైనారిటీలు 4,16,660 మందికి రూ.83.13 కోట్లు, ఇతరులు 18,28,534 మందికి రూ.321.98 కోట్లు.

## హామీలు గాలికి..

### తల్లికి వందనం

- **తొలి ఏడాది పూర్తిగా ఎత్తేశారు**
- **రెండో ఏడాది స్కూళ్లు ప్రారంభం అవుతున్నా పైసా ఇవ్వలేదు**
- **స్కూలుకు వెళ్లే ప్రతి బిడ్డకూ ఏడాదికి రూ.15,000 చొప్పున ఎంత మంది ఉన్నా ఇస్తామని ఊదరగొట్టారు.**
- **87,41,885 మంది పిల్లలకు రూ.13,112 కోట్లు ఇవ్వాలి. కేటాయించింది రూ.8,278 కోట్లే.**

‘తల్లికి వందనం కింద ఒకటి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న పిల్లలు అందరికీ రూ.15వేలు చొప్పున ఇస్తాం.’ అని బాబు గ్యారెంటీ పేరిట మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. ఈ లెక్కన చూసినా యూడైస్‌లో నమోదైన విద్యార్థులు 87.42 లక్షల మందికి రూ.15వేలు చొప్పున ఇవ్వాలంటే రూ.13,113 కోట్లు కావాలి. కూటమి తొలి బడ్జెట్ 2024–25లో తల్లికి వందనం పథకానికి రూ.5,387 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించారు. కానీ, పైసా ఇవ్వలేదు. ఒక్క విద్యార్థికి సాయం అందించలేదు. 2025–26 బడ్జెట్‌లో ఈ పథకానికి రూ.9,407 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. కానీ నేటి వరకు ఆ పథకం అమలు చేయలేదు.

### ‘ఆడబిడ్డ నిధి’కి సమాధి

- **18-59 ప్రతి మహిళకు నెలకు రూ.1,500 ఇవ్వాలి.**
- **1.80 కోట్ల మందికి ఏడాదికి రూ.32,400 కోట్లు ఇవ్వాలి**
- **2 బడ్జెట్లలో ఎంత ఇచ్చారంటే.. బోడి సున్నా**

ఆడబిడ్డ నిధి కింద, 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న మహిళలు అందరికీ, ఇంట్లో ఎంత మంది ఉంటే, అంత మందికి నెలకు రూ.1500 చొప్పున ఏటా రూ.18 వేలు ఇస్తామన్న హామీ కూడా గాలికెగిరిపోయింది. రాష్ట్రంలో ఆడబిడ్డ నిధికి అర్హులైన 1.80 కోట్ల మంది మహిళలను నమ్మించిన చంద్రబాబు, వారిని దారుణంగా మోసం చేశారు. పథకాన్ని అమలు చేయాలంటే ఏటా రూ.32,400 కోట్లు కావాలి. గత ఏడాది ఆడబిడ్డ నిధికి ఒక్క రూపాయి కేటాయించలేదు. ఈ ఏడది బడ్జెట్‌లో దాని ఊసే లేదు.

### లా నేస్తం

బీసీలు 708 మంది ఉండగా వారికి రూ.2.12 కోట్లు, ఎస్సీలు 372 మందికి రూ.1.11 కోట్లు, ఎస్టీలు 105 మందికి రూ.0.32 కోట్లు, మైనారిటీలు 130 మందికి రూ.0.39 కోట్లు, ఇతరులు 697 మందికి రూ.2.09 కోట్లు లబ్ధి చేకూర్చారు.

### వైయస్సార్ నేతన్న నేస్తం

బీసీలు 71,980 మంది ఉండగా వారికి రూ.172.75 కోట్లు, ఎస్సీలు 852 మందికి రూ.2.04 కోట్లు, ఎస్టీలు 316 మందికి రూ.0.76 కోట్లు, ఇతరులు 8555 మందికి రూ.20.53 కోట్లు.

### వైయస్సార్ మత్స్యకార భరోసా

బీసీలు 1,07,949 మంది ఉండగా వారికి రూ.107.95 కోట్లు, ఎస్సీలు 439 మందికి రూ.0.44 కోట్లు, ఎస్టీలు 293 మందికి రూ.0.29 కోట్లు, ఇతరులు 579 మందికి రూ.0.57 కోట్లు.

### అమ్మ ఒడి

బీసీలు 19,65,589 మంది ఉండగా వారికి రూ.2948.38 కోట్లు, ఎస్సీలు 8,68,233 మందికి రూ.1302.34 కోట్లు, ఎస్టీలు 2,76,155 మందికి రూ.414.23 కోట్లు, మైనారిటీలు 3,06,078 మందికి రూ.459.12 కోట్లు, ఇతరులు 8,17,043 మందికి రూ.1225.56 కోట్లు.

### వైయస్సార్ ఆరోగ్యశ్రీ

బీసీలు 3,26,597 మంది ఉండగా వారికి రూ.792.59 కోట్లు, ఎస్సీలు 1,09,426 మందికి రూ.264.10 కోట్లు, ఎస్టీలు 20,025 మందికి రూ.48.04 కోట్లు, మైనారిటీలు 39,844 మందికి రూ.99.21 కోట్లు, ఇతరులు 1,29,088 మందికి రూ.330.37 కోట్లు.

### ఆరోగ్య ఆసరా

బీసీలు 55,533 మంది ఉండగా వారికి రూ.38.11 కోట్లు, ఎస్సీలు 17,501 మందికి రూ.12.31 కోట్లు, ఎస్టీలు 3,243 మందికి రూ.2.25 కోట్లు, మైనారిటీలు 6,562 మందికి రూ.4.26 కోట్లు, ఇతరులు 22,721 మందికి రూ.15.89 కోట్లు.

### వైయస్సార్ కంటి వెలుగు

బీసీలు 34,76,565 మంది ఉండగా వారికి రూ.27.65 కోట్లు, ఎస్సీలు 13,43,475 మందికి రూ.10.69 కోట్లు, ఎస్టీలు 4,57,877 మందికి రూ.3.64 కోట్లు, మైనారిటీలు 4,98,863 మందికి రూ.3.97 కోట్లు, ఇతరులు 9,92,524 మందికి రూ.7.90 కోట్లు.

### ఉచిత బస్‌కు రెడ్ సిగ్నల్

- **మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి కూటమి హామీ ఇచ్చింది**
- **ఏడాదికి దాదాపు రూ.3,500 కోట్లు అవసరం**
- **ప్రతి పండక్కీ ఇదిగో అదిగో అంటూ సంవత్సరం గడిపేశారు.**
- **దీనిపై అతీగతీ లేదు. పైసా కేటాయింపు లేదు. మహిళ‌కు బాబు దగా.**

తాను బురిడీ బాబునని సీఎం చంద్రబాబు మరోసారి నిరూపించుకున్నారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజల్ని బురిడీ కొట్టించడంలో తన ట్రేడ్ మార్క్ మోసాన్ని 20025–26 వార్షిక బడ్జెట్ సాక్షిగా మళ్లీ ప్రదర్శించారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకానికి రెడ్ సిగ్నల్ చూపించారు. ఈ పథకం గురించి బడ్జెట్‌లో కనీస ప్రస్తావన లేకపోవడం గమనార్హం. ప్రజా రవాణా విభాగం(ఆర్టీసీ)కి అరకొర కేటాయింపులతో సరిపెట్టి... ఈ ఏడాది కూడా మహిళలకు ఉచిత బస్ పథకాన్ని అమలు చేసేది లేదని తేల్చేశారు.

### అన్ని విధాలా దగా పడిన రైతన్న

- **ఏడాదికి రూ.26 వేల చొప్పున అన్నదాతలందరికీ ఇస్తామని హామీ ఇచ్చారు**
- **53.58 లక్షల మంది రైతులకు రూ.10,717 కోట్లు ఇవ్వాలి**
- **కానీ రూ.6,300 కోట్లే కేటాయించారు**
- **తొలి ఏడాది పూర్తిగా ఎగ్గొట్టారు.**
- **రెండో ఏడాది సేద్యం పనులు మొదలైనా పైసా ఇవ్వలేదు.**
- **అన్నదాత పట్ల మీకున్న చిత్తశుద్ధి ఇదేనా?**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు రూ.20 వేల చొప్పున ఇస్తామన్న పెట్టుబడి సాయాన్ని వ్యవసాయ సీజన్లు గడుస్తున్నా అందించలేదు. అన్నదాతా సుఖీభవ కోసం 54 లక్షల మంది అన్నదాతలకు రూ.10 వేల కోట్లు అవసరం. 2025-26 బడ్జెట్ లో ఇచ్చింది కేవలం రూ.6,300 కోట్లే! ఈ లెక్కన 22 లక్షల మందికిపైగా రైతులు రూ.4,417 కోట్ల పెట్టుబడి సాయానికి దూరం అయ్యారు. గతేడాది మొండి చెయ్యి చూపడంతో రైతన్నలు ఇప్పటికే రూ.పది వేల కోట్లకుపైగా నష్టపోయారు. ఈ ఏడాదీ పథకాన్ని అమలు చేయలేదు.

### జగనన్న వసతి దీవెన

బీసీలు 7,43,030 మంది ఉండగా వారికి రూ.52.68 కోట్లు, ఎస్సీలు 3,36,964 మందికి రూ.265.50 కోట్లు, ఎస్టీలు 5,358 మందికి రూ.45.39 కోట్లు, మైనారిటీలు 1,38,227 మందికి రూ.92.67 కోట్లు, ఇతరులు 2,85,167 మందికి రూ.268.75 కోట్లు.

### జగనన్న విద్యా దీవెన

బీసీలు 9,30,004 మంది ఉండగా వారికి రూ.1683.92 కోట్లు, ఎస్సీలు 3,77,270 మందికి రూ.743.35 కోట్లు, ఎస్టీలు 75,424 మందికి రూ.113.95 కోట్లు, మైనారిటీలు 1,39,533 మందికి రూ.274.97 కోట్లు, ఇతరులు 3,28,8112 మందికి రూ.1041.20 కోట్లు

### విదేశీ విద్యా దీవెన

బీసీలు 425 మంది ఉండగా వారికి రూ.22.36 కోట్లు, ఎస్సీలు 162 మందికి రూ.10.18 కోట్లు, ఎస్టీలు 24 మందికి రూ.2.54 కోట్లు, మైనారిటీలు 87 మందికి రూ.16.36 కోట్లు, ఇతరులు 947 మందికి రూ.61.02 కోట్లు.

### జగనన్న చేదోడు

బీసీలు 3,69,210 మంది ఉండగా వారికి రూ.369,21 కోట్లు, ఎస్సీలు 68,567 మందికి రూ.68.57 కోట్లు, ఎస్టీలు 10,173 మందికి రూ.10.17 కోట్లు, మైనారిటీలు 34,312 మందికి రూ.34.31 కోట్లు, ఇతరులు 95,133 మందికి రూ.95.13 కోట్లు.

### వైయస్సార్ కాపునేస్తం

వైయస్సార్ కాపునేస్తంలో 2,56,859 మందికి రూ.385.29 కోట్లు ఆర్థిక సహాయం చేశారు.

**అధికారం చేపట్టిన ఏడాదిలోగానే నవరత్నాలు అమలు చేయడంతో పాటు, బడుగు బలహీనవర్గాలకు ప్రభుత్వం అన్ని పథకాల్లో పూర్తి ప్రాధాన్యం ఇచ్చింది.**



## గాల్లో దీపం.. 8 లక్షల మందికి గ్యాస్ కోత!

- రాష్ట్రంలో 1.59 కోట్ల యాక్టివ్ డొమెస్టిక్ గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి.
- 3 గ్యాస్ సిలిండర్లు చొప్పున అందరికీ ఇవ్వాలి
- ఏడాదికి రూ.4,000 కోట్లు అవసరం
- కానీ తొలి బడ్జెట్లో రూ.895 కోట్లే కేటాయింపు
- రెండో బడ్జెట్లోనూ రూ.2,600 కోట్లే కేటాయింపు
- లక్షలాది మందికి ఎగనామం పెట్టారు.

2025–26 బడ్జెట్‌లో ఈ పథకానికి నామమాత్రపు నిధులను కేటాయించడమే ఇందుకు కారణం. కేవలం 90.1 లక్షల కుటుంబాలకు మాత్రమే ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించేందుకు దీపం 2.0 పథకానికి రూ.2,601 కోట్లు మాత్రమే కేటాయించింది. కానీ ఈ పథకానికి ఏటా ఇవ్వాల్సింది రూ.4,000 కోట్లు అవసరం.

## యువగళం

- **రాష్ట్రంలో 20 లక్షల మంది యువత ఉన్నారు,**
- **నెలకు రూ.3,000 ఇస్తామని హామీ ఇచ్చారు.**
- **ఒక్కొక్కరికి ఏడాదికి రూ.36 వేలు ఇవ్వాలి.**
- **మొత్తం రూ.7,200 కోట్లు ఇవ్వాల్సి ఉండగా ఒక్క పైసా ఇవ్వలేదు**

నిరుద్యోగ భృతి ఇవ్వకపోగా.. ఉన్న ఉద్యోగాలను చంద్రబాబ పీకేస్తున్నారు. ఏడాది కాలంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగమూ ఇవ్వలేదు. రూ.3,000 నిరుద్యోగ భృతి అని హామీ ఇచ్చి బడ్జెట్లో ఒక్క రూపాయీ కేటాయించలేదు. వాలంటీర్లకు రూ.10 వేలిస్తామని ఆ వ్యవస్థనే లేకుండా చేసేశారు. బేవరేజెస్ కార్పొరేషన్లో పనిచేసే 18,000 మందిని రోడ్డుపాలు చేశారు.

## 50 ఏళ్లకే పింఛన్

- **50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టారు.**
- **నెలకు రూ.4,000 చొప్పున ఇవ్వాలి**
- **20 లక్షల మందికి రూ.9,600 కోట్లు కావాలి**
- **ఇచ్చింది గుండు సున్నా**

ప్రస్తుతం కనీసం 60 ఏళ్లు దాటిన వారికే పింఛన్ పొందేందుకు అర్హత ఉంది. కూటమి ప్రభుత్వ పెద్దలు ఎన్నికల ముందు.. బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకే రూ.4 వేల చొప్పున పింఛను ఇస్తామంటూ ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. అధికారంలోకి వచ్చాక ఆ హామీ అమలు చేయలేదు. ఇంకోవైపు.. ఈ ప్రభుత్వంలో ప్రతి నెల ఇస్తున్న పింఛన్లే ఫిబ్రవరి 1 నాటికి ఏకంగా 1,89,957 తగ్గాయి.

# ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం.. రాష్ట్రం అప్పుల కుప్ప

## అప్పుల భారం రూ.1,51,604 కోట్లు

**ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నమ్మి.. సరిగ్గా ఏడాది క్రితం ఇదే రోజు రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి అధికారం అప్పగించారు. కానీ, ఇప్పటికీ ఒక్క-టంటే ఒక్క హామీ కూడా అమలు చేసి.. ప్రజలకు పైసా ఇచ్చిన పాపాన పోలేదు. పైగా ఏడాది పాలనలో ప్రజలపై చంద్రబాబు ప్రభుత్వం కొత్తగా భారీ అప్పుల భారం వేసింది. తాము గెలిచి ఏడాది అయినందుకు.. ప్రజలకు బహుమానంగా రూ.1,51,604 కోట్లు అప్పు చేసింది.**




- ఏడాదిలో బడ్జెట్ అప్పులే ఏకంగా రూ.1,01,194 కోట్లకు చేరాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ).. రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీల వేలం ద్వారా 6.61 శాతం నుంచి 6.84 శాతం వడ్డీకి ఈ మొత్తం అప్పును సమీకరించింది.

- బడ్జెట్ లోపలే కాకుండా బడ్జెట్ బయట ఎడాపెడా అప్పులు చేయడంలో చంద్రబాబు ఆరితేరారు. బడ్జెట్ బయట వివిధ కార్పొరేషన్ల పేరుతో ప్రభుత్వ గ్యారెంటీతో మరో రూ.19,410 కోట్లు అప్పు చేశారు. మరోపక్క రాజధాని అమరావతి పేరుతో చంద్రబాబు ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు, జర్మనీ సంస్థ కేఎఫ్‌డబ్ల్యూ, హడ్కో నుంచి ఏకంగా రూ.31 వేల కోట్లు అప్పు చేస్తోంది. రాజధాని అప్పులకు చంద్రబాబు ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది.

- ఏడాది పాలనలో చంద్రబాబు సర్కారు చేసింది ఏమైనా ఉంది అంటే.. అది భారీగా అప్పులే. ఏపీ-ఎండీసీకి చెందిన 436 మైనర్ గనుల లీజుల విలువ రూ.1.91 లక్షల కోట్లుగా చూపించి తద్వారా ప్రైవేట్ బాండ్లు జారీ ద్వారా రూ.9 వేల కోట్లు అప్పు చేయడానికి చంద్రబాబు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో ఇప్పటికే రూ.3,489 కోట్ల మేర బాండ్లు జారీ ద్వారా అప్పు చేసింది.

- ఏడాదిలోనే ఇంత పెద్దఎత్తున గతంలో ఏ ప్రభుత్వమూ అప్పులు చేయలేదు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం, ఎఫ్ఆర్‌బీఎం నిబంధనలకు లోబడే అప్పులు చేసినప్పటికీ ఎల్లో మీడియాతో పాటు చంద్రబాబు బృందం ఎక్కువ అప్పులు చేస్తున్నారంటూ గగ్గోలు పెట్టారు. లేని అప్పులను ఉన్నట్లు విపరీతమైన దుష్ప్రచారం చేశారు.



డిజిటల్ కాపీ కోసం
QR Code
స్కాన్ చేయండి



## బడ్జెట్ అప్పు

| | |
|---|---|
| కాగ్ గణాంకాల మేరకు ఈ ఏడాది మార్చి వరకు అప్పు | రూ.81,622 కోట్లు |
| ఏప్రిల్ 3వ తేదీ చేసిన అప్పు | రూ.5,750 కోట్లు |
| మే నెల 6వ తేదీ అప్పు | రూ.6,822 కోట్లు |
| జూన్ 3వ తేదీ అప్పు | రూ.7,000 కోట్లు |
| **మొత్తం** | **రూ.1,01,194 కోట్లు** |

## బడ్జెటేతర అప్పు

| | |
|---|---|
| పౌర సరఫరాల సంస్థ | రూ.2,000 కోట్లు |
| మార్క్ ఫెడ్ | రూ.6,700 కోట్లు |
| ఏపీఐఐసీ | రూ.1,000 కోట్లు |
| ఏపీఎండీసీ | రూ.9,000 కోట్లు |
| ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ | రూ.710 కోట్లు |
| **మొత్తం** | **రూ.19,410 కోట్లు** |

## రాజధాని అప్పులు

| | |
|---|---|
| ప్రపంచ బ్యాంకు, ఏసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ | రూ.15,000 కోట్లు |
| హడ్కో | రూ.11,000 కోట్లు |
| జర్మనీకి చెందిన కేఎఫ్ డబ్ల్యూ సంస్థ | రూ.5,000 కోట్లు |
| **మొత్తం** | **రూ.31,000 కోట్లు** |

# ఏపీ జీఎస్టీ నేలచూపులు

రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక రెండో ఆర్థిక సంవత్సరం మొదలైనా ప్రజల కొనుగోలు శక్తి పెరగకపోగా రోజురోజుకీ క్షీణిస్తోంది. ప్రజల వద్ద డబ్బుల్లేక వాణిజ్య కార్యకలాపాలు మందగించడంతో రాష్ట్ర జీఎస్టీ వసూళ్లు నేలచూపులు చూస్తున్నాయి. దేశవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లు రికార్డులు సృష్టిస్తుంటే.. మన రాష్ట్రంలో ఏ నెలకానెల క్షీణిస్తున్నాయి. 2025–26 ఆర్థిక సంవత్సరం మే నెలలోనూ జీఎస్టీ వసూళ్లు 2 శాతానికి పైగా క్షీణించినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన గణాంకాల్లో వెల్లడించింది.

2024–25 ఆర్థిక సంవత్సరం మే నెలలో రూ.3,890 కోట్లు (ఎస్జీఎస్టీ సెటిల్మెంట్కు ముందు) ఉన్న జీఎస్టీ వసూళ్లు ఈ ఏడాది మే నెలలో 2.23 శాతం తగ్గి రూ.3,803 కోట్లకు పరిమితమైంది. ఇదే సమయంలో దేశవ్యాప్తంగా స్థూల జీఎస్టీ వసూళ్లు 13.166 శాతం పెరిగి.. రూ.1.31 లక్షల కోట్ల నుంచి రూ.1.49 లక్షల కోట్లకు చేరాయి. దేశంలోని అన్ని పెద్ద రాష్ట్రాలు గణనీయమైన




వృద్ధి రేటును నమోదు చేయగా.. ఒక్క ఆంధ్రప్రదేశ్ మాత్రం తిరోగమనంలో పయనించడం గమనార్హం. దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటక అయితే ఏకంగా 20 శాతానికిపైగా వృద్ధిని నమోదు చేశాయి.

ఐజీఎస్టీ సెటిల్మెంట్ తర్వాత రాష్ట్రానికి నికరంగా వచ్చే జీఎస్టీ వసూళ్లలోనూ భారీ క్షీణత నమోదైంది. గతేడాదితో పోలిస్తే నికర జీఎస్టీ వసూళ్లు 12 శాతం క్షీణించి.. రూ.6,149 కోట్ల నుంచి రూ.5,388 కోట్లకు పడిపోయాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి రెండు నెలలు ఏప్రిల్, మే నెలల వసూళ్లను కలిపి చూస్తే 2.9 శాతం క్షీణత నమోదైంది. గతేడాది మొదటి రెండు నెలల జీఎస్టీ ఆదాయంతో పోలిస్తే ఈ ఏడాది 2.9 శాతం తగ్గి రూ.8,490 కోట్లకు పరిమితమైనట్లు కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించింది. చివరకు బిహార్ వంటి వెనుకబడిన రాష్ట్రం కంటే ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ వసూళ్లు క్షీణిస్తుండటం కలవరపాటుకు గురిచేస్తోంది.



# FY 2024-25 fiscal performance

| Particulars | Receipts and Expenditure for FY 25 (Cr.) | Receipts and Expenditure for FY 24 (Cr.) | Growth during FY 25 |
|---|---|---|---|
| Goods & Services Tax | 32,643 | 31,130 | 4.86% |
| Stamps & Registration | 8,837 | 9,542 | -7.39% |
| Land Revenue | 196 | 52 | 274.25% |
| Sales Tax | 17,423 | 18,475 | -5.70% |
| State Excise Duty | 19,882 | 15,998 | 24.28% |
| Other Taxes | 10,455 | 10,725 | -2.52% |
| **State's own tax revenues** | **89,435** | **85,922** | **4.09%** |
| **State's Non-tax revenues** | **6,792** | **7,432** | **-8.61%** |
| **State's own revenues** | **96,227** | **93,354** | **3.08%** |
| Share in Central Taxes | 52,080 | 45,711 | 13.93% |
| Grants in aid from Centre | 20,136 | 34,702 | -41.97% |
| **Funds from Centre** | **72,216** | **80,413** | **-10.19%** |
| **Revenue Receipts** | **1,68,443** | **1,73,767** | **-3.06%** |
| **Debt** | **81,597** | **62,720** | **30.10%** |
| | | | |
| **Total Receipts** | **2,50,061** | **2,36,511** | **5.73%** |
| | | | |
| **Revenue Expenditure** | **2,25,899** | **2,12,450** | **6.33%** |
| **Capital Expenditure** | **19,177** | **23,330** | **-17.80%** |
| **Loans and advances given** | **4,985** | **731** | **582.35%** |
| **Total Expenditure** | **2,50,061** | **2,36,511** | **5.73%** |
| **Revenue Deficit** | **57,456** | **38,683** | **48.53%** |

*Source - CAG*

| Particulars | Amount (Cr.) |
|---|---|
| **Gross tax revenues & Non tax revenues of Central Govt in FY 25 till Feb 2025** | **36,97,545** |
| **Gross tax revenues & Non tax revenues of Central Govt in FY 24 till Feb 2024** | **32,50,181** |
| **Growth** | **13.76%** |

*Source - CGA*

# Liabilities statement of AP Government

| Debt and Other Liabilities of the State Government (Rs Crs) | | | |
|---|---|---|---|
| **Particulars** | **As on State Bifurcation Date** | **As of 31st March, 2019** | **As of 31st March, 2024** |
| **Public Debt and Public Account (Direct Government Debt)** | **1,18,051** | **2,57,510** | **4,91,734** |
| ***CAGR of Direct Government debt*** | | ***17.51%*** | ***13.81%*** |
| **Government guaranteed debt of public sector corporations (Contingent Liability)** | **14,028** | **55,508** | **1,54,797** |
| ***CAGR of Government Guaranteed debt*** | | ***32.92%*** | ***22.77%*** |
| **Total State Government debt and State Government guaranteed debt** | **1,32,079** | **3,13,018** | **6,46,531** |
| ***CAGR of Direct Debt & Other Contingent Liabilities*** | | ***19.54%*** | ***15.61%*** |
| **Non-guaranteed liability of State PSU (Power sector)** | **8,638** | **77,229** | **75,386** |
| ***CAGR of Non-Guaranteed liabilities of State PSUs*** | | ***54.98%*** | ***-0.48%*** |
| **Grand Total of liabilities including guaranteed and non-guaranteed liabilities** | **1,40,717** | **3,90,247** | **7,21,918** |
| **Liabilities increase during periods of different regimes** | | **2,49,350** | **3,32,671** |
| ***CAGR of Govt. debt and guaranteed and non-guaranteed liabilities of PSUs*** | | ***22.63%*** | ***13.57%*** |

***Source – CAG, annual reports of PSUs, State Government Budget documents***

| Particulars | Amount (Cr.) |
|---|---|
| Borrowing during FY 2024-25 (provisional) | 81,597.00 |
| SDL issuances in April 2025 | 5,750.00 |
| SDL issuances in first week of May 2025 | 7,000.00 |
| Off-budget borrowings through APPFC | 710 |
| Off-budget borrowings through AP Markfed | 6,000.00 |
| Off-budget borrowings through Civil Supplies Corp | 2,000.00 |
| Off-budget borrowings through planned APMDC Bonds | 3,489.00 |
| Borrowings secured for Amaravathi | 31,000.00 |
| **Total borrowings availed and secured by AP Govt.** | **1,37,546.00** |

Note – During the period of the YSRCP Government, even if all forms of liabilities are taken into consideration, the increase is to be tune of Rs. 3,32,671 crores. As against that, the liabilities growth in the very first year of the TDP Government is Rs. 1,37,546 crores (41% of all borrowings made during the 5 – yr YSRCP Government)



## NCBN request to the 16th Finance Commission



మీరు సాయం చేస్తే.. పుంజుకుంటాం

వైకాపా హయాంలో ఆర్థిక విధ్వంసం

ఆదాయం కంటే ఖర్చు ఎక్కువైంది

అదనపు కేటాయింపులు ఇప్పించండి

ఏపీ పునర్నిర్మాణానికి అండగా నిలవండి

16వ ఆర్థిక సంఘానికి సీఎం చంద్రబాబు వినతి

సచివాలయంలో స్వయంగా ఎదురెళ్లి స్వాగతం

రాజధాని సహా వివిధ అంశాలపై ప్రజంటేషన్

నాలుగు నగరాల్ని కలిపితే.. దక్షిణ భారత వికాసమే

అమరావతికి చేరువలోనే హైదరాబాద్, బెంగళూరు, చెన్నై నగరాలున్నాయి. ఈ 4 నగరాలను కలుపుతూ దక్షిణ భారత దేశం మరింత అభివృద్ధి చెందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. వికసిత్ భారత్ లక్ష్యసాధనలో దక్షిణ భారత్ భాగం అవుతుంది.

– చంద్రబాబు

ప్రత్యేక గ్రాంట్లు ఇవ్వండి.. పన్నుల వాటా పెంచండి

ఏపీని ప్రత్యేకంగా పరిగణించేందుకు విభజన నష్టాలూ కీలకమే



మీరు సాయం చేస్తే.. పుంజుకుంటాం

Note – it was published that, Mr. Naidu conveyed to the 16th FC that Rs. 77,249 crores would be required towards Amaravati capital city development

## ఏడాదిలో కూటమి ప్రభుత్వం దారుణ అప్పు

చంద్రబాబు 2019లో దిగిపోయే నాటికి ఉన్న మొత్తం అప్పులు రూ.3,90,247 కోట్లు కాగా, అదే వైయస్సార్ సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికి గ్యారెంటీ, నాన్ గ్యారెంటీ (పవర్ సెక్టార్ నాన్ గ్యారెంటీ అప్పులు సహా) అన్నీ కలిపి ఉన్న అప్పులు రూ.7,21,918 కోట్లు. అంటే వైయస్సార్ సీపీ హయాంలో రూ.3,32,671 కోట్ల అప్పులు చేసినట్లు కనిపిస్తుంది. వైయస్సార్ సీపీ ప్రభుత్వంలో అప్పుల పెరుగుదల (కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్–సీఏజీఆర్) 13.57 శాతం. అదే అంతకు ముందు రాష్ట్రం విడిపోయి 2014లో చంద్రబాబునాయుడు చేతికి అధికారం వచ్చే నాటికి ఉన్న అప్పులు రూ.1,40,717 కోట్లు కాగా, 5 ఏళ్లలో ఆ మొత్తం ఏకంగా రూ.3,90,247 కోట్లకు చేరింది. అంటే చంద్రబాబు తన హయాంలో రూ.2,49,350 కోట్ల అప్పులు చేసి, 'అప్పుల సామ్రాట్' గా పేరు తెచ్చుకున్నాడు. ఆయన హయాంలో సీఏజీఆర్ 22.63 శాతంగా నమోదైంది. 2019–24 మధ్య 5 ఏళ్లలో వైయస్సార్‌సీపీ ప్రభుత్వం మొత్తం రూ.3,32,671 కోట్ల అప్పు చేస్తే, చంద్రబాబు కేవలం ఈ 12 నెలల్లోనే రూ.1,37,546 కోట్ల అప్పు చేశారు. అంటే వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పుల్లో ఏకంగా 41 శాతం, చంద్రబాబు ఒక్క ఏడాదిలోనే చేశాడు. అదే ఒక ఆర్థిక సంవత్సరాన్ని పరిగణలోకి తీసుకుంటే, ఈ ప్రభుత్వం ఏకంగా రూ.81,597 కోట్ల అప్పు చేసింది.

### బాబు చేసిన అప్పులు ఇవీ..



| | |
|---|---|
| 2024-25 ఆర్థిక సంవత్సరంలో అప్పు (ప్రొవిజనల్) | రూ.81,597 కోట్లు |
| ఎస్‌డీఎల్ ఇష్యూయన్స్ ఏప్రిల్–2025 | రూ.5,750 కోట్లు |
| ఎస్‌డీఎల్ ఇష్యూయన్స్ ఫస్ట్ వీక్ మే–2025 | రూ.7,000 కోట్లు |
| ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ ఏపీపీఎఫ్‌సీ | రూ.710 కోట్లు |
| ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ మార్క్‌ఫెడ్ | రూ.6,000 కోట్లు |
| ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ | రూ.2,000 కోట్లు |
| ఆఫ్ బడ్జెట్ బారోయింగ్స్ ఏపీఎండీసీ బాండ్స్ | రూ.3,489 కోట్లు |
| బారోయింగ్స్ సెక్యూర్డ్ ఫర్ అమరావతి | రూ.31,000 కోట్లు |
| **మొత్తం కలిపితే అప్పు** | **రూ.1,37,546 కోట్లు** |





## APMDC NCD issuance – Violation of Constitutional provisions

Procedure in Legislature with respect to estimates.

**203.** (1) So much of the estimates as relates to expenditure charged upon the Consolidated Fund of a State shall not be submitted to the vote of the Legislative Assembly, but nothing in this clause shall be construed as preventing the discussion in the Legislature of any of those estimates.

(2) So much of the said estimates as relates to other expenditure shall be submitted in the form of demands for grants to the Legislative Assembly, and the Legislative Assembly shall have power to assent, or to refuse to assent, to any demand, or to assent to any demand subject to a reduction of the amount specified therein.

Appropriation Bills.

**204.** (1) As soon as may be after the grants under article 203 have been made by the Assembly, there shall be introduced a Bill to provide for the appropriation out of the Consolidated Fund of the State of all moneys required to meet—

(*a*) the grants so made by the Assembly; and

(*b*) the expenditure charged on the Consolidated Fund of the State but not exceeding in any case the amount shown in the statement previously laid before the House or Houses.

Borrowing by States.

**293.** (1) Subject to the provisions of this article, the executive power of a State extends to borrowing within the territory of India upon the security of the Consolidated Fund of the State within such limits, if any, as may from time to time be fixed by the Legislature of such State by law and to the giving of guarantees within such limits, if any, as may be so fixed.

(2) The Government of India may, subject to such conditions as may be laid down by or under any law made by Parliament, make loans to any State or, so long as any limits fixed under article 292 are not exceeded, give guarantees in respect of loans raised by any State, and any sums required for the purpose of making such loans shall be charged on the Consolidated Fund of India.

(3) A State may not without the consent of the Government of India raise any loan if there is still outstanding any part of a loan which has been made to the State by the Government of India or by its predecessor Government, or in respect of which a guarantee has been given by the Government of India or by its predecessor Government.

**Comments**

The Legislative oversight that is provided for through the Constitutional provisions of Articles 203 and 204 are violated if a private party is allowed access to the Consolidated Fund of the State.

Further, if an entity other than the Government is borrowing under the security of the Consolidated Fund, then it violates Article 293

# అప్పు కోసం రాజ్యాంగ ఉల్లంఘన






- చంద్రబాబు అప్పుల కోసం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాడు. రాష్ట్రంలో ఉన్న 436 గనులపై ఉన్న హక్కులను ఏపీఎండీసీకి తీసుకొచ్చి, ఆ విలువను రూ.1.91 లక్షల కోట్లుగా వెల కట్టి, వాటిని తాకట్టు పెట్టి, బాండ్లు జారీ చేయడం ద్వారా రూ.9 వేల కోట్ల అప్పు చేస్తున్నాడు. ఆ అప్పు కోసం చట్ట విరుద్ధంగా, రాష్ట్ర కన్సాలిడేటెడ్ ఫండ్‌పై ప్రైవేటు వ్యక్తులకు హక్కులు కల్పిస్తున్నారు. అది నేరం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(1) ప్రకారం కన్సాలిడేటెడ్ ఫండ్‌ను తాకట్టు పెట్టి అప్పు తీసుకునే వెసులుబాటు కేవలం రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రమే ఉంటుంది. కానీ అప్పు కోసం చట్ట విరుద్ధంగా ఏకంగా రాష్ట్ర ఖజానాపై ప్రైవేట్ వ్యక్తులకు హక్కులు కల్పించిన చరిత్ర రాష్ట్ర చరిత్రలోనే కాదు.. దేశ చరిత్రలో కూడా ఎప్పుడూ ఉండదు. ఇది చట్టరీత్యా నేరం.
- ఆ విధంగా ఏపీఎండీసీ భవిష్యత్తును కూడా చంద్రబాబు అంధకారమయం చేస్తున్నాడు. ఏకంగా ఏపీఎండీసీని తాకట్టుపెట్టి అప్పులు తీసుకుని వచ్చి ఆ అప్పుల్ని డైవర్ట్ చేసుకుంటూ ఏపీఎండీసీని శాశ్వతంగా అప్పుల ఊబిలోకి నెట్టే కార్యక్రమం చంద్రబాబు దగ్గరుండి చేస్తున్నాడు. అలా మన రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన మైన్స్ మీద ప్రైవేట్ వ్యక్తులకు అజమాయిషీ ఇస్తున్నాడు. ఇంకా ఏపీఎండీసీని ప్రైవేటుపరం చేసే పని చేస్తున్నారు.



# కూటమి డైవర్షన్ పాలిటిక్స్









కూటమి సర్కారు పాలనా వైఫల్యాలు..సూపర్ సిక్స్ హామీల అమలులో అసమర్థత, లా అండ్ ఆర్డర్ ఫెయిల్యూర్, మహిళలపై దాడులు, అత్యాచారాలు, అధికార పార్టీ నేతల ఆగడాలు, అవినీతి, అక్రమాలు, ఆధ్యాత్మిక కేంద్రాల్లో అపచారాలు, ఘోరాలు, అప్పులు.. తదితర సమస్యల నుంచి బయటపడేందుకు ఎంచుకున్న పరిష్కారం డైవర్షన్ పాలిటిక్స్. ఏడాది పాలనలో అనేక టాపిక్ లను కూటమి సర్కారు డైవర్షన్ కోసం వాడుకుంది.

డిజిటల్ కాపీ కోసం
QR Code
స్కాన్ చేయండి



| నెల | సంక్షోభం | డైవర్షన్ టాపిక్ |
|---|---|---|
| జూన్ | • టీడీపీ, జనసేన విధ్వంసం<br>• దాడులు, హత్యలు<br>• మహిళలపై అఘాయిత్యాలు<br>• ఆస్తుల ధ్వంసం, వైయస్సార్ విగ్రహాలకు నిప్పు | • వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసుల కూల్చివేత.<br>• ప్యాలెస్ లు కట్టారంటూ డైవర్షన్.<br>• రుషికొండ భవనాలు<br>• వైయస్ జగన్ క్యాంప్ ఆఫీస్ లో ఫర్నీచర్ పైన<br>• జగన్ భద్రతపైన అవాస్తవ కథనాలు |
| జూలై | • వైయస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులు, హత్యలు<br>• అక్రమ కేసులు, ఢిల్లీలో ధర్నా<br>• ఇసుక స్కామ్, ముచ్చుమర్రిలో బాలిక పై హత్యాచారం<br>• తల్లికి వందనంపై యూటర్న్, వినుకొండలో రషీద్ హత్య<br>• వాలంటీర్లను పక్కనపెట్టి పింఛన్ల పంపిణీ<br>• స్కిల్ స్కామ్ లో చంద్రబాబు ప్రమేయంపై ఈడీ ట్వీట్<br>• అమరావతిపై శ్వేతపత్రం, ఐపీఎస్ లపై కేసులు | • మదనపల్లె ఫైల్స్<br>• ధవళేశ్వరం ఫైల్స్ |
| ఆగస్టు | • ఇసుక దోపిడీ<br>• పోలీసులపై టీడీపీ దౌర్జన్యం<br>• రాష్ట్రవ్యాప్తంగా రెసిడెన్షియల్ స్కూల్స్, త్రిపుల్ ఐటీలు, ప్రభుత్వ హాస్టళ్లు, కాలేజీల్లో ఫుడ్ పాయిజన్ కేసులు<br>• మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం<br>• పోలవరంలో విధ్వంసం, డయాఫ్రం వాల్ తప్పిదం చంద్రబాబుదేనని నిపుణుల కమిటీ నివేదిక<br>• విశాఖ ఎసైన్షియా ప్రమాదంలో 17 మంది మృతి<br>• రివర్స్ టెండరింగ్ రద్దు<br>• గుడ్లవల్లేరు కాలేజీలో సీసీ కెమెరాలు | • ధవళేశ్వరం ఫైల్స్ దహనం<br>• జత్వానీ కేసు, |
| సెప్టెంబర్ | • విజయవాడలో వరదల్లో వైఫల్యం<br>• బుడమేరు వరద<br>• మెడికల్ సీట్లు వద్దని కేంద్రానికి లేఖ<br>• సీబీఎస్ఈకి మంగళం<br>• ఐబీ, టోఫెల్ ఎత్తివేత<br>• 100 రోజుల పాలన వైఫల్యం<br>• హనకనకళ్ లో రాములవారి విగ్రహానికి నిప్పు<br>• ప్రభుత్వ మద్యం షాపులు రద్దు<br>• ముగ్గురు ఐపీఎస్ లపై కేసులు | • బోట్లతో బ్యారేజీని ఢీకొట్టి 3 లక్షల మంది ప్రాణాలను తీయడానికి కుట్ర చేశారని దుష్ప్రచారం చేశారు.<br>• తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడారని దుష్ప్రచారం, |



| | | |
|---|---|---|
| **అక్టోబర్** | • బాలికలు, మహిళలపై అత్యాచారాలు, కిడ్నాపులు, హత్యలు<br>• ఇసుక దోపిడీ, నిత్యావసర ధరలు పెరుగుదల<br>• మద్యం సిండికేట్<br>• విజయనగరంలో డయేరియా, ప్రభుత్వాస్పత్రులు నిర్వీర్యం<br>• చంద్రబాబుపై కేసులు నీరుగార్చేకుట్ర<br>• కరెంటు చార్జీల బాదుడు రూ.6 వేల కోట్లకు పైగా వాత<br>• 3 పోర్టులు ప్రైవేటుపరం<br>• కాంట్రాక్టర్లకు టీడీపీ నేతల బెదిరింపులు<br>• పోలవరం ఎత్తు తగ్గింపు, | • వైయస్ కుటుంబ వ్యవహారాలపై షర్మిలతో ప్రెస్ మీట్లు |
| **నవంబర్** | • ఉచిత గ్యాస్ స్కీమ్ లో టోకరా<br>• సోషల్ మీడియా కార్యకర్తలపై కేసులు, థర్డ్ డిగ్రీ<br>• హోంమంత్రిపై పవన్ కల్యాణ్ కామెంట్స్<br>• సోషల్ మీడియా యాక్టివిస్టులపై కేసులపై సీసీ టీవీ ఫుటేజీలు అడిగిన హైకోర్టు<br>• బడ్జెట్ లో సూపర్ సిక్స్ కు మొండిచేయి<br>• అప్పులపై వాస్తవాలు బహిర్గతం<br>• సంక్షేమ హాస్టళ్లలో పరిస్థితులపై హైకోర్టు ఆగ్రహం<br>• స్టేట్ రోడ్లపై టోల్ చార్జీల వసూలు చేస్తామన్న చంద్రబాబు<br>• వాలంటీర్ల వ్యవస్థ లేదని మంత్రి డోలా ప్రకటన<br>• రూ.9,412 కోట్ల విద్యుత్ చార్జీల భారం | • రూ.14 లక్షల కోట్ల అప్పులంటూ ప్రచారం<br>• రూ.2.49కే యూనిట్ కరెంటు కొంటూ సెకీ ఒప్పందంపై తప్పుడు ప్రచారం. |
| **డిసెంబర్** | • ఫెంగల్ తుపానులో ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. ధాన్యం కొనుగోలులో అన్యాయం, ఎమ్మెస్పీ దొరక్క అవస్థలు<br>• ఎస్సీ, ఎస్టీల ఉచిత విద్యుత్ రాయితీలు ఎత్తివేత<br>• సోషల్ మీడియా యాక్టివిస్టుల అక్రమ అరెస్టులపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి<br>• విశాఖలో పట్టుబడిన కంటైనర్ లో డ్రగ్స్ పై సీబీఐ స్పష్టత<br>• సామాజిక పింఛన్లలో కోత<br>• సానా సతీష్ కు రాజ్యసభ<br>• సాగునీటి సంఘాల ఎన్నికల్లో అరాచకాలు<br>• రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు<br>• పట్టణాల్లో నీటి నిర్వహణ యూజర్ చార్జీల మోత<br>• టీడీపీ, బీజేపీ ఎమ్మెల్యేల మద్యం అరాచకాలు<br>• అమరావతి కోసం అప్పులు<br>• రైతుల ఆత్మహత్యలు.. ఆరోగ్యశ్రీ బకాయిలు<br>• ఉచిత పంటల బీమా ఎత్తివేత<br>• తెలుగు మహాసభల్లో ఇంగ్లీషు మీడియంపై అక్కసు | • రేషన్ తనిఖీల పేరుతో హడావుడి<br>• సీజ్ ద షిప్ డ్రామా<br>• రేషన్ బియ్యం<br>• దళిత ప్రజా ప్రతినిధులు<br>• అధికారులపై వేధింపులు<br>• అల్లు అర్జున్ అరెస్టులో టీడీపీ హస్తం<br>• సజ్జల రామకృష్ణారెడ్డి అటవీ భూముల కొనుగోలంటూ దుష్ప్రచారం<br>• చీమకుర్తి శ్రీకాంత్, సబ్ రిజిస్ట్రార్ ధర్మ-సింగ్ పేరుతో డ్రామా. |



| | | |
|---|---|---|
| **2025 జనవరి 8** | • తిరుపతి తొక్కిసలాట<br>వైకుంఠ ఏకాదశి టికెట్ల క్యూలైన్లో ఘటన. | • బాధ్యులైన టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, ఏఈవో వెంకయ్య చౌదరి, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడులను వదిలేసి సంబంధం లేని అధికారుల సస్పెండ్ |
| **జనవరి 19, 20, 21, 22** | • దావోస్ టూర్ అట్టర్ ఫ్లాప్<br>ఒక్క ఎంఓయూ కూడా చేసుకోలేదు | • నీతి ఆయోగ్ రిపోర్టు పేరుతో విధ్వంసం చేశారంటూ, అప్పుల ఊబిలోకి నెట్టా-రంటూ డ్రామా |
| **ఫిబ్రవరి** | • రాష్టంలో రిజిస్ట్రేషన్ల బాదుడు<br>• కేంద్ర బడ్జెట్ లో ఏపీకి అన్యాయం<br>• ముద్రగడ ఇంటిపై జనసేన కార్యకర్త దాడి<br>• రూ.లక్షా 26వేల కోట్లకు చేరిన ఏపీ అప్పులు<br>• బాబు ష్యూరిటీ..మోసం గ్యారంటీ..చంద్రబాబు ఆర్థిక్ విధ్వ-సంపై వైయస్ జగన్ ప్రెస్ట్ మీట్<br>• మద్యం సీసాలపై మార్జిన్ 14 శాతానికి పెంపు<br>• జనసేన నాయకుడు కిరణ్ రాయల్ మోసం చేశాడని బాధితురాలు లక్ష్మి ఆరోపణలు<br>• ఘెర ముద్దగా మారిన గోరు ముద్ద.. మధ్యాహ్నం భోజనం వికటించి విద్యార్థులకు అస్వస్థత<br>• 5000 ఆర్బీకేలు అదృశ్యం<br>• సోషల్ మీడియా యాక్టివిస్టుల అరెస్టుల్లో పోలీసుల తీరుపై హైకోర్టు ఆగ్రహం<br>• యువతితో యాసిడ్ తాగించి.. కత్తితో పొడిచి అన్నమ-య్య జిల్లాలో టీడీపీ నేత కుమారుడి అకృత్యం<br>• ప్రజారోగ్యం అధ్వాన్నం. ఆస్పత్రుల్లో మందుల్లేవు<br>• మిర్చి రైతులకు మద్దతు ధర లేదు.. గుంటూరు మిర్చి యార్డులో రైతులను కలసిని వైయస్ జగన్<br>• వీసీల బలవంతపు రాజీనామాలపై మండలిలో నిలదీ-సిన వైయస్సార్ సీపీ<br>• ముందు సంపద సృష్టి.. తర్వాతే సంక్షేమం, అభివృద్ధి అంటూ చంద్రబాబు వ్యాఖ్యలు | <br>• ఫిబ్రవరి 13న వల్లభనేని వంశీ అరెస్టు<br>• ఫిబ్రవరి 26వ తేదీ రాత్రి పోసాని కృష్ణ మురళి అరెస్టు<br> |



| | | |
|---|---|---|
| **మార్చి** | • బడ్జెట్ లో సూపర్ సిక్స్ కు గుండుసున్నా వైయస్ జగన్ ధ్వజం<br>• మిర్చి రైతుల ఆందోళనలు<br>• కోటి మంది డ్వాక్రా మహిళలకు ధోకా. స్త్రీనిధి బ్యాంకుపై కూటమి కన్ను<br>• అప్పులపై కట్టుకథలు.. అసెంబ్లీలో బట్టబయలు<br>• అంగన్ వాడీల ఆందోళనలు<br>• ఖరీఫ్ ధాన్యం సేకరణలో కూటమి సర్కారు ఫెయిల్<br>• పౌరుల స్వేచ్ఛ హరిస్తే ఊరుకోమని పోలీసులకు హైకోర్టు హెచ్చరిక<br>• బాబు నయవంచనపై వైయస్సార్ సీపీ యువత పోరు<br>• మిర్చి రైతుల హాహాకారం<br>• 70 రోజులుగా వేతనాలు ఇవ్వక ఉపాధి కూలీల అవస్థలు<br>• కాశినాయన క్షేత్రంలో సత్రాలు కూల్చివేతలు<br>• తాడేపల్లిలో మహిళ పై అత్యాచారం, హత్య<br>• వైయస్సార్ జిల్లాలో టెన్త్ పేపర్ లీక్ | <br>సాక్షి<br>పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు<br>'సాక్షి' ఎడిటర్ ఆర్. ధనంజయరెడ్డిపై కేసు నమోదు<br>ఇది టీడీపీ చేసిన హత్యే<br><br>• మార్చి 5న సాక్షిపై కేసు<br>• అక్రమంగా లిక్కర్ కేసు |
| **ఏప్రిల్** | • లులూ గ్రూప్ నకు విశాఖ నడిబొడ్డున 13.43 ఎకరాల భూమి ధారాదత్తం<br>• పోలీసుపై రెడ్ బుక్ జులుం<br>• పదినెలల నంచి పోస్టింగ్ లు ఇవ్వకుండా వేధింపులు<br>• ముస్లింలకు నష్టం చేకూర్చే వక్ఫ్ బిల్లుకు టీడీపీ మద్దతు<br>• ఆక్వారంగం ఉక్కిరిబిక్కిరి.. పదినెలలుగా దిగజారుతున్న ధర<br>• అప్పులతో ఆర్థిక ఏడాది మొదలు<br>• ఆగిన ఆరోగ్య శ్రీ సేవలు. నెట్ వర్క్ ఆస్పత్రులు సమ్మెబాట<br>• విశాఖలో డిప్యూటీ సీఎం పర్యటన కోసం కఠిన ఆంక్షలు.. ట్రాఫిక్ లో చిక్కుకుని జేఈఈ మెయిన్స్ ఎగ్జామ్ మిస్ అయిన విద్యార్థులు<br>• టీటీడీ గోశాలలో 100కు పైగా పశువులు మృతి<br>• 2018-19 లో పెగాసెస్ సాఫ్ట్ వేర్ తో వైయస్ జగన్ పై చంద్రబాబు సర్కారు నిఘా<br>• బెంబేలెత్తిస్తున్న కరెంట్ బిల్లులు<br>• ఉర్సాకు 3 వేల కోట్ల బూమి<br>• సింహాచలం చందనోత్సవంలో గోడ కూలి ఏడుగురు భక్తులు మృతి | • వక్ఫ్ బిల్లును పార్లమెంట్ లో వ్యతిరేకించిన వైయస్సార్ సీపీ, విప్ జారీ.. వైయస్సార్ సీపీ మద్దతు ఇచ్చిందంటూ టీడీపీ దుష్ప్రచారాలు<br>• సాక్షి ఎడిటర్ ధనంజయరెడ్డిపై కేసు నమోదు<br>• పాత కుట్రకు మళ్లీ పదును. నాటి ప్రతిపక్ష నేత వైయస్ జగన్ పై హత్యాయత్నం చేసులో నిందితుడు శ్రీనివాసరావుతో మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ఏబీ బేటీ<br>• మద్యం వ్యవహారంలో పెద్దరెడ్డి మిథున్ రెడ్డిపై తప్పుడు కేసు, విచారణ<br>• మద్యం కేసులో కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అరెస్టు<br>• ఏప్రిల్ 23న జెత్వానీ కేసులో పీఎస్ ఆర్ ఆంజనేయులు అరెస్టు, రిమాండ్ |



| | | |
|---|---|---|
| మే | • మిర్చి రైతుల కష్టాలు.. మద్దతు ధర కల్పించని బాబు సర్కారు<br>• 25 ఏళ్ల పాటు భారాన్ని మోపుతూ యాక్సిస్ తో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఒప్పందం<br>• మెగా డీఎస్సీ పేరుతో దగా<br>• మద్యం కేసు దర్యాప్తులో పక్షపాతాన్ని సహించమని హైకోర్టు హెచ్చరిక<br>• ఆడబిడ్డ నిధికి మంగళం<br>• కర్నూలులో జేమ్స్ అనే దళిత విద్యార్థితో మూత్రం తాగించిన సహ విద్యార్థులు<br>• రేషన్ వాహనాల ద్వారా సరుకుల పంపిణీ రద్దు<br>• తెనాలిలో దళిత, ముస్లిం యువకులపై పోలీసుల బూటు దాడి<br>• పప్పు బెల్లాల్లా మెడికల్ కాలేజీల అమ్మకం | • 11 నెలల పాలనలో వైఫల్యాలన్నింటినీ డైవర్ట్ చేసేందుకు అమరావతి రీ స్టార్ట్ కార్యక్రమం.<br>• ఓబులాపురం మైనింగ్ కేసు తీర్పుపై దుష్ప్రచారాలతో డైవర్షన్<br>• సాక్షి ఎడిటర్ ధనుంజయరెడ్డి ఇంట్లో సోదాలు<br>• డిస్టిలరీల యజమానులకు సిట్ వేధింపులు<br>• జంగారెడ్డిగూడెంలో 2022లో జరిగిన సహజ మరణాల వక్రీకరణ.. విచారణకు టాస్క్ ఫోర్స్<br>• మహానాడులో వైయస్ జగన్ పై ఆరోపణలు, విమర్శలు |

డిజిటల్ కాపీ కోసం
QR Code
స్కాన్ చేయండి



# విద్యారంగం విధ్వంసం



- మనబడి నాడు-నేడు రద్దు
- అమ్మఒడికి మంగళం
- ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష్ మీడియం, సీబీఎస్ఈ సిలబస్, టోఫెల్ శిక్షణ రద్దు
- ఘోర ముద్దగా గోరు ముద్ద, గురుకుల పాఠశాలల్లో అతిసారం
- సర్కారు బడుల్లో పడిపోయిన విద్యా ప్రమాణాలు, ఉత్తీర్ణత
- టీచర్ల బదిలీల్లో గందరగోళం.
- ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ము పెండింగ్
- వీసీల బలవంతపు రాజీనామాలు.. దిగజారిన ప్రమాణాలు

డిజిటల్ కాపీ కోసం QR Code స్కాన్ చేయండి

**గతమెంతో ఘనం.. భవిత అగమ్యగోచరం.. అన్నట్లుగా ఏపీలో విద్యారంగం పరిస్థితి తయారైంది. గత ప్రభుత్వంలో మహోన్నతంగా ఓ వెలుగు వెలిగిన విద్యావ్యవస్థలు.. నాటి సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చిన గొప్ప సంస్కరణలు కూటమి రాకతో ఒక్క ఉదుటున చెల్లాచెదురైపోతున్నాయి. కళ్లెదుటే మంచి వ్యవస్థలను కూటమి సర్కార్ ధ్వంసం చేస్తోంది. పిల్లల భవిష్యత్తు గురించి మేనమామగా ఆలోచన చేసిన జగన్.. వారి కోసం ఎన్నో కార్యక్రమాలు, పథకాలను తీసుకొచ్చి సమర్థంగా అమలు చేశారు. కానీ నేడు వాటన్నింటికీ చంద్రబాబు సర్కార్ గ్రహణం పట్టించింది. విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు వెలగబెడుతున్న లోకేష్ ప్రభుత్వ బడులను నిర్వీర్యం చేస్తున్నారు.**

- వైయస్ జగన్ ప్రభుత్వం ప్రభుత్వ స్కూళ్లను సమూలంగా మారుస్తూ నాడు-నేడు కింద మొదటి విడత 15,715 పాఠశాలల్లో రూ.3,669 కోట్లు ఖర్చు, రెండో విడత 22,344 పాఠశాలల్లో రూ.8,000 కోట్లను వెచ్చించింది. కూటమి సర్కారు వచ్చాక నాడు-నేడు అటకెక్కించడంతో వందలాది స్కూలు భవనాలు నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుతున్నాయి.
- వైయస్ జగన్ సర్కారు అమ్మ ఒడి పథకం కింద విద్యార్థుల తల్లుల ఖాతాల్లో మొత్తం రూ.25,809.5 కోట్లు జమ చేసింది. కూటమి నేతలు ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ.15 వేలు చొప్పున అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ లెక్కన 13,113 కోట్లు అవసరం. నేటివరకు పథకాన్ని అమలు చేయకుండా 24.70 లక్షల మంది తల్లులను, 44 లక్షల మంది విద్యార్థులను కూటమి సర్కారు మోసం చేసింది.
- ప్రభుత్వ బడులను ప్రైవేటు కాన్వెంట్లకు ధీటుగా మార్చడానికి వైయస్ జగన్ విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారు. ఇంగ్లిష్ మీడియం, సీబీఎస్ఈ, టోఫెల్, ప్రాథమిక స్థాయిలో సబ్జెక్ట్ టీచర్ తో బోధన వంటి విధానాలను అమలు చేశారు. వీటిని కూటమి ప్రభుత్వం రద్దు చేసింది.
- 8వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులకు రూ.1,306 కోట్లతో 9,52,925 ఉచిత బైజూస్ కంటెంట్ ట్యాబ్లు పంపిణీ చేశారు. ఆరోతరగతి నుంచి ఆ పైన రూ.838 కోట్లతో ప్రతి తరగతిలోనూ రూ.838 కోట్లతో 62 వేల ఇంటరాక్టివఫ్లాట్ ప్యానెల్స్ (ఐఎఫ్ పీ), ప్రాథమిక పాఠశాలల్లో 45 వేల స్మార్ట్ టీవీల ఏర్పాటు చేసింది. వీటన్నింటినీ కూటమి సర్కారు రద్దు చేసింది.



- రోజుకూ మెనూతో, పౌష్టికాహారంతో కూడిన గోరుముద్ద కోసం ఐదేళ్లలో గోరుముద్ద కోసం జగన్ ప్రభుత్వం రూ.7,244.60 కోట్లు వ్యయం చేసింది. కానీ కూటమి పాలనలో గోరుముద్ద ఘోర మద్దగా మారిపోయింది. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో నాణ్యత కొరవడి విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థులు అతిసారం బారిన పడిన ఘటనలు అనేకం రాష్ట్రంలో చోటు చేసుకున్నాయి. కొన్ని చోట్ల చిన్నారులు చనిపోయిన ఘటనలు కూడా ఉన్నాయి.
- విద్యా సంవత్సరం మధ్యలో ప్రారంభించిన ఉపాధ్యాయుల సర్దుబాటు సెప్టెంబరు వరకు సాగదీత.. అప్పర్ ప్రైమరీ (యూపీ) పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల తొలగింపు.. ఇలా పాఠశాల విద్యలో కూటమి ప్రభుత్వం చేసిన ప్రయోగాలు బెడిసికొట్టాయి. పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఫలితాలు దిగజారాయి. గత ఏడాది కంటే ఉత్తీర్ణత 5.55 శాతం తగ్గింది.
- గత ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యా సంస్కరణలను రద్దుచేసి చంద్రబాబు కొత్తగా అమలుచేస్తున్న విధానాలు బూమరాంగ్ అవుతున్నాయి. గత ప్రభుత్వం ఇచ్చిన జీఓ–117 ప్రకారం.. ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి 1 : 20గా ఉంటే.. టీడీపీ కూటమి ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన ఉపాధ్యాయుల సర్దుబాటు, కేటాయింపుతో 10 వేల మందికి పైగా ఉపాధ్యాయులు మిగులుగా ఏర్పడుతున్నారు. చాలా పాఠశాలలను విలీనం చేయడంతో విద్యార్థులు బడులకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడింది.
- జగన్ హయాంలో ఫీజు రీయింబర్స్ మెంట్ సొమ్ములను సంక్షేమ క్యాలెండర్ ప్రకారం ఎప్పటికప్పుడు విడుదల చేసింది. కానీ కూటమి సర్కారు విద్యాదీవెన, వసతి దీవెన కిం రూ.7,800 కోట్లు పెండింగ్ పెట్టింది. 2024-25లో కేవలం రూ.700 కోట్లు విడుదల చేసింది.ఇంకా రూ.7,100 కోట్లు బకాయిలు పెట్టింది. 2025-26 బడ్జెట్ లో కేవలం రూ.2,600 కోట్లు.

---

## వీసీల బలవంతపు రాజీనామాలు

- విశ్వవిద్యాలయాలను కలుషితం చేసిన చరిత్ర టీడీపీదే. వీసీ టీడీపీ సానుభూతిపరుడైతే, రిజిస్ట్రార్‌గా వాళ్ల చేతిలో ఉన్న మనిషిని పెట్టేవారు. ఇది జగమెరిగిన సత్యం. వైయస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో యూనివర్సిటీలన్నింటికీ రెగ్యులర్ వీసీలను నియమించారు. ఇన్‌ఛార్జి వీసీలను ఎప్పుడూ పెట్టలేదు. కూటమి ప్రభుత్వం వచ్చీ-రాగానే రాష్ట్రంలో 17 మంది వీసీలపై ఒకేసారి వేటు వేసింది. లోకేష్ కార్యాలయం నుంచి ఫోన్లు చేయించి, బెదిరించి వారితో రాజీనామాలు చేయించింది. వీరి బలవంతపు రాజీనామాల తర్వాత ఇన్ ఛార్జి వీసీలతో 9 నెలలపాటు కాలం వెళ్లదీశారు. తొమ్మిదిచోట్ల వీసీలను పెట్టినా, ఒక వీసీ ఇది వద్దంటూ సెంట్రల్ యూనివర్సిటీకి వెళ్లిపోయారు. ఇక 2014-19 మధ్య యూనివర్సిటీలను టీడీపీ పార్టీ కార్యకలాపాలకు కేంద్రంగా ఎలా మార్చారో చెప్పడానికి ఉదాహరణలు కోకొల్లలు ఉన్నాయి.


VIKRAMA SIMHAPURI UNIVERSITY
NELLORE - 524 324, SPS NELLORE DIST.,
ANDHRA PRADESH, INDIA.

Prof. G.M. Sundaravalli
VICE - CHANCELLOR

No: VSU/VC/Resig./2024 Date: 28.06.2024

To

His Excellency Shri. S. Abdul Nazeer
Hon'ble Governor of Andhra Pradesh
and Chancellor of
Vikrama Simhapuri University, Nellore
Raj Bhavan, Governorpet,
Vijayawada - 520002, AP, India

Respected Chancellor Sir,

Sub: Resignation from the position of Vice-Chancellor, Vikrama Simhapuri University, Nellore – Request - Reg.
Ref: 1. G.O.Ms.No.68, Higher Education (U.E) Department, dated 25.11.2021
2. Joining letter No. VSU/VC/OMSY/02/2021, Dated 26.11.2021 of the Vice Chancellor, Vikrama Simhapuri University, Nellore

-oOo-

With reference to above, as per the oral directions of the Chairman (I/c), A. P. State Council of Higher Education, Tadepalli and the Government of A.P., I hereby submit my resignation as Vice-Chancellor of Vikrama Simhapuri University, Nellore on 28.06.2024 to allow the newly formed Government of Andhra Pradesh the freedom to assemble their own team of leaders for the Universities.

I am sincerely grateful for providing me with the opportunity to serve my stint as Vice-Chancellor.

With warm regards.

Yours sincerely,
(Prof. G.M. SUNDARAVALLI)
Vice - Chancellor
Vikrama Simhapuri University
Nellore - 524 324

Copy to:
Shri. Saurabh Gaur, Secretary to Government, Higher Education Department, Government of Andhra Pradesh, Velagapudi, Andhra Pradesh
The Chairman, AP State Council of Higher Education, Mangalagiri, Andhra Pradesh

- యూనివర్సిటీల్లో 2018లో రిక్రూట్ మెంట్ ప్రక్రియను పూర్తి నియమ, నిబంధనలకు విరుద్ధంగా నడిపారు. అభ్యర్థులకు అన్యాయం చేయడానికి ప్రయత్నాలు చేశారు. దీనివల్ల హైకోర్టులో దాదాపు 75 కేసులు పడ్డాయి. ఈ న్యాయవివాదాల కారణంగా యూనివర్శిటీల్లో అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉంది. చంద్రబాబు నాయుడు 15 సంవత్సరాల పరిపాలనా కాలంలో ఎప్పుడూ యూనివర్సిటీల్లో అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయడానికి ప్రయత్నించలేదు. వైయస్సార్ సీపీ హయాంలోనే నాక్ గ్రేడ్లు మెరుగ్గా వచ్చాయి. నాక్ గ్రేడ్‌లు చూస్తే 2024 నాటికి A++ యూనివర్సిటీలు 5 ఉన్నాయి. 2019లో సున్నా, 2025లో సున్నా.
- ఇక A+ నాక్ గ్రేడ్ సాధించిన యూనివర్శిటీలు, కాలేజీలు 2024 నాటికి 13, 2019 నాటికి 4, ఇప్పుడు 2. అలాగే A గ్రేడ్ సాధించిన యూనివర్సిటీలు, కాలేజీలు, 2024 నాటికి 46 ఉంటే, 2019 నాటికి ఈ గ్రేడ్‌లో ఉన్నవి కేవలం 11, ఇప్పుడు ఉన్నవి కేవలం 5.



రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని రీతిలో పదో తరగతి ఫలితాల్లో తీవ్రస్థాయి తప్పులు జరిగాయి. కూటమి సర్కారు లేనిపోని ఆర్భాటాలకు పోయి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడింది. రికార్డుల పిచ్చితో వారంలో పేపర్లు దిద్దేశామంటూ గొప్పలు పోవడం వేలమంది జీవితాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఈ ఏడాది పదో తరగతి జవాబు ప-త్రా-ల మూల్యాంకనంలో కూటమి సర్కారు 'ఫెయిల్' అయింది. ఫైనల్ రిజల్ట్ లో ఫెయిలైనవా-రిలో 60% మంది విద్యార్థులు రీ వెరిఫికేషన్ లేదా రీ వా-ల్యుయేషన్‌కు నమోదు చేసుకోవడం బహుశా రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి అయి ఉంటుంది. వాల్యుయేషన్‌లో ఇంత ఘోరంగా విఫలమైనవారు.. రీ వాల్యుయేషన్‌లో అయినా సరిగ్గా వ్యవహరిస్తారనే నమ్మకం ఏమిటని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

## టెన్త్ పరీక్షల మూల్యాంకనంలో కూటమి ఫెయిల్

# బాబు వస్తే.. పేపర్ లీకులు కామన్

**నారా లోకేశ్.. నోరు మెదపరేం..?**

ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల వెల్లడి తర్వాత 66,363 మంది పేపర్ల రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోగా వీరిలో 11 వేలకుపైగా పేపర్లలో ఉత్తీర్ణులు/మార్కులు మార్పు చెందినట్టు ఎస్-ఎస్సీ బోర్డే ప్రకటించింది. వారం రోజుల్లోనే పదో తరగతి ఫలితాలు వెల్లడించేశాం అని గొప్పలు పో-యేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వం పెద్ద పొరపాటే చేసింది. వేగంగా మూల్యాంకనం చేయాలని ఒత్తిడి తెచ్చి, టీచర్లకు ఎక్కువ పేపర్లు ఇవ్వడమే తప్పులు దొర్లడానికి కారణమని విద్యావేత్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేపర్లు దిద్దిన ఉపాధ్యా-యులను బాధ్యులను చేసి సస్పెండ్ చేసిన సర్కారు.. మరి మంత్రిగా విఫలమైన లోకేశ్‌ను ఎందుకు తప్పించడం లేదని సూటిగా అడుగుతున్నారు.

**జీవితంపై దెబ్బకొట్టారు..**

పదో తరగతి మార్కుల ఆధారంగా ప్రభుత్వ విభా-గాల్లోని ట్రిపుల్ ఐటీ, గురుకులాల్లో మెరుగైన విద్య-ను పొందే అవకాశం దక్కుతుంది. ఊహించని విధంగా ఫెయిల్ కావడంతో అనేకమంది విద్యా-ర్థులు ఐఐఐటీ, రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో సీట్లు పొందలేకపోయారు. పేద, మధ్య తరగతి వి-ద్యార్థులకు కొన్ని స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద పలు కార్పొరేట్ సంస్థలు ఆర్థిక సాయం చేస్తుంటాయి. తప్పుల మూల్యాంకనం కారణంగా ఇప్పుడీ అవకాశాలు చేజారాయి. ఈ నేపథ్యంలో ఎవరిది తప్పు..? మాకెందుకీ శిక్ష? అని విద్యార్థులు నిలదీస్తున్నారు. తమ మనో వ్యథను ఎవరు తీరుస్తారంటూ ప్రశ్నిస్తున్నారు.

**11,175 జవాబు పత్రాల్లో మార్కులు మారాయి**

ఈ ఏడాది 45,96,527 పదో తరగతి జవాబు పత్రాలను 16,482 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్స్, 5,494 మంది స్పెషల్ అసిస్టెంట్స్, 2,747 మంది చీఫ్ ఎగ్జామినర్స్ మూల్యాంకనం చేశారు. రోజుకు ఒక్కో ఉపాధ్యాయుడు 40 పేపర్లు దిద్దారని అధికారులు చెబుతున్నారు. 11,175 జవాబు పత్రాల్లో మార్కులు మారినట్లు తెలిపారు.



పదవతరగతి ప్రశ్నాపత్రం లీక్ కేసులో నిందితుల అరెస్ట్ వివరాలను తెలియజేస్తున్న కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు

**టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణలోనూ వైఫల్యాలే..**

వైయస్సార్ జిల్లాలో వాట్సాప్ ద్వారా టెన్త్ ప్రశ్నాపత్రం లీక్

2025 మార్చిలో వైఎస్సార్ జిల్లాలో పదో తరగతి పేపర్ లీకైంది. పదో తరగతి మ్యాథ్స్ ప్రశ్నాపత్రం లీక్ ఘటనకు సంబంధించి వైయస్సార్ జిల్లా పోలీసులు 9 మందిని ఖాజీపేట మండలం ఏటూరు గ్రామం అల్లాడుపల్లి క్రాస్ వద్ద అరెస్ట్ చేశారు. వల్లూరు జడ్పీ హైస్కూల్ కేంద్రంలో ప్రశ్నా పత్రాన్ని వాట్సాప్ ద్వారా లీక్ చేసి చిట్టీలు తయారు చేశారు. వాటర్ బాయ్ సాయి మహేష్ షేర్ చేసేందుకు ఉపయోగించిన సెల్ఫోను స్వాధీనం చేసుకున్నారు. కమలాపురం వివేకానంద ప్రైవేట్ స్కూల్ టీచర్ విఘ్నేష్ రెడ్డి అలియాస్ విఘ్నేష్, కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి, మాథమేటిక్స్ టీచర్ శ్రీకాంత్రెడ్డి, బీసీ వెల్ఫేర్ గెస్ట్ టీచర్ శ్రావణి, టీచర్ మధుయాదవ్, పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెంటెండ్ ఎం.రామకృష్ణమూర్తి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ఎన్.శ్రీనివాసరెడ్డి, ఇన్విజిలేటర్ ఎం.రమణ వీరిలో ఉన్నారు. ప్రశ్నాపత్రం లీక్పై డీఈవో ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.



పాఠశాల విద్యాశాఖలో బదిలీలలపై ఇటీవల కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపాధ్యాయ బదిలీ చట్టాన్ని ఆ ప్రభుత్వమే అభాసుపాలు చేస్తోంది. గత నెలలో ప్రారంభమైన బదిలీలు అడుగడుగునా వివాదాస్పదంగా మారుతున్నాయి. చట్టంలో ఉన్న అంశాలను పక్కనబెట్టి అవసరం లేకున్నా టీచర్లతో బలవంతంగా అన్ని వెబ్ ఆప్షన్లు పెట్టుకోవాల్సిందేనంటూ అధికారులు వేధిస్తున్నారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది సెప్టెంబర్ నుంచి వారం వారం ఉపాధ్యాయ సంఘాలతో అధికారులు సమావేశాలు నిర్వహించి, వారినుంచి అభ్యంతరాలను స్వీకరించినా చట్టంలో వాటికి చోటు కల్పించలేదు. బదిలీలకు ఉత్తర్వులు రాగానే అందులోని

# టీచర్ల బదిలీల్లో ఎప్పుడూ లేని వింతలు

అంశాలపై సంఘాల ప్రతినిధులు ఆందోళన చేయడంతో కొన్ని ప్రతిపాదనలకు అంగీకరించినట్లు చెప్పి ఉపాధ్యాయుల ఆగ్రహాన్ని చల్లబరిచి.. తర్వాత ఉపాధ్యాయ సంఘాల ప్రతిపాదనలను పట్టించుకోలేదు. పాఠశాలల పునర్ వ్యవస్థీకరణ పేరుతో ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వ్యవస్థలోకి తమకు అర్హత లేకున్నా బలవంతంగా బదిలీ చేస్తున్నారని ఉపాధ్యాయులు వాపోతున్నారు. స్టేషన్ పాయింట్ల అంశంలోనూ అన్యాయం జరుగుతోందని, వీటిపై కోర్టులకు వెళితే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరిస్తోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 1998 నుంచి ఉపాధ్యాయుల బదిలీలు కౌన్సెలింగ్ విధానంలో జరుగుతున్నా అత్యంత వివాదాస్పదమైన బదిలీలు ఇవేనని విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఒత్తిడి చేసి మరీ వెబ్ ఆప్షన్లు**

స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతుల ద్వారా గ్రేడ్–2 హెడ్ మాస్టర్లుగా బదిలీ చేసేందుకు గతనెల 29న వెబ్ ఆప్షన్స్‌కు అధికారులు షెడ్యూల్ ఇచ్చారు. ఉదయం ప్రారంభం కావాల్సిన ప్రక్రియ అర్ధరాత్రి దాటినా కొలిక్కి రాకపోవడంతో ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఒక పోస్టును భర్తీ చేసేముందు సీనియారిటీ, అర్హతలు పరిశీలించాలి. అనంతరం అభ్యంతరాలను పరిష్కరించి ప్రక్రియ పూర్తి చేయాలి. కానీ స్కూల్ అసిస్టెంట్లకు ఎలాంటి దిశానిర్దేశం లేకుండా మే 31 ఒక్క రోజు గడువునిచ్చి ఆప్షన్లు పెట్టాల్సిందిగా ఒత్తిడి చేశారు. దీనిపై తీవ్ర ఆందోళన, అభ్యంతరాలు రావడంతో మరో రోజు పొడిగించారు. ఫిర్యాదులు పరిష్కరించకుండా.. ఫైనల్ సీనియారిటీ జాబితా ప్రకటించకుండా వెబ్ ఆప్షన్స్ ఇవ్వాలని ఒత్తిడి చేయడంపై ఉపాధ్యాయులు మండిపడుతున్నారు.

**సబ్జెక్టు నిపుణులు పర్యవేక్షణకే పరిమితం**

కూటమి ప్రభుత్వం తీసుకున్న అసంబద్ధ నిర్ణయాలతో ఇప్పటివరకు హైస్కూళ్లలో సబ్జెక్టు నిపుణులుగా ఉన్న 4,706 మంది స్కూల్ అసిస్టెంట్లను ప్రైమరీ స్కూల్ హెచ్ఎంలుగా పర్యవేక్షణకే పరిమితం కానున్నారు. ఉత్తర్వుల్లో స్కూల్ అసిస్టెంట్లకు సబ్జె-



క్టు టీచర్లు, పీఎస్ హెచ్ఎంగా నచ్చిన పోస్టును ఎంచుకునే అవకాశం కల్పించారు. కానీ దీనికి భిన్నంగా వెబ్ ఆప్షన్లు ఇచ్చే క్రమంలో పీఎస్ హెచ్ఎం ఖాళీలకు మాత్రమే వెబ్ ఆప్షన్లు ఇచ్చేలా విద్యాశాఖ మార్పు చేసింది. దీంతో బోధనపై ఇష్టం ఉన్న సబ్జెక్టు టీచర్లు పీఎస్ హెచ్ఎంలుగా వెళ్లక తప్పని పరిస్థితి తలెత్తింది.

**బదిలీల్లో ఎదుర్కొంటున్న ప్రధాన ఇబ్బందులివీ**

- బదిలీల్లో సర్‌ప్లస్ గాని.. లాంగ్‌స్టాండింగ్ గాని.. కనీసం బదిలీకి దరఖాస్తు చేసుకోని టీచర్లను సైతం వెబ్ ఆప్షన్లు ఇవ్వాలని డీఈవోలు ఒత్తిడి చేస్తున్నారు.
- పాఠశాల యూనిట్‌గా సర్వీస్‌ను బట్టి సీనియర్, జూనియర్ కేడర్ నిర్ణయించాలి. కానీ జిల్లాని యూనిట్‌గా తీసుకుని ఆ జిల్లాలో చివరిసారిగా కేడర్‌లోకి వచ్చిన వారిని జూనియర్లుగా నిర్ధారించారు.
- సర్‌ప్లస్ పోస్టులను సీఎస్ హెచ్ఎంలుగా సర్దుబాటు చేయాలి. ఇవేమీ చేయకుండా బదిలీ ప్రక్రియ నడుస్తోంది. దీనివల్ల ఎస్జీటీల పదోన్నతులకు గండి పడుతుంది.



# వైద్య రంగం అస్తవ్యస్తం

- ఆరోగ్యశ్రీ పేరు మార్పు.. నెట్వర్క్ ఆస్పత్రులకు రూ.3 వేల కోట్ల బకాయిలు
- ఆరోగ్య ఆసరా ఎత్తివేత
- వైద్య సిబ్బంది నియామకాలు లేవు
- టెలిమెడిసిన్ సేవలు అంతంతమాత్రమే
- 104, 108 వాహనాల డ్రైవర్లకూ జీతాలివ్వకుండా సతాయింపు.. వాహనాల కుయ్యో మొర్రో.
- విలేజ్ క్లినిక్స్ నిర్మాణాలకు గ్రహణం
- మందు బిల్లలకూ డబ్బుల్లేవు
- ఫ్యామిలీ డాక్టర్ ఎత్తేశారు.. ఆరోగ్య సురక్ష శిబిరాలు రద్దు
- ఆరోగ్యశ్రీని ప్రైవేట్ బీమా కం పెనీలకు కట్టబెట్టి.. పేదలకు వైద్యం దూరం చేసిన సర్కార్
- ఆశా కార్యకర్తల గోడు పట్టని సర్కార్
- 17 మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం..

## నేడు ఆ మంచి వ్యవస్థలన్నీ సర్వనాశనం

- చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాగానే వైద్య రంగం పూర్తిగా నిర్వీర్యం అయిపోయింది. వైయస్సార్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ఎన్టీఆర్ ఆరోగ్య ఆసరాగా పేరు మార్చింది.
- గత ప్రభుత్వ హయాంలో రోగులు రూ.1000 నుంచి రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యం పొందే అవకాశం ఉండేది. దీంతో పేదలు ఆరోగ్యం విషయంలో ధీమాగా ఉండేవారు. నేడు ఆ పరిస్థితి లేదు. ఇప్పుడు వైద్యారోగ్య రంగం పూర్తిగా నాశనమైంది.
- ఆరోగ్యశ్రీ సేవల కోసం నెట్వర్క్ ఆస్పత్రులకు రూ.3 వేల కోట్ల బకాయిలు పెట్టారు. ఆరోగ్యశ్రీని ప్రైవేట్ బీమా కం పెనీలకు కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు.
- ఆరోగ్య ఆసరా పూర్తిగా ఎత్తేశారు. మందుబిల్లలకూ దిక్కులేని పరిస్థితి తెచ్చారు. వైద్య సిబ్బంది నియామ కాలు లేవు. టెలిమెడిసిన్ సేవలు అంతంతమాత్రమే.
- 104, 108 వాహనాల డ్రైవర్లకూ జీతాలివ్వకుండా సతాయిస్తున్న పరిస్థితి ఏర్పడింది. వాహనాల కుయ్యో మొర్రో అంటున్నాయి. విలేజ్ క్లినిక్స్ లో వైద్య సేవలకు గ్రహణం పట్టించారు. ఆరోగ్య సురక్షా శిబిరాలను నిలిపివేశారు.
- ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ ఎత్తేశారు. ఆరోగ్య సురక్ష శిబిరాలు రద్దు చేశారు. జీతాలు పెంచమని రోడ్డెక్కిన ఆశా కార్యకర్తల గోడు పట్టించుకోవడం లేదు. ఇలా అన్ని రకాలుగా వైద్యరంగాన్ని చంద్రబాబు సర్కార్ భ్రష్టుపట్టించింది.









## వైయస్ జగన్ శ్రీకారం చుట్టిన

# 17 మెడికల్ కాలేజీలు ప్రైవేటుపరం

వైయస్ జగన్ ఎంతో దూరదృష్టితో 17 కొత్త మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే చంద్రబాబు కూటమి సర్కారు వాటిని ప్రైవేటు పరం చేస్తోంది. 17 మెడికల్ కాలేజీల పనులు మొదలు పెట్టి, వాటిలో పందింటిని పూర్తి చేశారు. వాటితో సహా నిర్మాణంలో ఉన్న మొత్తం కాలేజీలను రెండు విడత్లో ప్రయివేటు పరం చేస్తున్నారు. అన్ని వసతులతో సిద్ధమైన ప్రభుత్వ వైద్య కళాశాలలను భవనాలతో సహా అప్పగించేస్తారా? అవి కూడా ఒకటి రెండు కాదు.. ఏకంగా పది కాలేజీలు!! అన్ని వసతులతో రూపుదిద్దుకున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఎకరం రూ.వందకే ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెడుతోంది. మరికొద్దిగా వ్యయం చేస్తే ఇవన్నీ అందుబాటులోకి వచ్చి పేదలకు ఉచితంగా సూపర్ స్పెషాల్టీ వైద్యం.. మన విద్యార్థులకు మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అయితే టీడీపీ పెద్దలు ప్రజారోగ్య పరిరక్షణ బాధ్యతను గాలికి వదిలేసి పప్పు బెల్లాల మాదిరిగా ప్రభుత్వ వైద్య కళాశాలలను తన సన్నిహితులకు కట్టబెడుతున్నారు.

**తెరచాటున చంద్రబాబు పావులు**

ఈ స్కామ్‌కు ఆమోద ముద్ర వేయించుకునేందుకు ఓ కన్సల్టెన్సీని తెర పైకి తెచ్చి కథ నడిపిస్తున్నారు. తనకు ఆది నుంచి అలవాటైన రీతిలో సీఎం చంద్రబాబు తెర చాటున పావులు కదుపుతున్నారు. ఓ వైద్య కళాశాలను సాధించాలంటే ప్రభుత్వం ఎంతో శ్రమించాల్సి ఉంటుంది. అలాంటిది ఈ ప్రభుత్వం ఒక్క కాలేజీ కూడా తీసుకురాకపోగా ఇప్పటికే మంజూరై దాదాపుగా పూర్తైతన ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్‌కి అప్పగించి చేతులు దులుపుకోవడం వల్ల వైద్య సేవల కోసం అటు పేదలు.. వైద్య సీట్లు కోల్పోయి ఇటు విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వ కళాశాలలు, బోధనా-



స్పత్రులను ప్రైవేట్‌కు ఏకంగా 66 ఏళ్ల పాటు లీజుకు ఇవ్వడంతో పాటు వైద్య సేవలకు పేదల నుంచి ముక్కుపిండి డబ్బు వసూలు చేసే హక్కు కల్పిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌కు ధారాదత్తం చేయడంపై కేపీఎంజీ సంస్థ వైద్య శాఖకు ఫీజిబిలిటీ నివేదిక అందజేసినట్లు తెలుస్తోంది. వైద్య శాఖ అధికారుల కమిటీ దీనికి ఆమోదం తెలిపాక టెండర్లు పిలవనున్నారు.




# 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి అడుగులు

**రాష్ట్రంలో అన్ని ప్రాంతాల ప్రజలకు ఉచితంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం , మన విద్యార్థుల వైద్య విద్య అవకాశాలను పెంపొందించేలా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏకంగా 17 నూతన ప్రభుత్వ వైద్య కళాశాలల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. వీటిలో నంద్యాల, మచిలీపట్నం, ఏలూరు, రాజమండ్రి, విజయనగరం మెడికల్ కాలేజీల్లో 2023-24లో, గతేడాది పాడేరు వైద్య కళాశాలల్లో తరగతులు ప్రారంభం అయ్యాయి. పిడుగురాళ్ల వైద్య కళాశాలకు కేంద్ర ప్రభుత్వం సాయం అందిస్తోంది.**

ఇవి కాకుండా మిగిలిన 10 కళాశాలలను కూటమి ప్రభుత్వం పీపీపీ విధానంలో అప్పగించనుంది. తొలి దశలో మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని కాలేజీలను, రెండో దశలో అమలాపురం, బాపట్ల, పెనుకొండ, నర్సీపట్నం, పాలకొల్లు, పార్వతీపురం కళాశాలలను పీపీపీలో ఇవ్వాలని కూటమి సర్కారు నిర్ణయించింది. తొలి దశలో నాలుగు కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నిర్వహణ బాధ్యతలు దక్కించుకున్న వారికి ఎకరం భూమిని కేవలం రూ.100కే ప్రభుత్వం లీజుకు ఇవ్వనుంది. ఒక్కో వైద్య కళాశాల 50 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉంటుంది. ఈ లెక్కన రూ.వందల కోట్ల విలువ చేసే భూములను ప్రైవేట్ వ్యక్తులకు గతేడాది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం దిగిపోయే నాటికే వీటిలో తొలి ఏడాది ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభించేలా చాలా వరకూ పనులు పూర్తయ్యాయి. కూటమి ప్రభుత్వం మిగిలిన అరకొర పనులూ పూర్తి చేసి ప్రైవేట్ వ్యక్తులే 66 ఏళ్ల పాటు నిర్వహించుకునేలా హక్కులు కల్పించనుంది. తొలుత 33 ఏళ్లు తర్వాత 33 ఏళ్ల పాటు ఆటో రెన్యువల్ అయ్యేలా నిబంధనలు రూపొందించినట్టు సమాచారం.



డిజిటల్ కాపీ కోసం
QR Code
స్కాన్ చేయండి



ఉద్దానంలో కిడ్నీ మహమ్మారిని కట్టడి చేయడంతో పాటు కిడ్నీ వ్యాధిగ్రస్తులతో అత్యుత్తమ వైద్యసేవలు అందించిన గత వై-ఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిష్ఠాత్మకంగా పలాసలో కిడ్నీ పరిశోధన కేంద్రం, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, డయాలసిస్ యూనిట్లను ప్రారంభించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సము-న్నత లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ ఆస్పత్రిపై కూటమి సర్కారు నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. నిర్వహణను పూర్తిగా గాలికొదిలేసింది. సిబ్బంది కొరత, మందుల లేమి తదితర సమస్యలతో కిడ్నీ బాధితులు సతమతమవుతున్నారు.

## ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ సెంటర్ కు నిర్లక్ష్యపు చెదలు

రూ.85 కోట్లతో పరిశోధన కేంద్రం, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి గత ప్రభుత్వంలో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.85 కోట్లతో కిడ్నీ పరిశోధన కేంద్రం, 200 పడకల సూపర్ స్పెషాలి-టీ ఆస్పత్రి, డయాలసిస్ యూనిట్‌ను ప్రారంభించారు. ఉద్దాన కిడ్నీ బాధితులకు సేవలు అందిస్తున్న తరుణంలో ప్రభుత్వం మారడంతో సేవలు మృగ్యమవుతున్నాయి. గత 12 నెలల వ్యవ-ధిలో సర్కారు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుండటంతో ఇరవై ఐదు మందికిపైగా మరణించినట్లు సమాచారం. మృతదేహాలను గుట్టుచప్పుడు కాకుండా తరలించేస్తున్నారు తప్ప మరణాలు ఎందుకు సంభవిస్తున్నాయి..? తదితర కారణాలను పట్టించుకు-నే వారే కరువయ్యారు.

**ఇవీ సమస్యలు..**

- పలాస కిడ్నీ ఆస్పత్రిలో పూర్తి స్థాయిలో వైద్యులు లేరు. కిడ్నీ వ్యాధి నిపుణులు ఒక్కరే కావడంతో అతని కోసం వేలాది మంది రోగులు వేచి ఉండాల్సిన పరిస్థితి.
- గత ప్రభుత్వంలోనే పూర్తిస్థాయి మెషీన్లు సిద్ధం చేసినా ప్ర-స్తుత ప్రభుత్వం ఆపరేటర్లను ఇంతవరకు నియమించలేదు. దీంతో బయటే పరీక్షలు చేయించుకోవాల్సి వస్తోంది.
- ఆస్పత్రిలో అరకొరగా మందులు మాత్రమే అందిస్తున్నారు. గత ప్రభుత్వంలో 40 రకాల మాత్రలు మందులు అందించే-వారు. ఇప్పుడు 23 రకాలు అందిస్తున్నా.. అందులో చాలా-వరకు స్టాకు లేదు. స్కానింగ్, ఇంజక్షన్లదీ అదే పరిస్థితి.
- ఇన్‌పేషెంట్‌కు డైట్ ఇవ్వడం లేదు. వారం నుంచి పది రోజులు ఉండాల్సిన వ్యాధిగ్రస్తులు, వారికి సహాయంగా వచ్చేవారికి ఇబ్బందులు తప్పడం లేదు.









108 వాహనాల నిర్వహణలో ప్రభుత్వ అసమర్థత కారణంగా ఆటోలో పేషెంట్ ను తరలిస్తున్న దృశ్యం

# అంపశయ్యపై అంబులెన్సులు

## 108ల నిర్వహణను గాలికొదిలేసిన చంద్రబాబు ప్రభుత్వం

రాష్ట్రంలో ప్రజారోగ్యానికి పెనుముప్పు దాపురించింది. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వ్యక్తుల ప్రాణాలకు అండగా నిలవాల్సిన '108' అంబులెన్సులకు పెద్దఆపద వచ్చింది. ఈ ఆప-ద్భాంధవికి ఫోన్‌చేస్తే కుయ్ కుయ్‌మంటూ నిమిషాల్లో ఘటనా స్థలంలో వాలిపోయి బాధితులకు చేయూతనివ్వాల్సిన అంబులెన్స్‌లు చంద్రబాబు ప్రభుత్వం వ్యూహాత్మక నిర్లక్ష్యంగా కారణంగా డీజిల్ లేక ముందుకు కదలడంలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కాంట్రా¬క్టులన్నీ అస్మదీయులకు కట్టబెట్టడంపై ప్రధానంగా దృష్టిపెట్టింది. అందులో భాగంగా ఇందులో భాగంగానే 108 అంబులెన్సులు, 104 మొబైల్ మెడికల్ యూనిట్స్ (ఎంఎంయూ) నిర్వహణ బాధ్యతల నుంచి అరబిందోను తప్పించి అస్మదీయ కం పెనీకి కట్టబెట్టారు. అరబిందోకు కొన్నాళ్ల పాటు బిల్లులు ఇవ్వకుండా అవస్థలు పెట్టి 108 వాహనాలకు కనీసం డీజిల్ కూడా పోయించలేని పరిస్థితి తెచ్చారు. చివరికి తమకు అనుకూలమైన సంస్థలకు కాంట్రాక్టు కట్టబెట్టారు. నిజానికి.. 2019కు ముందు బాబు పాలనలో కునారిల్లిన 108



వ్యవస్థకు వైఎస్ జగన్ ప్రభుత్వం ఊపిరిలూదుతూ 768 అంబులెన్సులతో బలోపేతం చేసింది. ఇందులో బ్యాకప్ పోను 731 వాహనాలు క్షేత్రస్థాయిలో నిత్యం సేవలందించాయి.

# ఆరోగ్య శ్రీ ప్రైవేటు పరం

కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రైవేటు బీమా కం పెనీకి అప్పగించి నిర్వీర్యం చేయాలనే దురుద్దేశంతో అడుగులు వేస్తోంది. వైఎస్సార్ ఈ పథకాన్ని ప్రారంభించినప్పుడు ఇది దేశంలోనే ఆదర్శవంతమైన పథకంగా అందరి మన్ననలను అందుకుంది. వివిధ రాష్ట్రాల నుంచి అధికారులు వచ్చి ఈ పథకాన్ని పరిశీలించి తమ రాష్ట్రాల్లో అమలు చేశారు. ప్రాణాంతకమైన గుండె జబ్బులకు ఖరీదైన వైద్యం చేయించుకోలేక ప్రాణాలను కోల్పోతున్న ఎందరో పేదలకు ఈ ఆరోగ్యశ్రీ అపర సంజీవనిలా వారి ప్రాణాలను కాపాడింది. ఈ పథకం వల్ల ఎందరో పేదలు కార్పొరేట్ వైద్యాన్ని పొందారు. ముఖ్యమంగా గుండె ఆపరేషన్లు, వివిధ రకాల ఆపరేషన్లను చేయించుకున్నారు. ఎన్నో ప్రభుత్వాలు వచ్చినా పేర్లు మారాయే తప్ప ఈ పథకాన్ని తీసేసే సాహసం ఎవరూ చేయలేదు. అంత గొప్పగా ఈ ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్లింది.

**బీమా సంస్థకు అప్పగిస్తే..:**

ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీని ఎత్తివేసి, బీమా కం పెనీకి ప్రీమియం చెల్లించడం ద్వారా ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తోంది.  రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ కింద కుటుంబానికి రూ.25 లక్షల వరకు ఉచితంగా వైద్యసేవలు పొందే అవకాశం ఉంది. అదే బీమా కం పెనీకి ప్రీమియం చెల్లించినా, చికిత్స వ్యయంలో కేవలం రూ.2.5 లక్షల వరకు ఆ సంస్థ నుంచి చెల్లింపులు జరుగుతాయి. అంతకంటే ఎక్కువ అయితే దాన్ని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా పొందాల్సి వస్తుంది.

**ఆ ప్రొసీజర్లన్నింటినీ అనుమతిస్తారా?:**

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ పరిధిని బాగా విస్తరించి, మొత్తం 3257 ప్రొసీజర్లను అనుమతించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం బీమా కం పెనీకి ప్రీమియం చెల్లించి చేతులు దులుపుకుంటే, మరి ఆ మొత్తం ప్రొసీజర్లను ఆ బీమా కం పెనీ కవర్ చేస్తుందా? అది ఖరీదైన వైద్యానికి చెల్లింపులు చేస్తుందా?. ఉదా: కాంక్లియర్ ఇంప్లాంటేషన్‌కు దాదాపు రూ.6.5 లక్షల చొప్పున రూ.13 లక్షల వరకు ఖర్చవుతుంది. ఇంకా బోన్‌మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్‌కు దాదాపు రూ.15 లక్షల వరకు ఖర్చవుతుంది. ఆ మొత్తాలను బీమా కం పెనీలు చెల్లిస్తాయా? అందుకు బీమా కం పెనీ ఒప్పుకోకపోతే, రోగుల పరిస్థితి ఏమిటి?. ఎందుకంటే, బీమా కం పెనీలు 60 ఏళ్లు దాటిన వారికి, ఏదైనా దీర్ఘకాల వ్యాధులతో బాధ పడుతున్న వారికి, బీమా చెల్లింపుల్లో పలు ఆంక్షలు విధిస్తాయి. బీమా ప్రీమియం చెల్లించిన తరువాత ఏడాది, కొన్ని వ్యాధులకు కనీసం మూడేళ్ల వరకు వెయిటింగ్ పీరియడ్ అమలు చేస్తాయి. ఉదా: హిప్ రీప్లేస్‌మెంట్ ఆరోగ్యశ్రీలో ఉంది. ఏ ఇబ్బంది లేకుండా ఆ సర్జరీ చేసేవాళ్లు. మరి ఇదే చికిత్సకు ప్రైవేటు బీమా కం పెనీలు కనీసం ఏడాది పాటు వెయిటింగ్ పీరియడ్ తరువాతే అంగీకరిస్తాయి. బీమా కం పెనీలు ఎప్పుడైనా, ఏదో ఒక విధంగా క్లెయిమ్స్ తగ్గించుకోవాలనే చూస్తాయి. అందుకే చిన్న చిన్న అంశాలను కూడా



సీరియస్‌గా తీసుకుని క్లెయిమ్స్ నిరాకరిస్తుంటాయి. వీటన్నింటి నేపథ్యంలో ఇప్పుడు ఆరోగ్యశ్రీలో ఉన్న అన్ని ప్రొసీజర్లను బీమా కం పెనీ ఆమోదిస్తుందా? దీనికి ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుంది?.

**చంద్రబాబు అంటేనే ప్రైవేటీకరణ**

చంద్రబాబు అంటేనే ప్రైవేటీకరణ గుర్తుకు వస్తుంది. నాడు ఉమ్మడి రాష్ట్రంలోనూ ఆయనది అదే వైఖరి. ఇప్పుడు కూడా అంతే. గ్రామాల్లో అత్యుత్తమ వైద్య సేవలందించేందుకు, నాడు గత ప్రభుత్వం ప్రారంభించిన 10,300 విలేజ్ హెల్త్ క్లినిక్స్‌ను ఇప్పటికే నిర్వీర్యం చేశారు. వాటిని జగన్‌గారు ప్రారంభించారనే కోపంతో వాటిని పనికి రాకుండా చేశారు. 17 మెడికల్ కాలేజీలను వైఎస్ జగన్ హయాంలో తీసుకువస్తే, వాటిలోని సీట్లను కూడా ప్రైవేటుపరం చేసేలా విధానాలను అమలు చేస్తున్నారు. ఇప్పుడు ఆరోగ్యశ్రీని కనుమరుగు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

డిజిటల్ కాపీ కోసం
QR Code
స్కాన్ చేయండి



# వ్యవ'సాయం' విధ్వంసం



- రైతు భరోసాకు మంగళం
- ఆర్బీకే వ్యవస్థకు స్వస్తి
- ఉచిత పంటల బీమా గల్లంతు
- యంత్రసేవా, ఇన్ పుట్ సబ్సిడీ లేదు
- ఉచిత పంటల బీమాకు మంగళం
- పంటలకు మద్దతు ధరలు కల్పించడంలో విఫలం
- రైతు ఆత్మహత్యలు మొదలు

**వైయస్సార్, వైయస్ జగన్ హయాంలో వ్యవసాయం పండుగలా సాగింది. కానీ కూటమి సర్కారు వచ్చిన తర్వాత ఎటువంటి సాయం లేక వ్యవసాయం దండగలా మారింది. గత ప్రభుత్వం అందించిన ఏ పథకాలనూ కూటమి సర్కారు కొనసాగించక పోవడం, మద్దతు ధరలు కల్పించడంలో విఫలమవడుతో రైతులు రోడ్డు ఎక్కాల్సిన దుస్థితి నెలకొంది. రైతుల ఆత్మహత్యలు సైతం పెరుగుతున్నాయి.**

- రైతు భరోసా పథకాన్ని కూటమి సర్కారు అటకెక్కించింది. గత ప్రభుత్వం ఐదేళ్లలో 53.58 లక్షల మందికి రూ.34,288.17 కోట్ల పెట్టుబడి సాయం చేసింది. అన్నదాత సుఖీభవ కింద రూ.20 వేలు ఇస్తానన్న హామీని కూటమి సర్కారు గాలికొదిలేసింది.
- ఆర్బీకే వ్యవస్థను నిర్వీర్యం చేశారు.. దీంతో ఎరువులు, పురుగు మందులు రైతులకు సకాలంలో అందడం లేదు. ఆర్బీకేల ద్వారా పంటల కొనుగోళ్లను నిలిపివేశారు.
- వైయస్సార్ యంత్ర సేవ లేదు. అగ్రి టెస్టింగ్ ల్యాబులకు అంతరాయం. ఆక్వా యూనివర్సిటీ పనులకు గ్రహణం. విత్తన సబ్సిడీకి మంగళం. వైయస్సార్ పశుబీమా లేదు. ఫిష్ ఆంధ్ర అవుట్ లెట్స్ మాయం. శనగ రైతులకు దక్కని బోనస్. వ్యవసాయ సలహా మండళ్లు రద్దు.సంచార పశువైద్య సేవలకు గ్రహణం. అసైన్డ్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్ల రద్దు.
- ఉచిత పంటల బీమా లేదు. ఈ-క్రాప్ నమోదు లేదు. గత ప్రభుత్వం బీమా ప్రీమియం కూడా రైతుల తరపున కట్టేది.. ఈ ప్రభుత్వం బీమా సొమ్మును సైతం ఇవ్వడం లేదు. రైతులకు సున్నా వడ్డీ పథకం లేదు. గత ప్రభుత్వం సీజన్ ముగిసేలోపే ఇన్ పుట్ సబ్సిడీ సొమ్మును రైతులకు అందించేది. కానీ కూటమి ప్రభుత్వం సకాలంలో ఇవ్వకుండా బకాయిలు పెడుతోంది.
- సీసీఆర్సీ కార్డులు లేవు. ధరల స్థిరీకరణ లేదు. ధాన్యం కొనుగోలులో ఘోర వైఫల్యం. మద్దతు ధర అసలే లేదు. బస్తాకు రూ.300-400 నష్టపోవాల్సిన దుస్థితి. మిర్చి, పత్తి, పొగాకు, అపరాలు రైతులు పంటలకు సరైన ధర లేక రోడ్డెక్కుతున్నారు. విపత్తుల సహాయ నిధి లేదు.
- ప్రతి రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సాయం ఇస్తామని కూటమి పార్టీలు ఎన్నికలకు ముందు హామీ ఇచ్చాయి. ఆ మేరకు 53.58 లక్షల మంది రైతులకు రూ.10,717 కోట్లు చెల్లించాల్సి ఉంది. అధికారంలోకి వచ్చాక పీఎం కిసాన్‌తో కలిపి ఇస్తామని వెల్లడించారు. ఆ లెక్కనైనా ఈ పాటికి రూ.7,502 కోట్లు ఇవ్వాలి. చంద్రబాబు ప్రభుత్వం మాత్రం ఒక్క పైసా జమ చేయలేదు. 2024-25 బడ్జెట్‌లో ఈ పథకానికి కేవలం రూ.1000 కోట్లు విదిల్చి.. ఆ నిధులను కూడా ఎక్కడా వినియోగించలేదు.



- 2025-26కి బడ్జెట్ లో అన్నదాత సుఖీభవ కోసం రూ.6300 కోట్లు ప్రకటించారు. కేంద్రం ఇచ్చే ఆరు వేల రూపాయల కూడా కలుపుకునే అని మాట మార్చారు. దీని ప్రకారం చూసినా 45 లక్షల మంది రైతులకే ఈ మొత్తం సరిపోతుంది. వాస్తవానికి అర్హులైన రైతులు రాష్ట్రంలో మొత్తం 55 లక్షల మంది ఉన్నారు. ఇరవై వేల రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తే కనీసం 30 లక్షల మంది రైతులకు కూడా బడ్జెట్ లో కేటాయించినది సరిపోదు.

**గత రెండేళ్లలో వివిధ పంటలకు సగటున మద్దతు, దక్కిన ధరలు (క్వింటాకు రూపాయల్లో)**




| | 2023-24 | | 2024-25 | |
|---|---|---|---|---|
| | మద్దతు ధర | దక్కిన ధర | మద్దతు ధర | దక్కిన ధర |
| మిరప | 7,000 | 21,000-27,000 | --- | 2,500-8,000 |
| పత్తి | 7,020 | 9,500-10,600 | 7,521 | 4000-5,800 |
| జొన్న | 3,180 | 3,250-3,400 | 3371 | 1,900-2,000 |
| కందులు | 7,000 | 10,200-11,800 | 7,550 | 5,500-6,200 |
| మినుము | 6,950 | 9,200-9850 | 7,400 | 6,000-7,200 |
| పెసలు | 8,558 | 9,100-9700 | 8,682 | 5,000-5,200 |
| శనగ | 5,440 | 5,350-6,000 | 5,650 | 5,200- 6,000 |
| మొక్కజొన్న | 2,090 | 2,350-2,450 | 2,225 | 1,900-2,100 |
| సజ్జ | 2,500 | 2,860-3,650 | 2,625 | 2,300-2,450 |
| రాగులు | 3,846 | 3,700-4,100 | 4,290 | 3,200-3,500 |
| వేరుశనగ | 6,377 | 6,500-7,500 | 6,783 | 4,415-5,500 |
| పొగాకు | --- | 15,000-18,000 | --- | 2,500-3,000 |
| **పండ్లు (టన్నుకు.. రూపాయల్లో)** | | | | |
| అరటి | --- | 25,000-30,000 | --- | 10,000-15,000 |
| చీని(బత్తాయి) | --- | 40,000-50,000 | --- | 20,000-30,000 |
| బొప్పాయి | --- | 12,000-15,000 | --- | 10,000-12,000 |
| పుచ్చకాయ | --- | 10,000-12,000 | --- | 8,000-10,000 |
| కర్బూజా | --- | 20,000-25,000 | --- | 18,000-20,000 |
| డ్రాగన్‌ఫ్రూట్ | --- | 70,000-80,000 | --- | 40,000-50,000 |
| కోకో(కిలో) | --- | 980-1050 | --- | 240-500 |
| టమాటా(కిలో) | --- | 20-25 | --- | 2-10 |

## ఏ పంటకూ గిట్టుబాటు ధర లేక రైతన్న విలవిల

- రాష్ట్రంలో రైతాంగం అష్టకష్టాలు పడుతున్నారు. వారి సమస్యలు పట్టించుకునే నాథుడే లేడు. ఏ పంటకూ గిట్టుబాటు ధర లేక అన్నదాత అగచాట్లు వర్ణనాతీతమయ్యాయి. పుట్టెడు కష్టంతో అన్నదాత కన్నీరు పెడుతున్నా చంద్రబాబు సర్కార్ కనికరం చూపించడం లేదు. పొగాకు, పత్తి, పసుపు, సజ్జలు, కొర్రలు, రాగులు, శనగ, అరటి, కంది, వేరుశనగ, జొన్నలు, ఉల్లి, టమాటా, బత్తాయి, పెసలు.. ఇలా అన్ని పంటలూ దెబ్బతిని రైతులు రోడ్డున పడ్డారు. ఆదుకోవాల్సిన ముఖ్యమంత్రి, మంత్రులు, అధికార పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో అడుగు పెట్టడం లేదు. రాష్ట్రంలో అన్ని చోట్లా దాదాపు ఇదే పరిస్థితి. అన్నదాత ఆక్రందన వర్ణనాతీతమైంది. దళారుల రాజ్యం మళ్లీ వచ్చి రైతుకు తీవ్ర క్షోభ మిగులుతోంది.
- ప్రభుత్వం నుంచి సాయం అందక, మద్దతు ధరలు లేక అప్పుల భారంతో పలు జిల్లాల్లో రైతులు ఆత్మ హత్యలు చేసుకుంటున్న ఘటనలు పత్రికల్లో, మీడియాలో తరచూ కనిపిస్తున్నాయి.








# రైతు ఆత్మహత్యల ఘటనల్లో కొన్ని..

**15.11.2024**




అప్పుల బాధతో కౌలు రైతు జొన్నలగడ్డ అశోక్ ఆత్మహత్య. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం కోయవారిపాలెంలో ఘటన.

**29.12.2024**




అప్పుల బాధ తాళలేక రైతు కుటుంబం ఆత్మహత్య. వైయస్సార్ జిల్లాలో విషాదం. నంద్యాల జిల్లాలో మరో రైతు ఆత్మహత్య.

**30.12.2024**




అప్పు ఇచ్చిన వ్యక్తి పంట తీసుకెళ్లడంతో కౌలు రైతు చెన్నంశెట్టి కోటేశ్వరరావు ఆత్మహత్యాయత్నం. పల్నాడు జిల్లా నకరికల్లు మండలం పాపిశెట్టిపాలెంలో ఘటన.

**30.12.2024**




సాగులో నష్టాలు, అప్పులపాలు కావడంతో కౌలు రైతు తాడి రాంబాబు పురుగుమందు తాగి ఆత్మహత్య. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం మట్టపర్రు గ్రామంలో ఘటన.

**11.01.2025**




అప్పుల బాధతో రైతు వడ్డె వెంకటనరసు ఆత్మహత్య. నంద్యాల జిల్లా కొచ్చెర్వులో ఘటన.

**27.01.2025**




అప్పుల బాధతో రైతు మస్తాన్ ఆత్మహత్య. నంద్యాల జిల్లా తంగడంచ గ్రామంలో ఘటన.

**28.01.2025**




భూ సమస్యలు పరిష్కరించాలని ఇద్దరు రైతులు పెద్దన్న, సోమశేఖర్ ఆత్మహత్యాయత్నం. శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తి కలెక్టరేట్ వద్ద ఘటన.

**29.01.2025**




సాగుభూమిలో చెట్లను రెవెన్యూ సిబ్బంది నరికేయడంతో దళిత రైతు వెంకటేష్ కుటుంబంతో సహా ఆత్మహత్యాయత్నం. చిత్తూరు జిల్లా శ్రీరంగరాజపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఘటన.

**06.02.2025**




అప్పుల బాధతో కౌలు రైతు నాగరాజు ఆత్మహత్య. కర్నూలు జిల్లా గూడూరులో ఘటన.

**05.02.2025**




తండ్రి చేసిన అప్పులు తీర్చలేక యువ కౌలు రైతు అక్కల కరుణాకర్ ఆత్మహత్య. నంద్యాల జిల్లా దొర్నిపాడు మండలం రామచంద్రాపురంలో ఘటన.

**16.02.2025**




అప్పులు తీర్చే దారి కనిపించక కౌలు రైతు ఖాదర్ బాషా బలవన్మరణం. గుంటూరు జిల్లా కాకుమాను మండలం గార్లపాడులో ఘటన.

**07.03.2025**




మిర్చికి మద్దతు ధర లేకపోవడంతో రైతు చీపాటి మోషే చావు కేక. వైయస్సార్ జిల్లా దుగ్గనపల్లిలో ఘటన.

**11.03.2025**

ప్రభుత్వ సాయం కానరాక, అప్పులు తీర్చే దారి లేక రైతు ఎర్రబాటి వెంకటరాముడు బలవన్మరణం. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం రాంపల్లి గ్రామంలో ఘటన.

**20.03.2025**




అప్పుల బాధతో రైతు పత్తి రామచంద్రారెడ్డి ఆత్మహత్య. వైయస్సార్ జిల్లా ఖాజీపేట మండలం బి.కొత్తపల్లె పంచాయతీ ఐక్యాయపల్లెలో ఘటన.

**22.03.2025**

అప్పుల బాధ తాళలేక ప్రకాశం జిల్లా తుర్లపాడు మండలం, పోతలపాడులో రైతు రాచకొండ శ్రీను ఆత్మహత్య. అప్పుల బాధతో కర్నూలు జిల్లా తుగ్గలికి చెందిన రైతు ముక్కెళ్ల కౌలుట్లయ్య ఆత్మహత్య.

**25.03.2025**



అప్పుల బాధతో రైతు జెట్టి దేవరాజు ఆత్మహత్య. కర్నూలు జిల్లా గూడూరు మండలం జులకల్ గ్రామంలో విషాదం.

**31.03.2025**




వ్యవసాయంలో నష్టాలు వచ్చి అప్పులపాలైన కౌలు రైతు జమ్మి తిమ్మయ్య ఆత్మహత్య. నంద్యాల జిల్లా రామచంద్రాపురం గ్రామంలో ఘటన.

**04.04.2025**




టీడీపీ నాయకుల భూ ఆక్రమణలతో రైతు వెంకటాద్రి ఆత్మహత్య. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండలం మూరేవాండ్లపల్లిలో ఘటన.

**05.04.2025**

అప్పుల బాధతో ముగ్గురు రైతుల ఆత్మహత్య. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం మిట్టమీదపల్లె గ్రామానికి చెందిన బండి కోటేశ్వరరావు, సత్తెనపల్లి మండలం కందులవారిపాలెం గ్రామానికి చెందిన నిజాంపట్నం శ్రీనివాసరావు, అనంతపురం జిల్లా బెళుగుప్పకు చెందిన రైతు హనుమంతరెడ్డి ఆత్మహత్య.



**పోలవరం ప్రాజెక్టు విషయంలో అప్పుడైనా, ఇప్పుడైనా చంద్రబాబు చేసిన, చేస్తున్న దుర్మార్గాలకు అంతులేకుండా పోతోంది. మొదటనుంచీ చంద్రబాబు స్వప్రయోజనాలే చూసుకున్నారు. తన బంధువులకు, తన పార్టీ నాయకులకు కాంట్రాక్టులు ఇచ్చి డబ్బులు సంపాదించుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్మించాల్సిన ప్రాజెక్టును చంద్రబాబె తన చేతిలోకి తీసుకున్నారు. ప్రత్యేక ప్యాకేజీ డ్రామాతో రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన ప్రత్యేక హోదాను తాకట్టు పెట్టారు. నామినేషన్ల పద్ధతిలో కాంట్రాక్టులు కట్టబెట్టి పెద్దమొత్తంలో ప్రజాధనాన్ని లూటీచేశారు. చంద్రబాబుకు పోలవరం ప్రాజెక్టు ఏటీఎం మాదిరి డబ్బులు గుంజుకునే యంత్రంలా మారిందని ఆనాడు ప్రధానమంత్రి ప్రజల సాక్షిగా అన్న మాటలే సాక్ష్యం.**


As noted above, floods were allowed to pass through the site with full water way of the river during 2018 and then in 2019 and 2020 after partially completing the U/S Cofferdam with gaps in front of the Main Channel and Secondary Channel, and a gap in front of Main Channel in the D/S Cofferdam with flood protection works. The passage of these floods caused scouring of both the U/S and D/S Cofferdams and deep scour holes in the Main Dam foundation in Gaps I and II. This scouring damaged the Gap II D-Wall at several locations as was established using electric resistivity tomography, seismic refraction tomography, and cross hole seismic tomography. The locations of the damaged areas of the D-Wall are shown in Figure 4-11

**2018లో గోదావరి వరదల ఉధృతికి ప్రధాన డ్యాం గ్యాప్-2లో డయాఫ్రం వాల్ కోతకు గురై దెబ్బతిందని తేల్చిన అంతర్జాతీయ నిపుణుల కమిటీ**

- The JG-Wall is visible in the Main Channel (see points 1, insert). However, there are gaps in the wall (see points 2, insert) indicating it may have been damaged during the 2018 monsoon season.
- River flows through the Main Channel were significant. Even in March 2019, there was evidence of ongoing scour and erosion (see points 3 indicating sediment transport).
- Rock and sand fill spurs were being used to manage flows, i.e., See the spur up stream

**ఆగస్టు 12న ఇచ్చిన నివేదికలో 2018 వరదల సమయంలోనే జెట్ గ్రౌటింగ్ వాల్, డయాఫ్రం వాల్ కోతకు గురై దెబ్బతిన్నాయని, ప్రధాన డ్యాం నిర్మాణ ప్రాంతం కోతకు గురైందని స్పష్టం చేసిన అంతర్జాతీయ నిపుణుల కమిటీ**

**Figure 4-5: Site during March 2019**

Floods were allowed to pass through the site for a 3rd time during the 2020 monsoon season. However, before the 2019 Monsoon, significant scour protection had been implemented in the U/S Cofferdam gaps (see Figure 4-6). Notably, on the right side, the end of the cofferdam had been covered with rockfill and rip rap. On the left side, the base of the cofferdam, i.e., the working platform and JG Wall were covered with rockfill and rip rap (see Figure 17, WAPCOS, March 2024). The PoE believes the following sequence occurred (see Figure 4-6).

**2019లో వరదలు రాక ముందే ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లకు ఇరువైపు ఖాళీ ప్రదేశాలను వదిలిన నేపథ్యంలో కోతకు గురి కాకుండా సమర్థవంతంగా రక్షణాత్మక చర్యలు చేపట్టారని తేల్చిచెప్పిన కమిటీ**

- చంద్రబాబు గతంలో తన స్వార్థం కోసం ప్రాజెక్టు నిర్మాణాన్ని అస్తవ్యస్తం చేశారు. ఒక పద్ధతి, ఒక వ్యూహం, ఒక ప్రణాళిక లేకుండా డబ్బులు వచ్చే పనులు మాత్రమే చేశారు. స్పిల్‌వేను పూర్తిచేయకుండా కాపర్‌డ్యాంలు మొదలు పెట్టారు. వీటిని పూర్తిచేయకుండానే ఖాళీలు వదిలేసి డయా ఫ్రంవాల్ కట్టారు. ఆ నిర్మాణాల్లోకూడా లోపాలే.
- చంద్రబాబే బాధ్యుడు -ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టులో డయాఫ్రం వాల్ ధ్వంసం కావడానికి.. ప్రధాన డ్యాం నిర్మాణ ప్రాంతంలో విధ్వంసం చోటు చేసుకోవడానికి.. ఎగువ కాఫర్ డ్యాంలో సీపేజీ (ఊట నీటి లీకేజ్)కి.. ముమ్మాటికీ చంద్రబాబు చేసిన చారిత్రక తప్పిదాలే కారణమని అంతర్జాతీయ నిపుణుల కమిటీ నివేదిక 'సాక్షి'గా మరోసారి నిర్ధారణ అయింది.
- 2024 జూన్ 29–జూలై 4 మధ్య పోలవరం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి జల వనరులు, సీడబ్ల్యూసీ అధికారులతో చర్చించిన ఈ బృందం జూలై 7న ప్రాథమిక నివేదిక ఇచ్చింది.
- ఫర్మియబులిటీని తప్పుగా లెక్కించి తక్కువ లోతు నుంచి జెట్ గ్రౌటింగ్ వాల్‌ను నిర్మించడం వల్లే ఎగువ కాఫర్ డ్యాంలో సీపేజీ (ఊట నీరు) అధికంగా ఉందని అంతర్జాతీయ నిపుణుల కమిటీ పునరుద్ఘాటించింది.
- సీడబ్ల్యూసీ ఆమోదించిన డిజైన్ ప్రకారం తొలుత నదీ ప్రవాహాన్ని మళ్లించేలా స్పిల్ వే, స్పిల్ ఛానల్‌ను పూర్తి చేయాలి. ఆ తర్వాత ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలను పూర్తి చేసి వాటి

# పోలవరం విధ్వంసం



మధ్యన ప్రధాన డ్యాం పనులు చేపట్టి పూర్తి చేయాలి. కానీ.. 2016 డిసెంబర్‌లో చంద్రబాబు హయాంలో ఒకేసారి స్పిల్ వే, స్పిల్ ఛానల్, ప్రధాన డ్యాం డయాఫ్రం వాల్ పనులను ప్రారంభించారని నిపుణుల కమిటీ ఆక్షేపించింది.
- నదీ ప్రవాహాన్ని పూర్తి స్థాయిలో మళ్లించేలా స్పిల్‌వే, స్పిల్ ఛానల్‌ను పూర్తి చేయక పోవడంతో 2018లో గోదావరి ప్రవాహాన్ని డయాఫ్రం వాల్ మీదుగా వదిలేశారని నిపుణులు కమిటీ గుర్తు చేసింది. దాంతో డయాఫ్రం వాల్ నాలుగు చోట్ల 485 మీటర్ల పొడవున కోతకు గురై దెబ్బతిందని పునరుద్ఘాటించింది.





DIAPHRAGM WALL SCOUR

As noted above, floods were allowed to pass through the site with full water way of the river during 2018 and then in 2019 and 2020 after partially completing the U/S Cofferdam with gaps in front of the Main Channel and Secondary Channel, and a gap in front of Main Channel in the D/S Cofferdam with flood protection works. The passage of these floods caused scouring of both the U/S and D/S Cofferdams and deep scour holes in the Main Dam foundation in Gaps I and II. This scouring damaged the Gap II D-Wall at several locations as was established using electric resistivity tomography, seismic refraction tomography, and cross hole seismic tomography. The locations of the damaged areas of the D-Wall are shown in Figure 4-11.



| | | |
|---|---|---|
| Length of D-Wall From Ch 89m to 1485m:: | 1396 | m |
| Damaged Length of D-Wall :: | | |
| In U/s Scour From Ch 175m To 360m:: | 185 | m |
| From Ch 480m To 510m:: | 30 | m |
| From Ch 950m To 1020m:: | 70 | m |
| In R/s Scour From Ch 1170m To 1370m:: | 200 | m |
| Total Damaged Length of D-Wall in GAP-II :: | 485 | m |

## ఎత్తును కేంద్రం తగ్గిస్తే.. నోరు మెదపని చంద్రబాబు

- పోలవరం ప్రాజెక్టు ఎత్తును పరిమితం చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్నా చంద్రబాబు ఎందుకు నోరుమెద పడంలేదు? సవరించిన అంచనాలను ఆ మేరకే పరిమితం చేయడం రాష్ట్రానికి తీరని అన్యాయం కాదా? దీనివల్ల ప్రాజెక్టు లక్ష్యాలనే దెబ్బతీస్తున్నారు కదా?
- పోలవరం గరిష్ట ఎత్తు 45.72 మీటర్లు అయితే, 41.15 మీటర్లకే మీరు ఎందుకు పరిమితం చేస్తున్నారు? తద్వారా 194.6 టీఎంసీలు ఉండాల్సిన నీటినిల్వ 115 టీంఎసీలకే పడిపోతుందని తెలిసి కూడా ఎందుకు అభ్యంతరం చెప్పడం లేదు?

వరుసగా రెండోసారి పోలవరం నిధులను కూటమి ప్రభుత్వం మళ్లించేసింది..! ఒకసారి కేంద్ర ప్రభుత్వం ఆగ్రహానికి గురైనా తీరు మార్చుకోలేదు..! రెండు నెలల కిందట విడుదలైన మలి విడత నిధులను కూడా వాడేసింది..! కేంద్రం లెక్కలు అడుగుతుండడంతో అధికార వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది..! ఇలా పదేపదే నిధులను మళ్లించడం.. నిర్వాసితులకు పునరావాసం కల్పన, భూ సేకరణలో జాప్యానికి కారణం అవుతోందని అధికారులు వాపోతున్నారు.

# పోలవరంలో వరుసగా రెండోసారి నిధులు డైవర్షన్

- మార్చి 12న రూ.2,704.81 కోట్లు ఇచ్చిన కేంద్రం
- కానీ.. రూ.200 కోట్లు మాత్రమే ఎస్ఎన్ఏలో జమ
- రూ.2,504.81 కోట్లు ఇతర అవసరాలకు వినియోగం
- అక్టోబరులో తొలి విడత అడ్వాన్స్ రూ.2,348 కోట్లు మళ్లింపు

పోలవరం ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయడానికి వీలుగా.. నిధుల సమస్య ఉత్పన్నం కాకుండా చూసేందుకు మార్చి 12న కేంద్ర ప్రభుత్వం రెండో విడత అడ్వాన్స్‌గా రూ.2,704.81 కోట్లు ఇచ్చింది. వీటిని తక్షణమే ఎస్ఎన్ఏ(సింగిల్ నోడల్ ఏజెన్సీ) ఖాతాలో జమ చేయాలని సూచించింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లు మాత్రమే ఎస్ఎన్ఏ ఖాతాలో వేసింది. మిగతా రూ.2,504.81 కోట్లను ఇతర అవసరాలకు మళ్లించేసిందనే చర్చ అధికార వర్గాల్లో జోరుగా సాగుతోంది. కాగా, ఎస్ఎన్ఏకు జమ చేసినట్లుగా రసీదు పంపాలంటూ పీపీఏ(పోలవరం ప్రాజెక్టు అథారిటీ) నుంచి రోజూ ఒత్తిడి వస్తుండడంతో జల వనరుల శాఖ అధికారులు బెంబేలెత్తుతున్నారు. పోలవరం నిధుల తిరిగి చెల్లింపు (రీయింబర్స్ మెంట్) ప్రక్రియలో జాప్యంతో రాష్ట్ర ఖజానాపై తీవ్ర భారం పడుతోందని, అడ్వాన్సులు ఇచ్చి ప్రాజెక్టు పనులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూడాలని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నాటి సీఎం వైఎస్ జగన్ కేంద్రాన్ని కోరారు. దీనికి ప్రధాని మోదీ సానుకూలంగా స్పందించారు. తదనంతరం.. పోలవరం పనులకు గతంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన వ్యయంలో రూ.459.68 కోట్లను రీయింబర్స్ చేస్తూ.. రూ.2,348 కోట్లను తొలి విడత అడ్వాన్స్‌గా (మొత్తం రూ.2807.68 కోట్లు) విడుదల చేస్తూ కేంద్ర జలశక్తి శాఖ 2024 అక్టోబరు 9న ఉత్తర్వులిచ్చింది. అదే రోజున రాష్ట్ర ఖజానాలో జమ చేసింది. వీటిని ఎస్ఎన్ఏ ఖాతాలో వేసి.. పోలవరం ప్రాజెక్టులో కేంద్ర కేబినెట్ నిర్దేశించిన పనులకు మాత్రమే ఖర్చు చేయాలని నిబంధన పెట్టింది. ఈ నిధుల్లో 75 శాతం ఖర్చు చేశాక.. వినియోగ ధృవీకరణ పత్రాలు (యూసీలు) పంపితే మిగతా నిధులు ఇస్తామని స్పష్టం చేసింది. రెండో విడత అడ్వాన్స్‌గా ఇచ్చిన రూ.2,704.81 కోట్ల విషయంలోనూ ఇదే నిబంధనలు పెట్టింది. కానీ, కూటమి ప్రభుత్వం రూ.200 కోట్లు మాత్రమే జమ చేసి, మిగతా నిధులను మళ్లించేసింది.

## ఇది రెండోసారి..

కేంద్రం గత ఏడాది అక్టోబరు 9న తొలి విడత అడ్వాన్స్‌గా ఇచ్చిన రూ.2,348 కోట్లను కూడా కూటమి ప్రభుత్వం మళ్లించేసింది. అయితే, కేంద్ర జల శక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ ఆగ్రహం వ్యక్తం చేయడంతో జనవరి రెండో వారంలో వాటిని ఎస్ఎన్ఏ ఖాతాలో వేసింది. దాదాపు రెండు నెలల క్రితం విడుదల చేసిన అడ్వాన్స్ నిధులను ఎస్ఎన్ఏ ఖాతాలో జమ చేయకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వం మీద పీపీఏ, కేంద్ర జలశక్తి శాఖ అసహనం వ్యక్తం చేస్తున్నాయని అధికార వర్గాలు తెలిపాయి. నిర్వాసితులకు, సేకరించాల్సిన భూమికి పరిహారం, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించడానికి మాత్రమే వినియోగించాల్సిన అడ్వాన్స్ నిధులను ఇలా వాడేయడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది.



# పారిశ్రామిక రంగం విలవిల




## కూటమి సర్కారు కక్షలతో పారిశ్రామికవేత్తల పరార్

- పరిశ్రమలపై కూటమి నేతల కమీషన్ల కత్తి
- దావోస్ నుంచి పెట్టుబడులు తేవడంలో బాబు, లోకేష్ ఫెయిల్
- వైయస్ జగన్ తెచ్చిన పరిశ్రమలకు కూటమి నేతల శంకుస్థాపనలు
- వైయస్ జగన్ శ్రీకారం చుట్టిన పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు ప్రైవేటుపరం

**కూటమి సర్కారు కక్ష సాధింపు చర్యలతో పరిశ్రమలు రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోతున్నాయి. మరో వైపు కూటమి నేతలు కమీషన్ల కోసం పారిశ్రామిక సంస్థలను బెదిరించడం, మాట వినని పరిశ్రమలపై దాడులు చేయడం వంటి చర్యలతో పారిశ్రామిక వేత్తలు హడలిపోతున్నారు.**

## జిందాల్‌ను వేధించిన బాబు సర్కారు

### మాయలేడిని అడ్డం పెట్టుకుని కుట్రలు..

- దేశంలో ప్రముఖ పారిశ్రామికవేత్త అయిన సజ్జన్ జిందాల్‌ను చంద్రబాబు ప్రభుత్వం బరి తెగించి వేధించింది. వలపు వల విసిరి బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడి ఆస్తులు కొల్లగొట్టడమే ట్రాక్ రికార్డుగా కలిగిన ముంబైకి చెందిన కాదంబరి జత్వానీ అనే మోడల్‌ను టీడీపీ పెద్దలు తమ ఆయుధంగా మార్చుకున్నారు. తాను ఆంధ్రప్రదేశ్‌లో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకుంటే... చంద్రబాబు ప్రభుత్వం తనను వేధించడం పట్ల జిందాల్ తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. మహారాష్ట్రకు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు తరలించారు.



బాబు కక్ష ఖరీదు..

రూ.3 లక్షల కోట్లు!

భారీగా పెట్టుబడుల అవకాశాన్ని కోల్పోయిన ఏపీ

రెడ్‌బుక్ రాజ్యాంగం, ప్రముఖ పారిశ్రామికవేత్తపై వేధింపులకు చెల్లించిన మూల్యం

వేలాదిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు గండి

ఏపీలో పెట్టుబడులకు జేఎస్‌డబ్ల్యూ గ్రూపు విముఖత

మహారాష్ట్రలో జిందాల్ రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు

గడ్చిరోలి, నాగ్‌పూర్‌లో ఉక్కు, సోలార్, ఆటోమొబైల్, సిమెంట్ పరిశ్రమలు

చైనా సంస్థతో కలసి ఈవీలు, బ్యాటరీ తయారీ పరిశ్రమల ఏర్పాటు

తెలంగాణలో రూ.800 కోట్లతో



డిజిటల్ కాపీ కోసం QR Code స్కాన్ చేయండి



- వికాట్ సిమెంట్స్. యూరప్ లో టాప్ కం పెనీల్లో ఒకటి. 12 దేశాల్లో వ్యాపారాలు ఉన్నాయి. బాలాజీ గోవిందప్ప దానికి సంబంధించిన వ్యక్తి. 12 దేశాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్న అంతర్జాతీయ దిగ్గజ కం పెనీ వికాట్‌లో పూర్తి స్థాయి డైరెక్టర్‌గా ఉన్నారు. అటువంటి వ్యక్తిని ఏపీలో లిక్కర్ స్కాంలో ఇరికించి అరెస్టు చేశారు. భారతీ సిమెంట్స్‌లో మెజార్టీ వాటాను వికాట్ ఎప్పుడో కొనుగోలు చేసింది. వైఎస్ జగన్ కుటుంబ సభ్యులకు కం పెనీలో మైనార్టీ షేర్ మాత్రమే ఉంది. బాలాజీ గోవిందప్ప వైఎస్ జగన్ దగ్గర పనిచేస్తున్నట్లు రిమాండ్ రిపోర్టులో రాశారు. కానీ ఆయన వైఎస్ జగన్ సంస్థల్లో పని చేయట్లేదు. ఓ అంతర్జాతీయ దిగ్గజ కం పెనీ హోల్‌టైమ్ ఫైనాన్స్ డైరెక్టర్‌నే ఇలా టార్గెట్ చేసి అక్రమ కేసులో, జరగని కుంభకోణంలో ఇరికించారంటే.. ఇక దేశంలో ఎవరినైనా కేసుల్లో ఇరికించవచ్చు అనే సందేశాన్ని చంద్రబాబు సర్కారు పంపింది.
- వైఎస్ జగన్ ఆస్తుల కేసులో దాల్మియా సిమెంట్స్ పై కూటమి సర్కార్ పగబట్టింది. ఈ ఏడాది ఏప్రిల్ 17న మొత్తంగా రూ.793 కోట్ల ఆస్తులను జప్తు చేశారు. కడప జిల్లాలోని సున్నపురాయి గనుల తవ్వకాల్లో అక్రమాలు జరిగాయని గతంలో ఎప్పుడో 2013లో సీబీఐ చార్జిషీటు దాఖలు చేసింది. ఆ తర్వాత ఈడీ కేసులు పెట్టి వేధించారు. భారతీ సిమెంట్స్‌లో దాల్మియా సిమెంట్స్ పెట్టుబడులపై 2011లో సీబీఐ కేసు నమోదు చేసిందని, ఆ కేసు ఆధారంగా డీబీసీఎల్ ఆస్తుల జప్తునకు ఆదేశాలిచ్చామంటూ ఇటీవల ఈడీ పేర్కొంది.
- అల్ట్రా టెక్ సిమెంట్ పరిశ్రమకు బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి వేధింపులు తప్పడం లేదు. ఎమ్మెల్యే తన చర్యలను సమర్థించుకుంటూనే అనుచరగణాన్ని రెచ్చగొట్టి సిమెంట్ పరిశ్రమపై ఫిర్యాదు చేయించడమే కాకుండా అధికారులను ఉసిగొల్పి ముడిఖనిజం సరఫరా టిప్పర్లను సీజ్ చేయించారు. దీంతో సిమెంట్ సరఫరా చేసే ట్రాన్స్‌పోర్టు లారీలు ఆగిపోగా.. సిమెంట్ ఉత్పత్తి సైతం నిలిచిపోయింది.
- 2024 నవంబరులో ఆదినారాయణ రెడ్డి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి మధ్య బూడిద కోసం ఆధిపత్య పోరాటం జరిగింది. వైయస్సార్ కడప జిల్లాలోని ఆర్టీపీసీ(రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్) నుంచి నిత్యం 3,926 టన్నుల ఫ్లైయాష్ ఉత్పత్తి అవుతుండగా, 25 ప్రైవేటు కం పెనీలు, 15 సిమెంట్ పరిశ్రమలకు కేటాయిస్తున్నారు. తాడిపత్రిలో ఉన్న ఎల్ అండ్ టీ సిమెంట్ పరిశ్రమకు జేసీ ప్రభాకర్ రెడ్డికి చెందిన ట్యాంకర్లు ఫ్లైయాష్ సరఫరా చేస్తున్నాయి. సిమెంట్ పరిశ్రమలకు తామే ఫ్లైయాష్ సరఫరా చేస్తామని ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి పట్టుబట్టారు. దీంతో జేసీ, ఆది వర్గాల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర స్థాయికి వెళ్లడంతో. పంచాయతీ ముఖ్య నాయకుడి వద్దకు చేరింది.
- పల్నాడు జిల్లాలోని సిమెంట్ ఫ్యాక్టరీలపై పిడుగురాళ్ల టీడీపీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు దందాలు సాగిస్తున్నారు. తంగెడ వద్దనున్న భవ్య (అంజనీ) సిమెంట్స్ ఫ్యాక్టరీపై యరపతినేని అనుచరులు దాడి చేసి బీభత్సం సృష్టించారు. ప్రతి బస్తాకు కప్పం కట్టాలని ఆయన భవ్య సిమెంట్స్, చెట్టినాడ్ సిమెంట్స్ సంస్థలపై గూండాగిరి చేశారు. ఫ్యాక్టరీలోని లారీ డ్రైవర్లపై దాడులకు తెగబడ్డారు. ఫ్యాక్టరీల్లోకి సిమెంట్, బొగ్గు, జిప్సం సరఫరా చేసే లారీలను అడ్డుకోవడంతో ఆ రెండు సంస్థలు మూతపడ్డాయి. దీంతో వేలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారు. ఈ రెండు కూడా ప్రఖ్యాత శ్రీ సిమెంట్స్ కు చెందిన కం పెనీలు. అలాంటి సంస్థలపైనా కూటమి పార్టీల ఎమ్మెల్యేలు దాడులు చేస్తున్నారు.
- వైఎస్సార్ జిల్లాలో గండికోట ప్రాజెక్టు ఆధారంగా వెయ్యి మెగావాట్ల సామర్థ్యంతో హైడ్రో పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంకల్పించింది. ఈ ప్రాజెక్టు అదానీ సంస్థకు దక్కింది. తొలి విడతగా రూ.1,800 కోట్లతో అదానీ సంస్థ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. టెండర్లలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌కు చెందిన రిత్విక్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు సివిల్ పనులు దక్కాయి. పనులు కూడా మొదలు పెట్టారు. ఈ పనులు తమకే ఇవ్వాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పట్టుబట్టారు. అయినా స్పందన లేకపోవడంతో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సోదరుడు శివనారాయణరెడ్డి, మరో సోదరుడి కుమారుడు రాజేష్‌రెడ్డి నేతృత్వంలో భారీ సంఖ్యలో ఎమ్మెల్యే వర్గీయులు ప్రాజెక్టు వద్ద విధ్వంసం సృష్టించారు. సిబ్బందిపై దాడి చేసి, వాహనాలను ధ్వంసం చేశారు.
- కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజుల్లోనే శ్రీకాకుళం జిల్లాలోని యూబీ బీర్ల ఫ్యాక్టరీలో కూటమి నేతలు అలజడి సృష్టించారు. బీజేపీ ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు తనకు నెల నెలా కప్పం కడితేనే లోడ్ లారీలు బయటకు వదులుతామని హెచ్చరించారు. లారీకి రూ.1,000, నెలకు రూ.1.50 కోట్లు డిమాండ్ చేశారు. వ్యవహారం బీజేపీ పెద్దల వరకు వెళ్లింది.
- 2024లో దావోస్ పర్యటనకు వెళ్లిన సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఉత్త చేతులతో తిరిగి వచ్చారు. పొరుగు రాష్ట్రమైన తెలంగాణ సైతం లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుంటే.. బాబు, లోకేష్ పైసా పెట్టుబడులు తేలేకపోగా, రాష్ట్ర బ్రాండింగ్ దెబ్బతిందని, దానిని నిలబెట్టడానికే దావోస్ వెళ్లామని కవరింగ్ చేసుకున్నారు.



- రాష్ట్రానికి కొత్తగా భారీ ప్రాజెక్టులు ఇస్తున్నట్టు కేంద్రంలోని బీజేపీ ప్రకటిస్తుంటే.. అదంతా సీఎం చంద్రబాబు చలవే అని టీడీపీ, దాని తోక పార్టీలతో పాటు ఎల్లో మీడియా బాకాలూదుతోంది. వాస్తవం మాత్రం..ఆ ప్రాజెక్టులన్నీ గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో వచ్చినవే. గత ప్రభుత్వ హయాంలో భూమి లీజుపై ఒప్పందం చేసుకుని మరీ భారీ ప్రాజెక్టును చేపట్టనున్నట్లు స్వయంగా ఎన్టీపీసీ గత ఏడాది ఫిబ్రవరి 20న అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. » వాస్తవానికి ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టును పూడిమడకలో ఏర్పాటు చేయనున్నట్టు.. ఇందుకు ఏపీఐఐసీతో 1,200 ఎకరాల భూ లీజు ఒప్పందంపై 2024 ఫిబ్రవరి 20న అనుబంధ సంస్థ ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్(ఎన్‌జీఈఎల్) సంతకం చేసినట్టు అధికారికంగా ప్రకటించింది. ఇప్పుడు కొత్తగా రూ.1.85 లక్షల కోట్ల ఈ ప్రాజెక్టును తామే సాధించామన్నట్టుగా చంద్రబాబు గొప్పలకు పోతున్నారు.

# అంతా బాబు షో!

## పాత ప్రాజెక్టులకు కొత్తగా శంకుస్థాపనలు

- నక్కపల్లి వద్ద ఏర్పాటు కానున్న బల్క్ డ్రగ్ పార్కు కోసం ప్రత్యేకంగా 2020లో ఏపీ బల్క్ డ్రగ్ ఇన్‌ఫ్రా-స్ట్రక్చర్ కార్పొరేషన్‌ను గత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రాష్ట్రానికి బల్క్ డ్రగ్ పార్క్‌ను కేటాయిస్తున్నట్టు కేంద్రం ప్రకటించడంతో పాటు ఈ పార్కులో కామన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్(సీఐఎఫ్)ను ఏర్పాటు చేయాలంటూ 2022 నవంబర్ 7న కేంద్ర ఫార్మాస్యూటికల్స్, కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ శాఖ అండర్ సెక్రటరీ అధికారికంగా లేఖ (31026/62/2022) పంపారు. మొత్తం రూ.1,876 కోట్లతో చేపట్టే ఈ ప్రాజెక్టు కోసం మొదటి విడత కింద రూ.223 కోట్లను మార్చి 2023లో విడుదల చేసింది. వాస్తవాలు ఇలా ఉంటే.. ఇప్పుడు కొత్తగా ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ పార్క్, బల్క్ డ్రగ్ పార్క్ తాము తెచ్చినట్లు కూటమి సర్కారు ప్రచారం చేసుకుంటోంది.

- రైల్వే జోన్‌కు ముడసర్లోవలో అవసరమైన భూమిని గత ప్రభుత్వం కేటాయించింది. అయితే.. అసలు భూమి కేటాయించలేదని, అక్కడ భూమి నిర్మాణాలకు అనువైనది కాదంటూ తప్పుడు ఆరోపణలు చేసి.. ఇప్పుడు అదే ప్రాంతంలో రైల్వే జోన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయించారు.» ఇవేకాకుండా.. దువ్వాడ-సింహాచలం, విశాఖ-పట్నం-గోపాలపట్నం మధ్య 3, 4 రైల్వే లైన్ల నిర్మాణ పనులకు కూడా గతంలోనే అనుమతులు వచ్చాయి. ఈ పనులు కూడా కొంత మేర ప్రారంభమయ్యాయి. ఇప్పుడు వీటిని కూడా కొత్తగా చేపడుతున్నట్టు జాబితాలో చేర్చారు. కృష్ణపట్నం వద్ద క్రిస్ సిటీ ఏర్పాటు, గుత్తి-పెండేకల్లు డబ్లింగ్ పనులు.. ఇలా ఒకటిమిటి మెజార్టీ ప్రాజెక్టులన్నీ గత ప్రభుత్వ హయాంలో మంజూరైనవే కావడం గమనార్హం.



- ఇంకా విచిత్రమేంటంటే.. రాష్ట్రాన్ని గ్రీన్ ఎనర్జీ హబ్ గా చేయడానికి వైయస్ జగన్ దూరదృష్టితో ప్రణాళికలు రూపొందించి వాటిని అమలు పరిచారు. విండ్, సోలార్, పంప్డ్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు నాడు ఒప్పందం చేసుకున్నాయి. అందులో భాగంగా ఇప్పటికే ఓర్వకల్లులో గ్రీన్ కో ఇండస్ట్రీ నిర్మాణం పూర్తి చేసుకుని ఉత్పత్తిని ప్రారంభించింది. ఇటీవల అనంతపురంలో రెన్యూ ఎనర్జీ సంస్థకు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. వాస్తవానికి ఈ ప్రాజెక్టు కూడా వైయస్ జగన్ హయాంలో ఖరారైందే. అయినా అది తమ ఘనతగా లోకేష్ ప్రచారం చేసుకుంటున్నారు.



# బాబు 'ప్రైవేటు' మమకారానికి.. 3 పోర్టులు బలి

ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేయడంలో మరెవరికీ సాధ్యం కాని రికార్డులను నెలకొల్పిన సీఎం చంద్రబాబు ఈ దఫా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మూడు ప్రధాన పోర్టులపై కన్నేశారు. తొలిదశలో రూ.13వేల కోట్లకు పైగా వ్యయంతో రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల నిర్మాణాన్ని గత ప్రభుత్వమే చేపట్టింది. కాకినాడ గేట్‌వే పోర్టు నిర్మాణాన్ని పీపీపీ విధానంలో చేపట్టింది. 65 శాతానికి పైగా పనులు పూర్తయిన రామాయపట్నం పోర్టును, 50 శాతానికి పైగా పనులు జరిగిన మచిలీపట్నం, మూలపేట పోర్టులను ప్రైవేటుకు అప్పగించేందుకు టెండర్లు పిలవడం అధికార, పారిశ్రామిక వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చకు దారి తీసింది. మన మత్స్యకారులు ఉపాధి కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లకూడదనే లక్ష్యంతో వైఎస్ జగన్ ప్రభుత్వం రూ.3,500 కోట్లతో పది ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని చేపట్టింది. ఈ పది హార్బర్లు అందుబాటులోకి వస్తే 10,521 మెకనైజ్డ్ బోట్లు నిలిపే సామర్థ్యంతో పాటు 4.5 లక్షల టన్నుల అదనపు మత్స్య సంపదను పెంచుకునే వెసులుబాటు కలుగుతుంది. వీటిలో ఇప్పటికే జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బరు పూర్తి కాగా ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభమైన విషయం తెలిసిందే. మిగిలిన హార్బర్ల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయి. వీటిని కూడా చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటుకు అప్పగించేందుకు సన్నాహాలు ప్రారంభించింది.



---

## సీజ్ ద కంపెనీ..

### శ్రీకాకుళం జిల్లా పైడి భీమవరంలో కాంక్రీట్ మిక్స్ కంపెనీపై కూటమి ఎమ్మెల్యే కక్ష సాధింపు

ఆ మధ్య 'సీజ్ ద షిప్' అని కూటమిలోని ఓ కీలక నేత ఆదేశాలపట్ల స్ఫూర్తి పొందారో ఏమో.. శ్రీకాకుళం జిల్లాలో కూటమి నేత, బీజేపీ ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వర్ రావు 'సీజ్ ద కంపెనీ' అంటూ చెలరేగిపోతున్నారు. తన స్కూల్‌కు ఇటీవల ఓ కాంట్రాక్టు సంస్థకు చెందిన వాహనాలతో గ్రావెల్‌ను అక్రమంగా తరలించుకుపోవడమే కాక.. ఇప్పుడదే ఎమ్మెల్యే ఏకంగా తన స్కూల్ శ్లాబ్ కోసం రూ.15 లక్షల విలువైన కాంక్రీట్‌ను ఉచితంగా వేయాలని ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలంలోని పైడిభీమవరం పారిశ్రామికవాడలో శర్వాణీ కాంక్రీట్ రెడీమిక్సింగ్ కంపెనీని డిమాండ్ చేశారు. క్యూబిక్ మీటర్‌కు రూ.4,900లు అవుతుందని.. 300 క్యూబిక్ మీటర్లు సుమారు రూ.15 లక్షలు అవుతుందని, అంత చేయలేమని ఆ సంస్థ సున్నితంగా చెప్పడంతో సదరు ప్రజాప్రతినిధి అధికారుల ద్వారా కక్షసాధింపు చర్యలకు తెగబడ్డారు. 'ఆ కంపెనీని మూస్తారా లేదా.. మీకు పని-



చేయడం చేతకాదా.' అంటూ చిందులు తొక్కడంతో అధికారులు బిక్కుబిక్కుమంటూ చర్యలకు ఉపక్రమించారు.



# ఉద్యోగాలు వేసుడు లేదు.. పీకుడే

## ఏడాదిలో సుమారు 4 లక్షల ఉద్యోగాలు పీకేసిన చంద్రబాబు

- 2.60 లక్షల మంది వాలంటీర్ల పొట్టకొట్టిన చంద్రబాబు
- రేషనలైజేషన్ పేరుతో సచివాలయాలను బలహీనపరిచారు..
- 33 వేల శాశ్వత ఉద్యోగాల కుదింపు
- బేవరేజెస్ కార్పొరేషన్‌లో 18,000 మంది తొలగింపు
- ఏపీ ఫైబర్ నెట్‌లో 2,000 మంది ఉద్యోగాలు కట్
- ఏపీఎండీసీలో కోతలు, ఫీల్డ్‌అసిస్టెంట్ల తొలగింపు
- తాజాగా పేదల ఇంటికే రేషన్ అందించే ఎండీయూ వాహనాలు రద్దు
- 20వేల మంది ఉపాధికి గండి

**రద్దులు, విధ్వంసాలతో చంద్రబాబు కూటమి సర్కార్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తోంది. మంచి వ్యవస్థల్ని రద్దు చేయడమే కాదు.. వాటిలో పని చేసే వేలాది మంది ఉద్యోగులు, సిబ్బందిని తొలగించి ఆయా కుటుంబాలను రోడ్డున పడేస్తోంది. వాలంటీర్ల రద్దుతో మొదలైన ఈ విధ్వంసం.. తాజాగా ఇంటింటికీ రేషన్ అందించే ఎండీయూ వాహనాల రద్దు వరకు పరాకాష్టకు చేరింది.**

### 2.66 లక్షల మంది వాలంటీర్లకు దగా

అధికారంలోకి వస్తే వాలంటీర్లను తొలగించబోం., వారికి ఉగాది పండుగ సందర్భంగా తీపికబురు.., రూ.5 వేలు కాదు.. రూ.10 వేల జీతం ఇస్తాం... అంటూ చంద్రబాబు సహా కూటమి పార్టీలు నమ్మబలికాయి. తీరా అధికారం చేపట్టిన తర్వాత అసలు వాలంటీర్ల వ్యవస్థే మనుగడలో లేదని బుకాయించారు. తద్వారా 2.60 లక్షల మంది వాలంటీర్ల కుటుంబాలన్నీ రోడ్డున పడ్డాయి.

### బేవరేజెస్ కార్పొరేషన్లో 18,000 మంది బతుకు రోడ్డుపాలు

ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పని చేసిన 18,000 మంది సిబ్బంది కూటమి ప్రభుత్వం రాగానే రోడ్డునపడ్డారు. వారికి ప్రత్యామ్నాయం చూపకుండా కనీసం బాధ్యత లేకుండా కూటమి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించింది.

### 2.66 లక్షల మంది వాలంటీర్లకు దగా

గత ప్రభుత్వంలో నియామకం అయ్యారనే సాకు చూపి ఏపీ ఫైబర్ నెట్ లో పని చేస్తున్న సిబ్బందిని కూటమి ప్రభుత్వం తొలగించింది. ఎలాంటి నోటీసు కూడా ఇవ్వకుండా, ముందస్తు సమాచారం లేకుండా 800 మందిని ఒకేసారి తొలగించినట్లు ప్రకటించారు. మొత్తంగా 2,000 మందికిపైగా కుటుంబాలు రోడ్డున పడ్డాయి.

### వైద్య ఆరోగ్య శాఖలో..

వైద్య ఆరోగ్య శాఖలో జీరో వేకెన్సీ పాలసీ తీసుకొచ్చి గత ప్రభుత్వంలో 53,000 మందికిపైగా నియామకాలు చేస్తే.. వాటిలోనూ కూటమి ప్రభుత్వం తొలగింపులకు దిగింది. పోస్టులు భర్తీ చేయకుండా అన్యాయంగా ఉన్న ఉద్యోగాలు తీసేయడంతో బాధిత కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి దాపురించింది. వైద్య ఆరోగ్య శాఖలో నోటిఫికేషన్ ద్వారా ఎంపికైన అభ్యర్థులకూ పొగబెట్టి పంపించేశారు. కొత్త నియామకాలు చేపట్టకుండా నియామకాల పేరిట ముడుపులు దండుకుంటున్న ఘటనలూ వెలుగు చూస్తున్నాయి.



డిజిటల్ కాపీ కోసం
QR Code
స్కాన్ చేయండి

## ఫీల్డ్ అసిస్టెంట్లపై కత్తి

రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో పని చేసే చాలా మంది ఫీల్డ్ అసిస్టెంట్లపై కూటమి సర్కార్ దాష్టీకం ప్రదర్శించింది. ఉద్యోగం వదిలేసి వెళ్లిపోవాలంటూ బెదిరింపులకు దిగిన ఘటనలు అనేకం వెలుగు చూశాయి. బాధితులు ఆత్మహత్యాయత్నాలకు కూడా ప్రయత్నించిన ఉదంతాలున్నాయి. సుమారు 3 వేల మంది ఫీల్డ్ అసిస్టెంట్లతో బలవంతంగా రాజీనామా చేయించి పంపేశారు.

## ఎండీయూ వాహనాలు రద్దు

రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ షాపుల వద్ద క్యూల్లో నిలబడి సొమ్మసిల్లి పడిపోయే పరిస్థితిని రూపుమారుతూ గత వైయస్ జగన్ ప్రభుత్వం 9,260 మందికి ఉన్న ఊళ్లోనే ఉపాధి కల్పిస్తూ రేషన్ వాహనాలను ప్రవేశ పెట్టింది. తద్వారా ఇంటి వద్దకే రేషన్ సరఫరా జరిగింది. ఇప్పుడు ఆ విప్లవాత్మక వ్యవస్థను కూటమి ప్రభుత్వం రద్దు చేసి 20 వేల కుటుంబాల జీవనోపాధిపై దెబ్బకొట్టింది. మళ్లీ రేషన్ దుకాణాల వద్దకు పనులు మానుకుని క్యూల్లో నిలబడే దుస్థితిని తీసుకొచ్చింది. మరో వైపు ఏళ్ల తరబడి పని చేస్తున్న రేషన్ డీలర్లతో రాజీనామాలు చేయించారు. ఫోర్జరీ సంతకాలతో డీలర్లను తొలగించారు.

## పాఠశాలల్లో సిబ్బందిపై పగ

పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్మికులు వేలాది మందిని తొలగించారు. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల రాజీనామాలకు ఒత్తిడి తెచ్చారు. నైట్ వాచ్ మెన్లు, స్కూళ్లలో మరుగుదొడ్లు శుభ్రం చేసే కార్మికులపై కూడా కక్షగట్టి ఉద్యోగాల్లోంచి తీయించేశారు.

## ఏపీఎండీసీలో కోతలే కోతలు

ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీఎండీసీ)ని




కూటమి సర్కార్ భ్రష్టుపట్టిస్తోంది. గత ప్రభుత్వంలో నియామకం అయ్యారనే అక్కసుతో వందలాది మందిని ఉద్యోగాల్లోంచి తీసేశారు. వారి కుటుంబాలను రోడ్డున పడేశారు. 400 మందికిపైగా రాజకీయ పార్టీ అనే ముద్ర వేసి తొలగించేశారు. ఏపీఎండీసీ ప్రధాన కార్యాలయం, అన్నమయ్య జిల్లాలోని మంగం పేట బెరైటీస్ ప్రాజెక్టు, ప్రకాశం జిల్లా చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్ ప్రాజెక్టులో పని చేసే చిరుద్యోగులపై కక్షగట్టి ఇంటికి పంపించేశారు.

## ఆప్కాస్ రద్దుకు కుట్ర

2019లో వైయస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు కాకముందు ఔట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగం పొందాలంటే లంచాలివ్వాల్సి వచ్చేది. రెగ్యులర్ ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలిస్తున్నా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు మాత్రం ఐదారు నెలలకోసారి జీతాలిచ్చేవారు. ఇలాంటి సమస్యల నుంచి వారిని బయటపడేసేలా నాటి సీఎం వైయస్ జగన్ 2019 డిసెంబర్ 19న ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు (ఆప్కాస్) చేసి జూలై 3, 2020న ప్రారంభించారు. అదేరోజున 47 వేల మంది ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు నియామక పత్రాలు జారీ చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాల్లో ఎలాంటి కోతల్లేకుండా ప్రతినెలా ఒకటో తేదీనే చెల్లింపులు జరిగేవి. ఈఎస్ఐ, ఈపీఎఫ్ జమ చేయడం జరిగేది. వైయస్సార్ సీపీ ప్రభుత్వం దిగిపోయేనాటికి దాదాపు లక్ష మంది ఉద్యోగులు ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ ద్వారా వేతనాలు పొందేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగులకిచ్చిన హామీలను పూర్తిగా గాలికొదిలేశారు. ఉద్యోగుల తొలగింపునకు పూనుకున్నారు. ఆప్కాస్ ను రద్దు చేసే కుట్ర పన్నుతున్నారు. ఉద్యోగుల నియమాకాన్ని సమీక్షించేందుకు మంత్రులతో కమిటీ వేశారు. ఆ స్థానంలో దళారీ వ్యవస్థను తెచ్చి తెలుగుదేశం నాయకుల జేబులు నింపేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. మరోవైపు ఏపీఐఐసీలో, ఏపీ మారిటైమ్ బోర్డులోనూ ఉద్యోగాల కోతలు విధించి వందలాది మందిని రోడ్డున పడేశారు.

కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మెగా డీఎస్సీని నిర్వహించి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మొదటి ఫైల్ గా దీనిపైనే సంతకం చేశారు. ఏడాది గడిచిపోతున్న సమయంలో ఇప్పుడు నోటిఫికేషన్ ఇచ్చి మరో మోసం చేస్తున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నాలుగు లక్షల ఉద్యోగాలను కల్పించామని గవర్నర్ ప్రసంగంలో అబద్దాలు చెప్పారు.



# ప్రభుత్వ ఉద్యోగుల ఆశలు ఆవిరి

- రూ.30 వేల కోట్లకు పైగా బకాయిలు చెల్లించని సర్కారు
- పీఆర్సీ లేదు..పే రివిజన్ కమిషన్ ఏర్పాటు ఊసే లేదు
- అటకెక్కిన ఐఆర్ హామీ
- ఫస్ట్ తారీఖునే జీతాలు, పెన్షన్లు హామీ కూడా ఒక్క నెలకే పరిమితం
- ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాల అమలు లేదు
- సీపీఎస్ డిమాండ్ పై ఆలోచన చేయని సర్కారు

**సూపర్ సిక్స్ పేరుతో ఓటర్లను మోసం చేసిన కూటమి నేతలు.. ప్రభుత్వ ఉద్యోగులను కూడా తమ హామీలతో నమ్మించి ఇప్పుడు వాటి అమలుపై కనీసం మాట్లాడడం లేదు.**

డిజిటల్ కాపీ కోసం QR Code స్కాన్ చేయండి

- ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ.30,000 కోట్ల బకాయిలపై బడ్జెట్ లో ఎక్కడా కేటాయింపులు లేవు. ఎన్నికలకు ముందు ఉద్యోగులు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలపై బడ్జెట్ లో ప్రస్తావనే లేదు.
- ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీని ఇస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు పే రివిజన్ కమిషన్ ఏర్పాటే చేయలేదు. బడ్జెట్ లో పీఆర్సీ గురించి ఎక్కడా మాట్లాడలేదు. అసలు ఉద్యోగులకు పీఆర్సీ ఇచ్చే ఉద్దేశమే ఈ ప్రభుత్వానికి లేదని తెలుస్తోంది.
- ప్రభుత్వం రాగానే మధ్యంతర భృతి ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు దీని గురించి మాట్లాడేవారే లేరు. బడ్జెట్‌లో దీనికి ఒక్క రూపాయి కూడా దీనికి కేటాయించలేదు. ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చి, కేవలం ఒక్క నెలలో మాత్రమే దానిని కార్యరూపంలో చూపించారు.
- అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలను వర్తింప చేస్తామని హామీని నేటికీ నెరవేర్చలేదు. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ కింద పనిచేస్తున్న పదివేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను వీధుల్లోకి తీసుకువచ్చారు. వారికి కనీస ఉద్యోగ భద్రత కల్పించలేదు.
- ఉద్యోగుల వేతనాల సవరణ కోసం పీఆర్సీ (వేతన సవరణ సంఘం) ఏర్పాటు చేయగా, టీడీపీ కూటమి ప్రభుత్వం రాగానే, బలవంతంగా పీఆర్సీ ఛైర్మన్‌ను రాజీనామా చేయించారు. కానీ, ఇప్పటి వరకు కొత్త పీఆర్సీ ఏర్పాటు చేయలేదు. ఐఆర్‌కు దిక్కు లేకుండా పోయిందని ఉద్యోగులు, పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- ఉద్యోగులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తామని టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలో పేర్కొన్నప్పటికీ, అధికారంలోకి వచ్చి పది నెలలైనా ఆ ఊసే ఎత్తడం లేదు. ఏడాది అయినా చెల్లించక పోవడంతో బకాయిలు మరో రూ.3 వేల కోట్లు పెరిగి మొత్తంగా రూ.26 వేల కోట్లకు చేరాయని చెబుతున్నారు.
- సీపీఎస్, జీపీఎస్ విధానాన్ని పునః సమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారానికి కృషి చేస్తామని ఉమ్మడి మేనిఫెస్టోలో చెప్పినప్పటికీ, ఇప్పటి వరకు దాని గురించి ఆలోచనే చేయలేదు.

## ఉద్యోగులపై దాష్టీకాలు.

**19.06.2024** పచ్చ చొక్కా వాళ్లొస్తే కుర్చీ వేసి టీ ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. అధికారులు, ఉద్యోగులు నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. చెప్పింది చేయకపోతే ఏం జరుగుతుందో చెప్పాల్సిన పని లేదంటూ హెచ్చరించారు. నర్సీపట్నం రోడ్డులోని మున్సిపల్ అధికారులపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు దుర్భాషలాడారు.



# అంతులేని అవినీతి.. దుబారా

- ఇసుక స్కామ్, మట్టి దోపిడీ, లిక్కర్ స్కామ్, బెల్ట్ షాపులు, మైన్స్ స్కామ్.
- ఊరూ పేరులేని కంపెనీలకు భూ పందేరాలు
- పీపీపల్లో అవినీతి
- అమరావతి నిర్మాణంలో భారీ అవినీతి
- మైనింగ్ దందా
- రహస్య జీవోలు
- బియ్యం మాఫియా.. సీజ్ ద షిప్ డ్రామాలు
- మూడు విమానాలు.. మూడు హెలికాప్టర్లతో డ్రామాలు




**వైయస్ జగన్ హయాంలో ఇసుక, మద్యం, మైనింగ్ లో పారదర్శక విధానాల వల్ల ప్రభుత్వ ఖజానాకు వందల కోట్ల ఆదాయం సమకూరింది. కానీ గత ప్రభుత్వ విధానాలపై తీవ్ర దుష్ప్రచారాలు చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ల్యాండ్, శాండ్, మైన్, లిక్కర్, మట్టి మాఫియాలకు తెరతీసింది.**

## ఇసుక ఉచితమంటూ.. నేడు దోపిడీ

ఎన్నికలప్పుడు ఇసుక ఉచితం అన్నారు. తీరా అధికారంలోకి వచ్చాక గతంలో కన్నా ఇప్పుడు రెండు, మూడు రెట్లు ఎక్కవ ధర అయింది. ప్రభుత్వానికి గతంలో ఆదాయం వస్తే, ఇప్పుడు సున్నా అయిపోయింది. మరోవైపు గత ప్రభుత్వం స్టాక్ యార్డుల్లో 80 లక్షల టన్నుల ఇసుక పెడితే, వీరి ప్రభుత్వం రాగానే, నెల రోజుల కూడా తిరక్కముందే, అడ్డగోలుగా దోచేశారు. స్టాక్‌యార్డులు ఖాళీ చేసేశారు. అప్పట్లో ఇసుకకు చాలా ఎక్కువ రేటు ఉందని వాదించారు.. రాష్ట్రంలో ఈరోజు దాదాపు 141 నియోజకవర్గాలలో లారీ ఇసుక ధర రూ.20 వేలకు పైగా ఉంది. దాదాపు 53 నియోజకవర్గాలలో లారీ ఇసుక రేటు సగటున రూ.30 వేలకు పైగా ఉంది. ఇంకొన్ని నియోజకవర్గాల్లో లారీ ఇసుక ధర ఏకంగా రూ.60 వేలకు పైగానే ఉంది.

డిజిటల్ కాపీ కోసం QR Code స్కాన్ చేయండి



## ఇసుక టెండర్లు.. అవినీతి

వీళ్ల దోపిడి ఏ స్థాయిలో ఉందంటే.. టెండర్‌కు కేవలం 2 రోజుల టైమ్ ఇచ్చారు. 108 రీచ్‌లకు టెండర్లు పిల్చారు. అది కూడా దసరా పండగ ముందు. 2024 అక్టోబర్ 8న టెండర్ పిల్చి రెండు రోజుల్లో, అంటే 10వ తేదీన క్లోజ్ చేశారు. ఇలా ఎక్కడైనా ఉంటుందా? ఎవరైనా ఇలా చూశారా?ఎవరూ టెండర్లలో పాల్గొనవద్దు. ఎవరైనా పాల్గొంటే వారిని బెదిరించడం. ఒక మాఫియాలా మారి, గవర్నమెంట్ దగ్గర ఉండి తమ వారి చేత దోచేసే కార్యక్రమం. ఎవరికీ తెలియకుండా తమ మాఫియాకు ఇదంతా కట్టబెట్టడం, ఆ తర్వాత నీకింత? నాకింత? అని పంచుకోవడం.

## 2014–19 మధ్య అదే తంతు

మాఫియా సామ్రాజ్యంలో 2014–19 మధ్య గమనిస్తే, అప్పుడు కూడా ఇదే మోడస్ ఆపరెండి. అప్పుడు కూడా దోచుకో తినుకో పంచుకో అదే పద్ధతి. అప్పట్లో ఇసుక సామ్రాజ్యం ఇదే మాదిరిగా. మొట్టమొదటగా డ్వాక్రా సంఘాలకు ఇస్తున్నట్లు బిల్డప్ ఇచ్చారు. రెండు నెలలు కాకుండానే దాన్ని రద్దు చేసి, ఉచిత ఇసుక అంటూ ఒక మెమో ఇచ్చి, తనకు కావాల్సిన మనుషులకు ఇసుక కాంట్రాక్ట్‌లు అప్పగించడం. చంద్రబాబు ఇంటి పక్కనే పొక్లెయినర్లు పెట్టి, యథేచ్ఛగా మైనింగ్. ఈరోజు సేమ్ టు సేమ్. ఈరోజు బీజేపీతో భాగస్వామ్యంలో ఉన్నారు కాబట్టి, ఏ మాత్రం భయం లేదు. నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారు. ఇష్టం ఉన్నట్లు దోచుకుంటున్నారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జిల్లా స్థాయి ఇసుక కమిటీ, తూర్పుగోదావరి జిల్లా
[illegible]

[illegible] 1646/SAND/EXCAVATION/2024-25 [illegible] 07-10-2024

[illegible] 09-10-2024 [illegible] 05-00PM [illegible]

| [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|
| 1 | [illegible]/2022-1 | [illegible] | 4.57 | 68550 | 16°52'59.49"N 81°47'29.26"E 16°52'51.05"N 81°47'32.52"E 16°52'47.99"N 81°47'27.09"E 16°52'54.96"N 81°47'24.55"E | 6 [illegible] |
| 2 | [illegible]/2022-1 | [illegible] | 4.83 | 72450 | 17°11'55.23"N 81°39'44.89"E 17°11'52.21"N 81°39'39.57"E 17°11'45.50"N 81°39'44.83"E 17°11'48.48"N 81°39'50.46"E | 6 [illegible] |
| 3 | [illegible]/2022-2 | [illegible] | 4.59 | 68850 | 17°11'39.75"N 81°39'24.80"E 17°11'36.17"N 81°39'22.69"E 17°11'27.36"N 81°39'32.48"E 17°11'30.18"N 81°39'34.63"E | 6 [illegible] |
| 4 | [illegible]/2022-9 | [illegible] | 4.52 | 67800 | 17°6'48.46"N 81°43'33.50"E 17°6'43.51"N 81°43'26.06"E 17°6'38.25"N 81°43'30.26"E 17°6'40.75"N 81°43'38.52"E | 6 [illegible] |
| 5 | [illegible]-2 | [illegible] | 4.94 | 74100 | 16°45'06.08"N 81°47'17.05"E 16°45'10.83"N 81°47'24.91"E 16°45'16.45"N 81°47'20.68"E 16°45'12.31"N 81°47'13.82"E | 6 [illegible] |
| 6 | [illegible]-1 | [illegible] | 4.94 | 74100 | 16°45'55.59"N 81°46'23.17"E 16°45'59.13"N 81°46'27.07"E 16°46'05.01"N 81°46'18.15"E 16°46'01.96"N 81°46'14.05"E | 6 [illegible] |
| 7 | [illegible] | [illegible] | 4.98 | 74700 | 16°42'36.17"N 81°47'37.44"E 16°42'36.30"N 81°47'42.45"E 16°42'46.99"N 81°47'42.36"E 16°42'46.77"N 81°47'37.13"E | 6 [illegible] |
| 8 | [illegible]/2023-2 | [illegible] | 4.98 | 74700 | 16°47'37.07"N 81°44'53.37"E 16°47'38.80"N 81°44'58.33"E 16°47'28.92"N 81°45'02.74"E 16°47'27.45"N 81°44'58.06"E | 6 [illegible] |
| 9 | [illegible]/2023-3 | [illegible] | 4.53 | 67950 | 16°48'16.80"N 81°44'49.31"E 16°48'15.72"N 81°44'54.21"E 16°48'24.48"N 81°44'57.36"E 16°48'26.01"N 81°44'52.11"E | 6 [illegible] |
| 10 | [illegible]/2023-2 | [illegible] | 4.90 | 73500 | 16°49'50.16"N 81°45'27.54"E 16°49'47.83"N 81°45'36.36"E 16°49'42.14"N 81°45'34.60"E 16°49'44.93"N 81°45'25.64"E | 6 [illegible] |
| 11 | [illegible]/2022-13 | [illegible] | 4.93 | 73950 | 16°53'46.97"N 81°44'19.93"E 16°53'38.05"N 81°44'22.76"E 16°53'40.32"N 81°44'28.18"E 16°53'48.83"N 81°44'25.61"E | 6 [illegible] |
| 12 | [illegible]/2022-13 | [illegible] | 4.98 | 74700 | 16°52'52.36"N 81°44'36.32"E 16°52'54.96"N 81°44'41.80"E 16°52'46.35"N 81°44'45.68"E 16°52'43.99"N 81°44'40.74"E | 6 [illegible] |
| 13 | [illegible]/2023-1 | [illegible] | 4.90 | 73500 | 17°06'10.98"N 81°42'16.44"E 17°06'14.91"N 81°42'12.43"E 17°06'21.75"N 81°42'19.55"E 17°06'17.49"N 81°42'23.11"E | 6 [illegible] |
| 14 | [illegible]/2023-1 | [illegible] | 4.80 | 72000 | 17°04'07.57"N 81°43'42.59"E 17°04'10.27"N 81°43'55.98"E 17°04'06.79"N 81°43'57.30"E 17°04'04.26"N 81°43'43.12"E | 6 [illegible] |
| 15 | [illegible]/2023-8 | [illegible] | 4.62 | 69300 | 17°4'8.71"N 81°42'50.84"E 17°4'16.89"N 81°42'51.47"E 17°4'8.91"N 81°42'58.64"E 17°4'4.24"N 81°42'55.22"E | 6 [illegible] |
| 16 | [illegible]/2023-13 | [illegible] | 4.20 | 63000 | 17°3'52.09"N 81°43'9.33"E 17°3'57.87"N 81°43'15.95"E 17°3'53.17"N 81°43'18.44"E 17°3'47.43"N 81°43'12.66"E | 6 [illegible] |
| 17 | [illegible] | [illegible] | 3.00 | 45000 | 17°06'26.26"N 81°40'49.18"E 17°06'26.23"N 81°40'52.60"E 17°06'30.85"N 81°40'54.71"E 17°06'35.01"N 81°40'48.76"E | 6 [illegible] |

[illegible] జిల్లా స్థాయి కమిటీ, తూర్పుగోదావరి జిల్లా

[illegible] 10,000/- [illegible] SAND ACCOUNT EAST GODAVARI [illegible]



Note :
1. Bid document along with the information on the eligibility criteria, ECV, Timelines etc., can be obtained from O/o. District Mines & Geology Officer, H 3rd Lane, NGO Colony, Narasaraopet, Palnadu District-522601 on Rs.10,000/- (Rupees Ten Thousand only) towards Bid document fee in Demand Draft drawn from any Indian Nationalized Bank in favour of 'PALN ACCOUNT 2024' payable at Narasaraopet.
2. The Bid document can be obtained from 08-10-2024 to 10-10-2024
3. Last date for submission of bid is 10-10-2024 by 5.00 PM.

Place : Narasaraopeta
Date : 08-10-2024

District Collector & Chair
District Level Sand Committee

ఇసుక టెండర్లలో బిడ్ల దాఖలుకు రెండు రోజులే గడువు ఇస్తూ జారీ చేసిన పత్రికా ప్రకటన

## నాడు ప్రభుత్వానికి ఆదాయం

గతంలో మా ప్రభుత్వ హయాంలో ఇసుక పాలసీ ఎంత పారదర్శకంగా ఉందంటే, దోపిడికీ ఏ మాత్రం అవకాశం లేని పరిస్థితి. కేంద్ర ప్రభుత్వ ప్లాట్‌ఫామ్ మీద ఈ-టెండరింగ్. కంప్యూటర్ ఉంటే చాలు, ఎవరైనా పార్టిసిపేట్ చేయొచ్చు. పారదర్శకంగా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు ఆదాయం వచ్చే విధంగా, అత్యధిక బిడ్డర్‌ను ఎంపిక చేసి, రూ.475కు వారికి మైనింగ్ చేసేలా కాంట్రాక్ట్ ఇచ్చి, అందులో రూ.375 ప్రభుత్వానికి కచ్చితంగా రాయల్టీ కట్టాలని నిర్దేశించాం. ఆ విధంగా ఏటా ప్రభుత్వానికి రూ.750 కోట్లు ఆదాయం వచ్చేలా, పారదర్శకంగా, ఈ-టెండర్ల ద్వారా, కేంద్ర ప్రభుత్వ ప్లాట్‌ఫామ్‌ల మీద టెండర్లు పిలిచారు. అదే ఈరోజు ప్రభుత్వానికి ఆదాయం సున్నా. పేరుకు మాత్రమే ఉచిత ఇసుక. ఎక్కడ, ఎవరికి ఉచిత ఇసుక ఇస్తున్నారు? వైయస్ జగన్ హయాంలో ఏ నియోజకవర్గంలో ఎంత ధరకు ఇసుక అమ్మాలని చెప్పి, ప్రతి వారం పేపర్లలో ప్రకటన వేసేవారు. చివరకు టీడీపీ గెజిట్ పత్రిక ఈనాడులో కూడా ఆ ప్రకటనలు ఇచ్చారు. అలా రీజనబుల్ రేట్లకు ఇసుక అమ్మారు. మరోవైపు ప్రభుత్వానికి ఆదాయం కూడా వచ్చింది.



## ఇసుక మాఫియా



బాపట్ల జిల్లా కొల్లూరు మండలం పెసర్లంక అరవింద వారధి సమీపంలో ట్రాక్టర్లలో ఇసుక అక్రమ తవ్వకాలు



నాగావళి నదీతీరం, పాలకొండ మండలం అన్నవరం గ్రామం వద్ద పరిస్థితి ఇది



నెల్లూరు జిల్లా మర్రిపాడు, పల్లిపాడు స్టాక్ యార్డుల వద్ద సిబ్బంది, లారీ డ్రైవర్ల హడావుడి



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం మోదుగులపాలెం వద్ద స్వర్ణముఖి నదిలో ఇసుక అక్రమ తవ్వకాల వల్ల ఏర్పడిన గుంతలు



నెల్లూరు జిల్లా మర్రిపాడు, పల్లిపాడు స్టాక్ యార్డుల వద్ద ఓవర్ లోడింగ్



పెన్నాలో అక్రమంగా తవ్వుతున్న ఇసుక

## మట్టి మాఫియా



విశాఖపట్నం భీమిలి వద్ద ఉన్న భౌగోళిక వారసత్వ సంపదైన ఎర్రమట్టి దిబ్బలను తవ్వేసి లారీల్లో తరలిస్తున్న టీడీపీ నేతలు












ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం ఎం.నాగులపల్లిలో జేసీబీతో పోలవరం కుడి కాలువ గట్టు తవ్వి టిప్పర్లలో లోడ్ చేస్తున్న దృశ్యం



మైలవరం ప్రభుత్వ కార్యాలయాల ఎదురుగా బుడమేరులో రాత్రి సమయంలో మట్టి తవ్వకం



గోపాలపురం పరిధిలో పోలవరం కుడి కాలువ గట్టును తవ్వుతున్న దృశ్యం



- **చంద్రబాబు ఈ విడత పాలనలో లిక్కర్ వ్యవహారంలో కుట్రలు చేసి తప్పుడు కేసులు పెట్టి అన్యాయమైన పరిస్థితులు తీసుకువస్తున్నారు.**
- **2024 ఎన్నికలకు ముందు అభూత కల్పనలు, అవాస్తవాలతో చంద్రబాబు ప్రజలను పక్కదారి పట్టించారు. లిక్కర్ రేట్లు తగ్గిస్తామని, నాణ్యమైన మద్యం అందిస్తామని, అన్ని బ్రాండ్లూ అందుబాటులోకి తెస్తామని, రూ.99కే నాణ్యమైన లిక్కర్ అందిస్తామని హామీలు గుప్పించారు. మరి ఇప్పుడు ఏం జరుగుతోంది ?**

# లిక్కర్ కింగ్ చంద్రబాబే...



**ప్రభుత్వ మద్యం దుకాణాలకు మంగళం**

చంద్రబాబు అధికారంలోకి రాగానే ప్రభుత్వ మద్యం దుకాణాలకు మంగళం పాడారు. ఈ కొత్త పాలసీని తీసుకురావడానికి దాదాపు 5 నెలల సమయం తీసుకున్నారు. ఈ ఐదు నెలల కాలంలో కూడా వైయస్సార్‌సీపీ హయాంలోని బ్రాండ్లు, అవే డిస్టలరీల్లో తయారైన లిక్కర్‌ను రాష్ట్రవ్యాప్తంగా అమ్మారు. మరి ఆ మద్యం కల్తీది అయితే, నాణ్యత తక్కువైనది అయితే ఎందుకు అమ్మారు? ఎందుకు నిలిపేయలేదు? ఎన్నికలకు ముందు ఆరోపించినట్టుగా ఆ మద్యంలో విషకారక పదార్థాలు ఉన్నట్టైతే, ఎందుకు అమ్మకాలను నిలుపుదల చేయలేదు? దీనిపై మాత్రం చంద్రబాబు సమాధానం చెప్పరు, కూటమి నాయకులు నోరెత్తరు. కారణం, వారు చెప్పినవన్నీ, చేసిన ప్రచారాలన్నీ కూడా అబద్ధాలే. అధికారంలోకి వచ్చిన సుమారు ఆరు నెలలకు రాష్ట్రంలో కొత్త మద్యం పాలసీ వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాలను ఒక్కసారిగా రద్దు చేశారు. ప్రయివేటు వ్యక్తులు వచ్చారు. ప్రయివేటు అనేకన్నా.. మాఫియాకు ఈ వ్యాపారాన్ని అప్పగించారని చెప్పొచ్చు.

**ప్రతి అంశంలోనూ సిండికేట్..మాఫియానే**

దుకాణాలకోసం దరఖాస్తులు వేయడం దగ్గర నుంచి కేటాయింపులు వరకూ ప్రతి అంశంలోనూ సిండికేట్ మాఫియాలు, అవినీతి వ్యవహారాలే కనిపించాయి. లిక్కర్ దుకాణాలకు దరఖాస్తులు వేయొద్దని అధికారంలో ఉన్న కూటమి నాయకులు బెదిరించారు. మరికొన్ని చోట్ల తమ వారికే లాటరీ రావాలంటే, అందరి తరఫున వారే అప్లికేషన్లు వేశారు. మరికొన్ని చోట్ల లాటరీ ఎవరికి వచ్చినా సరే, మా కమీషన్ 30 శాతం అంటూ రేటు పెట్టారు. మరికొన్ని చోట్ల ఏకమొత్తంగా ఒక్కో షాపుకూ ఇంతమొత్తం అని తీసుకున్నారు. మరికొన్నిచోట్ల బలవంతంగా అగ్రిమెంట్లు చేసుకున్నారు. ఇంకొన్ని చోట్ల మాట వినని వారిపై దాడులు చేశారు. అందుకే రాష్ట్రంలో మునుపటి బీహార్ పరిస్థితులు ఇప్పుడు కనిపిస్తున్నాయి.

చంద్రబాబుగారికి అత్యంత సన్నిహితుడు మంత్రి నారాయణ. చదువుల పేరు చెప్పినా, రియల్ ఎస్టేట్ పేరు చెప్పినా, చివరకు లిక్కర్ చెప్పినా.. ఆయన ప్రజల నుంచి డబ్బు పిండేసే వ్యాపారాలే చేస్తారు. రాష్ట్రంలో మద్యం దుకాణాలను ప్రయివేటు పరంచేశాక మరెవ్వరికీ షాపులు రాకుండా, కేవలం తమ పార్టీకి చెందిన వారికే షాపులు వచ్చేలా ఆయనే మొత్తం దరఖాస్తులన్నీ వేసేశాడు. మాఫియాలో తొలి అడుగు ఇది.



మంగళగిరి బై పాస్ రోడ్ లోని బార్ లో బ్రాండెడ్ వైన్ దొరక్క పోగా, ఊరులేరు లేని నాసిరకం వైన్స్ ను 30 రూపాయలు అధిక ధరకు అమ్ముతున్నారు



మంగళగిరి నియోజకవర్గం, తాడేపల్లి మెయిన్‌రోడ్డులో వైన్‌షాపు పక్కనే నిర్వహిస్తున్న పర్మిట్ రూమ్



## దరఖాస్తుల విషయంలో ఓపెన్ గానే కూటమి నేతల బెదిరింపులు

చిత్తూరుజిల్లా వి.కోట మండలం బంగారుపాళ్యానికి చెందిన తెలుగుదేశం నాయకుడు, తన ప్రాంతంలో లిక్కర్ షాపునకు వేరొకరు టెండర్ వేస్తే, వెంటనే విత్‌డ్రా వేసుకోమని ఏరకంగా హెచ్చరించాడో అప్పట్లో ఆడియో వైరల్ అయింది. మరొక ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డిగారు. లిక్కర్ వ్యాపారులనుంచి ఎవరైనా తనకు 15శాతం మామూలు ఇవ్వాల్సిందేనని ఇలా మీడియా సాక్షిగా చెప్పాడు. అనంతపురంలో స్థానిక ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ మనుషులు ఒక బార్‌పైన దాడిచేసి విధ్వంసం సృష్టించారు. తాము చెప్పినా సరే వినకుండా బార్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేయడంపై ఆగ్రహించి.. ఈ రకంగా గూండాయిజం చేశారు. కాని పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారు. ఎవరికి ఏ బ్రాండ్ కావాలంటే ఆ బ్రాండ్ తీసుకొస్తామని చంద్రబాబుగారు ఎన్నికల్లో హామీ ఇచ్చారు. కాని ఆయన కుమారుడు లోకేష్ ప్రాతినిథ్యం వహిస్తున్న మంగళగిరిలోనే బ్రాండ్స్ దొరకడంలేదు. సూపర్ సిక్స్.. సూపర్ సెవెన్‌తోనే కాదు, లిక్కర్ బ్రాండ్ల విషయంలో కూడా చంద్రబాబు ఈ రకంగా మోసం చేశాడు.



విజయవాడ ఆటో నగర్ లోని కీర్తి వైన్స్ లో పర్మిట్ రూంలో మద్యం సేవిస్తున్న మందు బాబులు



విజయవాడ ఆటో నగర్ లోని కీర్తి వైన్స్ లో వైన్ బాటిల్ ఒరిజినల్ ధర కనపడకుండా.. స్టిక్కర్ వేసి అదనపు ధర వేసి అమ్ముతున్నారు.




## వాట్సాప్ లో ఆర్డర్.. క్షణాల్లో మద్యం డోర్ డెలివరీ

ఇక గ్రామాల్లోకి వెళ్లినా, ఏ పట్టణంలోకి వెళ్లినా ప్రతి వీధిలో కూడా కచ్చితంగా ఒక మినీబార్ కనిపిస్తోంది. ఆ ఏరియా వాళ్లతో ఒక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసుకుని, ఆర్డర్ రాగానే, మన స్విగ్గీ, జొమాటో తరహాలో వెంటనే మందు ఇంటికి వచ్చి మరీ ఇస్తారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితి ఇదీ. దాదాపుగా రాష్ట్రంలో ఇలాంటి బెల్టుషాపులు 50వేల నుంచి 60వేల వరకూ ఉన్నాయి. మరి అడ్డగోలుగా సంపాదించిన ఈ సొమ్ము అంతా ఎవరి చేతిలోకి వెళ్తోంది. ఈ బెల్టుషాపు కోసం కూడా... వేలంపాటలు పెట్టారు. ఒక్కో షాపు గరిష్టంగా లక్ష రూపాయల వరకూ వేలంలో కొనుగోలు చేశారు. ఈ డబ్బంతా కిందనుంచి పై వరకూ పంపకాలే. సాక్షాత్తూ హోంమంత్రిగారి నియోజకవర్గంలో బెల్టుషాపుకు వేలం పాట పెట్టారు. మొన్న జరిగిన సంక్రాంతి పండుగకు చంద్రబాబు పాలనలో స్పెషల్ ఏంటంటే... ఎక్కడ కావాలంటే అక్కడ మందు ఏర్పాటు చేశారు. వాటర్ బాటిల్ కన్నా... తేలిగ్గా మందు దొరికింది. పందెం బరుల వద్దా, జూదగాళ్ల వద్దా.. చెప్పుకుంటూ పోతే మందు పలానా చోట లేదు అని చెప్పడానికి లేదు. అంతా బాబు మందు మహిమ. టీడీపీకి చెందిన తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్‌గారు స్వయంగా తన పార్టీ వాళ్లే బెల్టుషాపులు పెట్టి మందును అమ్ముతున్నారంటూ.. బయటపెట్టారు. ఇంతకన్నా ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటు వ్యవహారం ఏముంటుంది?





మంగళగిరి బైపాస్ రోడ్డులోని వైన్ షాపులో
బ్రాండ్ మద్యం ఏదీ లేదు.

## మందుబాబుల కిడ్నీ, లివర్ లను కాల్చేస్తోన్న చంద్రబాబు రూ.99 లిక్కర్

భారతదేశ రాజకీయ చరిత్రలో మీకు మందు ఇస్తా.., నాకు ఓటేయండి అన్న రాజకీయ నాయకుడు ఎక్కడా లేడు, ఒక్క చంద్రబాబు తప్ప. ఎన్నికలకు ముందు చంద్రబాబు మందుబాబులకు తక్కువ రేటుకే మందు ఇస్తానని, నాణ్యమైన మందు ఇస్తానని హామీ ఇచ్చారు. ఆరు నెలలవరకూ ముందు ప్రభుత్వం ఉన్న బ్రాండ్లనే కొనసాగించాడు. ఆతర్వాత బాటా రేటుకు అంటే 99 రూపాయలకు ఒక మందు తెచ్చాడు. అప్పటికే ఉన్న బ్రాండ్ల రేట్లు తగ్గిస్తాడని మందుబాబులు అనుకుంటే, వాటికన్నా నాసిరకమైన బ్రాండ్లను తీసుకు వచ్చి, వాటిని రూ.99లకు అమ్మడం మొదలుపెట్టాడు. చివరకు ఈ రూ.99ల మందు ఏం చేస్తుంటే, లివర్, కిడ్నీలను కాల్చేస్తోంది.

## చంద్రబాబు ఒక నయా గోబెల్స్

చంద్రబాబునాయుడు ఒక నయా గోబెల్స్. రెండో ప్రపంచయుద్ధంలో మరణించిన గోబెల్స్ మరలా చంద్రబాబునాయుడిలా అవతారం ఎత్తాడని కూడా చెప్పడంలో అతిశయోక్తికాదేమో. తాను తీవ్రమైన అవినీతికి పాల్పడుతున్నా, అక్రమాలకు పాల్పడుతున్నా, ఆయన పాలసీలు ఎంతటి దుర్మార్గమైనవి అయినా సరే వాటికి రంగులద్ది ప్రజలకు మభ్యపెట్టడంలో చంద్రబాబు ఘనాపాటి. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు నుంచి కూడా ఆయనకు బాగా అలవాటైన విద్య ఇదే. అందువల్ల తిమ్మిని బమ్మిని చేయగలడు, మంచి విషయాలను చెడ్డవి అని ముద్ర కూడా వేయగలడు.

## నిత్యం మద్యం షాపుల వద్ద ఘర్షణలు

బాగా తాగడం, రోజూ వైన్‌షాపుల వద్ద ఘర్షణలు జరగడం.. రాష్ట్రంలో మామూలు విషయం అయిపోయింది. కృష్ణా జిల్లాలో మందుబాబులు ఫుల్‌గా తాగి ఎలా కొట్టుకున్నారో చూడండి. బాబు రాజ్యం.. మందుబాబుల మత్తు రాజ్యం అనవచ్చు ఏమో...! చంద్రబాబు ఇస్తున్న మందుకు ఒక్కొక్కరు పిట్టల్లా రాలిపోతున్నారని అనేక చోట్ల ప్రజలే మండిపడుతున్నారు. దురదృష్టవశాత్తూ ఈ రాష్ట్రంలో ఇలాంటి వార్తలను అందించేవాళ్లు లేరు. జీలుగుమిల్లి మండలం పి.రాజవరంలో మద్యానికి బానిసై అనారోగ్యంతో కాకాని వంశీ అనే 24 ఏళ్ల యువకుడు మృతి చెందడంతో ఒక్కసారిగా గ్రామస్తులు భగ్గుమన్నారు. బెల్టుషాపులపై దాడులు చేసి మద్యం సీసాలను పగలగొట్టారు. గ్రామంలో బెల్టుషాపుల ఏర్పాటుతో యువకులు మద్యానికి బానిసలై అనారోగ్యం పాలవుతున్నారనీ పనులు మాని మద్యాన్ని అధికంగా సేవిస్తూ కనీసం కుటుంబాలను పట్టించుకోవడం లేదనీ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



కృష్ణా జిల్లాలో ఓ మద్యం షాపులో ఫూటుగా మద్యం తాగి
తమలో తాము కొట్టుకుంటున్న యువకులు



## భూపందేరం




రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అడ్డగోలుగా ప్రభుత్వ భూములను అస్మదీయులకు కట్టబెట్టేస్తోంది. విశాఖలో వందల కోట్ల విలువైన భూములను ఎకరాలకు ఎకరాలను కూటమి నేతలు, వారి బంధువులు, స్నేహితులకు అప్పనంగా అప్పగించేస్తోంది. ఇటీవల ఇంకో అడుగు ముందుకేసి టీసీఎస్, ఉర్సా వంటి కంపెనీలకు కేవలం 99 పైసలకే ఎకరం చొప్పున పదుల ఎకరాల భూములు సంతర్పణ చేస్తోంది. ఊరూ పేరూ లేని ఉర్సా క్లస్టర్స్ కు 99 పైసలకే ఎకరా చొప్పున రూ.3 వేల కోట్ల విలువైన 60 ఎకరాలను కేటాయిస్తూ.. 2025 ఏప్రిల్ 10న చంద్రబాబు అధ్యక్షతన జరిగిన స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ)లో నిర్ణయం తీసుకోవడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కేవలం రూ.10 లక్షల క్యాపిటల్ తో 2 నెలల క్రితం ఏర్పాటైన ఉర్సా కంపెనీకి రూ.3 వేల కోట్ల విలువైన భూములను కట్టబెట్టడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విశాఖలో టీసీఎస్




కంపెనీకి 99 పైసలకే 21.16 ఎకరాలను కేటాయిస్తూ.. ఎస్ఐపీబీలో నిర్ణయం తీసుకున్నారు. ఆ ముసుగులోనే ఉర్సా కు కూడా భూములు కేటాయించారు.

---

ఉర్సా క్లస్టర్ టీడీపీ నేతల బంధువులకు సంబంధించిన డొల్ల కంపెనీ అనే విషయం బట్టబయలైంది. ప్రధానంగా ఇందులో లోకేష్,

## టీడీపీ నేతల డొల్ల కంపెనీ ఉర్సా

కేశినేని చిన్ని తదితరులకు నేరుగా సంబంధం ఉన్నట్లు పలు అంశాల ద్వారా స్పష్టమైంది. 2024 సెప్టెంబర్ 25న నారా లోకేష్ అమెరికా వెళ్లారు. అక్కడ ఉర్సా ఏర్పాటుకు సంబంధించి


GOVERNMENT OF INDIA
MINISTRY OF CORPORATE AFFAIRS
Central Registration Centre
Certificate of Incorporation
(Pursuant to sub-section (2) of section 7 and sub-section (1) of section 8 of the Companies Act, 2013 (18 of 2013) and rule 18 of the Companies (Incorporation) Rules, 2014)

I hereby certify that URSA CLUSTERS PRIVATE LIMITED is incorporated on this TWELFTH day of FEBRUARY TWO THOUSAND TWENTY FIVE under the Companies Act, 2013 (18 of 2013) and that the company is Company limited by shares.

The Corporate Identity Number of the company is U63119TS2025FTC193897

The Permanent Account Number (PAN) of the company is AADCU7501Q*

The Tax Deduction and Collection Account Number (TAN) of the company is HYDU04315D*

Given under my hand at Manesar this TWELFTH day of FEBRUARY TWO THOUSAND TWENTY FIVE

Signature Not Verified
Digitally signed by DS MINISTRY OF CORPORATE AFFAIRS, CRC MANESAR 2
Date: 2025.02.19 02:52:18 IST

PRAMOD KUMAR
Assistant Registrar of Companies/ Deputy Registrar of Companies/ Registrar of Companies
For and on behalf of the Jurisdictional Registrar of Companies
Registrar of Companies
Central Registration Centre

Disclaimer: This certificate only evidences incorporation of the company on the basis of documents and declarations of the applicant(s). This certificate is neither a license nor permission to conduct business or solicit deposits or funds from public. Permission of sector regulator is necessary wherever required. Registration status and other details of the company can be verified on mca.gov.in

Mailing Address as per record available in Registrar of Companies office:
URSA CLUSTERS PRIVATE LIMITED
FLat No. 705,Ektha Basil, Heights, Jubilee Garden, Kothaguda (K.V.Rangareddy), Serilingampally, Hyderabad- 500084, Telangana
*as issued by Income tax Department

కంపెనీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్

ప్రణాళికలు రూపొందించుకున్నారు. అందులో భాగంగా 2025 ఫిబ్రవరి 12న హైదరాబాద్‌లో ఉర్సా ప్రారంభమైంది. 2025 ఫిబ్రవరి 19న ఉర్సా ఇండియా విభాగాన్ని రిజిస్టర్ చేశారు. 2025 ఏప్రిల్ 10న చంద్రబాబు అధ్యక్షతన SIPB సమావేశంలో ఉర్సా క్లస్టర్స్ కు ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు నిర్ణయించారు. తదనుగుణంగా 2025 ఏప్రిల్ 15న చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో ఉర్సా కు విశాఖలోని రూ.3 వేల కోట్ల అత్యంత విలువైన 60 ఎకరాల భూమి కేటాయించారు. 2025 ఏప్రిల్ 19న ఉర్సా భూ కుంభకోణం వెలుగులోకి వచ్చింది. దీనిపై ఇప్పటివరకు బాబు, లోకేష్ నోరు మెదపకపోవడం గమనార్హం.



## పవన్ పార్ట్ నర్‌కు కారుచౌకగా..

ఈ ఏడాది జనవరిలో పవన్ కల్యాణ్ సినిమా నిర్మాణ పార్ట్ నర్ టీజీ విశ్వప్రసాద్ కంపెనీకి కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఈ మొబిలిటీ పార్కుగా అభివృద్ధి చేసేందుకు వేల కోట్ల విలువైన 1,200 ఎకరాలను కూటమి సర్కారు కేటాయించింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పేరుతో డిప్యూటీ సీఎం పవన్ తో పలు సినిమాలు తీసి, ఆయనతో భాగస్వామ్య వ్యాపారాన్ని మొదలు పెట్టిన విశ్వప్రసాద్ కు పీపుల్ టెక్ పేరుతో మొబిలిటీ పార్కును ఏర్పాటు చేసే ఈ ప్రాజెక్టును కట్టబెట్టింది.

**లులూకు రూ.2 వేల కోట్ల స్థలం**

లులూ గ్రూపుపై చంద్రబాబు సర్కారు వల్లమాలిన ప్రేమ చూపింది. లులూ గ్రూపు చైర్మన్ యూసుఫ్ అలీ జనవరి 17న సీఎం చంద్రబాబుకు రాసిన లేఖ ఆధారంగా విశాఖలో అత్యంత ఖరీదైన భూమిని నామమాత్రపు లీజుపై ఆ సంస్థకు ధారాదత్తం చేసింది. విశాఖ బీచ్ పక్కనే ఉన్న హార్బర్ పార్క్ లో 13.43 ఎకరాలను ఆర్ ఎఫ్ పీ నోటిఫికేషన్ జారీ చేయకుండానే 99 ఏళ్ల లీజుకు కట్టబెట్టింది. హార్బర్ పార్క్ లో ఎకరం భూమి బహిరంగ మార్కెట్ లో రూ.150 కోట్లకు పైగా పలుకుతోంది. అంటే ఏకంగా రూ.2 వేల కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ భూమిని లూలూకు చంద్రబాబు సర్కారు రాసిచ్చేసినట్లు స్పష్టమవుతోంది.

**మరికొన్ని సంస్థలకు ప్రోత్సాహకాలు, భూ కేటాయింపులు**

విజయనగరం జిల్లాలో ఇప్పటికే ఉన్న మా మహామాయ సంస్థ రూ.2,063 కోట్లతో ప్రతిపాదించిన స్టీల్ ప్లాంట్ విస్తరణ ప్రాజెక్ట్‌కు 82.80 ఎకరాలను ఏపీఐఐసీ సేకరించి ఇవ్వడానికి అనుమతించింది. ఈ భూమిలో 25.88 ఎకరాల్లో ఉన్న నీటి వనరులను ముందస్తు అనుమతులతో వినియోగించుకోవడానికి కూడా ఆమోదం తెలిపింది. శ్రీ సత్యసాయి జిల్లాలో రూ.585.64 కోట్లతో ఇంటిగ్రేటెడ్ క్వార్ట్జ్ యూనిట్ ఏర్పాటు చేయనున్న పెట్రా సిలికాన్‌కు 224.35 ఎకరాలను కేటాయించింది. నంద్యాల మండలం కోటపాడులో సుమారు రూ.478 కోట్లతో రామ్‌కో ఏర్పాటు చేస్తున్న సిమెంట్ పరిశ్రమకు 79.91 ఎకరాలను కేటాయించింది.

**అమరావతి, తిరుపతిలోనూ భూ సంతర్పణ**

2017లో రాజధాని ప్రాంతంలో 12 సంస్థల ఏర్పాటుకు నాటి చంద్రబాబు సర్కారు 1,020.5 ఎకరాలను కేటాయించింది. కేంద్రం సంస్థలకు కోట్ల రూపాయలకు భూములు కేటాయించిన చంద్రబాబు ప్రభుత్వం.. ప్రైవేటు సంస్థలకు కారు చౌకగా పందేరం చేసింది. ప్రైవేటు సంస్థలకు ఫ్రీ హోల్డ్ విధానంలో భూములను కేటాయించగా, ప్రభుత్వ సంస్థలకు లీజు విధానంలోపై భూములను కేటాయించింది. ప్రభుత్వం సంస్థల్లో ఒక్క సంస్థను తీసుకున్నా గరిష్టంగా 50 ఎకరాలు మించలేదు. కానీ ప్రైవేటు సంస్థలకు మాత్రం వందల ఎకరాలను కేటాయించింది.

## పీపీఏల్లో అవినీతి

రాష్ట్రంలో అవినీతి తారాస్థాయికి చేరింది. యాక్సిస్ ఎనర్జీ వెంచర్ ఇండియా కంపెనీతో చంద్రబాబు ఒక ఒప్పందం చేసుకున్నారు. ఇది ఏకంగా రూ.11 వేల కోట్ల స్కామ్. యాక్సిస్ సంస్థ నుంచి 400 మెగావాట్ల పవర్, వారి పీఎల్ఎఫ్ ప్రకారం ఏడాదికి 10 కోట్ల యూనిట్లు, యూనిట్ రూ.4.60 చొప్పున కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. అలా 210 కోట్ల యూనిట్లు కొంటున్నారు. ఒక్కో యూనిట్ ధర రూ.4.60. అదే వైయస్సార్ సీపీ హయాంలో సెకీతో కుదుర్చుకున్న ఒప్పందం యూనిట్ విద్యుత్ రూ.2.49 మాత్రమే. అంటే ఒక్కో యూనిట్‌కు చంద్రబాబు ప్రభుత్వంలో అదనంగా రూ.2.11 చెల్లిస్తున్నారు. అంటే 210 కోట్ల యూనిట్లు ఇంటూ 2.11 లెక్కిస్తే ఏటా రూ.440 కోట్ల చొప్పున 25 ఏళ్లకు పడే భారం రూ.11 వేల కోట్లు.

## బండ్లింగ్.. బ్యాంకింగ్.. బ్యాలెన్సింగ్..

ఇది ఇచ్చేటప్పుడు చంద్రబాబు తెలివిగా బీబీబీ (బండ్లింగ్ బ్యాంకింగ్ బ్యాలెన్సింగ్) అన్న ప్రస్తావన తెచ్చారు. అంటే 4 గంటల పీక్ అవర్ అని చెప్పి, మొత్తం 24 గంటలకు యూనిట్ రూ.4.60కి కొంటూ, స్కామ్ చేస్తున్నారు. ఈ మధ్య సెకీ పలు సంస్థలతో చేసుకున్న ఒప్పందం ప్రకారం యూనిట్ విద్యుత్ ధర కేవలం రూ.3.53 మాత్రమే. వాటిలో ఎన్టీపీసీ, రిలయెన్స్ సంస్థలు ఉన్నాయి. ఆ ధర లెక్క వేసుకున్నా, రూ.1.07 ఎక్కువ ధర చెల్లిస్తున్నట్లే. ఆ విధంగా చంద్రబాబు స్కామ్‌లు చేస్తున్నారు. ఇక్కడ మరో విషయం చూస్తే, వైయస్సార్ సీపీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ధర రూ.2.49 వల్ల జరిగిన మేలు చూస్తే.. రూ.2.11 వ్యత్యాసం వల్ల రూ.11 వేల కోట్ల భారం మోపితే, వైయస్సార్ సీపీ ప్రభుత్వం ఒప్పందం వల్ల, ప్రభుత్వానికి 7 వేల మెగావాట్లు, అంటే 17 మిలియన్ యూనిట్లు విలువ లెక్కిస్తే ఏటా రూ.3,587 కోట్లు. అలా 25 ఏళ్లలో రూ.89,675 కోట్లు ఆదా అవుతోంది.



# అమరావతి పేరిట అంతులేని అవినీతి

**అమరావతి నిర్మాణపనుల్లో అవినీతి అంతేలేదు. ఇదే అమరావతిలో పనులకోసం 2018లో కూడా టెండర్లు పిలిచారు. అప్పుడు ఖరారైన టెండర్ల విలువ రూ.41,170.78 కోట్లు. ఇందులో రూ.5,587.28 కోట్లు పనులు అయ్యాయి. ఆ ఐదేళ్లలో చంద్రబాబు ఖర్చు ఇదే. ఈ పనులు పోగా మిగిలిన పనుల విలువ రూ.35,583కోట్లు. ప్రస్తుతం ఈ పనుల విలువను అమాంతంగా పెంచేసి, దోపిడీ చేస్తున్నారు. దీనికోసం కాంట్రాక్టర్లంతా రింగ్ అయ్యారు.**

ఉదాహరణకు ఐకానిక్ టవర్ల పేరిట ఐదు బిల్డింగులు తీసుకుంటే, ఈ ఐదు బిల్డింగుల పనుల విలువ రూ.2,271 కోట్లు అయితే, ఇప్పుడు రూ.4,689 కోట్లకు పెంచేశారు. అంటే ఏకంగా రూ.2,418 కోట్లు అదనంగా పెంచారు. 105% ఎక్కువ. చదరపు



అడుగుకు చేస్తున్న ఖర్చు దాదాపు రూ.8,931.56లు. గతంలో హైకోర్టు భవనానికి ఖరారైన టెండర్ విలువ రూ.860 కోట్లు. ఇప్పుడు అదే హైకోర్టు బిల్డింగ్ నిర్మాణ ఖర్చు రూ.924.64 కోట్లకు పెరిగింది. ఇక తాత్కాలిక హైకోర్టు కోసం రూ.173 కోట్లు ఖర్చుచేశారు. ఈ డబ్బంతా బూడిదలో పోసినట్టేగా? అసెంబ్లీ భవనంకోసం గతంలో నిర్ణయించుకున్న ఖర్చు రూ.555 కోట్లు, ఇప్పుడు దీన్ని రూ.724.69 కోట్లకు పెంచారు. పాత అసెంబ్లీకోసం రూ.180 కోట్లు ఖర్చుచేశారు. మరి ఈడబ్బు బూడిదలో పోసినట్టేగా. భారతదేశంలో ఏ పనికైనా ఇలా అంచనాలు పెంచిన దాఖలాలు ఉన్నాయా? సాధారణంగా చదరపు అడుగుకు రూ.౫ వేలు పెడితే హైదరాబాద్, బెంగుళూరు లాంటి మెట్రోపాలిటన్ నగరాల్లో ఫైవ్ స్టార్ సదుపాయాలు వస్తాయి. మార్కెట్ రేటుకు కొనుగోలు చేసిన ల్యాండ్‌మీద చేసిన కన్ స్ట్రక్షన్‌లో ఈరేటుకే మంచి ఫ్లాట్ దొరుకుతుంది. కాని అమరావతిలో భూమి ప్రభుత్వానిదే, అలాంటి పరిస్థితుల్లో కేవలం ఇక్కడ కన్ స్ట్రక్షన్‌కోసం వాళ్లు ఇచ్చిన రేట్లు చూస్తే దారుణంగా ఉన్నాయి.

అమరావతి రోడ్ల నిర్మాణంలో కూడా దోపిడీయే. నేషన్ హైవేల నిర్మాణంలో కిలోమీటరు రూ.20 కోట్లతో పూర్తి చేస్తుంటే, అమరావతిలో రూ.50 కోట్ల నుంచి నుంచి రూ.6౪ కోట్లు ఖర్చు చేస్తున్నారు. పైన చెప్పిన రేట్లుకు కాకుండా, దీనికి అదనంగా ప్రతి టెండర్‌పైన కనీసంగా 4% అధికంగా ఎక్సెస్‌కు ఫైనల్ చేశారు. 2018తో పోలిస్తే సిమెంటు, ఐరన్ రేట్లు తగ్గాయి. కాని ఇక్కడ రేట్లు చూస్తే విపరీతంగా పెంచారు. ఇప్పటికే అమరావతి తాత్కాలిక గవర్నమెంటు కాంప్లెక్స్‌లో కేవలం ఆరు బిల్డింగుల కోసం దాదాపుగా రూ.600 కోట్లు ఖర్చుచేసి ఇప్పుడు వాటి అవసరం లేదు, మరొకటి కడతానని చెప్తున్నారు. మళ్లీ కడతానని అనుకున్నప్పుడు రూ.600 కోట్లు ఎందుకు పెట్టినట్టు? మన రాష్ట్రం అంత మిగులుతో ఉందా? అప్పుడు ఆ ఆరు భవనాల నిర్మాణంలోనే అతిపెద్ద అవినీతి జరిగిందని, పెద్ద ఎత్తున కమీషన్లు వచ్చాయని, నిర్మాణాలు చేసిన కాంట్రాక్టు కంపెనీల నుంచి పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకున్నారని చంద్రబాబుపై ఉన్న ఐటీ కేసుల్లోనే బయటపడింది.

### అస్మదీయులకు టెండర్లు

మరోవైపు కాంట్రాక్టు పనులను సైతం చంద్రబాబు బంధువులు, లోకేష్ సన్నిహితులకు కట్టబెట్టారు. రాజధానిలో ముంపు నివారణ, రహదారుల నిర్మాణం కోసం దాదాపు రూ.10,700 కోట్లకు పనులు పిలిస్తే అందులో చంద్రబాబు సన్నిహితుడైన బీఎస్సార్ ఇన్‌ఫ్రాకు, ఈనాడు ఎండీ కిరణ్‌కు బంధువైన ఆర్వీఆర్ ప్రాజెక్ట్‌స్‌కు పనులు కట్టబెట్టారు. ఇది దోపిడీ కాదా? రాజధాని ప్రాంతంలో ముంపు లేదంటూనే ఐదు లిఫ్ట్‌లు పెడుతున్నారు. దీనికోసం పెడుతున్న ఖర్చు అక్షరాల రూ.1404 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ముంపు లేకపోతే ఇంత ఎందుకు ఖర్చుచేస్తున్నారు? దీనికితోడు మరో ఆరు రిజర్వాయర్లు కూడా కడతానంటున్నారు. ఇంత డబ్బులు ఎవరికి ధారపోస్తున్నారు.




రాజధాని పేరిట దోపిడీ
రైతులకూ అన్యాయం.. రాష్ట్రానికీ అన్యాయం
అమరావతి రాజధాని ప్రాంతం
53,748 ఎకరాలు
అమరావతి సీడ్ క్యాపిటల్
1,575 ఎకరాలు
కేటాయించిన ప్లాట్లు:64,765
(రెసిడెన్షియల్ 38,303+కమర్షియల్ 26,462)
ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ అయినవి
43,891 (67.77%)
రెసిడెన్షియల్ 26,060 + కమర్షియల్ 17,831
రిజిస్ట్రేషన్ కావాల్సిన ప్లాట్లు: 20,874
రెసిడెన్షియల్ 12,243 + కమర్షియల్ 8,631


హైకోర్టు భవనానికి ప్రస్తుతం ఖరారైన టెండర్ విలువ
రూ.924.64 కోట్లు
2018లో ఖరారైన టెండర్ విలువ రూ.860 కోట్లు
గతంలో తాత్కాలిక హైకోర్టు ఖర్చు రూ.173 కోట్లు
అసెంబ్లీ భవనానికి ప్రస్తుతం ఖరారైన టెండర్ విలువ
రూ.724.69 కోట్లు
2018లో ఖరారైన టెండర్ విలువ రూ.555 కోట్లు
గతంలో తాత్కాలిక అసెంబ్లీ ఖర్చు రూ.180 కోట్లు
సచివాలయం +HOD టవర్లకు గతంలో ఖరారైన టెండర్ల విలువ
రూ.2,271 కోట్లు
అవే టవర్లకు ఇప్పుడు టెండర్ల విలువ రూ.4,689 కోట్లు


2018లో రూ.48 వేల కోట్ల పనులకు
ఇప్పుడు రూ.77వేల కోట్లా?
2014-19 మధ్య కాలంలో 5 ఏళ్లలో ఏం చేశారంటే..?
టెండర్లు పిలిచిన పనుల విలువ రూ.41,170.78 కోట్లు
ఇందులో చేసిన పనుల విలువ రూ.5,587.28 కోట్లు
చెల్లించిన బిల్లులు రూ.4,318.67 కోట్లు
పెండింగ్ బిల్లులు రూ.1,268.61 కోట్లు
2014-19 మధ్య చేపట్టిన పనుల విలువ అప్పట్లో రూ.41,170 కోట్లు
మిగిలిపోయిన పనుల విలువ రూ.35,583.50 కోట్లు
ప్రస్తుత SOR ప్రకారం అదే పనుల విలువ రూ.48,849.2 కోట్లు
ఇవే పనులు ఇప్పుడు రూ.77 వేల కోట్లు
అవుతుందంటున్న సీఎం
ఇది దోపిడీ కాదంటారా?


అమరావతి కోసం 2014-19 మధ్య అప్పులు
హడ్కో - రూ.1,275 కోట్లు
15 ఏళ్లలో ఏడాదికి చెల్లింపు రూ.106.70 కోట్లు
అమరావతి బాండ్స్ - రూ.2,000 కోట్లు
10 ఏళ్లలో ఏడాదికి చెల్లింపు రూ.886.76 కోట్లు
బ్యాంకుల కన్సార్టియం (UBI+IB+BOB) - రూ.2,060 కోట్లు
14 ఏళ్లలో ఏడాదికి చెల్లింపు రూ.124 కోట్లు
ఈ మూడు రకాల అప్పుల మొత్తం: రూ.5,335 కోట్లు
వీటిపై ఏటా చెల్లిస్తున్న మొత్తం: రూ.1,117.46 కోట్లు
రూ.5,335 కోట్ల అప్పులకు ఏడాదికి రూ.1,117 కోట్లు చెల్లిస్తే..
రూ.77 వేల కోట్లకు ఏటా ఎంత చెల్లించాలి?



## అక్రమ బియ్యం రవాణాకు ఊతం.. సీజ్ ద షిప్ నాటకం

రేషన్ బియ్యంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రోజుల తరబడి సీజ్ ద షిప్ హై డ్రామా నడిపించారు. కాకినాడ పోర్టులో స్టెల్లా షిప్ లో ఉన్న బియ్యాన్ని రేషన్ బియ్యమని నమ్మించడానికి చేసిన కుట్రలన్నీ విఫలమ య్యాయి. చివరికి కేంద్ర ప్రభుత్వం జోక్యంతో డ్రామాలు ఆపి ఆ షిప్ ను ఆఫ్రికాకు సాగనంపారు. 2025 జనవరి 6న స్టెల్లా షిప్ కాకినాడ తీరం నుంచి వెళ్లిపోయింది.

**సీజ్ చేసే అధికారం లేకున్నా..పవన్ హంగామా**

2024 నవంబర్ 28న పవన్ కళ్యాణ్ నౌకలో పీడీఎస్ బియ్యం తనిఖీకి వచ్చి సినిమాటిక్‌గా 'సీజ్ ద షిప్' అంటూ అధికారులను ఆదేశించారు. అయితే, ఇంటర్నేషనల్ మెరైన్ చట్టం ప్రకారం షిప్‌ను సీజ్ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో లేదు. షిప్‌ను సీజ్ చేయడానికి అవకాశం లేదని, బియ్యం ఉన్న కంటైనర్‌ను మాత్రమే సీజ్ చేయగలమని విశాఖ కస్టమ్స్ అండ్ సెంట్రల్ ఎక్సైజ్ అధికారులు స్పష్టం చేశారు. నౌకలో 28 ఎగుమతి కం పెనీలకు చెందిన 38 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ఉంది. ఇదంతా నవంబర్ 28కి ముందే లోడింగ్ జరిగింది. మరో 14 వేల మెట్రిక్ టన్నులు లోడింగ్ చేయాల్సిన తరుణంలో నిలిపివేశారు. పవన్ హంగామా చేసిన రోజు నుంచి ముందుగా నిర్దేశించిన నౌక క్లియరెన్స్ తేదీ దాటిన ప్రతి రోజుకు యాజమాన్యం డెమరేజ్ చెల్లించాల్సి వచ్చింది.. డెమరేజ్ ఎవరు చెల్లించాలనే దానిపై పోర్టులో ఎగుమతిదారుల మధ్య పంచాయితీ నడిచింది.

**లారీల అక్రమ బియ్యం సక్రమం అయిపోయాయి..**

కాకినాడ నుంచి బిబో ఇంటర్నేషనల్ సంస్థ విశాఖ పోర్టుకు తెచ్చిన 8 లారీల లోడు (259 టన్నులు) మొత్తం రేషన్ బియ్యమే అని మంత్రి, అధికారులు, ప్రత్యేక బృందాలు 2025 జనవరి 2న ప్రక-టించాయి. 48 గంటల్లో సమగ్ర డాక్యుమెంట్లు తేకపోతే బియ్యాన్ని ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించారు. ఇంతలో మంత్రి అనుచరులు రంగప్రవేశం చేసి, సీను మొత్తాన్ని మార్చేశారు. ఆ బియ్యం రేషన్ బియ్యం కాదని క్లీన్‌చిట్ ఇచ్చేశారని కొందరు అధికారులే చెబుతున్నారు. దీని వెనుక అవినీతి జరిగిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## మైనింగ్ డాన్ వేమిరెడ్డి అరాచకాలు

కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నెల్లూరు జిల్లాలో మైనింగ్ కార్యకలాపాలను టీడీపీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శాసిస్తున్నారు. అధికార బలంతో తన రెండు కం పెనీలు తప్ప ఇంకెవ్వరూ క్వార్ట్జ్ మైనింగ్ చేయడానికి వీ-ల్లేకుండా మైనింగ్ కార్యకలాపాలను అడ్డుకుంటున్నారు. వెంకటగిరి రాజాల మైన్స్ సహా జిల్లాలో చాలా మైన్స్ ను మూతవేయించారు. మైనింగ్ సామ్రాజ్యానికి తానే రాజు అన్నట్లుగా ఎంపీ వేమిరెడ్డి వ్యవహరిస్తున్నారు. జిల్లాలో గత ఎన్నికల ముందు వరకు దాదాపు 20 నుంచి 25 మంది ఎగుమతిదారులుండేవారు. వారందరినీ ఆయన బెదిరించి వారి మైనింగ్ ను అడ్డుకున్నారు. మైనింగ్ చేస్తే తన కం పెనీల కిందే చేయాలని హుకుం జారీ చేశారు. వారికి సరెండర్ అయిన వారి మెటీరియల్‌ని మాత్రమే తమ రెండు కం పెనీల ద్వారా ఎక్స్ పోర్ట్ చేస్తున్నారు.

## 12 నెలల్లో 185కి పైగా రహస్య జీవోలు

ప్రతిపక్షంలో ఉండగా పారదర్శకతపై లెక్చర్లు దంచిన కూటమి నేతలు తాము అధికారంలోకి వచ్చాక అడ్డగోలుగా రహస్య జీవోలు జారీ చేస్తున్నారు. కేవలం 12 నెలల్లోనే ఏకంగా 185 రహస్య జీవోలు ఇచ్చారు. రెవెన్యూ శాఖలో అత్యధికంగా 80 రహస్య జీవోలు, హోంశాఖ లో 29, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు సంబంధించి 18 జీవోలు, పంచాయతీ రాజ్ శాఖలో 10 జీవోలు, రవాణా శాఖలో 6, ఫైనాన్స్ శాఖలో 5, పర్యావరణం మరియు అటవీ శాఖలో 5, వ్యవసాయ శాఖలో 3, సాధారణ పరిపాలన శాఖలో 2 ఇలా మరికొన్ని కలిపి మొత్తం 185 రహస్య జీవోలు జారీ చేశారు. 2014-19 మధ్య అప్పటి చంద్రబాబు సర్కారు 1661 సీక్రెట్ జీవోలు జారీ చేసింది. రహస్య జీవోలపై గతంలో హడావుడి చేసిన ఇప్పటి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు.






## మూడు విమానాలు.. మూడు హెలికాప్టర్లతో డ్రామాలు

రాష్ట్రంలో కూటమి నేతల గగన విహారానికి కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది. ఒకవైపు సంక్షేమ పథకాలకు డబ్బులివ్వలేమంటూనే తమ విమానయానానికి కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు. గతంలో సీఎంలు మాత్రమే ప్రత్యేక విమానాల్లో ప్రయాణిస్తే.. ఇప్పుడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ తదితరులు చీటికీ మాటికీ స్పెషల్ ఫ్లైట్లలో ప్రయాణిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఆర్థిక సంవత్సరం త్రైమాసికానికి రూ.19.12 కోట్లు గ్రాంటును కూటమి సర్కారు మంజూరు చేసింది. మరోవైపు ఇటీవలే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌తో సహా ఇతర మంత్రుల సౌకర్యార్థం విలాసవంతమైన ఎయిర్‌బస్ హెచ్ 160 హెలికాప్టర్‌ను ప్రభుత్వం కొనుగోలు చేసింది. చిప్సాన్ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా ఈ హెలికాప్టర్ కొనుగోలుకు గతంలోనే ఆర్డర్ ఇచ్చినట్లు సమాచారం. కాగా, హెలికాప్టర్ కొనుగోలు ప్రక్రియ ముందస్తుగానే ఖరారైనప్పటికీ, ప్రభుత్వం కేవలం కంటితుడుపు కోసం ఒక కమిటీని నియమించిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ కమిటీ నియామకం ప్రజలను మభ్యపెట్టేందుకు, కొనుగోలులో పారదర్శకత ఉన్నట్లు చూపించేందుకేనని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీకెండ్ షికార్లలో భాగంగా ప్రతి శుక్రవారం, శనివారం లోకేష్, చంద్రబాబు, పవన్ స్పెషల్ ఫ్లైట్లో హైదరాబాద్ పోతారు. ఇలా ముగ్గురూ ప్రత్యేక హెలీకాప్టర్, ప్రత్యేక విమానాల్లో ప్రయాణిస్తూ డ్రామాలు ఆడుతున్నారు.



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

VIP – Constitution of Expert Committee to study the functionality of the present helicopter and also recommend the Models for replacement of the helicopter for usage of the Hon'ble Chief Minister and other VIPs - Orders – Issued.

GENERAL ADMINISTRATION (PROTOCOL.A) DEPARTMENT

G.O.RT.No. 914 Dated: 13-05-2025
Read the following:

1. From the Addl. Director General of Police, Intelligence, Vijayawada Lr. No.ID No.22/SSG1/2025, Dt.22.04.2025
2. From the Managing Director, AP Aviation Corporation, Vijayawada Lr. No. APACL/Ops/COO/15-25, Dt.07.05.2025.

****

**ORDER:**

In the circumstances reported by the Addl. Director General of Police, (Intelligence) and the Managing Director, AP Aviation Corporation, in the letters 1st and 2nd read above respectively, Government, after careful examination, hereby constitute an Expert Committee with the following officers, to study the functionality of the present helicopter and also recommend the Models for replacement of the helicopter for usage of the Hon'ble Chief Minister and other VIPs:

| S. NO. | Designation | |
|---|---|---|
| 1. | Principal Secretary to Govt, (Poll), General Administration Department, | Chairman |
| 2. | Secretary to Govt, Finance, (In-charge for GAD in Finance Department) | Member |
| 3. | Additional Director General of Police (Intelligence) **Or** his representative responsible for HCM security | Member |
| 4. | Representative from local DGCA Office (From DAW, Hyderabad office) | Member |
| 5. | Managing Director, APACL | Member Convenor |

2. The Committee shall submit its report to Government within two months.

3. The Additional Director General of Police, (Intelligence), and the Managing Director, AP Aviation Corporation, Vijayawada shall take further action accordingly, in the matter.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

K. VIJAYANAND
CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Committee Members *through* the Managing Director, AP Aviation Corporation Ltd., Vijayawada.
The Additional Director General of Police, (Intelligence), Vijayawada
The Managing Director, AP Aviation Corporation Ltd., Vijayawada
**Copy to:**
The Director General of Police, AP, Mangalagiri
PS to Prl. Secretary to HCM,
PS to Chief Secretary to Government
The PS to Prl. Secy to Government (Poll)

//FORWARDED:: BY ORDER//

SECTION OFFICER (SC)






రాష్ట్రంలో ఇప్పుడు కన్సల్టెంట్లు, అడ్వైజర్ల రాజ్యం నడుస్తోంది. కూటమి సర్కారు కన్సల్టెంట్లు, సలహాదారుల పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోంది. అవసరం లేకున్నా నేతల సిఫార్సులతో వివిధ శాఖల్లో కన్సల్టెంట్లను నియమిస్తోంది. కన్సల్టెన్సీ సేవల పేరుతో అస్మదీయ కం పెనీలకు లక్షల రూపాయలు చెల్లిస్తోంది. ఇక సలహాదారులుగా

# కన్సల్టెన్సీల రాజ్యం.. అడ్వైజర్ల భోజ్యం

## భారీగా ప్రజాధనం దుర్వినియోగం

తమకు నచ్చిన వారిని నియమించి వారికి లక్షల రూపాయల జీతాలు, హౌస్ రెంట్ అలవెన్స్, కార్లు, ఇతర సదుపాయాలు కల్పిస్తోంది. అంతేకాదు.. సీఎంవోకు అనుబంధంగా కొత్త బృందాలు ఏర్పాటు చేసి ఖజానా నుంచి కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలకు డబ్బులు లేవంటున్న కూటమి ప్రభుత్వం అనుచరులకు దోచిపెడుతోంది. వైయస్సార్ సీపీ ప్రభుత్వంలో సలహాదారుల నియామకాలపై లెక్కలేనన్ని దుష్ప్రచారాలు చేసిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు తమ వారికి సలహాదారులు, కన్సల్టెంట్ పోస్టులు కట్టబెట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

### రెడ్ బుక్ అమలులో సలహాదారు బిజీ బిజీ..

మాజీ డీజీపీ, రిటైర్డ్ పోలీసు అధికారి ఆర్ పీ ఠాకూర్ ను ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ ప్రభుత్వ సలహాదారుగా నియమించారు. నెలకు రూ.2.5 లక్షలు చొప్పున జీతం చెల్లించడంతో పాటు అంతకు మించి కారు, ఇంటి, సిబ్బంది అలవెన్స్ అందిస్తున్నారు.రెడ్ బుక్ రాజ్యాంగం అమలులో పోలీసు అధికారులను, వైయస్సార్ సీపీ నాయకులను, సోషల్ మీడియా యాక్టివిస్టులను అరెస్టు చేయించడం, వారు బయటికి రాకుండా బీఎన్ ఎస్ 111 వంటి సెక్షన్లను పెట్టించడం వంటి కుట్రల్లో ఈయన కీలక పాత్ర పోషిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 11 | RT-574 | 19/03/2025 | Others | ADVISORS – Appointment of Smt. Suchitra Ella, Padma Bhushan awardee, Entrepreneur and Co-Founder & MD Bharat Biotech as Honorary Advisor (Handlooms & Handicrafts Development) to Government of Andhra Pradesh in the Cabinet Rank– Orders – Issued. | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 12 | RT-573 | 19/03/2025 | Others | ADVISORS – Appointment of Sri G.Satheesh Reddy, Former Chairman, DRDO and Former Scientific Advisor to Raksha Mantri, as Honorary Advisor (Aerospace & Defence Manufacturing Hub) to Government of Andhra Pradesh in the Cabinet Rank– Orders – Issued. | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 13 | RT-536 | 13/03/2025 | Others | ADVISORS – Appointment of Dr.Nori Dattatreyudu as Advisor to Government of Andhra Pradesh (Preventive, Curative and Affordable Cancer Care) in the Cabinet Rank – Orders – Issued. | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 14 | RT-232 | 01/02/2025 | Others | ADVISORS- Appointment of Sri R.P. Thakur, Rtd. I.P.S., as Advisor to Government of Andhra Pradesh– Orders– Issued. | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 15 | RT-1937 | 10/11/2024 | Others | ADVISORS – Appointment of Sri Chaganti Koteshwara Rao as Advisor to Government of Andhra Pradesh (Students - Ethics & Values) in the Cabinet Rank – Orders – Issued. | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 16 | RT-1936 | 10/11/2024 | Others | ADVISORS – Appointment of Sri Mohammed Ahmed Shariff as Advisor to Government of Andhra Pradesh (Minority Affairs) in the Cabinet Rank – Orders – Issued. | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 17 | RT-1149 | 30/06/2024 | Others | Advisors - Resignation of Dr. Shilpa chokupalli, New Delhi for the post of Advisor to Government (Health)- Accepted - Orders - Issued | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 18 | RT-1083 | 19/06/2024 | Others | ADVISORS - Sri M. Venkateswara Rao, Engineer-in-Chief (Retired) Appointment as Advisor, Water Resources Development - Orders - Issued | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 19 | RT-1029 | 06/06/2024 | Others | Advisors - General Administration Department - Advisors to Chief Minister and Advisors to Government - Relief - Orders - Issued | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 20 | RT-317 | 29/08/2024 | Service Matter | Establishment – Advisors – Sri N.Kannaiah Naidu, National Expert in Hydraulic Gates & Handling Equipment – Appointment as Adviser (Mechanical) to Water Resources Department, A.P. – Orders – Issued. | ICD01 - WATER RESOURCES | SERVICES-II | 0 |
| 1 | RT-994 | 21/05/2025 | Others | Advisors – Sanction of one time grant of Rs. 70,000/- to Sri Mohammed Ahmed Shariff, Advisor to Government of A.P. (Minority Affairs) in the Cabinet Rank towards purchase of Furniture & Crockery for the usage in his residence - Orders – Issued. | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 2 | RT-884 | 08/05/2025 | Others | ADVISORS – Appointment of Dr. Arja Srikanth, IRTS (1996) as Special Commissioner, A.P. Bhavan, New Delhi - Orders – Issued. | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 3 | RT-874 | 07/05/2025 | Others | ADVISORS – Appointment of Dr. Ashok Kumar Jain, IFS (Retd.) as Advisor to Govt. of Andhra Pradesh, in A.P. Bhavan, New Delhi - Orders – Issued. | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 4 | RT-863 | 06/05/2025 | Others | Advisors – Sri R.P. Thakur, IPS (Retd.), Advisor to Govt. of Andhra Pradesh - Terms and conditions issued -Modification orders – Issued. | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 5 | RT-712 | 15/04/2025 | Others | Advisors – Sri R.P. Thakur, IPS (Retd.) Advisor to Govt. of Andhra Pradesh- Terms and Conditions - Orders – Issued | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 6 | RT-708 | 15/04/2025 | Others | ADVISORS - Appointment of Sri P. Mallikarjuna Rao, IFS (Retd.), former PCCF (HoFF), as Advisor to Government (Forest Development Activities) for a period of two years – Orders – Issued. | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 7 | RT-702 | 11/04/2025 | Others | ADVISORS – Dr. K. P. C. Gandhi, Forensic Scientist & former Director of Andhra Pradesh Forensic Science Laboratory, appointed as Honorary Advisor (Forensic Sciences) to Government of Andhra Pradesh in the Cabinet Rank– Amendment – Issued. | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 8 | RT-605 | 25/03/2025 | Others | ADVISORS – Sri Sreedhara Panicker Somanath, Professor, Vikram Sarabhai Space Center – Appointed as Honorary Advisor (Space Technology) to Government of Andhra Pradesh in the Cabinet Rank– Further Orders – Issued. | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 9 | RT-576 | 19/03/2025 | Others | ADVISORS – Appointment of Sri Sreedhara Panicker Somanath, Professor, Vikram Sarabhai Space Center as Honorary Advisor (Space Technology) to Government of Andhra Pradesh in the Cabinet Rank– Orders – Issued. | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |
| 10 | RT-575 | 19/03/2025 | Others | ADVISORS – Appointment of Dr.K.P.C.Gandhi, Forensic Scientist & former Director of Andhra Pradesh Forensic Science Laboratory as Honorary Advisor (Forensic Sciences) to Government of Andhra Pradesh in the Cabinet Rank– Orders – Issued. | GAD01 - GENERAL ADMINISTRATION | POLL-A | 0 |

### పార్టీ కార్యక్రమాలు.. ప్రచారానికే..

గత ఎన్నికల్లో టీడీపీకి ఎన్నికల వ్యూహకర్తగా పని చేసిన రాబిన్ శర్మ టీమ్ లోని సభ్యులను ప్రభుత్వంలోకి తీసుకుని వారికి భారీ వేతనాలు కట్టబెడుతున్నారు. ప్రభుత్వానికి సహాయకారిగా ఉంటారంటూ పైకి కవరింగ్ చేసినా పార్టీ కార్యక్రమాలు, టీడీపీ వ్యవహారాలు చూసుకోవడమే వీరి ఎజెండా. ఇటీవల పీ4 అమలులో భాగంగా రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలకు ఒక్కొక్కరు చొప్పున 175 యంగ్ ప్రొఫెషనల్స్ ను ప్లానింగ్ బోర్డు ద్వారా నియమించేందుకు కూటమి సర్కారు ఉత్తర్వులిచ్చింది. కాంట్రాక్టు విధానంలో వీరిని నియమించి రూ.60 వేలు చొప్పున జీతం ఇస్తామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ లెక్కన 175 నియోజకవర్గాలకు ఏటా రూ.12.60 కోట్లు వారికి వేతనాల రూపంలో చెల్లిస్తారు. వీరే కాకుండా రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో ఒక బృందాన్ని మంత్రులందరి వద్ద నియమించారు. ఎన్నికల్లో సామాన్య నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, లేదంటే నెలకు రూ.3 వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఇచ్చిన హామీని విస్మరించి ఇప్పుడు కూటమి పార్టీలకు చెందిన వారికి లేదా కన్సల్టెన్సీ పేరుతో కార్పొరేట్ సంస్థలకు భారీగా ఉపాధి కల్పిస్తున్నారనే అభిప్రాయాన్ని ఉద్యోగ వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి.



డిజిటల్ కాపీ కోసం
QR Code
స్కాన్ చేయండి

## 2019-2020

# చరిత్ర గతిని మార్చి నవశకాన్ని లిఖించి..

2019 మే 30న అధికారం చేపట్టిన వైయస్ జగన్.. ఏడాది పాలనలో సంక్షేమ సంతకం చేశారు. వినూత్న, విప్లవాత్మక నిర్ణయాలకు శ్రీకారం చుట్టడం ద్వారా చరిత్ర గతిని మార్చారు. ప్రతి గడపకు ప్రభుత్వ సేవలను తీసుకెళ్లిన ఘనతను సొంతం చేసుకున్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజే పెన్షన్‌లను రూ.2,250కి పెంచుతూ మొదటి సంతకం చేసి 'ఎన్నికల మేనిఫెస్టో' అమల్లో తొలి అడుగే బలంగా వేశారు. పిల్లలందరినీ బడులకు పంపేలా తల్లులకు ఆర్థికంగా ఊతమిచ్చేలా 'అమ్మ ఒడి' కింద రూ.15 వేలు అందజేయడంతోపాటు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా.. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 'నాడు–నేడు' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. పిల్లలకు ఉచితంగా పుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫామ్‌లు తదితరాలు సమకూర్చేలా 'విద్యా కానుక'.. ఉన్నత చదువులను నిరుపేద విద్యార్థులకు అందించే లక్ష్యంతో ఫీజు రీయింబర్స్ చేయడానికి 'విద్యా దీవెన'.. ఉన్నత చదువులు చదివే విద్యార్థుల వసతి, హాస్టల్ ఖర్చుల కోసం 'వసతి దీవెన' పథకాలు ప్రారంభించారు. తొలి ఏడాదే గ్రామ సచివాలయాల్లో 1.34 లక్షల మంది ఉద్యోగులను, 2.75 లక్షల మందిని వలంటీర్లుగా నియమించారు. పరిశ్రమల్లో స్థానికులకే 75 శాతం ఉద్యోగాలు ఇవ్వాలని చట్టం చేసి ఉపాధికి ఢోకా లేకుండా చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన చేయడం ద్వారా పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం నుంచి ఉపాధికి భరోసా కల్పించేలా సంస్కరణలను అమలు చేశారు.



# మేనిఫెస్టోకు సిసలైన నిర్వచనం

- టీడీపీ సర్కార్ చేసిన అప్పుల వల్ల రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, లాక్ డౌన్ నేపథ్యంలో ప్రభుత్వ ఆదాయం తగ్గిపోయినప్పటికీ, సంక్షేమ పథకాల అమలుకు బ్రేక్ వేయకుండా.. నిధులు విడుదల చేశారు.
- నామినేటెడ్ పదవులు, పనుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఏకంగా చట్టం తీసుకొచ్చారు. మహిళల భద్రత కోసం దేశం యావత్తు మనవైపు చూసేలా 'దిశ' చట్టం చేశారు.



## పండగలా వ్యవసాయం

పెట్టుబడులకు రైతులు ఇబ్బందులు పడకుండా 'రైతు భరోసా' కింద ఏటా రూ.13,500ను ప్రభుత్వం అందజేసింది. రాయితీపై విత్తనాలు, ఎరువులను సరఫరా చేసింది. వ్యవసాయ సహాయకుల ద్వారా పంటల సాగులో సలహాలను అందజేసింది. పెట్టుబడి నుంచి పంట కొనుగోలు వరకూ.. రైతుకు ప్రభుత్వం దన్నుగా నిలవడంతో వ్యవసాయం పండగలా మారింది.

## సుపరిపాలన.. పారదర్శకత..

- సుపరిపాలన అందించడానికి విప్లవాత్మక సంస్కరణలకు సీఎం వైఎస్ జగన్ శ్రీకారం చుట్టారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయడం కోసం దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని రీతిలో సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు.
- టీడీపీ సర్కార్ ఇంజనీరింగ్ పనుల్లో పాల్పడిన అక్రమాలను ప్రక్షాళన చేసి.. వాటికి రివర్స్ టెండరింగ్ నిర్వహించడం ద్వారా తొలి ఏడాదిలోనే రూ.2,080 కోట్లను ఖజానాకు మిగిల్చారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని రీతిలో ఈ ఏడాది రికార్డు స్థాయిలో గోదావరి, కృష్ణా, వంశధార, పెన్నా, నాగావళి నదీ జలాలను ఆయకట్టుకు అందించడంలో సర్కార్ విజయవంతమైంది. ఖరీఫ్‌లో కోటి ఎకరాలకు.. రబీలో 20.77 లక్షల ఎకరాలకు నీళ్లందించడం వల్ల రికార్డు స్థాయిలో దిగుబడులు వచ్చాయి.
- తొలి ఏడాదిలోనే 39 భారీ, మధ్య తరహా పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించేలా చేశారు. దీనివల్ల 34,822 మందికి ఉపాధి దొరికింది. కొత్తగా ఏడాదిలో 13,122 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. వీటి వల్ల రూ.2503 కోట్ల పెట్టుబడితో 63,897 మందికి ఉద్యోగాలు వచ్చాయి. ప్రభుత్వ పారదర్శక విధానాల వల్ల రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చారు.

# కరోనాపై యుద్ధంలో వైయస్ జగన్ మార్కు

వందేళ్లకు ఒకసారి వచ్చే ఉపద్రవం.. ఒక్కసారిగా చుట్టుముట్టి రాష్ట్రాన్ని వణికించింది.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అప్పటికి అధికారంలోకి వచ్చి 10 నెలలు కూడా కాలేదు.. చంద్రబాబు హయాంలో జరిగిన ఆర్థిక విధ్వంసాన్ని చక్కదిద్ది.. రాష్ట్రంలో సంక్షేమాన్ని పట్టాలెక్కిస్తున్న వేళ.అయితే నాటి సీఎం జగన్ చేతులెత్తేయలేదు.. కరోనా వైరస్ పై పోరాటంలో తన వలంటీర్ల సైన్యాన్ని మోహరించారు. వందలాది ఆస్పత్రుల్ని కోవిడ్ చికిత్సా కేంద్రాలుగా మార్చి లక్షలాది మంది ప్రాణాలు కాపాడారు. కరోనా కట్టడికి క్వారంటైన్ కేంద్రాలు తెరిచి వారికి భరోసా కల్పించారు. సొంతవారే ఆదరించని ఆ కష్టకాలంలో వలంటీర్లు, ఏఎన్ఎంలు అనునిత్యం ప్రజా సేవలో నిమగ్నమయ్యారు. అందుబాటులో ఉన్న ఆస్పత్రులన్నీ కరోనా చికిత్సా కేంద్రాలుగా మార్చి ఉచితంగా వైద్య సేవలందించారు. కరోనా బాధితులకు పౌష్టికాహారంతో పాటు ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందించారు.



నాటి వైయస్ జగన్ వర్చువల్ గా 144 ఆక్సిజన్ ప్లాంట్లు ప్రారంభిస్తున్న దృశ్యం

## పక్కా ప్రణాళికతో కోవిడ్‌పై యుద్ధం.. జగన్ సర్కారు సూపర్ సక్సెస్

- రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్న వేళ విరుచుకుపడ్డ కరోనా మహమ్మారి
- ప్రాణాలకు ఎదురొడ్డి కరోనాపై పోరాడిన వలంటీర్లు, ఏఎన్ఎంల సైన్యం
- రికార్డు స్థాయిలో కోవిడ్ పరీక్షలు, వ్యాక్సిన్ల పంపిణీ
- కోవిడ్ నిర్ధారణకు నెలల వ్యవధిలోనే 150 ల్యాబ్ ల ఏర్పాటు
- వందల ఆస్పత్రులు, క్వారంటైన్ కేంద్రాల్లో బాధితులకు ఉచిత చికిత్స
- బాధితులు త్వరగా కోలుకునేలా పౌష్టికాహారం పంపిణీ
- ఆక్సిజన్ కొరత లేకుండా రూ.200 కోట్లతో ప్లాంట్ల ఏర్పాటు..
- 24 వేల పడకలకు నిరంతరం ఆక్సిజన్ సౌకర్యం
- చివరి దశలో ఉన్న 2,06,721 మంది ప్రాణాలు కాపాడిన జగన్ ప్రభుత్వం
- ఆరోగ్యశ్రీలోకి కరోనా వైద్యం. పేద, ధనిక తేడా లేకుండా రూ.749.77 కోట్ల ఖర్చు. కరోనా కట్టడికి రూ.4 వేల కోట్లకుపైగా వ్యయం
- వైరస్ కట్టడికి ప్రభుత్వ చర్యల్ని ప్రశంసించిన నీతి ఆయోగ్, ప్రముఖులు
- కోవిడ్ పై పోరులో వలంటీర్ల సైన్యం

కరోనా మహమ్మారి విజృంభించిన వేళ.. అందరిలోనూ భయం.. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాల్లో-నూ ఎవరి జాగ్రత్త వారికేనంటూ చేతులేత్తేశారు. అయితే జగన్ మాత్రం ధైర్యంగా కోవిడ్ విపత్తుకు ఎదురొడ్డా-రు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కరోనా చిన్నాభిన్నం చేసినా దాన్ని లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలు కాపాడడంపైనే దృష్టంతా పెట్టారు. కరోనా వల్ల రాష్ట్రానికి దాదాపు రూ. 30 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. అయినా జగన్ డబ్బులు లెక్క చూడకుండా వలంటీర్లు, ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో ప్రజలకు అవసరమైన సాయం అందించారు. నిరంతరం కోవిడ్ పరీక్షలు చేయిస్తూ కరోనా సోకిన వారికి క్వారంటైన్ కేంద్రాలు. అస్పత్రుల్లో అన్ని వసతులు కల్పిస్తూ చికిత్స అందించారు. కరోనా కుడి. బాధితులకు అందుతున్న సాయం చూసి తెలం-గాణలో ఉండే ఆంధ్ర ప్రజలు ఆశ్చర్యపోయారు. తమ ఊళ్లలో కుటుంబసభ్యులు, బంధువు లకు అందుతున్న సేవలు, తను రాష్ట్రంలో సేవలతో పోల్చుకుని ప్రశంసలతో ముంచెత్తారు.



### టెస్ట్, ట్రేస్, ట్రీట్ వ్యూహం

ముందుగా వలంటీర్లు, ఇతర ప్రభుత్వ సిబ్బంది విదేశాల నుంచి వచ్చిన ప్రయాణి-కులను గుర్తించి, వారిని హోం ఐసోలేషన్లో ఉంచేవారు. వైద్య పరీక్షలు నిర్వహించేవారు. హోం ఐసోలేషన్ కిట్లు అందించడంలో వలంటీర్లు కీలకంగా వ్యవహరించారు. టెస్ట్, ట్రేస్, ట్రీట్ (టీటీటీ) వ్యూహం అమలులో వారి సేవలు అద్వితీయం. 2018 మే నెలా-ఖరులో వైఎస్సార్సీపీ ప్రభుత్వం కొలువైన నాటికి రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య రం గం అస్తవ్యస్తంగా ఉంది. అస్పత్రుల్లో వైద్యులు, పరికరాలు, ఇతర వసతుల కొరత తీవ్రంగా ఉండేది.

### నెలల వ్యవధిలోనే 150 కోవిడ్ నిర్ధారణ ల్యాబ్ లు

2020లో తొలి కేసు నమోదైనప్పుడు రాష్ట్రంలో ఒక్క వైరస్ పరీక్షా కేంద్రం లేదు. పుణెకు పంపి ఫలితాల కోసం రోజులు తరబడి చూడాల్సిందే. ఈ పరిస్థితుల నుంచి 150 ఆర్టీపీసీఆర్, ట్రూ నాట్, ఇతర ల్యాబ్ లను అభివృద్ధి చేశారు. వైరస్ వ్యాప్తి ఉధృతంగా ఉన్న సమయంలో రోజుకు 80 వేల నమూనాలు పరీక్షించారు. 122 మొబైల్ టెస్టింగ్ బస్సుల ద్వారా పట్టణాలు, నగరాలు, గ్రామాల్లో పరీక్షలు నిర్వహిం రెండో దశ కరోణా వ్యాప్తి అనంతరం కొత్త వేరియంట్ లను పసిగట్టడానికి వీలుగా జీనోమ్ సీక్వెన్సింగ్ ల్యాబులను విజయవాడలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వాస్పత్రులు, ఐసోలేషన్ సెంటర్ లో కరోనా బాధితులకు వైద్య సేవలు అందించడానికి పెద్ద ఎత్తున నియామకాలను చేపట్టారు. శాశ్వత ప్రాతిపదికన 8.712, తాత్కాలిక ప్రాతిపదికన మరో 21,662 పో-స్టులను భర్తీ చేశారు. కాంట్రాక్ట్ ప్రాతిపదికన  పనిచేసిన ఉద్యోగులకు తర్వాత చేపట్టిన నియామకాల్లో ప్రత్యేక వెయిటేజ్ కల్పించారు.

### 638 కోవిడ్ ఆస్పత్రులు, 119 కోవిడ్ కేర్ సెంటర్లు

వైరస్ వ్యాప్తి తొలి నాళ్లలో రెండు ఆసుపత్రుల్లో 210 పడకలతో కరోనా చికిత్స ప్రారంభించారు. మొదటి దశలో ఆసుపత్రుల సంఖ్య 203కు పెంచగా.. 37,044 పడకలు ఏర్పాటున చేశారు. మూడో వేవ్ నాటికి 638 ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో 50,711 పడకలకు సేవలు విస్తరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 కోవిక్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేసి వాటిల్లో 55430 పడకలు అందుబాటులోకి తెచ్చారు. స్వల్ప లక్షణాలున్న బాధితులకు వీటిల్లో సేవలు అందించారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

వైద్యం కోసం పేదలు అప్పుల పాలు కాకూడదన్నది నాటి సీఎం వైఎస్ జగన్ అభిలాష. ప్రైవేటు ఆస్పత్రులకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి 'నాడు–నేడు'కు శ్రీకారం చుట్టారు. డాక్టర్లు, నర్సులు తదితర ఉద్యోగాలు భర్తీ చేయాలని ఆదేశించారు. ఏడాదికి రూ.5 లక్షల వరకూ ఆదాయం ఉన్న వారందరినీ ఆరోగ్యశ్రీ పరిధిలోకి తెచ్చారు. వైద్య చికిత్స వ్యయం రూ.వెయ్యి దాటితే.. వాటిని ఆరోగ్యశ్రీ కింద చెల్లింపులు చేయాలని నిర్ణయించారు. మద్యం దుకాణాల సంఖ్య గణనీయంగా తగ్గించారు. మద్యం సీసాను ముట్టకోవాలంటేనే షాక్ కొట్టేలా ధరలు పెంచారు. విదేశాల నుంచి వచ్చిన వారిని క్వారంటైన్‌లో ఉంచి, వైద్య సేవలు అందించడం.. ఎక్కువ పరీక్షలు చేయడం ద్వారా బాధితులను గుర్తించి ఆసుపత్రుల్లో చికిత్స అందించడం ద్వారా కరోనా వ్యాధి విస్తరణకు అడ్డుకట్ట వేయడంలో సీఎం వైఎస్ జగన్ విజయం సాధించారని వైద్య నిపుణులు ప్రశంసించారు.









# ప్రజా గొంతుకై..

## 2024-25లో వైయస్ జగన్ మోహన్ రెడ్డి

**06.06.2024 & 07.06.2024 & 10.06.2024 & 11.06.2024 :** గెలిచిన ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు ఎమ్మెల్సీలు, ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలిశారు.

**13.06.2024 :** పార్టీ ఎమ్మెల్సీలతో సమావేశమైన వైయస్ జగన్. ఫలితాలను చూసి నిబ్బరాన్ని కోల్పోవద్దని సూచించారు.

**21.06.2024 :** అసెంబ్లీలో శాసనసభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వైయస్ జగన్.

**22.06.2024 & 23.06.2024 & 24.06.2024 :** వైయస్సార్ జిల్లా పులివెందుల పర్యటనలో వైయస్ జగన్. ఎవరూ అధైర్యపడొద్దని కార్యకర్తలకు ధైర్యం చెప్పిన జననేత. పులివెందులలో అనారోగ్యంతో మరణించిన పార్టీ నాయకుడు సంకిరెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు.



**19.07.2024 : పల్నాడు జిల్లా వినుకొండలో పర్యటన. రషీద్ కుటుంబానికి పరామర్శ.** వినుకొండలో అత్యంత టీడీపీ కార్యకర్తల పాశవిక దాడిలో మృతి చెందిన రషీద్ కుటుంబాన్ని వైయస్ జగన్ పరామర్శించారు. ఉ.10 గం.కు బయలుదేరిన వైయస్ జగన్‌కు అడుగడుగునా, ప్రజలు, అభిమానులు సంఘీభావం ప్రకటించారు. బైపాస్ రోడ్లలో జనం పోటెత్తడంతో. వైయస్ జగన్ వినుకొండ చేరుకోవడానికి ఏకంగా ఏడున్నర గంటలు పట్టింది.

**25.06.2024 :** అసెంబ్లీ స్పీకర్ కు వైయస్ జగన్ లేఖ. సభలో వైయస్సార్ సీపీని ప్రధాన ప్రతిపక్షంగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.

**04.07.2024 :** నెల్లూరులో పర్యటించిన వైయస్ జగన్. అక్కడి జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి పరామర్శ. చంద్రబాబు పాపాలు పండుతున్నాయని దాడుల సంస్కృతికి ఫుల్ స్టాప్ పెట్టకపోతే రియాక్షన్ ఉంటుందని హెచ్చరిక.

**06.07.2024 & 07.07.2024 : వైయస్సార్ జిల్లాలో 3 రోజుల పర్యటనకు వైయస్ జగన్.** వైయస్సార్ జిల్లా పులివెందులలో టీడీపీ కార్యకర్తల దాడిలో గాయపడ్డ వైయస్సార్సీపీ కార్యకర్త అజయ్‌ను కడప రిమ్స్ ఆసుపత్రిలో పరామర్శించిన జగన్. చార్వి అనే ఆరు సంవత్సరాల బాలిక పాముకాటుతో మృతి చెందగా.. బాలిక కుటుంబానికి పరామర్శించారు.

**08.07.2024 :** వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ జగన్ ఘనంగా నివాళులర్పించారు.

**21.07.2024 :** సాయంత్రం రాజ్‌భవన్‌లో గవర్నర్ శ్రీ ఎస్.అబ్దుల్ నజీర్‌ను కలిసిన వైయస్ జగన్. రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కొనసాగుతున్న దాడులు, చేస్తున్న హత్యలు, ఆస్తుల విధ్వంసం.. పూర్తిగా క్షీణించిన శాంతి భద్రతలు. అన్నింటిపై సాక్ష్యాలతో సహా గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు.

**22.07.2024 :** అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ నజీర్ ప్రసంగం. సభలో వైయస్సార్‌సీపీ నిరసన కార్యక్రమం.

**24.07.2024 :** ఢిల్లీలో ధర్నా. నిరసన కార్యక్రమం. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో జరుగుతున్న హత్యలు, దాడులు, ఆస్తుల విధ్వంసం.. అన్నింటినీ యావత్‌దేశ దృష్టికి తీసుకురావడంతో పాటు, కలిసి వచ్చే పార్టీలన్నింటితో ముందుకు వెళ్లడం లక్ష్యం. ఆ దిశలోనే ఢిల్లీలో ధర్నా కార్యక్రమం.

**06.08.2024 :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలో టీడీపీ మూకల చేతిలో హత్యాయత్నానికి గురై విజయవాడ సన్‌రైజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పార్టీ నేత గింజిపల్లి శ్రీనివాసరావును పరామర్శించిన వైయస్ జగన్

**09.08.2024 :** నంద్యాల జిల్లాలో పర్యటన. మహానంది మండలం, సీతారామాపురంలో టీడీపీ మూకల చేతిలో దారుణహత్యకు గురైన పసుపులేటి సుబ్బారాయుడి కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చిన వైయస్ జగన్.

**23.08.2024 :** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురంలో పర్యటన. ఉ.8 గం.కు తాడేపల్లి నుంచి బయలుదేరిన వైయస్ జగన్, 10.30 గం.కు అచ్యుతాపురం సెజ్ దుర్ఘటనలో గాయపడిన వారిని విశాఖ ఆస్పత్రిలో పరామర్శించారు.

**02.09.2024 :** ఇడుపులపాయలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 15వ వర్ధంతి కార్యక్రమం. వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ జగన్ ఘన నివాళి.ప్రార్థనల్లో పాల్గొన్న వైఎస్ కుటుంబ సభ్యులు.

- మధ్యాహ్నం విజయవాడలో కృష్ణా రిటెయినింగ్ వాల్, అక్కడ నదీ ప్రవాహాన్ని పరిశీలించిన వైయస్ జగన్. మీరు సీఎంగా ఉన్న సమయంలో కట్టించిన రిటైనింగ్ వాల్ వల్లే మా ప్రాణాలు నిలిచాయని వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన కృష్ణలంక వాసులు. సింగ్‌నగర్‌లో పర్యటించి, వరద బాధితుల కష్టాలు తెలుసుకున్న వైయస్ జగన్.

**03.09.2024 :** వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ సీనియర్ నేతలు, ఎన్టీఆర్ జిల్లా పార్టీ నాయకులతో శ్రీ వైయస్ జగన్ భేటీ. విజయవాడ వరద బాధితులకు కోటి రూపాయల సాయం ప్రకటన. పార్టీ నాయకల సమావేశంలో వైయస్ జగన్ నిర్ణయం.





**04.09.2024 :** విజయవాడలో వరద పరిస్థితి. వైయస్సార్‌సీపీ పంపిణీ చేస్తున్న పాలు, నీళ్ల పై ఉదయం పార్టీ ఆఫీస్‌లో నేతలతో సమీక్ష జరిపిన వైయస్ జగన్.. మధ్యాహ్నం విజయవాడలో వరద ముంచెత్తిన పాత రాజరాజేశ్వరిపేట (ఓల్డ్ ఆర్‌ఆర్ పేట)లో పర్యటించి బాధితులను పరామర్శించారు. వారి ఇబ్బందులను ఆరా తీశారు.

**11.09.2024 :** ఉ.10 గం.కు తాడేపల్లి నుంచి బయలుదేరి గుంటూరు సబ్‌జైలుకు చేరుకున్న వైయస్ జగన్, అక్కడ రిమాండ్‌లో ఉన్న బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పరామర్శించారు.
ఆ తర్వాత నగరంలోని ఎస్‌వీఎస్ కాలనీకి వెళ్లి క్రోసూరు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ ఈద సాంబిరెడ్డిని ఆయన పరామర్శించారు. సాంబిరెడ్డిపై హత్యాయత్నం చేసిన టీడీపీ గుండాలు, ఆయన రెండు కాళ్లు విరగొట్టారు.

**13.09.2024 :** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో పర్యటన. ఏలేరు వరద ఉధృతితో అతలాకుతలమైన గ్రామాల సందర్శన. రమణక్కపేటలో మీడియాతో మాట్లాడిన వైయస్ జగన్, ఇది కచ్చితంగా మ్యాన్ మేడ్ ఫ్లడ్ అని, ప్రభుత్వ నిర్లక్ష్యమే దీనికి కారణమన్నారు.


Y.S. JAGAN MOHAN REDDY
Ex-Chief Minister, Andhra Pradesh
Leader, YSR Congress Legislature Party
A.P. Legislative Assembly
PRESIDENT, YSR CONGRESS PARTY

22nd September, 2024

Shri. Narendra Modi ji,

I am writing this letter to draw your kind attention to the outrageous developments in the State of Andhra Pradesh. Attempts are being made by the Chief Minister Mr. Chandrababu Naidu to irreparably tarnish the sanctity, integrity and reputation of Tirumala Tirupati Devasthanams. Lord Venkateshwara has crores of Hindu devotees not just in India but across the globe and if the delicate situation is not handled carefully, these lies could precipitate a widespread agony, having far-reaching consequences on various fronts.

On the occasion of completion of 100 days of the new Government in the State of Andhra Pradesh, the TDP organized an informal meeting to boast about the progress achieved by the new Government. However, the people's perception of the new Government's performance is quite

#47, PARC Ville, Tadepalli, Guntur District, Andhra Pradesh – 522501, Ph: 08645 295551, Fax 08645 295553
Pulivendula Office: D.No.3-9-77, Jayamma Colony, Bhakarapuram, Pulivendula - 516390, Ph: 08568 - 250555
YSRCLP Office, A.P. Legislative Assembly, Velagapudi, Amaravati

**22.09.2024 :** ప్రధానమంత్రికి లేఖ రాసిన వైయస్ జగన్. టీటీడీ లడ్డూ తయారీలో జంతువుల కొవ్వుతో తయారు చేసిన నెయ్యిని వాడారంటూ, సీఎం చంద్రబాబు చేసిన ఆరోపణల్లో నిజాలు నిగ్గుతేల్చాలని కోరుతూ, ప్రధాని నరేంద్రమోదీకి లేఖ రాసిన వైయస్ జగన్.

**27.09.2024 :** మ.3.30 గం.కు మీడియాతో మాట్లాడిన వైయస్ జగన్. తిరుపతి లడ్డూపై చంద్రబాబు ఆరోపణలు, కుట్రలు. తన తిరుపతి పర్యటనను డిక్లరేషన్ పేరుతో రాద్ధాంతం చేయడం. అన్నింటినీ పూర్తిగా ఎండగట్టిన వైయస్ జగన్, తన తిరుపతి పర్యటన వాయిదా వేసుకుంటున్నట్లు వెల్లడించారు.

**04.10.2024 :** తిరుమల లడ్డూ వివాదంపై వాదనల అనంతరం.. సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో, మధ్యాహ్నం క్యాంప్ ఆఫీస్‌లో మీడియాతో మాట్లాడిన వైయస్ జగన్.

**23.10.2024 :** దారుణ లైంగిక వేధింపులకు గురై, గుంటూరు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి (జీజీహెచ్)లో చికిత్స పొందుతూ, ప్రాణం కోల్పోయిన సహానా కుటుంబాన్ని పరామర్శించిన వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి. కడప జిల్లా బద్వేలులో ప్రేమోన్మాది చేతిలో దారుణహత్యకు గురైన దస్తగిరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన వైయస్ జగన్.

**24.10.2024 :** డయేరియాతో అస్వస్థులై విజయనగరం జిల్లా గుర్లలో చికిత్స పొందుతున్న వారితో పాటు, డయేరియాతో చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించిన వైయస్ జగన్.

**07.11.2024 :** వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి. భవిష్యత్తులో బాధ్యులను చేస్తాం. ఎవ్వరినీ వదిలి పెట్టం. చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పోలీసులకు వైయస్ జగన్ వార్నింగ్.

**14.11.2024 : టీడీపీ గుండాల దాడిలో గాయపడిన కార్యకర్తకు ఫోన్‌లో పరామర్శ.** పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ మండలం జూలకల్లులో టీడీపీ గుండాల చేతిలో గాయపడి, పిడుగురాళ్లలోని పల్నాడు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నర్రెడ్డి లక్ష్మారెడ్డిని ఫోన్‌లో పరామర్శించిన వైయస్ జగన్.

**26.12.2024 : క్యాంప్ ఆఫీస్‌లో ప్రజా దర్బార్.** పులివెందుల, భాకరాపురం క్యాంప్ ఆఫీస్‌లో ఉ. నుంచి సా. వరకు ప్రజాదర్బార్ నిర్వహించిన వైయస్ జగన్.

**08.01.2025 :** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పార్టీకి చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో క్యాంపు కార్యాలయంలో సమావేశమైన మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్.



**09.01.2025 :** తిరుపతిలో తొక్కిసలాటలో గాయపడి, పద్మావతి మెడికల్ కాలేజ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన తర్వాత అక్కడే మీడియాతో మాట్లాడిన వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి.

---

**14.01.2025 :** లండన్ పర్యటనకు వైయస్.జగన్. కుమార్తె పట్టా ప్రదానోత్సవానికి హాజరయ్యేందుకు వెళ్లిన వైయస్ జగన్ దంపతులు

**03.02.2025 : బెంగళూరు నుంచి సా.తాడేపల్లి చేరుకున్న వైయస్ జగన్.** లండన్ పర్యటన ముగించుకుని జనవరి 31న బెంగళూరు చేరుకున్న వైయస్ జగన్, రెండు రోజుల తర్వాత రాష్ట్రానికి రాక.

**07.02.2025 :** పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్ జగన్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ మంత్రి, ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్.

**18.02.2025 :** అక్రమ కేసులో అరెస్టై, విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా జైలులో ఉన్న గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పరామర్శించిన వైయస్ జగన్.

**19.02.2025 :** గుంటూరులో పర్యటన. మిర్చియార్డు సందర్శించి రైతులతో ముఖాముఖి. వారి సమస్యలు ఆరా తీసిన వైయస్ జగన్.

**24.02.2025 :** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగం. సభకు హాజరైన వైయస్ జగన్. ఎమ్మెల్యేలు. ఎమ్మెల్సీలు. నిరసన వ్యక్తం చేసి, సభ నుంచి వచ్చేసిన పార్టీ నేతలు.

